తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
19-2-2018 సోమవారం సంపుటి : 24 సంచిక : 19 పేజీలు :16 వెల : 5.00

మరికొన్ని బ్యాంకులకు

'టోపీ'లు!



45 కేంద్రాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

తాజాగా అలహాబాద్‌బ్యాంకులో రొటామాక్ రుణం ఎగవేత

పెన్నుల తయారీ పారిశ్రామిక వేత్త ఐదు బ్యాంకులకు టోపీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో రూ.11,400 కోట్ల కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మోడీ సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ఖ ఆదివారం 15 నగరాల్లోని 45 కేంద్రాల్లో దాడులు నిర్వహించింది. బెంగళూరులోనే పది కేంద్రాలు, ఢిల్లీలో ఏడు, కోల్‌కత్తా, ముంబైలలో ఐదుచొప్పున, ఛండీఘర్, హైదరాబాద్‌లలో నాలుగుచొప్పున, పాట్నా, లక్నోల్లో మూడుచొప్పున, అహ్మదాబాద్‌లో రెండుచోట్ల, చెన్నై,గౌహతిల్లో ఒక్కొక్క ప్రాంతంలో దాడులు నిర్వహించింది. గోవా, జైపూర్, శ్రీనగర్, జలంధర్ నగరాల్లో కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు నిర్వహించింది. గీతాంజలి బ్రాండ్ కౌంటర్, యాంబియన్స్‌మాల్, గీతాంజలి షాపర్స్‌స్టాప్ కౌంటర్, ఆర్‌క్యాబ్ రాజౌరి గార్డెన్, గీతాంజలి స్టోర్ ద్వారకసెక్టార్,రోహిణిల్లో ఉన్న షోరూంలపై దాడులుచేసింది. అలాగే రీగల్‌జ్యూయెలరీస్‌పై కూడా దాడిచేసింది. శుక్రవారం 35 ప్రాంతాల్లోను, శనివారం 21 ప్రాంతాల్లో కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులుచేసింది. మొత్తం రూ.5674 కోట్ల విలువైన వజ్రాలు, ఆభరణాలను స్వాధీనం చేసుకుంది. ఇది మూడురోజులక్రితమే ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. నీరవ్‌మోడీ, ముంబై కేంద్రంగా ఉన్న సంస్థలు డైమండ్స్ ఆర్‌యుఎస్, సోలార్ ఎక్స్‌పోర్ట్సు, స్టెల్లార్ డైమండ్స్‌పై ≫2

ముంబయిలో సిటీ యూనియన్ బ్యాంక్‌పై

సైబర్ నేరగాళ్లదాడి

పది మిలియన్ డాలర్లు విదేశీ బ్యాంకులకు బదిలీ 10లో

42 మంది సభ్యులతో త్వరలో

రైతు సమన్వయ సమితి

పంటకు పెట్టుబడి మద్దతు పథకం ఏప్రిల్ 20న ప్రారంభం

యాసంగి పంటకు నవంబరు 18న పెట్టుబడి పంపిణీ మొదలు

చెక్కుల రూపంలో రైతులకు 2 విడతలుగా ఆర్థిక సహాయం

25,26 తేదీల్లో మండల రైతు సమన్వయ సమితులకు 2 చోట్ల శిక్షణ

యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై నాట్లేసే యంత్రాలు

వ్యవసాయ ప్రత్యేక బడ్జెట్ పై సిఎం కెసిఆర్ సమీక్ష



ఆదివారం ప్రగతిభవన్‌లో రైతు సమన్వయ సమితులపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి18: వ్యవసాయాన్ని లాభసాటి చేయడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులకు చేర్చే విషయంలో రైతు సమన్వయ సమితులు నిర్వహించాల్సిన పాత్రలపై సదస్సులు నిర్వహించాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు ఈనెల 25,26 తేదీల్లో మండల రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ సదస్సులు నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేయిస్తున్నట్లు తెలిపారు. 25న హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో, 26న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రగతి భవన్‌లో ఆదివారం వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష నిర్వహిచారు. ఈసారి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించినందున దీనికి సంబంధించిన ముసాయిదా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పంట పెట్టుబడి మద్దతు పథకానికి సంబంధించి ఆర్థిక సాయాని న్ని చెక్కు రూపంలో రెండు విడతలుగా అందించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై నాట్లేసే యంత్రాలు అందివ్వాలని యోచిస్తున్నట్లు సిఎం తెలిపారు. అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ, వ్యవసాయ రంగాభివృద్ధికోసం చేస్తున్న నిపుణులు, శాస్త్రవేత్తలతో కూడిన రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితిని త్వరలోనే నియమిస్తామని సిఎం ప్రకటించారు. త్వరలోనే 42 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేయనున్నట్లు ≫2



నగరానికి జ్వరం!

వాతావరణ మార్పుల కారణంగా రోగులతో నిండుతున్న దవాఖానాలు

ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పెరిగిన రోగుల తాకిడి

హైదరాబాద్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా విషజ్వరాలు జడలువిప్పుతున్నాయి. ఒక్క సారిగా వచ్చిన వాతావరణ మార్పుల కారణంగా జనం జ్వరాలపాలవుతున్నారు. కొన్ని రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా వైరల్, బ్యాక్టీరియల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే చిన్నపిల్లల కాన్నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ మంచాన పడుతున్న పరిస్థితే. మలేరియా, డెంగ్యూ, డయేరియా, గవదబిళ్లలు, స్వైన్‌ఫ్లూ లాంటి లక్షణాలతో ఆస్పత్రి బాటపడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు, సర్కారు దవాఖానాలకు రోగులు పోటెత్తుతున్నారు. దీంతో ఆయా ప్రాంతీయ, జిల్లా, బోధనాస్పత్రులు జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్‌లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ప్రభుత్వ ఆస్పత్రులు సైతం రోగులతో నిండిపోతున్నాయి. రాత్రి పూట వాతావరణం చల్లబడడం, చల్లటి గాలులు వీస్తుండటమే దీనికి కారణంగా వైద్యులు పేర్కొంటున్నారు. పారిశుధ్యం, చెత్తా చెదారంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి ≫2

మంత్రులు జిల్లాల బాట

అభివృద్ధి పురోగతి సమాచారం ప్రజలకు చేరవేత

మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు

పోచారం, ఇంద్రకరణ్, మహేందర్, తలసాని, ఈటల బిజీ







ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి18: బంగారు తెలంగాణ నిర్మాణం కోసం సిఎం కెసిఆర్‌తో పాటు కృషి చేసే క్రమంలో మంత్రులు జిల్లాలను విస్తృతంగా పర్యటిస్తున్నారు. జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. సర్కార్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడూ అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకుంటున్నారు. అధికారులకు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదే సమయంలో పార్టీలో చేరికల కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. ఆదివారంనాడు బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో భారీగా చేరికలు జరిగాయి. రాష్ట్ర వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో బిర్కూర్ మాజీ మండలాధ్యక్షుడు విజయ్ ప్రకాశ్, మండలంలోని గ్రామాల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు,వర్నీ మండలం ఘనపురం గ్రామానికి చెందిన 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో సుపరిపాలన, సుభిక్ష పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో గ్రామాలు, మండల నాయకులు బారీ ఎత్తున టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఇంత భారీ ఎత్తున టిఆర్ఎస్‌లో చేరుతున్నారంటే దానికి కారణం కెసిఆర్ పరిపాలన,సమర్థత, ఆలోచన విధానం గొప్ప అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పేదల సంక్షేమం,పథకాలు,అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. దామరంచ గ్రామం నుంచి బారీ బైక్,కార్ల ర్యాలీ మంత్రి పోచారంతో బిర్కూర్ వరకు కొనసాగింది. రైతుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి ఇంద్రకరణ్, నిర్మల్ జిల్లా నీలాయిపేటలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నూతన ప్రభుత్వ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం చెరు వులో మిషన్ కాకతీయ నాల్గవ ఫేస్ పూడికతీత పనులను ప్రారంభించారు.మిషన్ కాకతీయ ద్వార రాష్ట్రంలో చెరువులు కళకళలాడుతున్నాయన్నారు.

వికారాబాద్ జిల్లా తాండూరులో తాండూరు-బెంగుళూరు మధ్య అంతరాష్ట్ర బస్సు సర్వీస్‌ను రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 850అంతరాష్ట్ర బస్సులు సర్వీసులు నడుపుతున్నట్లు మంత్రి తెలిపారు. సిఎం కెసిఆర్ బడ్జెట్‌లో ఆర్టీసికి వెయ్యికోట్లు కేటాయించి ఆదుకున్నట్లు తెలిపారు. త్వరలో 1400 కొత్త బస్సులు కొని రాష్ట్రంలో ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిద్దిపేటజిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీమల్లి ఖార్జున స్వామివారిని మంత్రి తలసాని శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తలసాని, మొక్కులు చెల్లించుకున్నారు. గతపాలకు హయాంలో తెలంగాణలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేద న్నారు. సిఎం కెసిఆర్ అన్నికుల సంఘాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కొమురవెల్లి మల్లన్న ఆయల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బంగారు తెలంగాణ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రులు పిలుపునిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిఎం కెసిఆర్‌కు అండగా నిలవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత ్మకంగా చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టు అయిన మేడిగడ్డ,సుందిళ్ల,అన్నారం ప్రాజెక్టుపనులు చూడటానికి మంత్రి ఈటెల రాజేందర్ నియోజకవర్గం హుజూరాబాద్ నుంచి తరలివెళ్లారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టు పనుల ను స్వయంగా పరిశీలించిన రైతులు నేతలు ఆనందం వ్యక్తం చేశారు. తమ పొలాలకు నీళ్లు వస్తాయని నమ్మకం వ్యక్తం చేశారు. 20 బస్సులు,10కార్లలో 800 మంది రైతులు, ముఖ్యనేతలను మంత్రి ఈటెల ప్రాజెక్టులను చూసేందుకు పంపించారు. వారందరికి భోజన వసతులు కూడా ఏర్పాటు చేశారు. ప్రాజెక్టుల నిర్మాణ పనులు, నీటి వినియోగంపై అధికారులు రైతులకు వివరించారు. ఎవరి కోసం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయో వారే ప్రాజెక్టుల నిర్మాణ ప్రాంతాలకు వెళ్లి స్వయంగా చూసి సంతృప్తి చెందడం మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.



ఇరాన్ పర్వత శ్రేణుల్లో

కుప్పకూలిన విమానం

66 మంది మృతి

మృతులలో శిశువు, 6గురు విమాన సిబ్బంది

టెహరాన్ (ఇరాన్), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: ఇరాన్‌లో ఎసిమన్ ఎయిర్‌లైన్స్‌చెందిన విమానం ఆదివారం ఉదయం పర్వత ప్రాంతంలో కూలిపోయిన ఘటనలో మొత్తం 66మంది మృతిచెందారు. ఇపి3704 నంబరు గల విమానం భారత కాలమానం ప్రకారం ఉదయం 8గంటలకు టెహరాన్ నుండి దక్షిణ ఇరాన్‌పట్టణమైన యాసుజ్‌కు పయనమైంది. టేకాఫ్ అయిన సుమారు 45 నిమిషాల తర్వాత రాడార్ స్క్రీన్‌పై కనపడకుండా పోయింది. వెంటనే ఇరాన్ అధికారులు రంగంలోకి దిగి పర్వత ప్రాంతంలో వెతికారు. యాసుజ్ పట్టణానికి 22 కిలోమీటర్ల దూరంలో, సెమిరాం పట్టణానికి 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేనా పర్వత ప్రాతంలోని కొహంగన్ గ్రామం పరిసరాలలో విమానం కూలిపోయినట్లు కనుగొన్నారు. మృతులలో ఒక శిశువుతో సహా 6గురు విమాన సిబ్బంది ఉన్నారు. పర్వత ≫2



ఆర్జీవిపై బిగుస్తున్న ఉచ్చు!

బాధిత మహిళ సహా మహిళా సంఘాల వాంగ్మూలం తీసుకోనున్న పోలీసులు

శుక్రవారం నాటి విచారణ తరువాత అరెస్టు చేసే అవకాశం...?

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: మహిళలను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మపై పోలీ సులు ఉచ్చు బిగిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే రాంగోపాల్ వర్మను విచారించిన సిసిఎస్ పోలీసులు ఇదే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యల వల్ల ఇబ్బందుల కు గురైన మహిళతో పాటు దీనిపై పోరు చేస్తున్న మహిళా సంఘాల నాయకుల నుంచి వాంగ్మూలం తీసుకోవాలని నిర్ణయించారు. వర్మ విషయంలో ఎలా వ్యవహరి ≫2



విభజన హామీలను సాధించే దిశగా

ముందుకు సాగుతాం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2లో

ప్రేమికుడితో వీడియోకాల్ మాట్లాడుతూ ఎంబిఎ విద్యార్థిని

ఆత్మహత్య

3లో



పోలీసు బలగాలపై మావోయిస్టుల

మెరుపుదాడి

ఇద్దరు జవాన్లు మృతి-ఆరుగురికి తీవ్ర గాయాలు

9 వాహనాలను దగ్ధం చేసిన మావోయిస్టులు

వాహనాల వద్ద సూపర్‌వైజర్ హత్య

గాయపడ్డవారిని హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ తరలింపు





మావోయిస్టుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జవాన్లు

చింతూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఆదివారం సాయంత్రం పోలీసు బలగాలపై మెరుపుదాడి చేశాసి (దారికాచి మాటువేసి) మారణహోమం సృష్టించారు.ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు అక్కడి అక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఆరుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డవారిని హెలికాప్టర్‌లో ఆసుపత్రికి తరలించారు.అదనపు బలగాలు ఘటనా స్థలాన్ని చుట్టుముట్టడంతో చీకటి పడే వరకు కాల్పులు కొనసాగుతున్నాయి.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దాంతో సుకుమా జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సుకుమా జిల్లా భెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలోని బెజ్జి నుంచి చింతగుప్ప మద్య రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.గతంలోనే రహదారి నిర్మాణ పనులను నిలిపివేయాలని హెచ్చరికలను మావోయిస్టులు జారి చేసినా రహదారి పనులు ఆగ్రహించిన మావోయిస్టులు రహదారి నిర్మాణ పనుల్లో ఉన్న 8ట్రాక్టర్లు,ఒక జేసిబిని మా ఆదివారం ఉదయం 11గం॥ల ప్రాంతంలో దగ్ధంచేశారు. వాహనాలను దగ్ధం చేయవద్దని అడ్డు వెళ్ళిన గుమ్మస్తా అనీల్‌కుమార్‌ను మావోయిస్టులు హతమార్చారు.మధ్యాహ్నానికి ఈ విషయం పోలీసులకు చేరింది. దాంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిస్థితిని చక్కదిద్దటం కోసం 5 కంపెనీల యస్.టి.యఫ్,డియఫ్‌కు చెదిన 202 బెటాలియన్‌కు జవాన్లు రంగంలోకి దిగి, వాహనాలు దగ్ధం చేసిన ప్రాంతానికి చేరుకోవటానికి వెళ్తుండగా పోలీసుల రాకను ముందె పసిగట్టిన మావోయిస్టులు, ఇర్లమడుగు అనే ప్రాంతంలో మాటువేసి తమ వలయంలోకి పోలీసు బలగాలు చేరుకోగానే తూటాల వర్షం కురిపించారు.మావోయిస్టుల దాడితో ≫2

మరికొన్ని బ్యాంకులకు 'టోపీ'లు!

కేసులు నమోదు చేసింది. సిబిఐ నమోదుచేసిన కేసుద్వారానేకాకుండా ఇడి ప్రత్యేక ఎఫ్ఐఆర్‌నమోదుచేసింది. బుధవా రం సిబిఐ 6498 కోట్ల కుంభకోణంపై కేసునమోదుచేశారు. గీతాంజలి గ్రూప్‌కు చెందిన పదిమంది డైరెక్టర్లపై కూడా తాజా కేసునమోదుచేసింది. ఐపిసి, అవినీతినిరోధక చట్టం పరిధిలో నీరవ్‌మోదీ, ఆయన మేనమామ మెహుల్‌చోక్సీలపై కూడా కేసులు నమోదుచేసింది. ఇద్దరు మాజీ బ్యాంకు ఉద్యోగు లను కూడా ఈ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. అదనంగా గీతాంజలిగ్రూప్‌కు చెందిన మూడు కంపెనీలను కూడా సిబిఐ ఎఫ్ఐఆర్‌లో చేరాయి. ఈ కంపెనీలు రూ.4886.72 కోట్లు మోసంచేసినట్లు ఫిర్యాదుల ఆధా రంగా కేసు నమోదుచేసింది. ఇక ఇడి, ఐటిశాఖ దర్యాప్తుల్లో పంజాబ్‌నేషనల్ బ్యాంకులో కుంభకోణం పరంగా నీరవ్‌మోదీ, మెహుల్ చోక్సీలకు 200కుపైగా డొల్లకంపెనీలున్నట్లు గుర్తించాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు తర్వాత సిటీ యూనియన్‌బ్యాంకుపై సైబర్ దాడిజరగడంద్వారా విదేశీ ఖాతాలకు పదిమిలియన్ డాలర్లు బదిలీఅయిందన్న వార్త గుప్పుమంది.

నిన్న నీరవ్‌మోదీ...నేడు రొటొమ్యాక్ కొఠారి! రూ.800 కోట్లకు ఎగనామం

పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో వేలకోట్ల కుంభకోణం వెలుగుచూసినవెంటనే మరోపారిశ్రామిక వేత్త బ్యాంకులను మోసగించి 800 కోట్ల రుణం తీసుకుని ఎగనామంపెట్టినట్లు సమాచారం. రొటొమాక్ పెన్సుల తయారీ కంపెనీ భారత్‌లోని మొత్తంసంస్థ యజమాని అయిన విక్రమ్ కొఠారి ఐదుబ్యాంకులల్లో రూ.800 కోట్లరుణాలకుపైగా రుణాలు తీసుకున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అలహాబాద్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు,యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలు నియమనిబంధనలు ఉల్లంఘించి కొఠారికి అప్పులు ఇచ్చాయి. కొఠారి యూనియన్‌బ్యాంకునుంచి రూ.485 కోట్లు, అలహాబాద్ బ్యాంకునుంచి రూ.352కోట్లు రుణం తీసుకుంటే ఇప్పటివరకూ అసలు, వడ్డీ రెండింటిలో ఏ ఒక్కటీ చెల్లించలేదని తేలింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఉన్న కొఠారి కార్యాలయం గత కొన్నివారాలుగామూతపడింది. ఆయనకూడా కనిపించకపోవడం అనుమానాలను మరింతపెంచింది. ఈపరిస్థితుల్లో అలహాబాద్ మేనేజర్ స్పందిస్తూ కొఠారి ఆస్తులు అమ్మి సొమ్మును రికవరీచేస్తామని అన్నారు.

పోలీసు బలగాలపై మావోయిస్టుల మెరుపుదాడి

చెట్టుకొరకు,పుట్టకొరకు అయిన జవాన్లు తేరుకొని మావోయిస్టులపై ఎదురుకాల్పులకు దిగారు.జవాన్ల కాల్పుల్లో మావోయిస్టులు సైతం మృతిచెందినట్లు ప్రచారం జరుగుతున్నా మృతదేహాలు లభించకపోవటంతో దానిని నిర్ధారించే పరిస్థితి లేకుండా పోయింది.ఘటన స్థలం మొత్తం పోలీసుల కబంధ హస్తాల్లో ఉండటంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.మావోయిస్టుల కాల్పుల్లో మడకం నందా,కణితి ముఖేష్ అనే జవాన్లు మృతిచెందగా 1.సోరి బుచ్చా,2.రాకేష్,3.సవలం రాజు,4.సోయం పొదం,5.శివరామ్ సోని (ఎస్.టి.ఎఫ్), 6.ఆర్.పోయం (ఎస్.టి.ఎఫ్)లు గాయపడ్డారు.కాల్పుల విషయం తెల్సుకున్న ఉన్నతాధికారులు చింతగుప్ప, బెజ్జి ప్రాంతాల నుండి అదనపు బలగాలను ఆ ప్రాంతానికి తరలించి గాయపడ్డవారిని బెజ్జిలోనే ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు యం.ఐ.17 హెలికాప్టర్లో రాయ్‌పూర్‌లోని రామకృష్ణ కేర్ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి తరలించిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెల్సింది.ఈ ఘటనలో మావోయిస్టులు కూడా గాయపడి ఉంటారని భావిస్తున్నా పోలీసు బలగాలు ఘటన స్థలం చుట్టు ప్రక్కల ప్రాంతాలను సుమారు 10కిలోమీటర్ల మేర మట్టు ముట్టి నట్టు తెలిసింది.మావోయిస్టులు తప్పించుకునే క్రమములో మళ్ళి కాల్పులు చోటుచేసుకునే పరిస్థితి నెలకొంది.దాంతో సుకుమా జిల్లాతో పాటు సరిహద్దున ఉన్న ఎపి,తెలంగాణా ప్రాంతాల్లో సైతం పోలీసులు అప్రమత్తం అయ్యారు.

కుప్పకూలిన విమానం

ప్రాంతంలో వాతావరణం అనుకూలించక పోవటం వల్ల రెస్క్యూటీం ప్రమాద స్థలానికి వెళ్లలేక పోతోందని.. అయితే వేల అడుగులనుండి కూలిపోవటం వల్ల విమానంలో ఎవ్వరూ బతికే అవకాశం లేదని ఇరాన్ అధికారులు తెలిపారు. ఇప్పటికీ కూలిపోయిన స్థలాన్ని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ వెంటనే విమానం కూలిన ప్రదేశాన్ని కనుగొనటంతో పాటు సహాయక చర్యలు వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. జంట మిషన్లతో పనిచేసే ఇపి3704 25 ఏళ్లగా ఎయిర్‌లైన్స్‌లో సేవలందిస్తోంది. ఇరాన్ ఎయిర్‌లైన్స్‌లో ఇలాంటి కాలంచెల్లిన 36 విమానాలు ఇంకా సర్వీసులను అందిస్తున్నాయి. అయితే దశాబ్దాల కాలంగా ఇరాన్‌పై వ్యాపార, వాణిజ్య పరమైన ఆంక్షలు ఉండటంతో ఇరాన్ అధునాతనమైన విమానాలకు డొమెస్టిక్ అవసరాలకు కొనుగోలు చేయలేకపోయింది. ఇప్పుడిప్పుడే ఆంక్షలు కొన్నింటికి ఎత్తివేస్తున్న తరుణంలో ఇటీవల ఎసిమన్ ఎయిర్‌లైన్స్ 30 బోయింగ్ విమానాల కొనుగోళ్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

వారం - వర్జ్యం

19-2-2018 సోమవారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
ఫాల్గుణమాసం శుక్లపక్షం
చవితి తె. 5.15
ఉత్తరాభాద్ర మ. 1.38
రా. ఉ. 7.30-9.00
యమ. ఉ. 10.30-12.00
వ. రా. 1.51-3.28వ

వార్తాఫలం

మేషం: కుటుంబ సమస్యలకు అవకాశం. వ్యాపారం తగ్గే అవకా శం. మీలోని భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం మంచిది.

వృషభం: వృత్తివ్యాపారంలో ధనలాభాలుంటాయి. శుభకార్యప్రాప్తి, ప్రమోషన్స్‌కు అవకాశం. దూరదేశ ప్రయాణాలు చేస్తారు.

మిథునం: శారీరక, మానసిక ఆనందాలకు అవకాశం. గౌరవావృద్ధి. సామాన్య ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: వస్తువులను అమ్ముతారు. రుణాలు తీరుస్తారు. వృత్తియందు ధన లాభాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం అవసరం.

సింహం: ఆపదలకు అవకాశం. మానసిక ఆందోళనలకు అవకాశం. చికాకులుంటాయి. మనోల్లాసంతో ఉంటారు.

కన్య: ఆపదలకు అవకాశం. మానసిక ఆందోళనలకు అవ కాశం. మానసిక చింత. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: వస్తుసముదాయాలకు అవకాశం. సమస్యలు, బంధుప్రీతితో గడుపుతారు. ప్రమోషన్స్ పొందగలరు.

వృశ్చికం: బంధుసమాగమం, కార్యవిజయం. బంధువు లను దర్శిస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం.

ధనుస్సు: కొన్ని ఆందోళనలకు అవకాశం, బంధుమిత్ర కలహాలకు అవకాశం. వృత్తిబాధలకు అవకాశం. రుణబాధలు వెంటాడుతాయి.

మకరం: మానసిక బాధలకు అవకాశం. కుటుంబ కలహా లకు అవకాశం. స్థానచలనం, వ్యతిరేకతలకు అవకాశం.

కుంభం: శారీరక శ్రమలకు అవకాశం, భార్యాపుత్ర విరోధాలకు అవకాశం. సంతోషంతో రోజంగా గడుపుతారు.

మీనం: హృదయానందం, తీర్థయాత్ర ప్రయాణాలు చేస్తారు. సామాన్య ధనలాభాలను పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



గొర్రె పిల్లల్లో మనిషి అవయవాలు?

సెల్ బయాలజీ అద్భుతాన్ని సాధించిన అమెరికా శాస్త్రవేత్తలు

ఇలా మనిషి అవయవాలనూ జంతువులలో సృష్టించవచ్చు!

ఇక డోనర్స్ లేకపోయినా అవయవ మార్పిడి ఆగదు

వార్త, సైన్స్‌డెస్క్: తనను చికాకు పెట్టిన బాలుడి శిరస్సును ఖండించాడు ఈశ్వరుడు. గౌరి దయచూపి తలను యథా స్థానంలో అమర్చమని వేడుకుంది. అలా సాధ్యం కాదు అని ఈశ్వరుడు ఏనుగు తలను అమర్చి గణాలకు అధిపతిని చేసి మరీ బాలకుడిని పునర్జీవితుడిని చేసాడు. ఇందులో గొప్ప సైన్సు ఉంది. అది ఇప్పుడు బయట పడుతోంది. దాదాపు కొన్ని దశాబ్దాల క్రితమే క్లోనింగ్ పద్ధతిలో (గౌరి బాలకుడిని పుట్టించి నట్లు) డాలీ అనే గొర్రె పిల్లను సృష్టించారు జీవశాస్త్రవేత్తలు. తర్వాత వారికి ఒక జంతువు అవయవాలను మరో జంతువులో పెరిగేలా చేస్తే..అనేది ఆ ఆలోచన. వెంటనే రంగంలోకి దిగి పందులు, ఎలుకలు, చెవుల పిల్లుల వివిధ అవయవ కణాలను ఒక దానిలో ఒకటిని చొప్పించి పెరిగేలా చేసి కొంత మేరకు విజయం సాధించారు. ఇప్పుడు మనిషి అవయవాలను కూడా అలా పెంచితే?.. అవయవ మార్పిడి సందర్భాలలో అవయవ దాతలు లేకపోయినా పేషంటును రక్షించవచ్చు. ఈ దిశలో దాదాపుగా విజయం సాధించారు అమెరికాలోని జీవ, కణ శాస్త్రవేత్తలు. ఆరోగ్యంగా ఉన్న యువకుడి నుండి స్టెమ్ సెల్‌ను.. ఆరోగ్యంగా ఉన్న గొర్రె పిల్లనుండి అండాన్ని సేకరించి లాబ్‌లో వాటిని సంయోగం చెందేలా చేసి... తిరిగి గొర్రె పిల్లలోకి చేర్చారు. కొద్దిరోజుల తర్వాత అది అండంగా అభివృద్ధి చెందింది. అందులో ఆశించిన సంఖ్యలో మనిషి సెల్స్‌తోపాటుగా గొర్రె సెల్స్ కూడా అభివృద్ధి చెందటాన్ని గమనించారు. తద్వారా గొర్రెలలో మనిషి అవయవాలను పెంచే వీలుందట. ఒకవేళ అలా కిడ్నీని పెంచితే అది ఇటు మనిషికి అటు గొర్రె పిల్లకు కూడా అమర్చవచ్చు అన్నమాట. ఇదొక సెల్ బయాలజీ అద్భుతం. అయితే ఇలా సృష్టించిన బ్రెయిన్‌ను మనిషికి అమర్చితే అతనిలో నైతిక విలువలు దిగజారితే.. పరిస్థితి ఏంటన్నదే ప్రశ్న. కుక్కకు మనిషి ముఖం, మనిషికి సింహం ముఖం వచ్చేస్తే.. వారి ఆలోచన మనిషిదా? జంతువుదా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు త్వరలో లభిస్తాయి అంటున్నారు శాస్త్రవేత్తలు.

నగరానికి జ్వరం!

కారణమవుతున్నారు. మరో పక్క ఏజన్సీ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైనా వైద్యం అందక రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆస్పత్రికి వస్తున్న వారి లో అత్యధికంగా వృద్ధులు, మహిళలు, 15 ఏళ్లలోపు చిన్నారులే అధికంగా ఉంటున్నారు. ఓపీ చిటీలకు, మందులు తీసుకోవ డానికి క్యూలైన్లలో రోగులు భారీ సంఖ్యలో గంటల తరబడి వేచి ఉంటున్నారు. సోమవారం అయితే రోగుల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. ఆస్పత్రికి వస్తున్న వారిలో జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి, ఒళ్లునొప్పులు, వాంతులు, విరేచనాలు లాంటి లక్షణాలతో వస్తున్నవారే ఎక్కువగా ఉంటున్నారు. మరోపక్క ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల తాకిడి ఎక్కువ ఉండటంతో ప్రైవేట్ క్లినిక్‌ల బాటపడుతున్నారు. ఇదే అదునుగా చూసి ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు వైద్య పరీక్షలు, మెరుగైనా వైద్యం పేరుతో రోగుల నుండి డబ్బులు అందినకాడల్లా దండుకుంటున్నారు. ప్రతి ఇంట్లో ఒకరో ఇద్దరో జ్వరంబారిన పడి ఉంటున్న పరిస్థితి నెలకొంది. డయేరియా, గవదబిళ్లలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ అనుమానిత కేసులు రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్నాయి. ఆస్పత్రికి వచ్చే కేసుల్లో అత్యధికంగా మమలేరియా కేసులు నమోదవడం ఆందోళన కలిగించే విషయం. ఆయా ఆస్పత్రుల్లో అడ్మిట్ అవుతున్న వారి వివరాలు రాష్ట్లలంలోని వివిధ జిల్లాల్లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖ రికార్డుల్లోకి సరిగా నమోదు కావట్లేదని సమాచారం. దీంతో వ్యాధుల నివారణ చర్యలకు సరైనా చర్యలు చేపట్టడంలేదని తెలుస్తోంది. ఏ ప్రభుత్వ ఆస్పత్రిలో చూసినా క్యూలైన్లో రోగులు భారీగా నిలబడి కనిపిస్తున్నారు. మందులు తీసుకునే లైన్లు కూడా అదేస్థాయిలో ఉంటున్నాయి. వైద్యుడు రాసే మందుల్లో ఒకటి అర మాత్రమే కొన్ని ఆస ్పత్రుల్లో ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మందుల కొరత తీవ్రంగా వెంటాడుతున్నట్లు తెలుస్తోంది. చిన్నపిల్లలు దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే వృద్ధులు, మహిళలు జ్వరం, ఒళ్లునొప్పి, తల నొప్పి వంటి లక్షణాలో బాధపడుతున్నారు. కలుషిత నీరు, పారిశుద్ధ్య లోపం వల్ల ఈగలు, దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. హైదరాబాద్ నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రితో సహా బస్తీల్లోని చిన్న పిల్లల క్లినిక్‌లు నిండుతున్నాయి. ఫీవర్ ఆస్పత్రి అవుట్ పేషెంట్ విభాగానికి రోజుకు దాదాపుగా 600 మందికి పైగా రోగులు వస్తే ఇటీవల ఈ సంఖ్య వెయ్యికి చేరుకుంటుందని వైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది. సాధారణ రోజుల కంటే సోమవారం రోజున ఫీవర్ ఆస్పత్రికి రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. అలాగే ఉస్మాయా, గాంధీ, నిమ్స్, వరంగల్ ఎంజిఎం ఆసపత్రు లకు సైతం సుమారు 1200 వరకు రోగుల తాకిడి ప్రతి రోజు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్, భద్రాచలం, నిజమాబాద్, వరంగల్, ఖమ్మ తదితర ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే డెంగీ, మలేరియా కేసులు చాప కింద నీరులా నమోదవుతున్నాయి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు వాతావరణ మార్పులు కారణంగా జబ్బు పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, ఐదేళ్లలోపు పిల్లలు వ్యాధులకు తొందరగా గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. మలేరియా కేసులు భారీగా నమోదవుతున్నాయి. మలేరియాలో పీఎఫ్(ప్లాస్మోడియం ఫాల్సీ ఫారమ్) కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ అనుమానిత కేసులు ఎక్కువగా వస్తున్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రైవేటు ఆస్పత్రుల్లో డయేరియా, బ్యాక్టీరియల్, వైరల్, డెంగీ, మలేరియా కేసులు పదుల సంఖ్యలో నమోదవుతున్నాయి. చిన్నారులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బిగుస్తున్న ఉచ్చు!

ఉచాలనే అంశంపై న్యాయ నిపుణుల సలహాలు కూడా తీసుకున్న పోలీసులు ఆయనపై వచ్చిన అభియోగాలకు సంబంధించిన అంశాలు ఏ ఏ సెక్షన్ల కిందకు వస్తాయో పరిశీలించసాగారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన రాంగోపాల్ వర్మ మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, మహిళల మనోభావాలను భంగం కలిగించడం వంటి ఆరోపణలను ఎదుర్కొంటుండడం తెలిసిందే. వర్మ నిర్మించిన గాడ్ సెక్స్ ట్రూత్ (జిఎస్టీ)పై మహిళలు భగ్గుమంటుండడం విదితమే. ముఖ్యంగా మణి అనే మహిళపై వర్మ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆఖరుకు మణి అనే మహిళకు వర్మ మీడియా ముఖంగా క్షమాపణలు చెప్పినా బాధిత మహి వెనక్కు తగ్గలేదు. తనకు వర్మ క్షమాపణలు అక్కర్లేదని, ఆయనపై కేసు నమోదు చేసి విచారణ సాగాల్సిందేనని, అతనికి చాలా పొగరు వుందని, తల బిరుసు వ్యక్తి అని అటువంటి వ్యక్తికి చట్ట ప్రకారం జైలు శిక్ష పడాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. సామాజిక కార్యకర్త దేవి కూడా వర్మపై మండిపడ్డారు. మహిళల విషయంలో వర్మ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజాన్ని సిగ్గుతో తలవంచుకునేలా వున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మ రోవైపు వర్మపై కేసు నమోదు చేయాలని,విచారించాలని, అరెస్టు చేయాని మహిళా సంఘాలు అటు ఎపి,ఇటు తెలంగాణలో పోలీసులకు ఫిర్యాదులు కూడా చేశాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో రాంగోపాల్ వర్మకు నోటీసులు జారీ చేసిన సిసిఎస్ పోలీసులు విచారణకు పిలిపించి మూడున్నర గంటల పాటు ప్రశ్నలు సంధించి సమాధా నాలు రాబట్టారు. అయితే ఇదే సమయంలో మరోసారి విచారణకు రమ్మని పోలీసులు తాఖీదులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వర్మపై వచ్చిన అభియోగాలు, జిఎస్టీ సినిమా వివాదంలో ఆయన పాత్రపై పోలీసులు కచ్చి తమైన ఆధారాలు సేకరించి కోర్టులో రుజువు చేయగలిగితే వర్మకు రెండేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే వీ లుందని న్యాయ నిపుణులు అంటున్నారు. గతంలో ఈ తరహా కేసుల్లో 50% వరకు రుజువయ్యాయని వారు తెలిపారు. ఇదే సమయంలో అనేక మంది జైలు శిక్షను అనుభవించారని వారు చెబుతున్నారు. మరోవైపు వర్మ విషయంలో సిసి ఎస్ పోలీసులు ఒకింత ఆగ్రహంతో పాటు కఠినంగానే వుండడం గమనార్హం. ఇంతకు ముందు పిలిచినపుడు వర్మ రాకపోవడంతో సిసిఎస్ పోలీసులు ఆగ్రహంతో వున్నారు.

ఇదే సమయంలో మహిళా సంఘాల నాయకులు కూడా వర్మపై చర్యలకుగా నూ మరోదఫా పోలీసులను కలిశారు. వర్మను అరెస్టు చేయాల్సిందేనని వారు పట్టుబడుతున్నారు. కాగా వర్మను వచ్చే శుక్రవారం నాడు విచారణకు రమ్మని ఆదేశించిన సిసి ఎస్ పోలీసులు అదే రోజున అరెస్టు చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వర్మను అరెస్టు చేసేందుకు కావాల్సిన సాక్ష్యాధారాలను ఆలోపు సేకరించాలని సిసిఎస్ పోలీసులు భావిస్తున్నారు. ఈ వారం రోజుల వ్యవధిలో వర్మ లాప్‌టాప్‌లో వున్న సమాచారం పై ఎఫ్ఎస్ఎల్ అధికారులు ఓ నివేదిక ఇచ్చే వీలుండడం కూడా పోలీసులకు కలిసి వచ్చే అంశమని న్యాయ నిపుణులు అంటున్నారు.

విభజన హామీలను సాధించే దిశగా ముందుకు సాగుతాం: పవన్ కల్యాణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలను సాధించే దిశగా ముందుకు సాగుతామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రెండు రోజుల చర్చ సందర్భంగా జేఎఫ్‌సి కొన్ని ఉప కమిటీలను నియమించిందనీ, వాటి వివరాలను త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు.

ఈమేరకు ఆయన ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనల వల్ల ప్రజలలో నెలకొన్న గందరగోళాన్ని తొలగించడానికి జనసేన చొరవతో ఏర్పాటైన జేఎఫ్‌సి సమావేశాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. న్యాయ కోవిదులు, ప్రజా పరిపాలనలో అనుభవజ్ఞులు, రాజకీయాలలో అపారమైన అనుభవం ఉన్న ప్రజా నేతలు పెద్ద మనసుతో తెలుగు ప్రజలకు మేలు కలగాలన్న బలమైన ఆకాంక్షతో ఈ చర్చలలో పాల్గొనడం తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు.

ఏపీ విభజన సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన చట్టాలు, ఆ తరువాత ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు, తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన నిధులు వంటి అంశాలపై కమిటీలో ఉన్న నిపుణులు విశ్లేషణ జరపడం ప్రారంభించారని తెలిపారు. ఈ సమావేశాలలో పాల్గొన్న కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్‌నారాయణ, అవిభాజ్య ఏపీకి ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఐవిఆర్ కృష్ణారావు, ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, సీనియర్ పార్లమెంటేరియన్ ఉండవల్లి అరుణ్‌కుమార్, సీపీఎం, సిపిఐ కార్యదర్శులు మధు, రామకృష్ణ, ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు, కాంగ్రెస ప్రతినిధులు గిరుగు రుద్రరాజు, జంగా గౌతమ్, వివిధ రంగాల్లో నిపుణులకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:140 DrawDate on:18/02/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 484370
2nd Prize Rs.7000/- 78433
3rd Prize Rs.3500/-
15091 34744 48575 49423 51257
53856 57818 75115 90637 96767
4th Prize Rs.200/-
0749 1838 2730 2980 3572 4520 5220
7805 8215 8787
5th Prize Rs.100/-
1236 1387 2610 2952 3731 4826 5844
6878 9090 9762
6th Prize Rs.50/-
0317 1738 2685 4622 5808 7322 9177
0324 1833 2693 4691 5863 7330 9210
0464 1871 2821 4775 6129 7381 9286
0486 1875 2900 4779 6255 7432 9458
0576 2044 2948 4796 6402 7721 9468
0636 2111 3018 4802 6541 7776 9515
0705 2133 3099 4918 6573 7792 9522
0789 2168 3176 5117 6757 7855 9804
0811 2307 3243 5297 6918 7958 9862
0888 2357 3495 5494 6986 8564 9886
0893 2374 3840 5583 7057 8746
0915 2400 3924 5622 7096 8775
1138 2416 4132 5664 7134 8776
1544 2508 4305 5674 7231 8839
1646 2577 4465 5781 7285 9160

KUIL SERIES
1st Prize Rs.50000/- 275232
2nd Prize Rs.7000/- 44690
3rd Prize Rs.3500/-
05673 15022 18822 22997 25832
41552 45326 75284 85082 96107
4th Prize Rs.200/-
0594 0925 1054 1243 1714 3608 4163
6231 6667 8300
5th Prize Rs.100/-
1000 1011 1792 2352 6029 6214 7423
9828 9905 9967
6th Prize Rs.50/-
0089 1249 3375 4776 6157 7993 9327
0176 1632 3453 4820 6364 8040 9385
0190 1665 3564 4824 6421 8166 9493
0216 2102 3681 4834 6554 8218 9511
0248 2140 3686 5236 6651 8242 9581
0326 2196 3751 5243 6682 8267 9677
0434 2291 3805 5251 6727 8495 9783
0446 2430 4224 5296 7058 8512 9806
0617 2483 4318 5327 7128 8558 9830
0697 2698 4319 5561 7201 8694 9953
0751 2725 4349 5600 7401 8840
0773 2872 4462 5757 7551 8996
0780 3216 4542 5836 7586 9024
1102 3223 4555 5846 7618 9188
1130 3318 4736 5954 7660 9258

ROSA DEER SILVER SUNDAY
Draw No:140 DrawDate on:18/02/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 263046
2nd Prize Rs.7000/- 78139
3rd Prize Rs.3500/-
03914 07539 10646 34046 42584
59766 64061 64215 81872 84942
4th Prize Rs.200/-
1289 2833 4111 4309 5525 5820 7574
8418 8552 8862
5th Prize Rs.100/-
0289 1660 1926 2811 5276 7299 7998
8111 8133 8855
6th Prize Rs.50/-
0154 1588 3146 4637 6312 7308 8960
0411 2008 3260 4801 6407 7358 9023
0441 2089 3420 4814 6441 7387 9055
0565 2103 3446 4951 6579 7510 9244
0659 2135 3460 5109 6695 7533 9274
0664 2139 3487 5354 6728 7538 9366
0674 2280 3515 5381 6782 7794 9518
0860 2389 3645 5527 6851 7885 9736
0928 2407 3659 5555 6866 7975 9838
1096 2494 3698 5631 6895 8161 9916
1108 2513 3780 5697 6937 8387
1188 2770 3983 5790 7108 8568
1348 2823 4265 5964 7146 8651
1431 2919 4547 5965 7237 8689
1554 2950 4551 6279 7304 8845

DEER SERIES
1st Prize Rs.50000/- 991808
2nd Prize Rs.7000/- 17737
3rd Prize Rs.3500/-
06289 09163 38750 41650 54339
56635 61835 66590 77209 84277
4th Prize Rs.200/-
1831 2582 4398 4956 6052 7967 8047
8391 9063 9750
5th Prize Rs.100/-
2627 3108 3773 6614 8338 8859 8901
9324 9657 9703
6th Prize Rs.50/-
0037 1705 3341 4425 5933 8605 9600
0055 1934 3358 4446 5957 8654 9609
0192 1968 3380 4463 5979 8692 9625
0241 2268 3392 4562 6135 8730 9630
0488 2324 3464 4568 6236 8782 9679
0545 2358 3520 4578 6381 9040 9690
0750 2507 3626 4592 6724 9060 9818
0958 2544 3964 4829 7181 9184 9908
0981 2546 3980 5006 7410 9257 9933
1085 2740 4079 5183 7621 9282 9959
1097 2817 4117 5261 7868 9352
1103 3010 4156 5595 7952 9389
1442 3081 4264 5603 8067 9573
1651 3149 4286 5866 8199 9588
1677 3270 4326 5871 8476 9590

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:140 DrawDate on:18/02/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 952550
2nd Prize Rs.7000/- 63257
3rd Prize Rs.3500/-
00393 20200 24909 38545 48708
63876 71794 92403 94145 99519
4th Prize Rs.200/-
0468 2048 2273 5031 5400 5661 7429
7847 8042 9456
5th Prize Rs.100/-
2100 2110 5485 5773 7680 7799 7908
8178 8518 9150
6th Prize Rs.50/-
0002 1382 3145 4754 5833 6627 8354
0045 1390 3334 4791 5859 6655 8441
0122 1531 3376 4884 5894 6739 8443
0183 1581 3383 4886 5903 6960 8762
0251 1670 3435 4970 5956 7040 8917
0298 1710 3477 5065 6213 7289 9048
0348 1852 3634 5073 6227 7297 9259
0522 2010 3675 5219 6254 7343 9306
0632 2146 3688 5379 6286 7408 9672
0633 2523 3891 5388 6307 7412 9825
0703 2532 3928 5414 6343 7465
0764 2545 4170 5443 6399 7580
0994 2836 4172 5472 6546 7585
1030 2956 4174 5756 6561 7764
1224 3036 4364 5794 6571 7839

NALLANERAM SERIES
1st prize Rs.50.000/- 718463
2nd Prize Rs.7000/- 11617
3rd Prize Rs.3500/-
02305 03183 06475 10859 44298
62291 66304 73518 90981 92667
4th Prize Rs.200/-
1186 1702 2855 3509 3583 4438 6235
7923 9279 9586
5th Prize Rs.100/-
0091 0583 2210 2246 3426 4707 7454
8325 9476 9720
6th Prize Rs.50/-
0039 1836 3456 4680 6531 7907 9287
0227 1881 3473 4719 6536 7988 9372
0276 2040 3578 4863 6636 8064 9411
0489 2090 3600 4869 6676 8154 9589
0490 2398 3638 4899 6689 8274 9593
0998 2491 3764 4975 6772 8396 9658
1424 2621 3889 5264 7034 8541 9745
1439 2679 3957 5430 7036 8584 9870
1503 2788 3997 5526 7155 8732 9899
1519 2875 4011 5768 7281 8751 9937
1563 2877 4270 5968 7378 8761
1584 3189 4419 6016 7466 9074
1597 3278 4436 6181 7500 9132
1680 3387 4443 6187 7708 9215
1756 3444 4502 6492 7724 9281

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:140 DrawDate on:18/02/18

KUMARAN SERIES
1st prize Rs.50.000/- 759627
2nd Prize Rs.7000/- 99124
3rd Prize Rs.3500/-
04296 06940 10893 19617 37477
46391 51115 56538 85475 92529
4th Prize Rs.200/-
0242 1021 1322 2509 4724 6056 6433
6574 6737 9526
5th Prize Rs.100/-
0306 0665 1196 2935 2993 3631 4946
5551 5675 6969
6th Prize Rs.50/-
0201 1564 3043 4721 6438 7435 8831
0592 1604 3061 4997 6489 7529 8864
0645 1830 3075 5052 6516 7698 8976
0729 1897 3120 5176 6565 7757 9115
0966 2003 3208 5283 6726 7815 9240
1020 2153 3491 5365 6733 7822 9249
1031 2334 3596 5427 6738 8175 9615
1072 2402 3800 5440 6987 8328 9782
1139 2571 3986 5568 7071 8362 9793
1145 2670 4062 5704 7090 8403 9925
1157 2748 4108 5715 7160 8414
1206 2866 4220 5753 7180 8530
1347 2986 4285 5907 7204 8671
1367 3026 4406 6081 7383 8766
1375 3033 4614 6435 7399 8780

VISHNU SERIES
1st prize Rs.50.000/- 993748
2nd Prize Rs.7000/- 67557
3rd Prize Rs.3500/-
01328 09192 20473 23451 25043
30592 43947 62719 64562 89506
4th Prize Rs.200/-
0146 0698 2440 4022 5325 7055 8721
9061 9435 9565
5th Prize Rs.100/-
0535 1356 1396 1488 1585 3249 4072
4384 5383 6333
6th Prize Rs.50/-
0336 1478 2780 4404 5996 7039 8675
0340 1481 2798 4408 6006 7276 8810
0450 1482 2890 4665 6030 7333 8857
0585 1614 2940 4871 6109 7362 8873
0755 1723 2957 4872 6146 7389 8886
0760 1730 3102 4932 6203 7535 9097
0775 1834 3156 4985 6359 7682 9111
0783 1899 3312 5309 6431 7686 9326
1003 1902 3395 5522 6453 7741 9500
1039 1943 3654 5582 6503 7854 9835
1181 2315 3812 5590 6514 8130
1191 2526 3857 5703 6577 8231
1262 2573 3987 5746 6602 8352
1290 2596 4253 5928 6806 8475
1323 2728 4368 5972 7024 8529



ఆదివారం ముంబయిలో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోడీని ఘనంగా సత్కరిస్తున్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

రైతు సమన్వయ సమితి

స్పష్టం చేశారు. 30 జిల్లాలకు చెందిన ప్రతినిధులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులను కూడా కమిటీలో సభ్యులుగా నియమించనున్నట్లు సిఎం చెప్పారు. మండల స్థాయి రైతు సమన్వయ సమితు సభ్యులకు వ్యవసాయాన్ని లాభసాటి చేయడంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, జిల్లా స్థాయి రైతు సమన్వయ సమితుల్లో వ్యవసాయరంగాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారిని సభ్యులుగా నియమించాలని,దీని కోసం పేర్లు సూచించాలని సిఎం అధికారులను కోరారు. పంటకు పెట్టుబడి మద్దతు పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించనున్నట్లు కెసిఆర్ చెప్పారు. వర్షాకాల పంట వేసుకోవడానికి ఎకరానికి 4వేల చొప్పున అందించే కార్యక్రమాన్ని ఏప్రిల్ 20న ప్రారంభించాలని చెప్పారు. యాసంగి పంట కోసం ఇచ్చే పెట్టుబడి పంపిణీ కార్యక్రమాన్ని నవంబర్ 18 నుంచి నిర్వహించాలని చెప్పారు. దీనికి సంబంధించిన నిధులను బడ్జెట్‌లోనే కేటాయించనున్నట్లు సిఎం ప్రకటించారు. ప్రస్తుతం వ్యవసాయదారులు కూలీల కొరతను ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో ఈ సమస్య మరింత ఎక్కువవుతుందని సిఎం అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వ్యసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. వరినాట్లు వేసే యంత్రాలను సబ్సిడీపై అందించాలని సిఎం నిర్ణయించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

దేశంలో మరే రాష్ట్రంలో అమలు చేయనన్ని కార్యక్రమాలు వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం అవలంబిస్తుందని సిఎం చెప్పారు. ఈ ఏడాది నుంచి మరిన్ని కార్యక్రమాలు కూడా రూపొందిస్తున్నందున ఎక్కడా నిధుల సమస్య రాకుండా ఉండేందుకు వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు వివరించారు.వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అనుగుణంగా ముసాయిదా తయారు చేయాలని చెప్పారు. ఈనెల 25న హైదరాబాద్ వ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగే ప్రాంతీయ సదస్సుకు జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, మేడ్చల్,రంగారెడ్డి జిల్లాలకు చెందిన మండల రైతు సమన్వయ సమితి సభ్యులను ఆహ్వానించాలని సిఎం ఆదేశించారు.ఈనెల 26న కరీంనగర్‌లో జరిగే ప్రాంతీయ సదస్సుకు ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట జిల్లాలకు చెందిన సభ్యులను ఆహ్వానించాలని చెప్పారు. ఉదయం 10-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే సదస్సులో ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రుల సందేశాలతో పాటు రైతులతో ముఖ్యమంత్రి నేరుగా సంభాషించే కార్యక్రమాలు ఉంటాయి.రైతు సంక్షేమం కోసం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమాల్లో రైతు సమన్వయ సమితిల సభ్యులు ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై ఈ సదస్సుల్లో కూలంకశంగా చర్చించనున్నట్లు సిఎం చెప్పారు.వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు కూడా ఈ సదస్సుల్లో పాల్గొంటారని వెల్లడించారు. సదస్సులకు హాజరయ్యే మండలరైతు సమన్వయ సమితుల సభ్యుల ప్రయాణ, భోజన సదుపాయాలన్నీ వ్యవసాయ శాఖ సమకూర్చాలని సిఎం చెప్పారు. రైతులను సంఘటితం చేయడం,రైతు వేదికల నిర్మాణం-నిర్వహణ, రైతులకు నిరంతర శిక్షణ, పంట పెట్టుబడి మద్దతు పథకం, పంటలకు కనీస మద్దతు ధర అందేలా చూడడం, మార్కెట్లకు ఉత్పత్తులు తీసుకువచ్చే విషయంలో నియంత్రణ పాటించడం,మేలైన సాగు పద్దతులు,శాస్త్రీయ వ్యవసాయ విధానం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,కోల్డ్‌స్టోరేజ్ చైన్,క్రాప్ కాలనీలు తదితర అంశాల్లో రైతు సమన్వయ సమితులు నిర్వహించాల్సిన పాత్రపై కరదీపిక అందించడంతో పాటు, సదస్సుల్లో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించాలని సిఎం చెప్పారు.

సిఎం వద్ద జరిగిన భేటీలో మంత్రులు,అధికారులు,కార్పొరేషన్ చైర్మన్లు

సిఎం వద్ద జరిగిన సమీక్షలో ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, ఎంపీలు గుత్తా సుఖేందర్‌రెడ్డి, బాల్క సుమన్, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, గ్యాదరి బాలమల్లు, శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు ఎస్.నర్సింగ్‌రావు,రామకృష్ణారావు, పార్థసారధి, వ్యవసాయ శాఖ కమీషనర్ జగన్మోహన్‌రావు, వ్యవసాయ యూనివర్సిటీ వీసీ ప్రవీణ్‌రావు, ఆర్థిక సలహాదారు జీఆర్‌రెడ్డి, సిఎంఓ కార్యదర్శులు స్మితా సభర్వాల్, రాజశేఖర్‌రెడ్డి,భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఎంబిఎ విద్యార్థిని ఆత్మహత్య

లైవ్‌లో ప్రియుడితో వీడియోకాల్ మాట్లాడుతూ మృతి



ఆత్మహత్య చేసుకున్న హనీషాచౌదరి(ఫైల్)

హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: నేటి యువతను మంచి చదువులు చదివించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు చిన్నతనం నుండే ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి మంచి చదువులు చదివిస్తూ యవ్వన ప్రాయంకు వచ్చేసరికి యువతీ, యువకులు ప్రాణాల విషయంలో మూర్ఖంగా ఆలోచిస్తూ ఆత్మహత్యలు చేసుకుని కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. నగర శివారు ప్రాంతం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధి కొంపల్లిలోని శివశివాని విద్యాస ంస్థలలో విద్యనభ్యసిస్తున్న ఓ ఎంబీఏ విద్యార్థిని శనివారం అర్ధరాత్రి తాను ఉంటున్న వసతి గృహంలోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాలలోకి వెళితే అనంతపురం జిల్లాకు చెందిన రంగయ్యచౌదరికి ఇద్దరు కుమార్తెలు. ఒక కుమార్తె కొంపల్లిలోని శివశివాని కళాశాలలో ఎంబిఎ రెండవ సంవత్సరం చదువుతున్న హనీషాచౌదరి(22) ఒక సంవత్సరం నుండి తన తోటి విద్యార్థి అయిన దీక్షిత్‌పటేల్ ఇరువురు ప్రేమలో పడ్డారు. ఈక్రమంలో శనివారం అర్ధరాత్రి 1:30గంటల ప్రాంతంలో హనీషాచౌదరి తను ప్రేమిస్తున్న దీక్షిత్‌పటేల్‌కు వీడియోకాల్ మాట్లాడి ఆత్మహత్య చేసుకుంటున్నానని ప్రేమించిన వ్యక్తికి చెప్పి వెంటనే తన గదిలో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అప్పటి వరకు వీరిద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, వీడియోకాల్ కొనసాగాయి. హనీషాచౌదరి నుండి ఫోన్‌లో రెస్పాన్స్ రాకపోవడంతో మేడ్చల్‌లో నివాసముండే దీక్షిత్‌పటేల్ హుటాహుటిన దిచక్రవాహనంపై కొంపల్లి చేరుకుని హాస్టల్‌లో నిద్రిస్తున్న వారిని లేపడం కేకలు వేశాడు. ఇంతలో విద్యార్థులు వార్డెన్ హేమశ్రీ బయటకు వచ్చి విషయం తెలుసుకుని గది తలుపులు పగలకొటి చూడగా తను చున్నీతో ఉరివేసుకుని ఫ్యాన్‌కు వేలాడుతుంది. వెంటనే హాస్టల్ వార్డెన్ స్థానిక ఆసుపత్రికి తరలించడగా హనీషా అప్పటికే మృతిచెందింది. ఈమేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ వెంకటేశం తెలిపారు.

'పర్మిట్ రూమ్'లను అదుపు చేయలేరా?

ఉదయం 11గంటల నుంచి అర్ధరాత్రి వరకుమందు బాబుల ఆగడాలు

బెల్టు దుకాణాల వద్ద 24 గంటలు సందడే సందడి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బం జారాహిల్స్, జూబ్లీహిల్స్ పరిధుల్లో గల పబ్‌లలో జరుగు తున్న అడ్డగోలు వ్యవహారాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడం హాట్ టాఫిక్‌గా మారడం తెలిసిందే. ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవింగ్ చేబడుతూ వందల స ంఖ్యలో మందు బాబులను అరెస్టు చేయడం విదితమే. ఈ సందర్భంగా మద్యం సేవించిన కొందరు హంగామా చేస్తుండగా పోలీసులు వారిని కకటాల్లో నెడుతుండడం మీడియాలో హల్‌చల్ చేయసాగాయి. అయితే కేవలం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల వైపే దృష్టి సారించిన పోలీసులు అంతకన్నా ఎక్కువ ప్రమాదకరంగా మారిన పర్మిట్ రూం కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల హంగామా గురించి పట్టించుకోక పోవడంపై ఆయా ప్రాంతాల ప్రజల నుంచి విమర్శలు పెరుగుతున్నాయి. పబ్‌లతో పోలిస్తే పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల హల్‌చల్, ఆగడాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మొత్తం మీద 437 మద్యం దుకాణాలు వుండగా దాదాపు అన్నింటికి పర్మిట్ రూంలు వుండడం గమనార్హం. ఒకప్పుడు మద్యం విక్రయాలు మాత్రమే జరిగే వైన్ షాపుల్లో నేడు పర్మిట్ రూంల కారణంగా మందు బాబులు చిత్తుగా తాగుతూ రోడ్లపై చిందులు వేస్తూ ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్న ఘటనలు, ఇతరులను ప్రమాదంలో నెడుతున్న ఉదంతాలు అంతకంతకూ పెరిగి పోతున్నాయి. ఉదయం 11 గంటల నుంచి మొదలయ్యే మందు బాబుల ఆగడాలు అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగుతుండడం స్థానిక బస్తీ వాసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. మందు బాబులు చాలాచోట్ల తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నా, తూలుతూ వాహనాలను నడుపుతూ ఆయా ప్రాంతాలలో ఇక్కట్లు కలుగచేస్తున్నా పోలీసులు కానీ అబ్కారీశాఖ అధికారులు కానీ పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఇక మద్యం దుకాణాలకు అనుబంధంగా వున్న బెల్టు దుకాణాల వద్ద 24 గంటలు మందు బాబుల సందడి వుంటోంది. ఇది ఆయా ప్రాంతాల ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. మందు బాబుల భరతం పట్టేందుకు పోలీసు శాఖ నిర్వహిస్తున్న డ్రంకన్ డ్రైవింగ్ పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద నిర్వహిస్తే నిత్యం వందల సంఖ్యలో యువకులు పట్టుబడే వీలుందని ప్రజలు పోలీసులకు వేడుకుంటున్నా ఎలాంటి ఫలితం వుండడం లేదు.

మద్యం దుకాణాల్లో కేవలం మద్యం విక్రయాలు మాత్రమే జరగాలి, ఇక్కడ ఎవరూ మద్యం సేవించేందుకు వీల్లేకుండా సర్కారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. మద్యం ద్వారా వస్తున్న ఆదాయమే సర్కారుకు ప్రధాన ఆదాయ వనరుగా కాకూడదు. అమాయకుల ప్రాణాలను హరిస్తున్న మద్యం మహమ్మారిని సమూలంగా రూపుమాపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. మద్యం దుకాణాల విషయంలో హైకోర్టు కొన్నేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలు ఇవి. మద్యం దుకాణాల వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసిందని న్యాయ నిపుణులు చెప్పారు. హైకోర్టు వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లుగా అబ్కారీ శాఖ కార్యాలయంలో మద్యం సేవించడం ప్రమాదకరం, దీనిని నిషేధించేందుకు అందరి సహకారం కావాలి అనే నినాదాలు గోడలపై కనిపిస్తాయి. అయితే హైకోర్టు వ్యాఖ్యలను మొదట్లో ఉమ్మడి ఎపి సర్కారు ఆ తరువాత తెలంగాణ సర్కారు తమదైన శైలిలో పక్కదారి పట్టించాయి. మొదట్లో గ్రామీణ ప్రాంతాలకే పరిమి తమైన పర్మిట్ రూంలను కొన్నేళ్లుగా పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాయి. బార్ అండ్ రెస్టారెంట్లకు అనుమతుల కోసం దాదాపు కోట్లాది రూపాయలు వ్యయం అవుతుండడంతో చాలా మంది మద్యం వ్యాపారులు తక్కువ ఖర్చుతో కూడిన పర్మిట్ రూంల వైపు మళ్లారు. హైదరాబాద్ రెవెన్యూ జిల్లా పరిధిలో 183 మద్యం దుకా ణాలు వుండగా శివారు ప్రాంతాలు విస్తరించి వున్న రంగారెడ్డి జిల్లా పరిధిలో 354 మద్యం దుకాణాలు వున్నాయి. ఇందులో దాదాపు అన్నింటికి పర్మిట్ రూంలను అబ్కారీ శాఖ మంజూరు చేసింది. పర్మిట్ రూంలు లేని సమయంలో మద్యం వ్యాపారులు తమ వద్దకు వచ్చే వారికి కేవలం మద్యం మాత్రమే విక్రయించే వారు. మ ద్యం సేవించేందుకు అనుమతి ఇచ్చేవారు కాదు. దీనివల్ల మద్యం దుకాణాల వద్ద పెద్దగా గొడవలు జరిగేవి కావు. అయితే మద్యం దుకాణాలకు పర్మిట్ రూంలు మంజూరయ్యాక అన్ని మద్యం దుకాణాలు మినీ బార్‌లుగా మారాయని చెప్పాలి. మద్యం సేవించే వారికి కావాల్సిన తినుబండారాలను అక్కడే వండి వారిస్తుండడం విశేషం. ఇందుకోసం శాఖాహారం, మాంసాహారం వంటలు చేసే వారిని ప్రత్యేకంగా నియమిస్తున్న మద్యం వ్యాపారులు కూడా వుండడం గమనార్హం. ఇక మద్యం దుకాణాలకు అనుబంధంగా వున్న బెల్టు దుకాణాల వద్ద 24 గంటల పాటు మందు బాబుల హడావిడి వుంటోంది. బెల్టు దుకాణాల వద్ద పగలు, రాత్రి అనే తేడా లేకపోగా ఆఖరుకు మహాత్మా గాంధీ జయంతి, ఆగస్టు 15, జనవరి 26వ తేదీన, ముఖ్యమైన సందర్భాలలో పోలీసులు మద్యందుకాణాలను మూసివేయాలని ఆదేశించినపుడు కూడా ఈ బెల్టు షాపుల్లో మద్యం లభిస్తుండడంతో ఎనీటైం మద్యం అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ విషయంలో కూడా ప్రజల వినతులను అబ్కారీ, పోలీసు శాఖలు పట్టించుకోవడం లేదు.

పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద సమస్యలు అన్నీ ఇన్నీ కావు: మామూళ్ల మత్తులో పోలీసులు, అబ్కారీ అధికారులు: ఇదిలావుండగా పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావంటే అతిశయోక్తి కాదు. మద్యం దుకాణాల న్నీ రహదారులు, జనవావాసల మధ్యనే వుండడం తెలిసిందే. ఇంతకు ముందు కేవలం మద్యం కొనేందుకు వచ్చే మందు బాబులు ఇప్పుడు దర్జాగా మద్యం సేవించేం దుకు వస్తూ గంటల తరబడి న్యూసెన్స్ సృష్టిస్తున్నారు. పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద ఉదయం 11 గంటల నుంచి మందు బాబుల సందడి మొదలవుతుంది. మద్యం దుకాణాల పనివేళలు ఉదయం పది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వుండడం తెలిసిందే. ఉదయం పది గంటలకు మద్యం దుకాణాలు తెరి చినా 11 గంటల తరువాతే మందు బాబుల ఆగమనం మొదలవుతుంది. ఇక్కడకు వస్తున్న మందు బాబుల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపైనే వస్తున్నారు. ఇంకొంద రు కార్లలోనూ వస్తున్నారు. ఇక్కడకు వస్తున్న మందు బాబులు తమ వాహనాలను రోడ్లపై లేదా సమీపంలోని కాలనీ వాసుల ఇళ్ల ముందు పార్కింగ్ చేస్తున్నారు. ఈ వాహనాలు గంటల తరబడి అక్కడే వుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు రోడ్లపై వెళ్లే ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక మందు బా బుల గోల అంతా ఇంతా కాదు. మద్యం తాగుతూ గోల చేయడం, సిగరెట్లు కాల్చడం, రోడ్లపై వెళుతున్న మహిళలపై అసభ్యకరంగా కామెంట్లు చేయడం, వెకిలి చేష్టలతో ఇబ్బందులకు గురి చేయడం నిత్యకృత్యంగా మారింది. కొన్నిసార్లు మందు బాబులు స్థానికులతో గొడవలు పడ్డ ఉదంతాలు కూడా వున్నాయి. పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద నిబంధనలు ఎక్కడా అమలు కాకున్నా ఈ విషయంలో పోలీసులు కానీ అబ్కారీ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి వల్ల ఇతరులు ప్రమాదాల బారిన పడుతున్న ఉదంతాలు కూడా వున్నాయి.

ఇక్కడ డ్రంకన్ డ్రైవ్ చేబట్టండంటున్న స్థానికులు....పట్టించుకోని పోలీసులు: కాగా బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా ఇతరుల వాహనాలలో మందు బాబులను క్షేమంగా పంపేందుకు ఏర్పాట్లు చేసిన అబ్కారీ, పోలీసు శాఖలు పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల విషయంలో వీటిని అమలు చేయక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లలో ఎక్కువ మోతాదులో మద్యం సేవించిన వారి విషయంలో పోలీసు, అబ్కారీ శాఖలు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఇదే పర్మిట్ రూంల విషయంలో అబ్కారీ, పోలీసు శాఖలు చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పర్మిట్ రూంల వద్ద మద్యం సేవించేందుకు వస్తున్న వారిలో మెజారిటీ సంఖ్య యువతదే కావడం గమనార్హం. వీరంతా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారే కావడం గమనార్హం. వీరిలో చాలా మంది ద్విచక్ర వాహనాలపై వస్తున్నారు. చిత్తుగా మద్యం తాగిన తరువాత వీరు ప్రమాదకర పరిస్థితుల్లో వాహనాలను నడుపుతుండడం గమనార్హం. ఈ విషయంలో పోలీసుశాఖ, అబ్కారీ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం. రహదారులు, జనావాసం మధ్య వున్న పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద డ్రంకన్ డ్రైవింగ్ చేబట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నా పోలీసు శాఖ పట్టించుకోవడంలేదు. జంట నగరాలలో ఎంతో కష్టపడి మందు బాబులను పట్టుకుంటున్నామని చెప్పే పోలీసు శాఖ పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల ఆగడాలపై స్థానికుల వినతులను మాత్రం పట్టించుకోవడంలేదు. ఇక్కడ డ్రంకన్ డ్రైవింగ్ చేస్తే నిత్యం వందల సంఖ్యలో మందు బాబులు పట్టుబడతారని ఆయా ప్రాంతాల ప్రజలు అంటు న్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ ఎలా స్పందిస్తుందో? చూడాల్సి ఉంది.



బిజెపి చేతిలోంచి దేశాన్ని కాపాడటమే వామపక్షాల లక్ష్యం

26 నుంచి కేరళలో జాతీయ మహాసభలు

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం



హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : బిజెపి చేతుల్లోంచి దేశానికి విముక్తి కల్పించడమే వామపక్ష పార్టీల లక్ష్యమని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి అన్నారు. ఇందుకోసం విశాల వేదికను ఏర్పాటు చేయాలని తమ పార్టీ భావిస్తున్నదనీ, ఈనెల 26 నుంచి కేరళలో జరుగనున్న పార్టీ జాతీయ మహాసభలలో దీనిపై చర్చించి నిర్ణయం తీసు కుంటామని చెప్పారు. ఆదివారం ఇక్కడి మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందనీ, దేశ ఆర్థిక, రాజకీయ ప్రత్యా మ్నాయ విధానాలకు వామపక్ష పార్టీలే కీలకమని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ నిరుద్యోగ సమస్యను, నల్ల ధనాన్ని తెస్తానని చెప్పిగెలిచాడనీ, కానీ ఇప్పుడు మత ఘర్షణలను రెచ్చగొడుతూ వాటి ద్వారా రాజకీయ లబ్ది పొందుతున్నాడని విమర్శించారు. మోడీ వచ్చిన తరువాత అంబానీ, ఆదాని ఆస్తులు పెరిగాయి తప్ప సామాన్య ప్రజల స్థితిగతులు మారలేదనిపేర్కొన్నారు. వామపక్ష, లౌకిక వాదులు, మేధావులు అందరు కలసి ఒక వేదికను ఏర్పాటు చేస్తే సంఘ్ పరివార్‌ను ఎదుర్కోవచ్చన్నారు. మోడీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సుష్మా స్వరాజ్‌కు అత్యంత సన్నిహితుడైన లలిత్ మోడీ ఎలా పారిపోయాడో చెప్పాలని డిమాండ్ చేశారు. పీఎన్బీ కుంభకోణం గత ప్రభుత్వ హయాంలో జరిగిందని బీజేపీ దాటవేస్తోందనీ, నీవర్ మోడీ అవినీతి, కుంభకోణాల గురించి ఎన్డీయే ప్రభుత్వానికి ముందే ఫిర్యాదులు అందాయని చెప్పారు. నీవర్ మోడీ ఆయన కుటుంబ సభ్యులు దేశం విడిచి వెళ్లి పోవడా నికి బీజేపీ ప్రభుత్వమే అవకాశం కల్పించిందని ఆరోపించారు.కర్నాటకలో జనతాదళ్‌తో సిపిఐ, సీపీఎం ఉమ్మడిగా చర్చలు జరుపుతున్నాయనీ, కానీ కాంగ్రెస్, బీజేపీ రెండింటికీ వ్యతిరేకంగా నిలిస్తేనే జనతాదళ్‌తో జట్టు కడతామని స్పష్టం చేశారు. కర్నాటకలో గత ఎన్నికలలో గెలిచిన తరువాత జనతాదళ్ నేత కుమారస్వామి బీజేపీతో కలసి పోయారని అందుకే ఆచితూచి వ్యవహరిస్తున్నామని సురవరం స్పష్టం చేశారు.

‘పర్మిట్ రూమ్’లను అదుపు చేయలేరా?

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బం జారాహిల్స్, జూబ్లీహిల్స్ పరిధుల్లో గల పబ్‌లలో జరుగు తున్న అడ్డగోలు వ్యవహారాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడం హాట్ టాఫిక్‌గా మారడం తెలిసిందే. ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవింగ్ చేబడుతూ వందల స ంఖ్యలో మందు బాబులను అరెస్టు చేయడం విదితమే. ఈ సందర్భంగా మద్యం సేవించిన కొందరు హంగామా చేస్తుండగా పోలీసులు వారిని కకటాల్లో నెడుతుండడం మీడియాలో హల్‌చల్ చేయసాగాయి. అయితే కేవలం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల వైపే దృష్టి సారించిన పోలీసులు అంతకన్నా ఎక్కువ ప్రమాదకరంగా మారిన పర్మిట్ రూం కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల హంగామా గురించి పట్టించుకోక పోవడంపై ఆయా ప్రాంతాల ప్రజల నుంచి విమర్శలు పెరుగుతున్నాయి. పబ్‌లతో పోలిస్తే పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల హల్‌చల్, ఆగడాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మొత్తం మీద 437 మద్యం దుకాణాలు వుండగా దాదాపు అన్నింటికి పర్మిట్ రూంలు వుండడం గమనార్హం. ఒక ప్పుడు మద్యం విక్రయాలు మాత్రమే జరిగే వైన్ షాపుల్లో నేడు పర్మిట్ రూంల కారణం గా మందు బాబులు చిత్తుగా తాగుతూ రోడ్లపై చిందులు వేస్తూ ఇష్టారాజ్యంగా వాహ నాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్న ఘటనలు, ఇతరులను ప్రమాదంలో నెడుతున్న ఉదంతాలు అంతకంతకూ పెరిగి పోతున్నాయి. ఉదయం 11 గంటల నుంచి మొదలయ్యే మందు బాబుల ఆగడాలు అర్థరాత్రి 12 గంటల వరకు కొనసాగుతుండడం స్థానిక బస్తీ వాసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. మందు బాబులు చాలాచోట్ల తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నా, తూ లుతూ వాహనాలను నడుపుతూ ఆయా ప్రాంతాలలో ఇక్కట్లు కలుగచేస్తున్నా పోలీ సులు కానీ అబ్కారీశాఖ అధికారులు కానీ పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఇక మద్యం దుకాణాలకు అనుబంధంగా వున్న బెల్టు దుకాణాల వద్ద 24 గంటలు మందు బాబుల సందడి వుంటోంది. ఇది ఆయా ప్రాంతాల ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. మందు బాబుల భరతం పట్టేందుకు పోలీసు శాఖ నిర్వహిస్తున్న డ్రంకన్ డ్రైవింగ్ పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద నిర్వహిస్తే నిత్యం వందల సంఖ్యలో యువకులు పట్టుబడే వీలుందని ప్రజలు పోలీసులకు వేడుకుంటున్నా ఎలాంటి ఫలితం వుండడం లేదు.

మద్యం దుకాణాల్లో కేవలం మద్యం విక్రయాలు మాత్రమే జరగాలి, ఇక్కడ ఎవరూ మద్యం సేవించేందుకు వీల్లేకుండా సర్కారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. మద్యం ద్వారా వస్తున్న ఆదాయమే సర్కారుకు ప్రధాన ఆదాయ వనరుగా కాకూడదు. అమా యకుల ప్రాణాలను హరిస్తున్న మద్యం మహమ్మారిని సమూలంగా రూపుమాపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. మద్యం దుకాణాల విషయంలో హైకోర్టు కొన్నేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలు ఇవి. మద్యం దుకాణాల వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు పడు తున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసిందని న్యాయ నిపు ణులు చెప్పారు. హైకోర్టు వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లుగా అబ్కారీ శాఖ కార్యాలయంలో మద్యం సేవించడం ప్రమాదకరం, దీనిని నిషేధించేందుకు అందరి సహకారం కావాలి అనే నినాదాలు గోడలపై కనిపిస్తాయి. అయితే హైకోర్టు వ్యాఖ్యలను మొదట్లో ఉమ్మడి ఎపి సర్కారు ఆ తరువాత తెలంగాణ సర్కారు తమదైన శైలిలో పక్కదారి పట్టించాయి. మొదట్లో గ్రామీణ ప్రాంతాలకే పరిమి తమైన పర్మిట్ రూంలను కొన్నేళ్లుగా పట్టణ ప్రాం తాలకు కూడా విస్తరించాయి. బార్ అండ్ రెస్టారెంట్లకు అనుమతుల కోసం దాదాపు కోట్లాది రూపాయలు వ్యయం అవుతుండడంతో చాలా మంది మద్యం వ్యాపారులు తక్కువ ఖర్చుతో కూడిన పర్మిట్ రూంల వైపు మళ్లారు. హైదరాబాద్ రెవెన్యూ జిల్లా పరిధిలో 183 మద్యం దుకా ణాలు వుండగా శివారు ప్రాంతాలు విస్తరించి వున్న రంగారెడ్డి జిల్లా పరిధిలో 354 మద్యం దుకాణాలు వున్నాయి. ఇందులో దాదాపు అన్నింటికి పర్మిట్ రూంలను అబ్కారీ శాఖ మంజూరు చేసింది. పర్మిట్ రూంలు లేని సమయంలో మద్యం వ్యాపారులు తమ వద్దకు వచ్చే వారికి కేవలం మద్యం మాత్రమే విక్రయించే వారు. మ ద్యం సేవించేందుకు అనుమతి ఇచ్చేవారు కాదు. దీనివల్ల మద్యం దుకాణాల వద్ద పెద్దగా గొడవలు జరిగేవి కావు. అయితే మద్యం దుకాణాలకు పర్మిట్ రూంలు మంజూరయ్యాక అన్ని మద్యం దుకాణాలు మినీ బార్‌లుగా మారాయని చెప్పాలి. మద్యం సేవించే వారికి కావాల్సిన తినుబండారాలను అక్కడే వండి వారిస్తుం డడం విశేషం. ఇందుకోసం శాఖాహారం, మాంసాహారం వంటలు చేసే వారిని ప్రత్యేకంగా నియమిస్తున్న మద్యం వ్యాపారులు కూడా వుండడం గమనార్హం. ఇక మద్యం దుకాణా లకు అనుబంధంగా వున్న బెల్టు దుకాణాల వద్ద 24 గంటల పాటు మందు బాబుల హడావిడి వుంటోంది. బెల్టు దుకాణాల వద్ద పగలు, రాత్రి అనే తేడా లేకపోగా ఆఖరుకు

ఉదయం 11గంటల నుంచి అర్థరాత్రి వరకుమందు బాబుల ఆగడాలు
బెల్టు దుకాణాల వద్ద 24 గంటలు సందడే సందడి

మహాత్మా గాంధీ జయంతి, ఆగస్టు 15, జనవరి 26వ తేదీన, ముఖ్యమైన సందర్భాలలో పోలీసులు మద్యందుకాణాలను మూసివేయాలని ఆదేశించినపుడు కూడా ఈ బెల్టు షాపుల్లో మద్యం లభిస్తుండడంతో ఎనీటైం మద్యం అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ విషయంలో కూడా ప్రజల వినతులను అబ్కారీ, పోలీసు శాఖలు పట్టించుకోవడం లేదు.

పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద సమస్యలు అన్నీ ఇన్నీ కావు: మామూళ్ల మత్తులో పోలీసులు, అబ్కారీ అధికారులు: ఇదిలావుండగా పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావంటే అతిశయోక్తి కాదు. మద్యం దుకాణాల న్నీ రహదారులు, జనవాసాల మధ్యనే వుండడం తెలిసిందే. ఇంతకు ముందు కేవలం మద్యం కొనేందుకు వచ్చే మందు బాబులు ఇప్పుడు దర్జాగా మద్యం సేవించేం దుకు వస్తూ గంటల తరబడి న్యూసెన్స్ సృష్టిస్తున్నారు. పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద ఉదయం 11 గంటల నుంచి మందు బాబుల సందడి మొద లవుతుంది. మద్యం దుకాణాల పనివేళలు ఉదయం పది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వుండడం తెలిసిందే. ఉదయం పది గంటలకు మద్యం దుకాణాలు తెరి చినా 11 గంటల తరువాతే మందు బాబుల ఆగమనం మొదలవుతుంది. ఇక్కడకు వస్తున్న మందు బాబుల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపైనే వస్తున్నారు. ఇంకొంద రు కార్లలోనూ వస్తున్నారు. ఇక్కడకు వస్తున్న మందు బాబులు తమ వాహనాలను రోడ్లపై లేదా సమీపంలోని కాలనీ వాసుల ఇళ్ల ముందు పార్కింగ్ చేస్తున్నారు. ఈ వాహనాలు గంటల తరబడి అక్కడే వుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు రోడ్లపై వెళ్లే ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక మందు బా బుల గోల అంతా ఇంతా కాదు. మద్యం తాగుతూ గోల చేయడం, సిగరెట్లు కాల్చడం, రోడ్లపై వెళుతున్న మహిళలపై అసభ్యకరంగా కామెంట్లు చేయడం, వెకిలి చేష్టలతో ఇబ్బందులకు గురి చేయడం నిత్యకృత్యంగా మారింది. కొన్నిసార్లు మందు బాబులు స్థానికులతో గొడవలు పడ్డ ఉదంతాలు కూడా వున్నాయి. పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద నిబంధనలు ఎక్కడా అమలు కాకున్నా ఈ విషయంలో పోలీసులు కానీ అబ్కారీ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. మద్యం సేవించి వాహ నాలు నడుపుతున్న వారి వల్ల ఇతరులు ప్రమాదాల బారిన పడుతున్న ఉదంతాలు కూడా వున్నాయి.

ఇక్కడ డ్రంకన్ డ్రైవ్ చేబట్టండంటున్న స్థానికులు....పట్టించుకోని పోలీసులు: కాగా బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా ఇతరుల వాహనాలలో మందు బాబులను క్షేమంగా పంపేందుకు ఏర్పాట్లు చేసిన అబ్కారీ, పోలీసు శాఖలు పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల విషయంలో వీటిని అమలు చేయక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లలో ఎక్కువ మోతాదులో మద్యం సేవించిన వారి విషయంలో పోలీసు, అబ్కారీ శాఖలు ఎన్నో జాగ్రత్తలు తీసుకుం టున్నాయి. ఇదే పర్మిట్ రూంల విషయంలో అబ్కారీ, పోలీసు శాఖలు చూసీచూడనట్లు వ్యవహ రిం చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పర్మిట్ రూంల వద్ద మద్యం సేవించేందుకు వస్తున్న వారిలో మెజారిటీ సంఖ్య యువతదే కావడం గమనార్హం. వీరంతా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారే కావడం గమనార్హం. వీరిలో చాలా మంది ద్విచక్ర వాహనాలపై వస్తున్నారు. చిత్తుగా మద్యం తాగిన తరువాత వీరు ప్రమాదకర పరిస్థితుల్లో వాహనాలను నడుపుతుండడం గమనార్హం. ఈ విషయంలో పోలీసుశాఖ, అబ్కారీ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం. రహదారులు, జనావాసం మధ్య వున్న పర్మిట్ రూంలున్న మద్యం దుకాణాల వద్ద డ్రంకన్ డ్రైవింగ్ చేబట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నా పోలీసు శాఖ పట్టించుకోవడంలేదు. జంట నగ రాలలో ఎంతో కష్టపడి మందు బాబులను పట్టుకుంటున్నామని చెప్పే పోలీసు శాఖ పర్మిట్ రూంలు కలిగిన మద్యం దుకాణాల వద్ద మందు బాబుల ఆగడాలపై స్థానికుల వినతులను మాత్రం పట్టించుకోవడంలేదు. ఇక్కడ డ్రంకన్ డ్రైవింగ్ చేస్తే నిత్యం వందల సంఖ్యలో మందు బాబులు పట్టుబడతారని ఆయా ప్రాంతాల ప్రజలు అంటు న్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ ఎలా స్పందిస్తుందో? చూడాల్సి ఉంది.



నేడు కోస్గిలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

కోస్గి,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: కొడంగల్ నియోజకవర్గం లోని కోస్గి మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన బీటీరోడ్లకు పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి జితేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ పట్నం నరేం దర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలు విచ్చేయుచున్నట్లు మండల టీఆర్‌ఎస్ అధ్యక్షులు అన్నకిష్టప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకర్గంలోని ప్రజాప్రతి నిధులు, నాయ కులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అనుమానాస్పద స్థితిలో ఎంబిఎ విద్యార్థిని ఆత్మహత్య

లైవ్‌లో ప్రియుడితో వీడియోకాల్ మాట్లాడుతూ..



ఆత్మహత్య చేసుకున్న హనీషాచౌదరి(ఫైల్)

హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: నేటి యువతను మంచి చదువులు చదివించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు చిన్నతనం నుండే ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి మంచి చదువులు చదివిస్తూ యవ్వన ప్రాయంకు వచ్చేసరికి యువతీ, యువకులు ప్రాణాల విషయంలో మూర్ఖంగా ఆలోచిస్తూ ఆత్మహత్యలు చేసుకుని కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. నగర శివారు ప్రాంతం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధి కొంపల్లిలోని శివశివాని విద్యాస ంస్థలలో విద్యనభ్యసిస్తున్న ఓ ఎంబీఏ విద్యార్థిని శనివారం అర్ధరాత్రి తాను ఉంటున్న వసతి గృహంలోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాలలోకి వెళితే అనంతపురం జిల్లాకు చెందిన రం గయ్యచౌదరికి ఇద్దరు కుమార్తెలు. ఒక కుమార్తె కొంపల్లి లోని శివశివాని కళాశాలలో ఎంబిఎ రెండవ సంవత్సరం చదువుతున్న హనీషాచౌదరి(22) ఒక సంవత్సరం నుండి తన తోటి విద్యార్థి అయిన దీక్షిత్‌పటేల్ ఇరువురు ప్రేమలో పడ్డారు. ఈక్రమంలో శనివారం అర్ధరాత్రి 1:30గంటల ప్రాంతంలో హనీషాచౌదరి తను ప్రేమిస్తున్న దీక్షిత్‌పటేల్‌కు వీడియోకాల్ మాట్లాడి ఆత్మహత్య చేసుకుంటున్నానని ప్రేమించిన వ్యక్తికి చెప్పి వెంటనే తన గదిలో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అప్పటి వరకు వీరిద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, వీడియోకాల్ కొన సాగాయి. హనీషాచౌదరి నుండి ఫోన్‌లో రెస్పాన్స్ రాకపో వడంతో మేడ్చల్‌లో నివాసముండే దీక్షిత్‌పటేల్ హుటా హుటిన దిచక్రవాహనంపై కొంపల్లి చేరుకుని హాస్టల్‌లో నిద్రిస్తున్న వారిని లేపడం కేకలు వేశాడు. ఇంతలో విద్యా ర్థులు వార్డెన్ హేమశ్రీ బయటకు వచ్చి విషయం తెలుసు కుని గది తలుపులు పగలకొటి చూడగా తను చున్నీతో ఉరివేసుకుని ఫ్యాన్‌కు వేలాడుతుంది. వెంటనే హాస్టల్ వార్డెన్ స్థానిక ఆసుపత్రికి తరలించడగా హనీషా అప్పటికే మృతిచెందింది. ఈమేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ వెంకటేశం తెలిపారు.

బిజెపి చేతిలోంచి దేశాన్ని కాపాడటమే వామపక్షాల లక్ష్యం

26 నుంచి కేరళలో జాతీయ మహాసభలు
సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం



హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : బిజెపి చేతుల్లోంచి దేశానికి విముక్తి కల్పించడమే వామపక్ష పార్టీల లక్ష్య మని సీపీఐ జాతీయ ప్రధాన కార్య దర్శి సురవరం సుధాకరరెడ్డి అన్నారు. ఇందుకోసం విశాల వేదికను ఏర్పాటు చేయాలని తమ పార్టీ భావిస్తున్నదనీ, ఈనెల 26 నుంచి కేరళలో జరుగనున్న పార్టీ జాతీయ మహాసభలలో దీనిపై చర్చించి నిర్ణయం తీసు కుంటామని చెప్పారు. ఆదివారం ఇక్కడి మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందనీ, దేశ ఆర్థిక, రాజకీయ ప్రత్యా మ్నా య విధానాలకు వామపక్ష పార్టీలే కీలకమని వ్యాఖ్యా నించారు. ప్రధాని మోడీ నిరుద్యోగ సమస్యను, నల్ల ధనా న్ని తెస్తానని చెప్పిగెలిచాడనీ, కానీ ఇప్పుడు మత ఘర్షణ లను రెచ్చగొడుతూ వాటి ద్వారా రాజకీయ లబ్ది పొందుతు న్నాడని విమర్శించారు. మోడీ వచ్చిన తరువాత అంబానీ, ఆదాని ఆస్తులు పెరిగాయి తప్ప సామాన్య ప్రజల స్థితిగ తులు మారలేదనిపేర్కొన్నారు. వామపక్ష, లౌకిక వాదులు, మేధావులు అందరు కలసి ఒక వేదికను ఏర్పాటు చేస్తే సంఘ్ పరివార్‌ను ఎదుర్కోవచ్చన్నారు. మోడీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సుష్మా స్వరాజ్‌కు అత్యంత సన్నిహితుడైన లలిత్ మోడీ ఎలా పారిపోయాడో చెప్పాలని డిమాండ్ చేశారు. పీఎన్బీ కుంభ కోణం గత ప్రభుత్వ హయాంలో జరిగిందని బీజేపీ దాటవే స్తోందనీ, నీవర్ మోడీ అవినీతి, కుంభకోణాల గురించి ఎన్డీయే ప్రభుత్వానికి ముందే ఫిర్యాదులు అందాయని చెప్పారు. నీవర్ మోడీ ఆయన కుటుంబ సభ్యులు దేశం విడిచి వెళ్లి పోవడా నికి బీజేపీ ప్రభుత్వమే అవకాశం కల్పిం చిందని ఆరోపించారు.కర్నాటకలో జనతాదళ్‌తో సిపిఐ, సీపీఎం ఉమ్మడిగా చర్చలు జరుపుతున్నాయనీ, కానీ కాం గ్రెస్, బీజేపీ రెండింటికీ వ్యతిరేకంగా నిలిస్తేనే జనతాదళ్‌తో జట్టు కడతామని స్పష్టం చేశారు. కర్నాటకలో గత ఎన్ని కలలో గెలిచిన తరువాత జనతాదళ్ నేత కుమారస్వామి బీజేపీతో కలసి పోయారని అందుకే ఆచితూచి వ్యవహరి స్తున్నామని సురవరం స్పష్టం చేశారు.

ఐదవ విడతలోనైనా రైతులకు నీరందేనా?

చివరి ఆయకట్టు వరకు నీరేది..?
50శాతం రైతులకు నీరందక ఆందోళనలో రైతులు
ప్రజాప్రతినిధుల మాటలు నీటిమీద రాతలు గానే మిగిలాయని అంటున్న రైతులు

ప్రభాతవార్త - ప్రతినిధి, పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లాలోని ఆయా మండలాల్లో ఎస్సారెస్పీ ద్వారా చివరి ఆయకట్టుకి ప్రతిష్టాత్మకంగా నీరు అందిస్తామం టున్న పాలకులు, ప్రభుత్వ అధికారుల మాటలు నీటిమీద రాతలు గానే మిగిలాయి. రైతుల శ్రేయస్సును కాంక్షించి నీరు విడుదల చేయవలసిన సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని ఆయా మండలాల్లో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతన్న కంట్లో కన్నీరు మిగిలిస్తున్నాయి. ఇకనైనా చివరి ఆయకట్టు వరకు నీరందిస్తారన్న ఆశలు రైతుల్లో ఆశలుగానే మిగిలిపోతున్నాయని ఇప్పటివరకు 50శాతం రైతులకు నీరందక పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతుల శ్రేయస్సును కాంక్షించి ప్రతిపక్షాలు చేసిన ఉద్యమాలు పాలకులు చెవిన పడలేదు. అధికారులు, పాలకుల హామీలు సైతం హామీలు గానే మిగిలాయి. దీంతో పెద్దపల్లి జిల్లా రైతంగాం చివరి ఆయకట్టుకి నీరు ఎప్పుడు అందుతుందనే కళ్లలో ఒత్తులు వేసుకొని చూస్తున్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు చివరి ఆయకట్టు వరకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

వార్త

మూర్ఖుడు ఏదో దూరాన సుఖం ఉందని నమ్ముతాడు. వివేకవంతుడు అది తన పాదాల దగ్గరే ఉందని భావిస్తాడు.

-జేమ్స్ ఒపెన్ హేమ్

జీవిత విలువలు నేర్పని చదువులు



ఈదర శ్రీనివాసరెడ్డి
ప్రిన్సిపాల్

మనదేశంలోని విద్యా వ్యవస్థ ఆందోళన కలిగిస్తోందని మైక్రోసాఫ్ట్ అధినేత, రెండు దశాబ్దాల పాటు ప్రపంచ కుబేరుడుగా కొనసాగి, ప్రస్తుతం సామాజిక కార్యక్రమాలతో అందరిదృష్టి ఆకర్షిస్తోన్న బిల్‌గేట్స్ వాఖ్యలు అంతగా మన విద్యావేత్తలను, నాయకులను అధికారులను కదిలించకపోవచ్చు. ఎందుకంటే ఇంత కంటే ఘోరాలు, నిత్యం జరిగే విద్యార్థుల ఆత్మహత్యలు వంటి సంఘటనలు, వార్తలు వ్యాఖ్యలతో వాళ్ల గుండెలు బండబారిపోయాయి. మన కార్పొరేట్‌కళాశాలలు ర్యాంకులు రాలేదని, తెలివిగల విద్యార్థులు తమ చేయి దాటిపోతున్నారని ఆందోళన చెందుతున్నారు. మీడియాలో యాగియాగి చేస్తున్నారుకాని విద్యార్థుల ఆత్మహత్యలపై ఒక్కరు కూడా ఏనాడు పెదవి విప్పిన పాపాన పోలేదు. విద్యార్థుల ఆత్మహత్యలపై నియమించిన పెద్దల కమిటీ తప్పంతా తల్లిదండ్రులదే అని ఏకపక్ష తీర్పు బహుశా బిల్‌గేట్స్‌కు తెలిసుండకపోవచ్చు. తెలిసుంటే సిగ్గుతో తలవంచుకునేవాడు. ఒకప్పుడు విద్యావేత్తలు, సామాజికవేత్తలు, పరోపకారుల చేతుల్లో నడిచే విద్యాసంస్థలు వ్యాపారవేత్తల చేతుల్లోకి వెళ్లడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందనేది నిజం. చదువు విలువ తెలియని వాళ్లు కేవలం లాభాపేక్షతో, వ్యాపార దృక్పథంతో సంస్థను నడపడం వల్ల విద్యావ్యవస్థ నిజమైన లక్ష్యాలు నీరుగారి తరాల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. కేవలం లెక్కలు, ఫిజిక్సు, రసాయనశాస్త్రాల్లో నిష్ణాతుడైనంత మాత్రాన జీవితంలో ఎదగలేడు. మనుషులతో ఎలా మసలుకోవాలో ఈ తరానికి తెలియదు. చరిత్రను ఔపోసన పట్టినంత మాత్రాన సామాజిక సమస్యలపై అవగాహన రాదు. కేవలం మార్కులు, ర్యాంకులు అని నేర్పుతున్నారు గాని, జీవితం విలువలు నేర్పడం లేదు. అందుకనే చిన్న చిన్న సమస్యలను భూతద్దంలో నుంచి చూస్తూ వాటికి పరిష్కారాలు లేవనుకుని భయపడి మృత్యువును ఆశ్రయిస్తున్నారు. ఈ మధ్య విదేశాల్లోని ఓ కళాశాలలో వృత్తినైపుణ్యాల మీద ఆరు నెలలు శిక్షణ నిచ్చారు. ఇందులో ఆశ్చర్యమేముందనిపించవచ్చు. శిక్షణనిచ్చింది విద్యార్థినీ విద్యార్థులకు కాదు, కోతులకు. ఈ ఆరునెలల కాలంలోకాపు కొచ్చిన కొబ్బరికాయలను చెట్లపై నుంచి కోయడానికి కావలసిన శిక్షణను మూడు దశలలో అందించారు.

ఒక మగ మనిషి ఒక రోజులో 200-300 కొబ్బరికాయలు దింపగలిగితే, శిక్షణ తీసుకున్న ఒక కోతి వెయ్యి కాయలు దించగలిగింది. కేవలం సామర్థ్యం విషయంలోనేకాక మానవ సహజమైన బలహీనతలేవీ వాటికి లేకపోవడం, ఆశలు, అధిక వేతనాలు, పదోన్నతులు వంటివేవి అవి ఆశించకపోవటం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఈ పరిణామం పలు ఆలోచనలకు దారితీస్తోంది. నేటి విద్యావ్యవస్థకు, యువతకు అందుతున్న ఉపాధికి మధ్య అంతరాలకు అద్దం పెడుతోంది. దారి తప్పిన మన విద్యావిధానమే ప్రస్తుత పెడధోరణులకు ప్రధాన కారణం. నేడు విద్యాలయం అనే పేరు బదులు విద్యాపరిశ్రమ అనే పేరే ఎక్కువగా వాడుకలోకొస్తోంది. ప్రపంచీకరణలో అన్నీ వినియోగవస్తు దృక్పథంతో చూడటం మొదలయ్యాక, కేవలం లాభాపేక్షతోనే విద్యాసంస్థలు నడుపబడుతున్నాయి. విద్యాభ్యాసం అంటే మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని జరుగుతున్న పరిణామాల్ని సరైన మార్గంలో ఆకళింపు చేసుకోవడానికి కావలసిన మేధస్సు, పరిణితి, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడాలి. కాని మనదేశంలో మాత్రం విద్యాభ్యాసం అంటే కేవలం ఉపాధి చూపే మార్గం మాత్రమే. దీనివల్ల అటు చదువులో ఇటు ఉద్యోగాల్లో అనారోగ్యకరమైన వాతావరణం నెలకొని, విపరీతమైన పోటీతత్వం వల్ల వారిలో స్వార్థం వెర్రితలలు వేస్తోంది. ఇటువంటి స్వార్థపు ఆలోచనల్లోనే వారి జీవితం ఎదగటం వల్ల ప్రతిదాన్ని రూపాయిలతోనే కొలిచి చూడటానికి అలవాటుపడుతున్నారు.

దీనికంతటికి మూలకారణం భ్రష్టుపట్టిన మన ఉన్నత విద్య అనే వారున్నా, అంతకుముందే పాఠశాలస్థాయిలోనే ఈ తెగులు మొదలయ్యిందని చెప్పవచ్చు. మనదేశంలో వేళ్లానికుని ఉన్నవర్ణ వ్యవస్థ విద్యావ్యవస్థలోకి కూడా ప్రవేశించిందని చెప్పవచ్చు. ఇంజనీరింగు, విజ్ఞానశాస్త్రాలు వంటి కోర్సుల్లో చేరే విద్యార్థులను అగ్రవర్ణాలకు చెందిన విద్యార్థులుగా పరిగణిస్తూ చరిత్ర, భూగోళం వంటి సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేసే వారిని అంటరాని వారిగా పరిగణిస్తోంది నేటి సమాజం. న్యాయ, వాణిజ్య శాస్త్రాలను అభ్యసించేవారిని మధ్యతరగతి వర్ణాలుగా పరిగణించబడుతున్నారు. ప్రతి ప్రతిభగల విద్యార్థికి తనకంటూ కొన్ని ఆలోచనలూ, ఆశయాలు ఉంటాయి.కాని వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం ఐదంకెల జీతం సంపాదించి పెట్టే కోర్సులవైపు నెట్టబడుతున్నారు.చివరకు ప్రతిభలో వెనుకబడిన వారు సామాజిక, మానవీయ శాస్త్రాలవైపు మొగ్గుచూపుతున్నారు. సామాజిక, మానవీయ శాస్త్రాల్లో డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నవారికి ఉద్యోగం కూడా ఈరోజున దొరకని పరిస్థితివుంటే ఐటిలో కేవలం డిప్లొమా సాధించిన వారికి ఐదంకెల జీతం లభిస్తోంది. ఇటువంటి పరిణామాల వల్ల విద్యార్థుల్లో కేవలం సంపాదనపై మాత్రమే దృష్టితో ఎదిగే ఆలోచనల వల్ల ప్రతి దానిని రూపాయలతో కొలిచి చూడటానికి అలవాటుపడుతున్నారు. దీని వల్ల తమపై తాము నియంత్రణ కోల్పోయి కోరికల వెంట పరిగెడుతూ గెలుపు ఆటలో అలసిపోతున్నారు. ఈ విపరీత పోకడలకు విద్యార్థులకన్నా వారి తల్లిదండ్రులనే ఎక్కువగా తప్పుపట్టాల్సి వస్తుంది. మనదేశంలోని మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రుల విద్యాభ్యాసం, ఉన్నత ఉద్యోగానికి రాచమార్గం అనే ఆలోచనలతోనే ఉంటారు. ఉపాధి చూపని విద్యవైపు ఏ తల్లిదండ్రి కన్నెత్తి కూడా చూడట్లేదు. కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, తత్వశాస్త్రం వంటి వాటిని కనీసం అభిరుచి కోసం అభ్యాసం చేద్దామనే ఆలోచన చేయడానికి కూడా వెనుకాడుతున్నారు. విద్యాభ్యాసం మనిషి పరిపూర్ణుడిగా ఎదగడానికి, వివేకవంతుడవ్వడానికి, తనలోని అజ్ఞానాన్ని రూపుమాపుకోవడానికి ఉపయోగపడుతుంది అనే ఆలోచన వీరెవ్వరూ చేయట్లేదు. ఈ పరిణామాల వల్ల దేశంలో అవసరానికి మించి ఇంజనీర్లు, ఎంబిఏ గ్రాడ్యుయేట్లు, కామర్సు గ్రాడ్యుయేట్లు ఈ విద్య పరిశ్రమల నుంచి ఉత్పత్తి చేయబడుతున్నారు. చివరకు వీరందరూ, వీరు చదివిన చదువుకు ఎటువంటి సంబంధంలేని వృత్తుల్లో స్థిరపడుతున్నారు. నిజానికి మనదేశానికి నిపుణులైన ఇంజనీర్లు, వైద్యులు, మేనేజర్ల కొరత ఇప్పటికీ వుంది. ఒక ఉత్తేజపూరితమైన సమాజానికి విభిన్నంగా, వినూత్నంగా ఆలోచించ గల నాయకులు దొరికినప్పుడు పరిపూర్ణత సిద్ధిస్తుంది. వివిధ కోణాల్లో విభిన్నంగా స్వేచ్ఛగా ఆలోచించగల రాజనీతిశాస్త్రజ్ఞులు, తత్వవేత్తలు, ఆర్థికవేత్తలు, కవులు, కళాకారులు ఈ సమాజానికి నేడు అవసరం.

స్వేచ్ఛాయుతమైన, ఉదారవిద్యావిధానాన్ని వ్యతిరేకించే నేటి సమాజంలో స్వతఃసిద్ధమైన తెలివితేటలను వెలికితీయడం కొద్దిగా కష్టమైనపనే. కేవలం బట్టీపట్టడం, అర్థజ్ఞానం లేని అభ్యాసాల వల్ల మార్కులొస్తాయి కాని తెలివితేటలు పెంపొందవు. ఇటువంటి వాతావరణాన్ని మనదేశం నుంచి విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు అక్కడ కూడా వ్యాపితం చేస్తున్నారు. ఆచరణాత్మక, ప్రయోగాత్మక విద్యకు ప్రాముఖ్యతనిచ్చే అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో సైతం మనదేశం నుంచి వలసవెళ్లిన వారి పిల్లల వల్ల అక్కడ కూడా 'స్పెల్‌బి' 'మాథ్ బి' వంటి అనారోగ్యకర పోటీ పరీక్షల్లో పాల్గొని బహుమతులు పొందుతున్నారు తప్ప వీరి నుంచి ఎటువంటి నూతన ఆవిష్కరణలు కాని, పరిశోధనలు కాని పురుడు పోసుకోవడం లేదు. దేశాలు మారుతున్నారు కాని, ఆలోచనా విధానాలు మాత్రం మారటం లేదు. ఇవాళ్టి రోజున వెలుస్తున్న విద్యాపరిశ్రమలనబడే వ్యాపార సంస్థలు, ఎందుకూ పనికిరాని రెండవస్థాయి విద్యార్థులను సమాజం నెత్తిన రుద్దుతున్నాయి. వీరికి వివిధ అంశాలలో విడిగా శిక్షణనిస్తే గాని ఉపాధి పొందలేక పోతున్నారు. నైపుణ్యాలు కలిగిన ఒకరిద్దరూ కూడా వారి వారి అంశాల్లో ప్రతిభ చూపగలుగుతున్నారు గాని, సామాజిక, జీవన నైపుణ్యాలను మాత్రం పెంపొందించుకోలేకపోతున్నారు. కేవలం ఉపాధి మాత్రం చూపించే శిక్షణలు వ్యక్తులలో సామాజిక, నైతిక భావనలు పెంపొందించలేవు. బెర్ట్రాండ్ రస్సెల్ 'ఇన్ ప్రెయిజ్ ఆఫ్ ఐడిల్‌నెస్' అనే తన పుస్తకంలో గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ స్వేచ్ఛాయుత వాతావరణంలో, విశ్రాంత సమయాల్లోనే ప్రతిబింబించాయని వివరించాడు. న్యూటన్ మహాశయుడు, గ్రావిటీని ఒక పార్కులో కనుగొన్నాడు. రోజు పార్కులో ఒక ఆపిల్ చెట్టుకింద కూర్చుని ఆపిల్ పళ్లు కింద పడడం గమనిస్తుండేవాడు. ఒకరోజు ఆపిల్ పండు కిందే ఎందుకు పడాలి. పైకెందుకు వెళ్లదు అనే ఆలోచన చేసాడు. ఆ ఆలోచన పిచ్చి ఆలోచనగా ఆ రోజు అందరికీ అనిపించింది. కాని అదే ఆలోచన ఇంతింతై వటుడింతై అన్నట్లు ఒక గొప్ప ఆవిష్కరణకు నాందిపలికింది. ఇదే విధంగా కెప్లర్, ఆర్కిమెడిస్ వంటి ఎందరో శాస్త్రవేత్తలు విశ్రాంత సమయాల్లో స్వేచ్ఛగా ఆలోచించబట్టే గొప్పగొప్ప ఆవిష్కరణలకు నాంది పలికారు. శతాబ్దాల క్రితమే మానవ జీవితం లక్ష్య మహోన్నతనిగా ఎదగటమని అరిస్టాటిల్ మహాశయుడు చాటి చెప్పారు. ఈ ఎదుగుదల ప్రతి వైపరీత్యాన్ని సంతులనం చేసుకుంటూ సాగినప్పుడే సాధ్యపడుతుంది.

కాని మన విద్యావ్యవస్థ నేడు దీనికి విరుద్ధంగా నడుస్తోంది. కృత్రిమ మేధో రంగం అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో మన చిన్నారుల మేధస్సును దెబ్బతీసే విద్యావిధానానికి ఇకనైనా స్వస్తి పలకాలి. నిత్యనూతనంగా, కొత్త కొత్త ఆలోచనలతో మన పిల్లలు ముందుకు సాగకపోతే కృత్రిమ మేధ భవిష్యత్తులో అందించబోయే అవకాశాలను చేజేతులా జారవిడుచుకున్న వాళ్లవుతారు. శిక్షణ పొందిన కోతులకు, కృత్రిమ మేధతో నడిచే మరమనుషులకు మధ్యన మనం మనుగడ సాగించాలంటే మానవ చాతుర్యానికి పదునుపెట్టక తప్పదు.

మృత్యుపాశాలుగా మారుతున్న మూఢనమ్మకాలు


సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. రోదసీలో ప్రయోగాలు చేస్తూ ఫలితాలుసాధిస్తూ పురోగాభివృద్ధివైపు పరుగులిడుతున్నాం. అత్యాధునిక సాంకేతికతతో వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చాం. అయినా మూఢనమ్మకాల నుంచి ఇంకా కోట్లాది మంది ప్రజలు బయటపడలేకపోతుండడం అత్యంత బాధాకరం. మొన్న హైదరాబాద్‌లో ఒక పసిగుడ్డును నరబలి ఇచ్చిన విషయం వెలుగు చూడడం విస్మయమేకాదు ఆవేదన కలిగిస్తున్నది. అన్నెంపున్నెం ఎరుగని ఆ పసిగుడ్డు అమ్మఒడిలో నిద్రపోతుంటే ఎత్తుకువచ్చి దారుణంగా నరికి చంపాడొక కిరాతకుడు. మొన్న మాఘపూర్ణిమ ఎంతో పవిత్రమైందని ఒక నెలలో వస్తున్న రెండోపూర్ణిమ కావడంతో బ్లూమూన్ అంటారని, సాధారణం కంటే పెద్దగా కన్పిస్తున్నందున దాన్ని బ్లడ్‌మూన్‌గా కొందరు శాస్త్రవేత్తలు అభివర్ణించారు. ఇలాంటి ఖగోళ అద్భుతం ఒకటిన్నర శతాబ్దం తర్వాత కన్పిస్తున్నందున దీన్ని చూసి కోట్లాది మంది ఆనందోత్సాహాలతో ఆస్వాధించారు. అదే రోజు రాత్రి ఈ రాక్షసుడు నరబలికి ముహూర్తం నిర్ణయించుకున్నాడు. తన భార్యఆరోగ్యం బాగాలేదని, నరబలిఇస్తే ఆరోగ్యవంతురాలు అవుతుందని ఒక కోయదొర మాట విని ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పోలీసులు ఈ కేసును అత్యంత చాకచక్యంగా పరిశోధించి, ఛేధించి నిందితున్ని అరెస్టు చేశారు. ఈ దారుణం ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరగలేదు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌నగరంలో నడిబొడ్డున చోటుచేసుకున్నది. ఇక్కడే కాదు తెలుగు రాష్ట్రాల్లోనూ దేశవ్యాప్తంగా కూడా ఈ క్షుద్రపూజలు అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయి. చాలా వరకు వెలుగు చూడడం లేదు. ఇలాంటి క్షుద్రపూజలవల్ల నష్టపోతున్న బాధితులు కూడా సాధ్యమైనంత వరకు పెదవి విప్పడం లేదు. మారుమూల ప్రాంతాల్లో ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మంత్రాలతో జబ్బులు నయం చేస్తామంటూ వారు చేసే వికృత చేష్టలతో అమాయకులు పడుతున్న బాధలు అన్నీఇన్నీకావు. ఇష్టానుసారంగాకొట్టడం, కాళ్లకింద వేసి తొక్కడం, జుట్టుపట్టుకొని ఈడ్చడం ఒకటేమిటి ఈ పూజల పేరుతో పెట్టే బాధలు అన్నీ ఇన్నీకావు. కేవలం తమకు ఉన్న రోగాలు బాగవుతాయనే మూఢనమ్మకంతో ఇవన్నీ భరిస్తున్నారు. ఇక అప్పుడప్పుడు ఆయా ప్రాంతాల్లో ఉన్నదేవాలయాల్లో కూడా క్షుద్రపూజలు జరుగుతున్నట్లు సమాచారం. మొన్న విజయవాడ కనకదుర్గమ్మ గుడిలోఅర్ధరాత్రిపూట మూడోకంటికితెలియకుండా రహస్యంగా చేసినపూజలు ఇలాంటి కోవకే చెందినవనే ఆరోపణలున్నాయి. దానిపై దర్యాప్తు జరిగింది. అర్ధరాత్రి పూజలు జరిగిన మాట వాస్తవమేనని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. ఎందుకు చేశారు? ఎవరి కోసం చేశారు? అక్కడ దుర్గమ్మ గర్భగుడిలో ఆ అర్ధరాత్రి ఏమి జరిగిందనే విషయం ఇప్పటికీ వెలుగుచూడలేదు. గర్భగుడిలో సిసి కెమెరాలు లేవు కనుక అక్కడ ఉన్నవారు చెబితే తప్ప బయటికి వచ్చే అవకాశం లేదు. ఇలా దేశవ్యాప్తంగా ఎన్నో చోట్ల ఈ క్షుద్రపూజలు జరుగుతూనే ఉన్నాయి. మూఢవిశ్వాసాలే మృత్యుపాశాలుగా మారి పల్లెసీమల్లో రక్తాన్ని చిందిస్తున్నాయి. అమాయక ప్రజలభయసందేహాలను గుర్తించి వారి ధన,మాన,ప్రాణాలను దోచుకునేందుకు నయవం చకులు చేస్తున్న నిర్వాకం ఇది. గతంలో పార్లమెంటులో కూడా దీనిపై చర్చ జరిగింది. క్షుద్రపూజల నివారణకు ఇప్పటికే ఆయారాష్ట్రాల్లో ఉన్నచట్టాలను అమలవుతున్న తీరుతెన్నులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వం కోరింది.రెండు తెలుగురాష్ట్రాలతోపాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో క్షుద్రవిద్యల జాడ్యం ఏళ్లతరబడి పట్టిపీడిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. రెండువేల నుంచి 2012 మధ్యకాలంలో క్షుద్రపూజల్లో మూడువేలమందిని హత్యచేశారు. వారిలో అధికశాతం మహిళలే ఉన్నారు. జార్ఖండ్‌లో ఈ జాడ్యం మరింతఎక్కువగా ఉంది.చేతబడుల అనుమానంతోహత్యలుకూడా జరుగుతున్నాయి. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో పుత్రసంతానం కోసం పదకొండు మంది చిన్నారులను బలి ఇవ్వాలన్న ఒక భూతవైద్యుని సలహా మేరకు ఒక జంట పరమకిరాతకులుగా మారింది. అందులో భాగంగా అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టనపెట్టుకున్నారు. ఇక మంత్రాలతో గ్రామానికి హాని కలిగిస్తున్నారన్న నిందలు మోపి నిండు ప్రాణాలను బలితీసుకుంటున్న సంఘటనలుకూడా జరుగుతున్నాయి. ఇందులో మానవత్వం మరిచి చెట్టుకు కట్టేసి సజీవంగా తగలబెట్టిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో కూడా చోటు చేసుకున్నాయి.ఇలాంటి సంఘటనలగూర్చి పోలీసులకు సమాచారం అందితే కేసు నమోదు చేసి ఏదో నామమాత్రం దర్యాప్తుతో చేతులు దులుపుకుంటున్నారు. అందుకు కారణం గ్రామంలో ఎవరూ సహకరించకపోవడం, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలు. మూఢనమ్మకాలను నిరోధించే దిశగా జార్ఖండ్, బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు కొంత ముందడుగు వేశాయి. ఆ మేరకు చట్టాలను ప్రవేశపెట్టాయి. మంత్రగత్తె అని అనుమానించి ఏ మహిళకైనా శారీరకంగా హాని కలిగిస్తే దోషులకు ఐదేళ్ల కారాగారశిక్షపడేలా బీహార్‌లో చట్టంచేశారు. మహారాష్ట్ర కూడా మానవత్వం మరిచి కిరాతకంగా ప్రవర్తించేవారికి ఏడేళ్లు జైలుశిక్ష విధించే విధంగా చట్టం చేసింది. చట్టాలతో నిబంధనలతో ఈ మూఢనమ్మకాలను పారద్రోలడం అంతసులభం కాదనేది జరిగిన, జరుగుతున్న సంఘటనలు చెబుతున్నాయి. ఈ మూఢనమ్మకాలను విశ్వాసాలను పారద్రోలేందుకు ఈ ఘాతుకాలను నిలువరించేందుకు పాలకులు త్రికరణశుద్ధిగా కృషిచేయాలి. దేశవ్యాప్తంగా సమగ్రమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేయాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు కొంత మేరకైనా దక్కి మూఢనమ్మకాల నుంచి అమాయక ప్రజలు బయటపడతారు.

భారతదేశం అభివృద్ధిని విశ్వసిస్తుంది. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకూ కట్టుబడి ఉంటుంది.



- నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యాలే గొప్ప సంపదగా అలరారుతున్నాయి. ఆసియాతోపాటు యూరప్, ఆఫ్రికాలోనూ శాంతి విలసిల్లాలి. ఇస్లాం శాంతికి చిహ్నం.



- హసన్ రౌహానీ
ఇరాన్ అధ్యక్షుడు

కష్టాల 'సాగు'లో నలుగుతున్న రైతు

కె.రామచంద్రరావు

తొంభై మిలియన్ రైతుకుటుంబాలున్న దేశంలో దాదాపు 70 శాతం మంది నెలసరి తాము సంపాదిస్తున్న దాంట్లో చాలా ఎక్కువ మొత్తం అప్పులు తీర్చడానికే వెచ్చిస్తున్నారు. దేశంలో మొత్తం మీద రైతు ఆత్మహత్యల్లో సగానికి సగం మంది రైతులు ఆత్మహత్యలకు ఈ రుణభారమే ప్రధాన కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రైతులు రుణాలు తీర్చడంలో దక్షిణాది రైతులు విఫలం చెందడానికి ఆరోగ్యం కింద ఎక్కువ సంపాదన ఖర్చు చేయడమే ప్రధాన కారణం. దీనికోసం అదనంగా రుణాలు చేయవలసి వస్తోంది. అందువల్ల వ్యవసాయ మదుపుల కింద సరిగ్గ ఖర్చుపెట్టలేకపోతున్నారని అధ్యయనాలు వెల్లడించాయి. 2002 నుంచి 2012 వరకు ఈ దశాబ్దకాలంలో ఆరోగ్య సమస్యల పరిష్కారానికే వ్యవసాయదారులు రెట్టింపు రుణాలు చేశారు. అదే సమయంలో వ్యవసాయ పెట్టుబడులు సగానికి సగం తగ్గాయి. ఈ గణాంకాలు భారత వ్యవసాయ సంక్షోభాన్ని తెలుసుకోడానికి, అలాగే రాష్ట్రంలో రుణాల మాఫీ చేయాలన్న డిమాండ్‌కు, పంటలకు మంచి ధరలు రావాలన్న డిమాండుకు ఈ నేపథ్యమే కారణమని తెలుస్తుంది. 62.6 మిలియన్ రైతు కుటుంబాలు తాము సంపాదిస్తున్న ఆదాయంలో సగానికన్నా ఎక్కువ వైద్యానికే ఖర్చుపెట్టవలసి వస్తోంది. వీరంతా ఒక హెక్టారు లేదా అంతకన్నా తక్కువ భూమి ఉన్నవారే. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) సర్వే నిర్వహించిన సమీక్షలో ఇది వెల్లడి అయింది. దీనికి భిన్నంగా 0.35 మిలియన్ (0.39శాతం) వ్యవసాయ కుటుంబాలు 10 హెక్టార్ల కన్నా ఎక్కువ స్వంత భూమి గల రైతులు సరాసరి నెలకు రూ. 41,338 సంపాదించగా రూ. 14,447లకు మించి తమ వైద్య అవసరాలకు ఖర్చు పెడుతున్నారు. నెలవారీగా రూ. 26,891 వరకు మిగులుతోంది. దేశంలో రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి కలిగిన రైతులు 85 శాతం. అన్ని వ్యవసాయ పనులు నిర్వహిస్తుంటారు. చిన్న, మధ్యతరహా రైతుల్లో మూడోవంతు మందికన్నా మించి లేని రైతులు వ్యవస్థాపరమయిన రుణంతో సంబంధం ఉన్నవారికి రుణమాఫీతో వారికి ఎలాంటి సహకారం ఉండదు.2015లో రైతుల ఆత్మహత్యల్లో 55 శాతం ప్రధానంగా రుణభారం వల్లనే జరిగాయని పేర్కొనడమయింది. 1995 నుంచి 2015 వరకు మూడు లక్షల కన్నా ఎక్కువ మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామీణ జనాభాలో సగానికన్నా ఎక్కువ మంది ప్రయివేట్ హెల్త్‌కేర్ సర్వీస్‌లను వినియోగించుకొంటున్నారు. ప్రజారోగ్యం కన్నా నాలిగింతలు ఈ వ్యయం ఎక్కువ. 20 శాతం ఉన్న పేదకుటుంబాలకు ఈ వ్యయం 15 రెట్లు ఎక్కువ భారం అవుతుంది.ఈ మధ్యకాలంలో దశాబ్దకాలంపైగా వ్యవసాయ రంగాకి రుణాలు సగానికి సగానికి



సగం తగ్గాయి. అంటే 2002లో 58 శాతం నుంచి 2012 కు 29 శాతం తగ్గాయి. దాదాపు 48 శాతం గ్రామీణ ప్రజలు వైద్యంకోసం నగరాలకు ప్రయాణాలు చేయడమే ఎక్కువయింది.

ఇదే విధంగా నగర ప్రాంతాల్లో 25 శాతం ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాష్ట్రాల్లో 36,359 కోట్లు, 30000 కోట్ల వరకు రుణమాఫీ జరిగింది. అదే విధంగా పంజాబ్, కర్ణాటకలో పరిస్థితి కనిపిస్తోంది. దేశం మొత్తం రుణమాఫీ 3.1లక్షల కోట్లు.(49.1 బిలియన్ డాలర్ల వరకు) ఎదుర్కొంటోంది. లేదా 2016-17 స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి) 2.6శాతం వరకు ఉంటుంది. 2007లో వ్యవసాయ రుణ భారంపై జరిగిన అధ్యయనం వెల్లడించిన నివేదిక ప్రకారం ఏడెలాగున్నా రుణం అన్నది రైతుల్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యల్లో ఒక సమస్య తప్ప దేశ వ్యవసాయ సంక్షోభానికి ఇదే మూలకారణం అని స్పష్టంగా చెప్పలేమని ఆ నివేదిక వెల్లడించింది. సరాసరిన రైతు కుటుంబం తెచ్చిన అప్పు అంత అధికం కాదు. వ్యవసాయంలో స్తబ్ధత, ఉత్పత్తి పెరగడం,మార్కెటింగ్ చిక్కులు, తదితర సమస్యల తోపాటు,బతకడానికి వేరే మార్గాలు అవకాశాలు లోపించడం వంటి అంశాలను కూడా తులనాత్మకం గా పరిశీలించాల్సి ఉంది. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ హామీ ఇచ్చారు. 'దేశ ఆహార భద్రతకు వెన్నెముకలు రైతులు అయినందుకు కృతజ్ఞతలు. ఆహార భద్రత కన్నా రైతుకు ఆదాయ భద్రత కల్పించ డంపై వారికి వెన్న కాయడంపై మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందువల్ల ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల ఆవిష్కరణలకు సంబంధించి పునరాలోచించుకోవాలి.

ఇదే విధంగా వ్యవసాయ ఆదాయం రెట్టింపు కాడానికి ఏడు అంశాల వ్యూహాన్ని రేఖామాత్రంగా కేంద్ర మంత్రి ప్రకాష్ జావదేకర్ వెల్లడించారు. నీటి పారుదల, నాణ్యమైన మేలి రకాల విత్తనాల సరఫరా పంట కోతకు ముందు ఎదురయ్యే నష్టాల నివారణ తదితర అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రయత్నాలన్నీ సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ అవసరాల ధరలు పెరుగుతున్నాయి. నీటిపారుదల పెరుగుతుంది. ప్రభుత్వం సేకరించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పనలో అసంగత విధానాలు, మార్కెటింగ్ సౌకర్యాలే లేకపోవడం, శీతలగిడ్డంగులు నిర్మించకపోవడం వంటి సౌకర్యాలు కరువవుతున్నాయి. 85 శాతం మంది రైతులకు బీమా లేకపోవడం ఎన్నాళ్ల నుంచో తీరని సమస్య గా వెంటాడుతోంది. భారతదేశ వ్యవసాయ సంక్షోభం ఈవిధంగా అనేక సమస్యలతో కూడుకున్నది. ప్రతి అంశం ఒక సవాలే. అందు లో రుణమాఫీ ఒక అంశం మాత్రమే. రైతుకు సహాయం చేసేటప్పుడు రుణాలు మాఫీ చేసినంత మాత్రాన అతని బతుకు బాగుపడదు. రైతును పీడిస్తున్న ఇతర సమస్యలు కష్టనష్టాలకు కారణాలేమిటో ప్రభుత్వాలు అధ్యయనం చేసి ఆమేరకు సహకారం అందించాలి. కొన్ని కోట్ల రూపాయలు రుణమాఫీ చేసినా పెద్ద రైతులకు తప్ప కౌలు రైతులకు ఏమాత్రం ఉపయోగపడదన్నది వాస్తవమే.మరి 70 శాతం రైతులు కౌలు రైతులే వారిని ఆదుకోవాలంటే ఏం చేయాలో ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

ప్రజావాక్కు

'చదువు'కు తగిన ఫలితం లేదు

డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారిలో అనేక మందికి ఏదైనా దరఖాస్తు రాయడం తెలియదంటే ఆశ్చర్యమేస్తుంది. బ్యాంకులో డబ్బులు జమ చేయడం, డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవడం, ఓటర్లు, చలాన్‌లు నింపడం, రైల్వే రిజర్వేషన్ దరఖాస్తు పూర్తి చేయడం రానివారు అనేక మంది కనబడుతుంటారు. ఇందుకు కారణం ఆపాటి లోకజ్ఞానాన్ని కూడా పాఠశాల,కళాశాల స్థాయిలో బోధించకపోవడం,తపాల కార్యాలయంలో పొదుపు ఖాతాను ఎలా తీయాలో తెలియనివారున్నారు.ఈ పరిస్థితుల్లో పాఠశాల స్థాయిలో జనరల్ నాలెడ్జ్ అనేది ఒక సబ్జెక్టుగా ఉండడం ఎంతైనా అవసరం. లేకపోతే ఉద్యోగానికి దరఖాస్తు కూడా చేయలేని స్థితిలో డిగ్రీని చేతిలో పెట్టడం ఏం భావ్యం?సైన్స్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్ట్స్, కామర్స్,ఐ.టి చదువేదైనా ప్రతి కళాశాలలోనూ జనరల్ నాలెడ్జ్‌ను బోధించే కోర్సు లేక సబ్జెక్టు ఉండాలి.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

మాతృభాషకు తగ్గుతున్న ఆదరణ

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ తమ పరిపాలనను 80 శాతం ఆంగ్లంలోనే నిర్వహిస్తుండడం బాధాకరం. ఇందువలన దేశంలో అన్ని ప్రాంతీయ భాషలకు శాపంగా మారింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మాతృభాషాభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని ఆర్భాటంగా ప్రకటిస్తున్నా నేటికి మండల స్థాయిలో కూడా అధికారులు ఆంగ్లభాషలోనే దరఖాస్తులు తీసుకోవడం, సర్క్యులర్లు ఇవ్వడం, ఆర్డర్లు పాస్ చేయడం చేస్తున్నారు. పాలన భాష ఆంగ్లం కావడాన్ని, ప్రభుత్వాలు సైతం మాతృభాషపట్ల అనాదరణ కనబరచడం ఇత్యాది కారణాల వల్ల ప్రజలకు సహజంగానే ఆంగ్లభాష పట్ల మోజు, మాతృభాష పట్ల చులకన భావం ఏర్పడుతోంది.

-కె.రామసాయి, నల్గొండ

వాహనదారులకు ఇబ్బందులు

జంట నగరాల రోడ్లపై ఇటీవలి కాలంలో తరచుగా ఏర్పాటు చేస్తున్న స్వాగత స్తంభాలు, బ్యానర్ల మూలంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో సభలు, సమావేశాలు ఆడంబరంగా నిర్వహిస్తున్నారు. అసలే ఇరుకైన రోడ్లను స్వాగత ద్వారాలు మరింత ఇరుకు చేస్తున్నాయి. ఇందువల్ల పాదచారులు, వాహన చోదకులు అసౌకర్యానికిగురవుతున్నారు.ఇలాంటి వాటిని అరికట్టాలి.

-ఎన్.రాజేష్‌కుమార్, సికిందరాబాద్

ప్రజల ప్రాణాలకు ముప్పు

దేశంలో ఏటా విషపూరిత క్రిమిసంహారిణుల కారణంగా దాదాపు ఇరవై వేలమంది మరణిస్తున్నారని, లక్షలాది మంది పరోక్షంగా అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజా నివేదికలో పేర్కొన్న అంశాల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాలి.అన్ని నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి రక్షణలు లేకుండా ఈ తరహాలో పురుగుమందుల వినియోగం జరుగుతోందంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం, నియంత్రణా చర్యల లేమి ఏస్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. అలాగే క్రిమిసంహారిణుల మిశ్రమాలు, మోతాదులు, రసాయనాల వినియోగంలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

బస్సుల కొరత

పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న నాగార్జున సాగర్ నుండి తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు సరైనన్ని బస్సు సర్వీసులు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సాగర్ చుట్టుపక్కల21తండాలు,15 గ్రామాలు ఉన్నాయి.వేలసంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు సాగర్‌లో నివాసముంటున్నారు. ఇక్కడి నుండి ఆంధ్రకు లేక రాష్ట్రంలో ఇతర ప్రదేశాలకు తగినన్ని బస్సు సర్వీసులు లేవు.నల్గొండ, విజయ వాడ, హైదరాబాద్‌కు హైటెక్ బస్సుసర్వీసులు ఉన్నా అవి సామాన్యులకు అధిక ధరలకారణంగా అందుబాటులో ఉండడం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఆధార్‌తో అనుసంధానం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయడానికి,ఇళ్లు వ్యవసాయ భూములు, బ్యాంకు అకౌంట్లు, వంటగ్యాస్ కనెక్షన్లు, పోస్టాఫీసు అకౌంట్లు ఇలా మరికొన్ని విషయాలకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయించారు. ఇక్కడ విషయం ఏమిటంటే ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యం. ఒక్కొక్కరు రెండుమూడు ఓటర్లుకార్డులు స్వస్థలంలోనే గాక,ఇతర జిల్లాలు, పక్కరాష్ట్రాలలో కలిగిఉన్నారు. ఈ విషయం అన్ని రాజకీయ పార్టీలకు తెలుసు. ఇప్పటికైనా ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తే ఎన్నికల్లో ఎలాంటి అవతవతకలు జరగవు.

-యస్. ఉద్ధవరెడ్డి, గుంతకల్లు, అనంతపురం జిల్లా

వార్తల్లోని వ్యక్తి

డిగ్రీల డిజిపి!



డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

రాష్ట్ర ప్రభుత్వశాఖ అన్నింటిలో పోలీసుశాఖ కీలకమైనది, క్లిష్టమైనది. ప్రజాస్వామ్యానికి ప్రభుత్వం కనిపించేది 'పోలీసు' రూపంలోనే. మా చిన్నప్పుడు ' ఎర్రటోపీ'ని చూస్తేనే ఎక్కడలేని భయం. అల్లరి చేసే పిల్లలను భయపెట్టడానికి తల్లి 'అడుగో పోలీసు!' అంటే చాలూ ఆ పసివాడు భయభ్రాంతులతో తల్లిని కౌగిలించుకుంటాడు! ఇక, పెద్దవారికైనా, అప్పటిలో పోలీసు ఇంటికి వచ్చాడంటే చెమట్లే పోసేవి! 'మిమ్మల్ని ఎస్.ఐ గారు రమ్మన్నా'రని అంటే ఏమిమూడిందోనని ఇంటిల్లిపాది చచ్చినంతపని! ఇదిమా చిన్నప్పటి మాట! అయితే పల్లె ప్రజానీకం కొంత తెలివి మీరిన తరువాత పోలీసులంటే కొంతభయభ్రాంతులు తగ్గినవని చెప్పవచ్చు.అయినా,ఎస్.ఐ.గారు స్టేషన్‌కు రమ్మన్నారంటే ఇప్పుడైనా హడలే. అక్కడే మిచేస్తారో! ముఖ్యంగా పోలీసుభాష'ను ప్రయోగిస్తే స్టేషన్‌కు వెళ్లిన అనుమానితులు అవమానంతో కుంగిపోవలసిందే! ఆరితేరిన నేరస్తులతో నిజంచెప్పించాలంటే పోలీసులు వుపయోగించే భాషకు కాని, వారిపట్ల వ్యవహరించే తీరును కాని 'థర్డ్ డిగ్రీ మెజర్స్' అంటారు. మరి,బండమొండినేరస్తుడు నేరాన్ని అంగీకరించకపోతే, ఏమిచేయాలి? ఆ 'భయం వల్లనే నేరం చేసిన వారు పోలీసుల చేతిలోకి వెళ్లిన తరువాత నేరాన్ని అంగీకరిస్తారు. ఏమైనా, నేరం చేసి, పోలీసు స్టేషన్‌కు వెడితే అతని పరువు ప్రతిష్టలు గంగలో కలిసిపోతాయి. అందువల్ల, నేరం చేయకుండా వుండడం మంచిది. నేరంచేసి, ఆ తరువాత పోలీసులను నిందించి ప్రయోజనం లేదు కదా! అయితే, స్వాతంత్ర్యానంతరం పోలీసుల వ్యవహారశైలిలో చాలా మార్పువచ్చిందని చెప్పాలి. 'పీపుల్ ఫ్రెండ్లీ పోలీసు' అన్న విధానాన్ని సంస్కార,సంస్కృతీ సంపన్నులైన కొందరు ఉన్నత పోలీసు అధికారులు ప్రవేశపెట్టారు. అట్టివారిలో ఇప్పటి ఆంధ్రప్రదేశ్ పోలీసు డైరెక్టర్ -జనరల్ మన్నం మాలకొండయ్యగారొకరు. ఆయన విద్యావిజ్ఞానపిపాసి. ఎన్నెన్ని అకడమిక్ డిగ్రీలు!

డిగ్రీల పరంపర

బహుశా మాలకొండయ్యగారు సాధించినన్ని డిగ్రీలు ఏ పోలీసు అధికారికి ఉండవేమో! గుంటూరులోని జాగర్ల మూడికుప్పు స్వామి చౌదరి కళాశాలలో చదువుకున్న విద్యార్థులెందరో జీవితంలో అత్యున్నత స్థానాలను అందుకున్నారు. అట్టివారిలో మాలకొండయ్యగారొకరు. ఆయన జెకెసి కాలేజీలో ఇంటర్మీడియేట్ తరువాత బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో బి.ఎస్‌సి (వ్యవసాయం) డిగ్రీ సాధించారు. ఆ తరువాత కార్పొరేషన్ బ్యాంకులో అయిదు సంవత్సరాల పాటు వరంగల్లు, అహమ్మదాబాద్‌లలో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా పనిచేశారు. అయితే ఆయన డిగ్రీల తృష్ణ అక్కడితో సంతృప్తి కాలేదు. ఆబ్యాంకులో పని చేస్తూనే ఆయన 'లా' డిగ్రీ ఎల్ఎల్‌బి సాధించారు.ఇక, ఆయన మోజు సివిల్ సర్వీసుపై మళ్లింది. ఐపిఎస్ డిగ్రీ వచ్చింది. పోలీసు అధికారిగా ఆయన వరంగల్లు, మెదక్, గుంటూరు, తూర్పుగోదావరి, జిల్లాల్లో పనిచేశారు. పోలీసు అకాడమీ, అవినీతి నిర్మూలన శాఖలోను ఎలక్ట్రిసిటీ బోర్డులోను సమర్థంగా దక్షతతో వివిధ ప్రాంతాలలో పనిచేశారు. ప్రకాశంజిల్లాకు చెందిన ఈ అధికారి ఒకప్రక్క క్లిష్టమైన ఈ ఉద్యోగాలలో విధినిర్వహణ చేస్తున్నా ఆయనకు విద్యావిజ్ఞాన తృష్ణ చల్లారలేదు. సాంఘిక శాస్త్రంలో ఎమ్.ఏ,పి.హెచ్‌డి చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సాధించారు. అంతేనా? బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమా!ఒక పక్క క్లిష్టతరమైన ఉద్యోగాల బరువు బాధ్యతలను మోస్తూ, మాలకొండయ్యగారు ఇన్ని డిగ్రీలు ఎలా సాధించారో? ఎన్ని బాధ్యతలు నిర్వహించినా, నిరాడంబరత్వానికి, నీతినిజాయితీలకు ఆయన మారుపేరు.

తీవ్రవాదులతో పోరులో గాయాలు

1980 దశకంలో వరంగల్లులో పోలీసు అధికారిగా పనిచేస్తున్నప్పుడు తీవ్రవాదులతో జరిగిన పోరులో ఆయన గాయపడ్డారు. విధి నిర్వహణలో సమర్థంగా, నిజాయితీతో వ్యవహరించినందుకు ఆయనను ప్రభుత్వం ఉన్నత అవార్డులతో గౌరవించింది. ఆయన సతీమణి పూనం మాలకొండయ్యగారు కూడా ఐ.ఏ.ఎస్. ఆమె రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతస్థానంలో ఉన్నారు. ఉద్యోగానంతరం కూడా ఇలాంటి నిజాయితీ అధికారుల సేవలను రాష్ట్రం ప్రభుత్వం వినియోగించుకోగలదని ఆశించాలి.

'సుస్థిర రాజధాని'గా అమరావతి!

-f}ఖ్మ్ఫ్ bAత్రి చంద్రబాబు విజన్ గొప్పది -ప్రపంచ సుస్థిర అభివృద్ధి సదస్సులో అంతర్జాతీయ నిపుణుల ప్రశంస

-హరిత భవనాల అభివృద్ధిలో అమరావతికి సహకరిస్తాం: రాష్ట్ర ప్రభుత్వానికి టిఇఆర్ఐ వెల్లడి

అమరావతి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త: అమరావతి ప్రపంచంలోనే అత్యంత సుస్థిర రాజధాని నగరం కానుందని, ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఇంధన, వనరుల సంస (టీఈఆర్ఐ) కొనియాడింది. అమరావతిలో అద్భుతమైన 9నగరాలు నిర్మించనున్నారని, ఇందు కోసం ఏపీ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోందని ప్రశంసించింది. ఢిల్లీలో నిర్వహించిన ప్రపంచ సుస్థిర అభివృద్ధి సదస్సు (డబ్ల్యూఎస్డీఎస్)2018లో టీఇఆర్ఐ అమరావతి అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించింది. దేశంలో వేగంగా పెరిగిపోతున్న పట్టణీకరణ వల్ల స్థానిక సంస్థలు నీటి సరఫరా, మురుగునీటి పారుదల, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి విషయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురొ ్కంటున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లోనూ ఏపీ ప్రభుత్వం ఉత్తమ విధానాలతో ముందుకు వెళుతోందని సదస్సులో పాల్గొన్న జాతీయ, అంతర్జాతీయ నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతం ఇస్తున్నారని అభినందించారు. సదసులో ఏపీ ప్రభుత్వం తరపున పాల్గొన్న ఇంధన, పెట్టుబడులు, మౌలికసదుపాయాలు, సీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ సుస్థిర అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని చదివి వినిపించారు. అమరావతిని ప్రపంచలోనే అత్యంత సుస్థిర రాజధాని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసినట్లు అజయ్‌జైన్ వెల్లడించారు. అమరావతిలోని 9నగరాలను ఆర్థిక వ్యవస్థకు కీలకంగా, ఆదాయ వనరులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది నగరాల్లో వాక్ టు వర్క్ వాతావరణం వల్ల నాణ్యమైన జీవనశైలితో పాటు, ఉద్యోగ సృష్టి, పట్టణ ప్రాంతాల్లో అదనపు గృహ నిర్మాణాలు, పెరిగిన పట్టణీకరణ అవసరాలను తీర్చడం, స్వయం సుస్థిర జీవావరణ వ్యవస్థ కలిగిన నగరాల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న నగరాలపై భారాన్ని తగ్గించేందుకు నూన పట్టణాలను సృష్టించడం వంటి కీలక విధానాలను అవలంబించనున్నట్లు అజయ్‌జైన్ వివరించారు. వీటితో పాటు కాలుష్యరహిత ఎంఎస్ఎం, స్టార్టప్స్, హరిత పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థలు, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలు, లాజిస్టిక్స్ వంటి సర్వీసులు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడం ద్వారా సుస్థిరమైన ఉద్యోగాల కల్పన సాధ్యమతుందని వివరించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం పర్యావరణ అనుకూల సాంకేతికతను అందిపుచ్చుకోవడం, ఆర్థిక వృద్ధి కోసం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానాలను స్వీకరించడం వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి కోసం నవీన, సుస్థిర సాంకేతికత అంశాలను తమతో పంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారని సదస్సులో పాల్గొన్న నిపుణులకు అజయ్‌జైన్ తెలియజేశారు. అమరావతి నగర అభివృద్ధికి 35ఏళ్లలో మూడు దశల్లో వివిధ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంకు మద్దతుతో అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు (ఏఎస్సీడీపీ)ను ఏర్పాటు చేశామని, ఇది అమరావతి అవసరమైన ప్రాథమిక, కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సహకరిస్తుందని వెల్లడించారు. వరద తీవ్రతను తగ్గించడం, పారిశుధ్యం, రాజధానిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో రహదారుల అనుసంధానం, పట్టణ పాలనా సంస్థల సామర్థ్యాన్ని పెంచడం వంటి సేవలందించడమే ఏఎస్సీడీపీ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చేలా సమీకృత టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్ష. విజన్ అని అజయ్‌జైన్ వెల్లడించారు. 2029కల్లా ఏపీలో పట్టణ జనాభా 42నుంచి 45శాతానికి చేరుతుందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక నగరానలు కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోందని చెప్పారు. అమరావతిలో న్యాయ, విద్యా,మేధో, ఆర్థిక, ఎలక్ట్రానిక్, ఆరో గ్యం, ప్రభుత్వం, క్రీడా, పర్యాటక నగరాలను ఏర్పా టు చేయడం ద్వారా ఆర్థిక శక్తిగా ఎదిగేం దుకు వికేంద్రీకృత వ్యవస్థను అమలు చేయనున్నట్లు అజయ్‌జన్ వివరించారు. ఈ నగ రాల్లో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు ఉంటాయన్నారు. 135కిలోమీటర్ల మేర ప్రజా రవాణా కారికార్లు, 1000కిలోమీటర్లకు పైగా రోడ్డు నెట్ వర్క్, 2050కల్లా ఇక్కడ నివసించే 25లక్షల మందికి అవసరమైన ఇళ్లు సమకూ ర్చడం, 18లక్షల ఉద్యోగాల కల్పన, అవాస ప్రాం తాల్లో 40శాతం భూములను హరిత ప్రాంతాలు గా మార్చడం, 30కిలోమీటర్ల మేర ఆహ్లాదకం ్మైన నదీ తీర ప్రాంతం, 5,10నిమిషాలు నడిచే ఒక పార్కు ఉండేలా నాణ్యమైన జీవన ప్రమా ణాలు వంటి ఆకర్షణీయ సౌకర్యాలు కల్పించను న్నట్లు వివరించారు. అజయ్‌జైన్ ప్రెజెంటేషన్ అనంతరం టీఈఆర్ఐ ఛైర్మన్ డాక్టర్ అజయ్ మాథుర్ స్పందిస్తూ సుస్దిర అభివృద్ధికి ఏపీ ప్రభు త్వం చేపడుతున్న చర్యలను కొనియాడారు. అమరావతిలో హరిత భవనాల అభివృద్ధికి టీఈఆర్ఐ సహకరిస్తుందని చెప్పారు. అమరా వతిలో అంతర్జాతీయ ఇంధన సామర్థ్య సదస్సును నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అమరావతిలో ఏప్రిల్ 10నుంచి 12వరకు జరిగే సంతోష నగరాల సదస్సు 2018లో పాల్గొనాలని డబ్ల్యూఎస్డీఎస్ సదస్సుకు హాజరైన జాతీయ, అంతర్జాతీయ నిపుణులను అజయ్‌జైన్ కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఇఆర్ఐ ఛైర్మన్ అజయ్‌మాథుర్, ఏపీ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్ తదితరులు

కపట నాటక సూత్రధారి జైరాం రమేష్

రాష్ట్రానికి అన్యాయం చేసింది కాంగ్రెస్సే: మండిపడ్డ ఆర్థికమంత్రి యనమల



అమరావతి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త: రాష్ట్ర అసమాన విభజనలో కపట నాటక సూత్రధారి జైరాం రమేష్ అని, తెలుగుదేశం పార్టీని విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. మార్చలేనన్ని తప్పులు చేసి ఇప్పుడు మార్చండి అనడం జైరాం రమేష్ దివాలాకోరుతనం. దమ్ముంటే శాస్త్రీయంగా మార్చండి అనడంలోనే ఎంత అశాస్త్రీయంగా చట్టం చేశారో తెలిసి పోతోందని, మేము పాడుచేశాం, మీరు శుభ్రం చేయండి అనడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. చట్టంలో యాజ్ ఫర్ పీజీబిలిటీ, విల్ అర్జర్వ్, షల్ ఎగ్జామిన్ పదాలన్ని జైరాం రమేష్ నిర్వాకాలే. ఒక్క దుగరాజపట్నంకు తప్ప మిగిలిన అన్నింటికీ విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ తదితర అంశాలు నేటికీ తప్పనిసరిగా చేయాలనే స్పష్టత ఇవ్వకుండా అడ్డదిడ్డంగా చట్టం చేసిన పాపం కాంగ్రెస్‌దేనని, అవకాశం ఉంటేనే చేయండి అని రాసింది మీరు కాదా?అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు చండాలం చేసి ఇప్పుడు మార్చండి అనడం రాక్షసనీతికి అద్దంపుడుతోందని యనమల ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితికి పూర్తి బాధ్యత జైరామ్ రమేష్‌దే అని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే లోపభూయి ష్టమైన చట్టం చేసి ఏపీకి తీరని అన్యాయం చేశారని అన్నారు. అశాస్త్రీయంగా చట్టం చేసి ఆంధ్రులను అవహేళన చేయడం మానుకోవాలని హితవు పలికారు. రెండుసార్లు రాజ్యసభకు పంపిన రాష్ట్రానికి జైరామ్ రమేష్ తీరని అన్యా యం చేశారని, కేంద్రమంత్రి అయ్యేందుకు అవ కాశం ఇచ్చిన రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారన్నారు. డ్రామాలు ఆడినందువల్లే తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. జైరాం రమేష్ కన్నీటికి మొసళ్లు కూడా సిగ్గుపడుతున్నాయని యనమల మండిపడ్డారు. పోలవరంపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆధారాలుంటే బైటపెట్టాలని మంత్రి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని మయసభతో పోల్చి మాట్లాడటం బిజెపి నేతలకు తగదన్నారు. చారిత్రాత్మక స్థలంలో నిర్మిస్తున్న చారిత్రాత్మక రాజధాని బిజెపి నేతలకు మయసభలాగా కనిపిస్తోందా? అని ప్రశ్నించారు. 21వ శతాబ్ధంలో నిర్మిస్తున్న రాజధాని నగరం ప్రపంచస్థాయిలో నిర్మించాలనేది ఆంధ్రుల ఆకాంక్ష ఢిల్లీ స్థాయిలో నిర్మించమని, ఖజకిస్తాన్, సోవియట్ రష్యా రాజధానులను పరిశీలించమని ప్రధాని నరేంద్రమోడియే చెప్పినవిషయాన్ని బిజెపి నేతలు గుర్తుంచుకోవాలి. అలాంటిది మయసభలో పోల్చి ఆంధ్రులను అవహేళన చేయడం తగదని మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

సమాజానికి సైన్స్ ఎంతో అవసరం: మంత్రి శిద్దా


ఆదివారం బొమ్మూరులో రీజనల్ సైన్స్ కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శిద్దా

రాజమహేంద్రవరం, ప్రభాతవార్త: సైన్స్‌తోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, దేశ భవిష్యత్ అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉందని రాష్ట్ర అటవీశాఖ, మరియు సాంకేతిక శాఖా మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో రూ.15.20కోట్లుతో నిర్మించనున్న సబ్ రీజనల్ సైన్స్ కేంద్రానికి మంత్రి ఆదవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఐదు నెలల్లో సైన్స్ కేంద్రాన్ని నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అదనంగా ఇక్కడ సైన్స్ హబ్ ఏర్పాటుకి మరో ఒక కోటి 60లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు మంత్రి వివరించారు, అదే విధంగా విశాఖలో రూ.25 కోట్లుతో సైన్స్ మ్యూజియం నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒంగోలు జిల్లాలో మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకి కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి లో రూ.500 కోట్లుతో సైన్స్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సైన్స్ సెంటర్ ద్వారా విద్యార్దులుకి ఎంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశభవిష్యత్‌ని నిర్ధేశించేవి విద్యాసంస్థలేనన్నారు. అటువంటి విద్యాలయాలలో మంచి పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్మిస్తున్న సైన్స్ సెంటర్ వలన విద్యార్దులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం ఎంపి మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ఐదు ఎకరాలలో నిర్మాణానికి 50 శాతం నిధులు రాష్ట్రప్రభుత్వం, మరో 50శాతం నిధులు కేంద్ర ప్రభుత్వంలు భరిస్తాయన్నారు. సైన్స్ సెంటర్ ఏర్పాటు తో విద్యార్దులలో మరింత విజ్ఞానం పెంపొందించగలదన్నారు. త్వరలో పూర్తి చేయడానికి అందరి సహకారం కోరతామన్నారు. శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరానికి ఒక చరిత్ర ఉందని ఇటువంటి ప్రాంతంలో సైన్స్ సెంటర్ రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థి ధశ నుంచే సైన్స్ సెంటర్‌లు సందర్శించడం వలన మంచి తెలివితేటలు వస్తాయన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవం సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ,నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం డైరెక్టర్ ఎస్.కుమార్, మాగంటి రూప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ప్రాజెక్టు అధికారి జెడి రావు, తహసిల్దార్ కె,పోశియ్య, ఎమ్‌డిఓ రమణారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణంలో రాష్ట్రానికి ప్రథమ స్థానం

రాజానగరం, రాజమహేంద్రవరం ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి సిద్దా రాఘవరావు తెలిపారు. మొత్తం 2140 ఎకరాలు పచ్చదనం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం నుండి నివేదికలు ఇచ్చాయన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శిక్షణా సంస్థల్లో శిక్షణా వసతి గృహం(డార్మిటరీ), సమావేశ మందిరాన్ని మంత్రి రాఘవరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మెక్కను నాటి అటవీ శాఖ శిక్షణా ఉద్యోగుల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర అటవీశాఖ శిక్షణా సంస్థ రాజమహేంద్రవరంలో ఉంటుందని మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఇక్కడ అభివృద్ధి చేయడం జరిగిందని, ఇక్కడే ఉంటుందని ఆయన చెప్పారు.

బిజెపి మరో కుట్రకు వ్యూహామేనా?

టిడిపితో కమలం విడాకులకు సిద్ధమా?

టిడిపి వైఫల్యాలను ఎండగడతాం:బిజెపి

బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడితో అధ్యయన కమిటీ





అమరావతి,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: కమల సర్కారు రాష్ట్రానికి సాయం అందించడంలో మొండి వైఖరిని అవలంభిస్తోంది అంటూ తెలుగుదేశం పార్టీ పోరుబాట బట్టి కేంద్రంపై తమదైన శైలిలో ఒత్తిడి తెచ్చి వైఫల్యాలను ఎండగడుతున్న ఈ నేపథ్యంలో ఆదివారం విజయవాడలో బిజెపి పదాదికారుల సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలే సైకిల్ స్పీడుకు కమలం బ్రేకులు వేయడానికి మరో వ్యూహం పన్నిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రానికి బిజెపి సర్కారు గత మూడున్నర సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రానికి అనిన రంగాల్లో ఎంతో సాయం చేసిందని ఇది కాదని కేంద్రం రాష్ట్రంపై మొండిచూపు చూస్తోందని తెదేపా భావిస్తు తమను ముద్దాయిగా చేయడం అన్యాయమంటూ బిజెపినేతలు సంచలన ప్రకటన చేశారు. తెదేపా మిత్రధర్మానికి తూట్లు పొడిచిందని ఇక రాష్ట్రంలో మంత్రి పదవులకు ఏమాత్రం కొనసాగబోమని తేల్చిచెప్పారు. మంత్రి పదవులకు రాజీనామా చేయాలని బిజెపి సర్కారు అందించిన సాయం, తెదేపా వైఫల్యాలను సిడీలు, కరపత్రాల ద్వారా నియోజకవర్గాల్లో ప్రచారం చేయాలని ఆదివారం బిజెపి నేతలచే నిర్వహించిన సమావేశంలో తీర్మానించినట్లు తెలిసింది. బిజెవైఎం అధ్యక్షుడు విష్ణువర్ధనరెడ్డి నేతృత్వంలో అధ్యాయన కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రానికి ఇప్పటివరకు కేంద్రం అందించిన సహాయంపై, నిధులు, ప్రత్యేక ప్యాకేజీపై తెలియజేస్తూ తాము సైకిల్‌తో కలిసి వెళ్ళేది లేదని ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని బిజెపినేతలు తేల్చిచెప్పేసింది. 2014లో తెదేపా ప్రజలకు ఇచ్చిన హామీలు, ఇప్పటివరకు అమలు చేసిన వాటిపై అధ్యాయ కమిటి సర్వేచేసి తెదేపా వైఫల్యాలను ప్రజలోనికి తీసుకెళ్లనున్నారు. ఇక ఏమాత్రం తదేపాలో కొనసాగితే తాము ప్రజల్లోదోషులుగా ముద్రపడే ప్రమాదం ఉందని, ఇప్పటికే తెదేపా ప్రచారంతో ప్రజల్లో బిజెపిపై ప్రజావ్యతిరేక ముద్రపడిందన బిజెపి నేతలే బహిరంగంగా చెప్పుకొంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని బిజెపికి పదవులు తృణప్రాయమేనన్న అభిప్రాయం వ్యక్తంచేసింది. తమ తీర్మానాన్ని పార్టీ కేంద్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాలని ఆదివారం సమావేశంలో నేతలు మూకుమ్మడిగా తీర్మానించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిర్ధిష్టమైన అంశాల అమల్లో కేంద్రం ఉదాసీన వైఖరిని అవలంభిస్తోందని తెలుగుదేశం పార్టీతోసహా మిగిలిన పార్టీలన్నీ (వైసీపీ మినహా) ప్రజల్లోనికి తీసుకెళ్ళారు. బిజెపిపై అన్ని రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపులో అన్యాయం చేసిందని దుమ్మెత్తిపోస్తూ కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తేవడం బిజెపి ఒకమెట్టు దిగింది. దీంతో తెదేపా ఆశించిన మేరకు విజయం సాధించిందని రాజకీయ వర్గాలు భావిస్తున్న తరుణంలో రాష్ట్ర బిజెపి నేతలు తప్పుతమదికాదని రాష్ట్ర ప్రభుత్వానిదే నని తిప్పి కొట్టడానికి ప్రత్యేకహోదాపై ఉద్యమాలు మొదలైన తరుణంలో ప్రజల దృష్టి మళ్ళించడానికి బిజెపి నేతలు సమావేశం నిర్వహించి తెదేపాపై దూకుడు పెంచేందుకు ప్రయత్నాలు మొదలైయ్యాయి. కేంద్రం ఒకపక్క రాష్ట్రంతో చర్చలు అంటూ మరోపక్క రాష్ట్ర బిజెపి నాయకత్వాన్ని తెదేపాపై పురికొల్పుతున్నారనే ఆరోపణల్లో భాగమేనని బిజెపిపై విమర్శలు మొదలైయ్యాయి. అయితే తెదేపా కూడా బిజెపి రాష్ట్రనాయకత్వం పోరుకు బ్రేక్‌లు వేయడానికి ఇప్పటికే తమదైన శైలీలో ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సిద్ధం చేసినట్లు తెలిసింది. తెదేపా సైకిల్ స్పీడ్‌ను బిజెపి ఎదుర్కొనే పరిస్థితులు లేవని కొంతమంది రాజకీయ పరిశీలకులే బహిరంగంగా చెప్పుకొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెదేపా శ్రేణులు బిజెపితో తెగతెంపుల చేసుకోవాలని ఏడాదిగా బాబుకు మొరపెట్టుకొంటున్న రాష్ట్ర ప్రయోజనలకోసం కేంద్రంలో మార్పు తెచేందుకు బాబు అన్నీ కోణాల్లో అహర్నిశలు కృషిచేసినప్పటికీ కృషి ఫలించలేదు. ఇటీవల ఉభయ సభలో తమ ఆవేదనను, ఆక్రోశాన్ని విన్పించేందుకు సిఎం చంద్రబాబు వ్యూహంపన్ని దేశ రాజకీయ నేతల్లోను మద్దతును పొంది రాష్ట్రానికి బిజెపి సర్కార్ అన్యాయం చేసిందనే ఆరోపణలకు బలాన్ని చేకూర్చారు. బిజెపి పెద్దలు సైతం విభజన చట్టానికి అనుకూలంగానే నిరాధరణకు గురైన ఆంధ్రాకు సహాయం అందించడంలో ముందడుగు వేసి బాబుతో మరింత దగ్గరయ్యేలా మసులు కోవాలని ప్రధానికి, అరుణ్‌జైట్లీ వంటి నేతలకు గట్టిగా సూచించినప్పటికి అవి గంగలో పోసిన పన్నీరుగానే మిగిలాయి. ఇక కేంద్రవైఫల్యాలను తెదేపా తమదైన శైలిలో బహిరంగంగా ఎండకడుతూ అయ్యో ఏపి అనే సానుభూతిని పొందగల్గిన ఈ నేపథ్యంలో రాష్ట్ర బిజెపి నేతలు ఉన్న ఫణంగా తెదేపాపై ఎదురుదాడికి సిద్ధమవ్వడం వెనుక చాపకింద నీరులా కేంద్రపార్టీ వ్యవహారించిందనేది ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజీనామాలకు తెదేపా ఇప్పటికి ఏమాత్రం మొగ్గు చూపడం లేదు. రాజీనామాకు వెళితే ప్రజల్లో పార్టీపై విశ్వాసం దెబ్బతినడమే కాక చేతకాని నేతలుగా మిగిలిపోతామన్న భావన తెదేపాలో కన్పిస్తోంది. రాజీనామాల వల్ల రా ష్ట్రానికి ఒరిగేదేమి లేదని, తమ ఉనికి, రాష్ట్రానికి న్యాయపరంగా అందాల్సిన నిధులను, రైల్వేజోన్, ఉక్కు ఫ్యాక్టరీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థలు వంటి పథకాలు సాధించుకోవడం కోసమే ఎంపీల రాజీనామా ఊసేబాబులో కన్పించలేదు. తమపార్టీకి తగినట్లుగా ధీటుగా వ్యవహరించే ఎంపీలుండగా వారి మనోభావాలను ఎప్పటికీ దెబ్బతియ్యకూడదనే నిర్ణయం చంద్రబాబు ఉన్నట్లు స్పష్టంగా తెలుసోంది. వైసీపీ విభజన పోరుబాట అంశాన్ని మళ్ళీ మళ్ళీ తెరపైకి తెచ్చి రాజీనామాలకు అల్టిమేటం ఇవ్వడం సర్వత్రా చర్చాంశనీయం అయినప్పటికీ ఉభయసభల్లో తమ రాజీనామా అస్త్రాలను ఎందుకు సంధించడం లేదని తెదేపా నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇన్నాళ్లు చలనంలేని వైసీపీ మరో గత్యంతరం లేక రాజీనామాలంటూ జనం దృష్టిని మళ్ళించడానికి ఇదోమరో నాటకమని తెదేపా ఎదురుదాడికి దిగుతోంది. తాజాగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తమను కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్దిపొందడానికి లోపాయికారి ఒప్పందాలకు పాల్పడి తమ ఎంపీలను రాజీనామాచేయాలని పిలుపు నివ్వడంపై తెదేపా నేతలు జగన్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఏదేమైనా కేంద్ర, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అనూహ్య పరిణామాలు ఎటు దారితీస్తాయోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రత్యేక హోదా,ప్యాకేజీల ఉద్యమాలకు మద్దతు: మంద కృష్ణ


ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మందా కృష్ణ

నందిగామ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: ఎపి,తెలంగాణ ప్రభుత్వాలు ఎన్ని అణచివేత చర్యలను చేపట్టినా ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఆపలేరని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణ స్పష్టం చేసారు. ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసే చర్యల్లో భాగంవగా ఏప్రిల్ రెండున గుంటూరులో మాదిగల తిరుగుబాటు మహాసభను నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే అదే రీతిలో మాదిగలు బదులు చెబుతారన్నారు. ఆదివారం నందిగామలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ న్యాయవాదుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మందా కృష్ణ మాట్లాడుతూ ఎపికి కేంద్రం విభజన చట్టాన్ని అనుసరించి కేటాయించాల్సిన నిధులను ఇవ్వకపోవటం దారుణమన్నారు. పోలవరం, రాజధాని అభివృద్ధి సహకరిస్తామని మోసం చేయటం సహించరాని విషయ మన్నారు. ఈ విషయంలో ఎపి ప్రయోజనాల కోసం జరిగే ప్రతి ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందన్నారు. ఇదే సందర్భంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం చేసిన చంద్రబాబు, మౌనంగా ఉన్న జగన్‌లు సంఘటితంగా వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ఉపక్రమించాలన్నారు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి దొండపాటి సుధాకర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పిచ్చియ్య, పెసరమిల్లి శేఖర రావు, జమా ఆనంద్‌బాబు, కనకపూడి వెంకట రత్నం, మందా బాబురావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్ పార్టీకి ఈ సారి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు: మంత్రి నారాయణ

నెల్లూరు(కార్పోరేషన్) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాటకాలాడుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. వైసీపి నిజాయితీగా వ్యవహరించకపోతే ఈ సారి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఆయన జోస్యం చెప్పారు. ఆదివారం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి, వైసీపిలు అనుసరిస్తున్న విధానాలను తప్పుబట్టారు. బిజెపి మిత్ర పక్షమైన రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. విభజన చట్టం ఆమోదానికి సహకరించిన పార్టీ నేడు విభజన చట్టాన్ని అమలు చేయడంలో అలసత్వం చూపడం దారుణమన్నారు. అందుకే చివరి బడ్జెట్ వరకూ ఎదురు చూశామని పేర్కొన్నారు. ఇకపై సహించేది లేదని, అందుకే కేంద్రంపై ఒత్తిడి పెంచామన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపించే సమయంలో మధ్యంతర ఎన్నికలు రావని తెలిసే పిల్లకాంగ్రెస్ రాజీనామా డ్రామాలకు మళ్ళీ తెరలేపిందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు గుణపాఠం తప్పదని, నారాయణ హెచ్చరించారు. ఈ సమావేశంలో మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు: డిజిపి మాలకొండయ్య

అనంతపురం, ప్రభాతవార్త: నేరం జరిగాక తీసుకొనే చర్యలు కంటే నేరం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం కీలకమని రాష్ట్ర డిజిపి మాలకొండయ్య వెల్లడించారు. ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా పునరుద్దరించిన షటిల్ కోర్టును ఆయన తిరిగి ప్రారంభించారు. ఆధునాతన హంగులతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు చాలా బాగుందని ఆయన కితాబు ఇచ్చారు. అనంతరం పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిలా పోలీసు అధికారులతో ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ జిల్లా భౌగోళిక పరిస్థితులను జోడించి ప్రజలకు అందిస్తున్న సేవలు, సిబ్బంది సంక్షేమంపై చర్యలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత పుంతలు తొక్కుతున్న సాంకేతికతను పోలీసు విధుల్లో జోడించి, ప్రశాంతతకు కృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఐజి ఇక్బాల్, అనంతపురం రేంజ్ డిఐజి ప్రభాకర్ రావు, ఓఎస్‌డి ఐశ్వర్య రస్తోగి, జిల్లాలోని పలువురు డిఎస్‌పి, సిఐ, ఎస్‌లు పాల్గొన్నారు.

వంట సామాగ్రి అందజేత : ఫ్యాక్షన్ గ్రామాల్లో పనిచేసే సిబ్బందికి గ్యాస్ స్టవ్, సిలిండర్, వంట పాత్రలతో పాటు మంచాలు, పరుపులు, దోమ తెరలు, తదితర సామాగ్రిని అందజేశారు.

టిఏ పెంచాలి: శిథిలాస్థలో వున్న పోలీసు క్వార్టర్స్ స్థానే నూతన పోలీసు క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు త్రిలోక్ నాథ్, సిఐ గోరంట్ల మాధవ్‌లు కోరారు. అలాగే పోలీసులకు ఇస్తున్న టిఏ పెంచాలని డిజిపి వద్ద ప్రతిపాదించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు అధికారులసంఘం అధికారులు తెలిపారు.

సముద్రంలో గల్లంతైన హైదరాబాద్‌వాసి

నెల్లూరు(ముత్తుకూరు) , ఫిబ్రవరి18, ప్రభాతవార్త: ఆదివారం ఆటవిడుపు కోసం సరదాగా సముద్ర తీరానికి వచ్చిన వారికి అనుకోని మృత్యువు స్వాగతం పలికింది. లోతును అంచనా వేయకుండా నీటిలో దిగిన ఐదుగురిని కడలి అలలు కబలించి వేశాయి. అదృష్ట వశాత్తు నలుగురు ఆ మృత్యు అలల నుండి ఒకరి సహాయంతో బ్రతికి బయట పడగా వారిలో ఒకరైన తమ మిత్రుడు మాత్రం స్నేహితుల కళ్ళముందే కడలిలో కలిసిపోయాడు. వివరాల్లోకెళ్తే హైదరాబాద్ నగరంలోని సాగర్ అసోసియేట్స్ అనే ఆడిటింగ్ సంస్థకు చెందిన వెంకటేష్, రిషి, ఆదినారాయణ, మహేష్, శిరీషా, స్వర్ణలతలు ఆడిటింగ్ పనిమీద గత వారం రోజులుగ నేలటూరు శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉంటున్నారు. ఆదివారం శెలవు రోజుకావడంతో మిత్రులందరు సమీపంలోని నేలటూరుపాళెం సముద్రతీరానికి వెల్లారు. వీరిలో ఆదినారాయణ మినహా మిగిలిన ఐదుగురు సభ్యులు సముద్రంలో దిగారు. అయితే ఆ ప్రాంతంలో లోతును అంచనావేయకుండా సముద్రం లోపలికి వెల్లేసరికి అలల తాకిడి కారణంగా ఐదుగురు మునిగిపోయి ఆర్తనాధాలు చేశారు. ఇది గమనించిన ఆదినారాయణ ఒక కర్ర సహాయంతో ఒక్కొక్కరిని ఒడ్డుకు లాగి రక్షించాడు. ఈ క్రమంలో మొదట రక్షించిన ముగ్గురు ప్రమాదం నుండి బయట పడగా చివరగా రక్షించిన స్వర్ణలత అప్పటికే ఉప్పునీరు బాగా త్రాగిఉండటంతో అస్వస్థతకు గురైంది. చివరగా వెంకటేష్(23)ను రక్షించే ప్రయత్నం చేసే లోపే వెంకటేష్ సముద్రంలోకి బాగా దూరంగా వెల్లిపోయి మరణించి నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వెంకటేష్ మృతదేహం సముద్రంలో గల్లంతు కావడంతో పోలీసులు మత్స్యకారుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. అస్వస్థతకు గురైన స్వర్ణలతను నెల్లూరు లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్సను అందించిన అనంతరం స్వర్ణలత పరిస్థితి ప్రమాదం నుండి బయట పడినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వెంకటేష్ జహీరాబాద్ కు చెందిన వ్యక్తిగా గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు మృతదేహం గాలింపు చర్యలను కృష్ణపట్నం పోలీసులు, ప్రత్యేక పరిరక్షణ దళం పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

ఆరోగ్య రక్షణకు పలు పథకాలు: కేంద్ర మంత్రి శ్రీపాద్ యశోనాయక్



ఆదివారం హైదరాబాద్‌లో స్టేటస్ పేపర్ ఆన్ యోగా, నేచురోపతి సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి శ్రీపాద్ యశోనాయక్, మంత్రి లక్ష్మారెడ్డి

ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: సహజ, సాత్విక, పరిమిత ఆహారంతోనే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీపాద్ యశోనాయక్ అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్న దని పేర్కొన్నారు. భారత జాతీయ పౌష్టికాహార సంస్థ ఆధ్వర్యంలో రాష్టట ఆయుష్ భాగస్వామ్యంతో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రాకృతిక ఆహార మేళా ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీపాద్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ మంతా వేగంలో కొట్టుకు పోతున్నదనీ, దీంతోనే అనారోగ్యం, వ్యాధుల బారిన పడుతున్నామని చెప్పారు. కిడ్నీ, గుండెకాయ, కాలేయం, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు మానవ లోకాన్ని దహించి వేస్తున్నాయని పేర్కొన్నారు. వీటన్నింటి నుంచి విముక్తి లభించాలంటే ఫాస్ట్ ఫుడ్‌ని మానివేయాలన్నారు. మన పెద్దలు చెప్పిన సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు, సాత్విక ఆహారం శరీరానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో వ్యాధుల పట్ల అవగాహన, చైతన్య కార్యక్రమాలను తీసుకు వస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అనేక కార్య క్రమాలతో పాటు రోగాలు ముదిరాక వైద్యం చేయించుకోవడానికి బదులు అసలు రోగాలే రాకుండా ఏం చేయాలి అనే దానిపై తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని చెప్పారు. మంచి నీరు, గాలి, మంచి ఆహారం తీసుకుంటే అంతా మంచే జరుగుతుం దన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీరు 24 గంటల పాటు అందించనుందని చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలను జనాలకు అంది స్తుందని చెప్పారు. హరితహారం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి మంచి గాలి, వాతావరణం అందేలా చూస్తున్నదని చెప్పారు. మనం తీసుకునే ఆహారం మీద ఒక అవగాహనతోనే తీసుకోవాలని మంత్రి సూచించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ హయాంలో సహజ పౌష్టికాహార ప్రదర్శన పెడ తామని చెప్పారు. రెండు రోజుల ప్రదర్శనకు మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులను అభినందించారు. కాగా, మంత్రులు ఇద్దరు ఈ ప్రదర్శనకు ముందు పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు స్టేటస్ పేపర్ ఆన్ యోగా, నేచురోపతి సావనీర్‌లను ఆవిష్కరించారు.



ఆదివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి అనంతకుమార్‌తో భేటీ అయిన మంత్రి నాయిని

తెలంగాణలో ఐటీఐల పనితీరు భేష్

కేంద్ర మంత్రి అనంతకుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: తెలంగాణలో ఐటీఐల పనితీరు బాగుందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖా మంత్రి అనంతకుమార్ హెగ్డే ప్రశంసించారు. ఆదివారం ఆయనిక్కడి శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డితో పాటు పలువురు అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యార్థులతో పోల్చుకుంటే ఐటీఐలు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగం లభించిన శాతం చాలా మెరుగ్గా ఉందన్నారు. ఐటీఐ కళాశాలలను మరింత సమర్థంగా నిర్వహించినట్లయితే, విద్యార్థుల భవి ష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందన్నారు. ఐటీఐ కోర్సులను అభ్యసించే విద్యార్థినులకు విదేశాల్లో శిక్షణ ఇప్పించే అవకాశం ఉందని ఆ విధంగా ఐటీఐలను తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా నాయిని నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ అప్రెంటీస్ యాక్ట్-1961ని అనుసరించి ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు అప్రెంటీస్ శిక్షణ ఇస్తున్నా మని కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ సీట్లు 73,378 ఉండగా, వాటిలో 32 ట్రేడ్‌లు ఉన్నాయని చెప్పారు. సీట్ల భర్తీకి ఆన్‌లైన్ ద్వారా చేపడుతున్నామనీ, ప్రతి ప్రభుత్వ ఐటీఐలో ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా బీడీఎస్, మిధాని, హెచ్ఎఎల్, టాటా ఏరోస్పేస్, టయోట, మారుతి సుజుకి, హుండాయ్, ఫోర్డ్ ఇండియాలో ఉద్యోగ సంబంధ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్, అక్రిడేషన్ 40 నుంచి 60 రోజుల సమయం తీసుకుంటుందనీ, ఈ సమయాన్ని తగ్గించాలని మంత్రి నాయిని కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ ఈ విషయంపై త్వరలోనే మార్గదర్శకాలను పంపుతామనీ, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కోసం నిధులను అందజేస్తామని చెప్పారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి శశాంక్ గోయల్, ఉపాధి కల్పన డైరెక్టర్ వైబి నాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈనెల 20 నుంచి ఖైదీలకు ఆటల పోటీలు

తెలంగాణలో ఉన్న వివిధ జైళ్ల నుంచి ఖైదీలు చెర్లపల్లి సెంట్రల్ జైలుకు రానున్నారు. ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు ఆటల పోటీలు జరగనున్నాయి. ఈ ఆటల పోటీలకు హోంమంత్రి నాయినితో పాటు డిజి వికె సింగ్, ఐజి ఆకుల నర్సింహ్మా, డిఐజి సైదయ్య పాల్గొంటారు.

పేదబతుకుల్లో బేజార్ కలిగిస్తున్న ఆధార్

ఆధార్‌ను అన్ని సంక్షేమ పథకాలకు అను సంధానించడం చాలామంది ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదన్న ఆందోళన గత కొన్నాళ్లుగా కొనసాగుతోంది. అయినా ఇబ్బందులు పరిష్కారం కావడం లేదు. ఆధార్ లేకున్నా సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో ఎలాంటి ఆటంకాలు ఉండవని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు వాస్తవాలకు పొంతన ఉండడం లేదు. ఆధార్ లేనందున చత్తీస్‌గడ్, జార్ఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో రేషన్ కార్డులపై నిత్యావసర సరుకులు అత్యధిక శాతం పేదప్రజలకు అందడం లేదన్న ఉదంతాలు వెలుగు లోకి రావడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. అలాగే ఆధార్ ఉంటేనే రైతులకు సబ్సిడీపై ఎరువులు లేకుంటే లేదని ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నాయి. ఆధార్ కార్డు తీసుకురాని రైతులకు ఎరువులు ఇవ్వవద్దని కేంద్రం ఇటీవలనే నిర్ణయించి ఆమేరకు రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ఎరువుల దుకాణాలకు 6641 పాయింట్ ఆపరేటింగ్ సేల్ యంత్రాలను సరఫరా చేసింది. ఎరువుల సబ్సిడీ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ప్రవేశ పెట్టినట్టు ప్రభుత్వం చెబుతోంది. ఇప్పుడు 'ఆధార్'లేదని వైద్య చికిత్సకు ఆస్పత్రి నిరాకరించడంతో చండీగడ్ రాష్ట్రంలో కార్గిల్ అమరుడి భార్య ప్రాణాలు కోల్పోవడం పెద్ద దుమారం రేపుతోంది. హర్యానాలోని సోనిపట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. 1999 జూన్ 9నకార్గిల్ యుద్ధసమయంలో హవల్దార్ లక్ష్మణ్‌దాన్ ప్రాణాలుకోల్పోయాడు. ఆయన భార్య శకుంతలాదేవికి గురువారం గుండెపోటు వచ్చింది. సోనిపట్‌లోని మాజీ సైనికులకు చెందిన ఈ సి హె చ్ ఆస్పత్రిలో మొదట ఆమెను చేర్చారు. అక్కడ నుంచి ఆస్పత్రి సిఫార్సుతో తులిప్ ఆస్పత్రికి తరలించారు. ఆధార్‌కార్డు లేకుంటే ఆస్పత్రిలో చేర్చుకోలేమని ఆస్పత్రి వర్గాలు ఖరాకండిగా చెప్పడంలో కార్డు మరిచి పోయామని ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్స ప్రారంభిసే ఈ లోగా ఆధార్ కార్డు తీసుకొస్తామని శకుంతలాదేవి కొడుకు బల్యాన్ బ్రతిమాలినా ఆస్పత్రి వర్గాలు నిరాకరించాయి. దాంతో చేసేది లేక తిరిగి ఈ సి హె చ్ ఆస్పత్రికే తీసుకొచ్చారు.



అదే రోజు ఆమె సాయంత్రం చనిపోయింది. ఆస్పత్రి తీరువల్లే తన తల్లి ప్రాణాలు కోల్పోయిందని బల్యాన్ ఆరోపిస్తూ ఈ సి హె చ్ లున్‌అధికారులకు ఫిర్యాదుచేశారు.

2017 అక్టోబర్‌లో జార్ఖండ్‌లో 11 ఏళ్ల దళిత బాలిక సంతోషికుమారి దారుణంగా చనిపోయింది. తినడానికి బియ్యం గింజలులేక అన్నానికి మోమువాచి ఆకలితో చివరికి ప్రాణా లు పోగొట్టుకుంది. ప్రభుత్వం ఆ బాలిక మలేరియా వల్లనే చనిపో యినట్టు వాదించింది. ఆమె తల్లి కొయిలీ దేవి తన కూతురుకు మలేరియా జ్వరం లేదని ఆధార్ కార్డు లేదని నిత్యావసర సరకులు, బియ్యం సరఫరా చేయకపోవడమే ఆకలి చావులకు దారి తీసిందని వీడియోలో చెప్పడం సాక్ష్యంగా నిలిచింది. సంతోషి మృతి తరువాత అనేక ఆకలి చావులు వెలుగులోకి వచ్చా యి. అప్పటి నుంచి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్దిష్టంగా అమలులోకి వచ్చాయి. వాటిలో ముఖ్యమయినది ప్రజాపంపిణీ వ్యవస్థ. అక్టోబర్ మొదటివారంలో ఢిల్లీలోని ఆహార మంత్రిత్వశాఖ యధావిధిగా రేషన్ కార్డులను పొరపాటున రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి హామీలేని టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టింది.

కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం వందకు వంద పాళ్లు 'ఆధార్' అనుసంధానాన్ని వివిధ పథకాలకు అమలు చేయడానికి ప్రయత్ని స్తోంది. ప్రజాపంపిణీ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, పెన్షన్లు,వీటన్నింటికీ ఆయాలబ్ధిదారులకు 'ఆధార్' అనుసం ధానం అమలులోకి తెచ్చింది. ప్రతి కుటుంబ సభ్యుల రేషన్ కార్డు కు ఆధార్‌తో ముడిపెట్టింది. ముఖ్యంగా ప్రజాపంపిణీ వ్యవ స్థలో ఆధార్ కార్డునెంబరు నమోదుపైనే పంపిణీ జరుగుతుంది. ఈ మేరకు నూటికి నూరుపాళ్లు ఆధార్ అనుసంధాన ప్రక్రియను సాధిం చాలన్న లక్ష్యంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్‌వివరాలు ఎవరైతే సమర్పించలేదో వారి పేర్లన్నీ తొలగించి వేసింది. గడువువరకు వేచి ఉన్నతరువాత వారిపేర్లను జాబితానుంచి పూర్తిగా తొలగించింది. పైగా ప్రభుత్వం ఇవన్నీ బోగస్‌అని ఆధార్‌వల్ల కనుగొన్నామని చెబు తూ కొన్ని కోట్ల రూపాయలు ఆదా అయినట్టు వెల్లడించింది. ఈ ప్రక్రియలో బలైన కుటుంబాలలో సంతోషి కుటుంబం ఒకటి. జార్ఖండ్‌లో 'ఆధార్' లేదనే నెపంతో అనేక పెన్షన్లు అకస్మాత్తుగా ఆగిపోయాయి. ఎందుకు ఆగిపోయాయో వారికి తెలియడం లేదు. వారికి ఎవరూ ఆధార్ తప్పనిసరి అని చెప్పలేదు. ప్రజాపంపిణీ వ్యవస్థ సులువుగా పనిచేయ డానికి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అధీకృత విధానం ప్రవేశపెట్టా రు. దీనికి కుటుంబ సభ్యులంతా ఆధార్ కింద నమోదు కావలసి ఉంది.

కచ్చితంగా సరిగ్గా నమోదు చేయించుకోవాలి. ఈ విధానం లో క్రయవిక్రయాలు జరిగేటప్పుడు విద్యుత్ సరఫరా 'ఆధార్'కు అవసరమవుతుంది. విద్యుత్ సరఫరా ఉంటేనే పాయింట్ ఆఫ్ సేల్ యంత్రం, మొబైల్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్టేట్, సెంట్రల్, ఐడెంటి టీస్ డేటా రెపోజిటరీ (సిఐడిఆర్) సర్వర్లు పనిచేస్తాయి. వేలిముద్రల నమోదు చక్కగాజరుగుతుంది. రూపాల్ మరండి కుటుంబం మొద టి రెండు ప్రక్రియలు అంటే నమోదు, అనుసంధానం పూర్తి చేయ గలిగింది. కానీ ఆఖరి దశలో సాంకేతిక లోపం ఎదురయింది. తమ తప్పు ఏం లేకపోయినా మరండి కుటుంబం ప్రజాపంపిణీ పథకానికి దూరమైంది. రూపాల్ కుమార్తె తనతండ్రి ఆకలితోనే చనిపోయాడని, రేషన్ షాపులో బయోమెట్రిక్ అనుసంధానం కాలే నందున రేషన్‌సరుకులు తమకు అందకుండాపోవడంతో పస్తులుండ వలసి వచ్చిందని చెప్పింది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అధీకృత వ్యవస్థ పనిచేయదని చెప్పడానికి తగిన సాక్ష్యాలు ఎన్నోఉన్నాయి. ఆర్థికమంత్రి తాజాగా నిర్వహించిన ఆర్థికసర్వేలో బయోమెట్రిక్ వైఫ ల్యాలు ఎన్నోబయటపడ్డాయి. రాజస్థాన్‌లో ప్రభుత్వ సమాచారం ప్రకారం గతఏడాది నుంచి రేషన్‌కార్డుదారులు70శాతం మంది ఈ పద్ధతిని జయప్రదంగా అనుసరిస్తున్నారు. మిగతావారు సాంకేతి కంగా ఇబ్బందులకు గురికావడం కానీ లేదా రేషన్ బియ్యాన్ని కొనక పోవడం కానీ జరుగుతోంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఉపాధి పనుల వేతనాలకు,పెన్షన్లకు బయోమెట్రిక్‌విధానం అనుసరి స్తున్నా రు.బయోమెట్రిక్ వైఫల్యాలశాతం 8నుంచి14శాతం వరకు ఉంటోం ది. కొన్ని నెలల్లో నలుగురు పెన్షన్ దారుల్లో ఒకరు ఉత్త చేతులతో తిరిగి రావలసి వస్తోంది. అవినీతి, లంచగొండితనం తగ్గించడంలో ఆధార్ బయోమెట్రిక్ పాత్ర ఏమీలేదని చాలామంది తెలుసుకుం టున్నారు.అవినీతిని తగ్గించడానికి ఆధార్ సహాయపడితే ఈ వైఫ ల్యాలను వెంటనే నివారించగలిగే వారని అంటున్నారు.నిత్యావ సరాలవిక్రయంలో ఇంకాఅనేక మోసాలుజరుగుతున్నాయి. జార్ఖండ్ లో రేషన్ డీలర్లు 'ఆధార్' కార్డుపై నిత్యావసరాలు ఇస్తున్నప్పటికీ సరుకుల్లో తరుగుదల, కోత బాగా ఉంటోంది. ధాన్యాలలో కిలో వరకు తరుగుఉంటోంది. సాంకేతిక లోపాలవల్లనో మరేలోపాలవల్ల నో 'ఆధార్' అనుసంధానం కాకపోవ డం కొన్ని నెలలుగా కొనసాగు తుంటే ఆయా కుటుంబాలు ఎక్కడికో వెళ్లిపోయాయనో, లేక చని పోయారనో చెప్పి ఆ కార్డులను రద్దు చేయడానికి రాజస్థాన్ వంటి రాష్ట్రాలు కొన్ని ప్రయత్నిస్తున్నాయి.

ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆధార్ బయో మెట్రిక్ విధానాన్ని ప్రజాపంపిణీ, పెన్షన్లపంపిణీల నుంచితప్పించాలని దీనికి ప్రత్యామ్నాయంగా స్మార్ట్‌కార్డుల వంటి విధానాలను అనుసరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం 'ఆధార్' అనుసంధానంపై ఒత్తిడిని ఇలాగే కొనసాగిస్తే ఇక ఆ విధా నాన్ని మానుకోవడమే ఏకైక పరిష్కారం అవుతుంది. అంటే పేదప్రజలకు జీవ నాధారమైన ప్రజాపంపిణీ విధానానికి ద్రోహం చేయడమే తప్ప మరేమీ కాదని భావించక తప్పదు.

(వార్త రీసెర్చ్ డెస్క్)

నేటి నుంచి డబ్ల్యుసిఐటీ అంతర్జాతీయ సదస్సు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగం, హాజరుకానున్న కేంద్ర ఐటీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి18: వరల్డ్ కాంగ్రెస్ ఐటీ అంతర్జాతీయ సదస్సు సోమవారంనాడు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే ఈ సదస్సును ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు., కేంద్ర ఐటీ మంత్రి రవి శంకర్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి ఐటీ కెటిఆర్ హాజరవు తున్నారు. గత ఏడాది నవంబర్‌లో గ్లోబల్ ఇంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో ఈసారి వరల్డ్ కాంగ్రెస్ ఐటీ-2018 అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకుంటుంది. మొత్తం 2500 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు.మొత్తం 30 దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు వస్తున్నారు. ప్రధానంగా కెనడా, అమెరికా,మెక్సికో, బ్రెజిల్, నైజీరియా, దక్షిణాఫ్రికా, తైవాన్, ఆర్మేనియా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతు న్నారు. మూడు రోజుల పాటు 22 పవర్ ప్యాక్డ్ సెక్షన్స్ ఉంటాయి.

'అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ మండలి ఏర్పాటు చేయాలి'

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం సంక్షేమ మండలి ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. అసంఘటిత రంగంలో ఉన్న సుమారు 48 రకాల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఆదివారం భారతీయ మజ్దూర్ సింఘ్ తెలంగాణ శాఖ రాష్ట్ర మహాసభలలో తీర్మా నాలు ఆమోదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవిశంకర్ మాట్లాడుతూ సీ ్కం ఉద్యో గులు, అంగన్వాడీ, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలనీ, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్క ర్లను వాలంటీర్లు అనే భావన వీడి పారిశ్రామిక వివా దాల చట్టం ఆధారంగా కర్మాగారముగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సిర్పూర్ కాగజ్‌నగర్ మిల్స్‌ను వెంటనే తెరిపించాలనీ, కార్మికుల ఉపాధిని కాపా డాలని కోరారు. పెద్ద స్థాయిలో నిధుల దుర్వి నియోగానికి పాల్పడ్డ విషయంపై విచారణ నిర్వ హించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పేర్కొ న్నారు. మూతపడ్డ బిల్ట్ పరిశ్రమను తెరిపించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, దేశంలో ఒక్కటే రేయాన్ గ్రేడ్ గుజ్జు పరిశ్రమగా గుర్తింపు కలిగిన పరిశ్రమ ఎలాంటి పరిస్థితులలోనైనా మూతపడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు వారి వేతనాలు, తదితర హక్కు పరంగా లభించే లాభాలు బకాయిలతో సహా చెల్లించాలనీ, తగు రీతిన దిగుమతి ఉత్పత్తులపై సుంకం విధిస్తూ దేశీయ ఉత్పత్తిని కొనుగోలు చేసే విధంగా సమం జసమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సరైన మార్గంలో సహాయం చేస్తూ బిల్ట్ యాజమాన్యాన్ని ఒప్పించి ఉత్పత్తి విస్తరణకు తగిన చర్యలు తీసు కోవాలనీ, దీని ద్వారా కార్మికుల ఉజ్వల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఓఆర్ఆర్ బయటకు కాలుష్య పరిశ్రమల తరలింపు ఎప్పుడు?

ఏళ్లు గడుస్తున్నా తరలని పరిశ్రమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో ఉన్న పరిశ్రమలతో పాటు, నగర శివారు ప్రాంతాలలో కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై అధికారులు దృష్టిసారించకపోవడంతో కాలుష్య వెదజల్లుతున్నాయి. ఇటీవల కాలంలో నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. పరిశ్రమల నుంచి తీవ్రస్థాయిలో వస్తున్న కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టిసారించడం లేదు. నగరంతో పాటు, శివారు ప్రాంతాలలో ఉన్న కాలుష్య పరిశ్రమలను ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలించాలని ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి సంవత్సరాలు గడుస్తున్న ఫలితం కనిపించడం లేదు. పరిశ్రమల తరలింపులో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతుంది. 2017 డిసెంబర్ చివరి నాటికి తరలించే ఏర్పాట్లు చేయాలని పురపాలక శాఖ, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు రెండు సంవత్సరాల క్రితం జూలై 16వ తేదిన సమీక్ష నిర్వహించి అధికారులను ఆదేశించారు. ఇచ్చిన గడువు ఎప్పుడో పూర్తయింది. కానీ దీనికి సంబంధించి ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఇప్పటి వరకు ఒక్క కాలుష్య పరిశ్రమను కూడా బయటకు తరలించిన దాఖలాలు కనిపించడం లేదు. వాస్తవంగా కాలుష్యకారక పరిశ్రమలను మూడు విభాగాలుగా విభజించారు. మూడు విభాగాలు... ఆయిల్ ఇండస్ట్రీ, టెక్స్‌టైల్స్, స్టీల్ రోలింగ్, ఫార్మ పరిశ్రమలను ఉన్నాయి. వీటిలో కేవలం రెండు విభాగాలకు మాత్రమే పర్యావరణ అనుమతులు రాగా, మిగిలిన వాటికి అనుమతి రాలేదు. అంతేకాకుండా స్థల సేకరణ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పరిశ్రమల తరలింపు ముందుకు పడకపోవడం గమనార్హం. పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించే



విషయంలో మూడు, నాలుగు భాగాలుగా విభ జించారు. అందులో ఆయిల్ ఇండస్ట్రీ, టెక్స్‌టైల్స్, స్టీల్ రోలింగ్, ఫార్మ పరిశ్రమలను తరలించే ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో అయిల్, టెక్స్‌టైల్ పరిశ్రమలకు మాత్రమే పర్యావరణ అనుమతులు రాగా, స్టీల్ రోలింగ్ పరిశ్రమకు ఇంకా పర్యావరణ అనుమతులు రాకపోవడం గమనార్హం. దీంతో పాటు ఫార్మా పరిశ్రమలకు సంబంధించి విధి విధానాలు పూర్తికావాల్సి ఉంది. ఇక పర్యావరణ అనుమతి వచ్చిన వాటిలో వారికి స్థలాలు కేటాయించాల్సి ఉంది. ఈ తతంగం పూర్తిచేయడానికి మరో సంవత్సరానికిపైగా సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు కొత్తగా ఏర్పాటు చేసే ప్రాంతంలో పరిశ్రమల్లో జిరో లిక్విడ్ డిశ్చార్జ్ వంటి విధానాలతో జల, వాయు కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించే విధంగా రూపొందిస్తున్నామని మంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ తరలింపుతో పరిశ్రమలు సైతం అధునాతన పరిజ్ఞానాన్ని అందుకునేందుకు, అత్యుత్తమ మౌళిక వసతులు సదుపాయాల కల్పనకు అవకాశం వస్తుందని, ఒకే రంగంలో ఉన్న కంపె నీలకు ఒకే క్లస్టర్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకు నేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఇప్పటి వరకు వీటిలో ఏ ఒక్కటి పూర్తికాకపోవడంతో ఎక్కడి పరిశ్రమలు అక్కడే ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పరిసి థుల్లో స్థలాల కేటాయింపు, పర్యావరణ శాఖ నుంచి అనుమతులు రావడం కష్టంగానే కనిపిస్తుంది. ఈతతంగా పూర్తికావడానికి మరో యేడాదికిపైగా కాలం పట్టనుందని అధికారులు పేర్కొంటున్నారు. అంటే కాలుష్య పరిశ్రమల తరలింపు పూర్తి కావడానికి మరో రెండు మూడు సంవత్సరాలు పట్టే అవకాశం కనిపిస్తుంది.కాలుష్య పరిశ్రమలను తరలించాలని గత యేడాది సమీక్ష నిర్వహించినప్పుడు అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించిన మంత్రి వేగంగా పనులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 1068 కాలుష్య పూరిత పరిశ్రమలను మొదటి దశలో నగరం అవతలకు తరలించేందుకు తీసుకోవాలని ఆదేశించారు. సంవత్సరం గడిచి పోయినా ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడకపోవడం గమనార్హం. నగర పౌరుల జీవితాలను మెరుగు పెంచేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నామని, అందులో భాగంగానే మొదట కాలుష్య పూరిత కంపె నీలను తరలిస్తామని, ఆ తరువాత అన్ని పరిశ్రమ లను నగరం నుంచి బయటకు తరలిస్తామని మంత్రి అప్పుడు ప్రకటించారు. కానీ ఫలితం మాత్రం కని పించడం లేదు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించిన, ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించకపోవడం గమనార్హం.

కుమ్మరి కులస్తులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి: మంత్రి ఈటల



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కుమ్మరి సంఘం రాష్ట్ర సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, చిత్రంలో ఎంబిసి కార్పొరేషన్ తాడూరి శ్రీనివాస్, అధ్యక్షుడు నడికుడి జయంత్‌రావు, అంజనేయులుగౌడ్ తదితరులు

హైదరాబాద్ (ఉప్పల్) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: అర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కుమ్మరి కులస్థులకు రాష్ట్ర ప్రభుత్వం తగు గుర్తింపు ఇస్తుందని మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో మేడ్చల్ జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం రాష్ట్ర కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర అర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే ఆర్.కృ ష్ణయ్య, రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ ఇంచార్జీ బేతి సుభాష్‌రెడ్డి, టిఆర్ఎస్ నేతలు గోపు సదానంద్, గంధం నాగేశ్వర్ రావు, ఎంబిసి కార్పొరేషన్ ఎన్నికల కమిటి కన్వీనర్ గడ్డం సాయికిరణ్, బిసి కమిషన్ సభ్యులు ఈడిగే అంజనేయులుగౌడ్, రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్య క్షుడు నడికుడ జయంత్‌రావు, అసోసియేట్ అధ్య క్షుడు మల్కాజిగిరి దయానంద్, గౌరవ అధ్యక్షుడు బండారు బిక్షపతి, ప్రధాన కార్య దర్శి కొత్తపల్లి రాజమల్లయ్య, జిల్లా అధ్యక్షుడు ఆర్.వీరేశం, ఇఎస్ అశోక్‌కుమార్, కుమ్మరి బాలకృష్ణ, కుమ్మరి లక్ష్మీనారాయణ, మిరుదొడ్డి శివానంద్, రాష్ట్ర నాయకులు ఆకారపు మోహన్, ఒదేల చందర్‌రావు, మహిళా నాయకురాలు మల్లేల ఉషారాణి, ఉద్యోగ విభాగం అధ్యక్షుడు శ్యాం, రాచకొండ కృష్ణ, వసంతరాయులు, బిసి కమిషన్ మెంబర్ రఘువరన్ కృష్ణమోహన్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లా డుతూ వెనుకబడిన వర్గాలకు వందశాతం న్యాయం చేసిన ఘనత తెలంగాణలోనే సాధ్యమైందని అన్నారు. తెలంగాణలో కుమ్మరి కురాడీలు, అన్నం వండే మట్టి పాత్రలు, చాపల పులుసు పెట్టుకునే కంచుడు పాత్రలు లేకపోవడం వల్లే ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. కూరడి కుండతో వంటలు వండుకున్న సమయంలో రోగాలు రాలేదని, గతంలో కష్టపడి చేసిన కుమ్మరుల శక్తి ఇప్పుడు పతి ఒక్కరికి అర్థం అవుతుందన్నారు. అల్యూమినియం, ప్లాస్టిక్ పాత్రలు పోతున్నాయని, తిరిగి కుండ బిర్యానీలు వచ్చాయని అన్నారు. తిరిగి పాత కుమ్మరి కుండ ఎక్కడ అనే పరిస్థితి రాష్ట్రంలో వచ్చిందని అన్నారు. శాస్త్రీకరణ, టెక్నాలజీ వచ్చినా, మనిషి ఆరోగ్యం పాడుకాకుండా ఉండేందుకు గుజరాత్, బెంగాల్ రాష్ట్రాలో ఇంకా కుండలలోనే వంటలు తయారు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో కూడా ఈ టెక్నాలజీ అమలు చేస్తున్నాయని అన్నారు. గతంలో గోరేటి వెంకన్న రాసిన పాట అక్షరాల సత్యమని, ఉమ్మడి రాష్ట్రంలో కుల వృత్తులు చిన్నాబిన్నం అయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుల వృత్తులకు తగు న్యాయం చేసిందన్నారు. మత్సకార్మలు, గొర్రెల కాపరులు, ఫించన్లు, నేత కార్మికులకు న్యాయం చేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 123 రెసిడెన్షియల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేశామని అన్నారు. త్వరలోనే ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ కుమ్మరులు, నాయి బ్రహ్మణులు, రజకులకు సంబంధించిన పథకం అమలు గురించి ప్రకటన చేస్తారని ఆయన తెలిపారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయంగా, అర్థికంగా వెనుకబడిన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల వృత్తులపై జీవనం సాగిస్తున్న అనేక మంది ప్రస్తుతం దీనస్థితిలో ఉన్నారని తెలిపారు. పోరాటం చేయడం ద్వారానే కుమ్మరులు అన్ని రంగాల్లో తమ వాటా దక్కించుకుంటారని తెలిపారు. ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు చేపట్టినా కుమ మ్మరుల ఇంటికి వచ్చి వారి దీవేనలు తీసుకునే సంప్రదాయం తెలంగాణలో ఉందని, కుమ్మరులకు ఆత్మగౌరవం దక్కే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. కుమ మ్మరి కులస్థులకు ఒక పదవి ఇస్తే అన్ని కులాలకు న్యాయం చేస్తామని సిఎం కెసిఆర్ ఆశించి తనకు పదవి అప్పగించారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంతో చర్చించి కుమ్మరులకు అధునాతన టెక్నాలజీతో కుండల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కుమ్మరి కులస్థులకు తగు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. బిసి కులాలకు న్యాయం చేసేందుకు మంత్రులు ఈటెల రాజేందర్, జోగు రామన్న హామీ ఇచ్చారని, దీనిని నెరవేర్చాలని కోరారు. బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి జిల్లా నుంచి కుమ్మరులు పోటీ చేయాలని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు పలుకాలని కోరారు. కుమ్మరిలకు మొట్టమొదటిసారిగా సిఎం కెసిఆర్ ఎంబిసి చైర్మన్ పదవి ఇచ్చారని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా రాజకీయ పదవులు దక్కించుకోవాలని పలువురు సూచించారు. కుమ్మరులు ఐక్యంగా ఉండి ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరి వృత్తులకు రూ.వంద కోట్లు కేటాయించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కు తుందన్నారు. బిసి కులాలు ప్రభుత్వం గుర్తుంచుకుని చేతి వృత్తుల ద్వారా జీవనం సాగిస్తున్న వారిని చేయూత అందించారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలో బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ నుంచి టిక్కెట్ వచ్చినా కుమ్మరులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, రామన్‌కోల్ వీరేశం, నిమ్మలూరి శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, రామన్‌కోల్ ప్రభాకర్, గుమిడెల్లి రాజేష్, నిమ్మలూరి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధప్రాంతాలనుంచి వచ్చిన కుమ్మరి కుల సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షలను ఎదుర్కోండిలా...

పరీక్షల సీజన్ రాబోతుంది. విద్యార్థులందరి గుండెల్లో టెన్షన్ మొదలవుతుంది. పరీక్షల గురించి ఎక్కువగా ఆలోచించి టెన్షన్ పెంచుకునే కన్నా, పద్ధతి ప్రకారం చదివితే మీరు పరీక్షలో ముందంజలోనే ఉంటారు. అదెలాగో తెలుసుకుందాం.



✪ సంవత్సరారంభం నుంచి ఒక పద్ధతి ప్రకారం చదివే అలవాటున్న విద్యార్థులు పరీక్షల్ని నిశ్చలతగా ఎదుర్కొంటారు. ఒక్కొక్క సబ్జెక్టుకు కొద్దిరోజులు చొప్పున కేటాయించుకుని సిలబస్ అంతా ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి. పరీక్షలు ఆరంభమయ్యే సమయానికి కనీసం మూడు సార్లయినా రివిజన్ చేయాలి. దీనివల్ల మనసులో స్పష్టత ఏర్పడుతుంది. కోర్సు ముగించేటప్పుడు ముఖ్యమనుకున్న అంశాలన్నీ సబ్జెక్టు ప్రకారం, పాఠం ప్రకారం విడిగా రాసుకోవాలి. ఇది పరీక్షల సమయంలో క్విక్‌రివిజన్‌కి పనికి వస్తుంది

✪ పరీక్షలకు ఒక నెల నుంచి క్రమబద్ధంగా ప్రణాళిక వేసుకుని చదవండి. ప్రతినిముషం విలువైనదని గుర్తించండి. ఒక సబ్జెక్టు చదివి అలసిపోతే తేలికైన సబ్జెక్టు తీసి చదవండి. సబ్జెక్టు మారితే మళ్లీ కొత్త ఉత్సాహంతో చదవవచ్చు. మరీ అలసిపోతే 10,15 నిముషాలు ప్రశాంతంగా గాలి బాగా తగిలే చోట నిశ్శబ్దంగా కూర్చోండి. ఆహారం, నిద్ర విషయంలో విధిగా వేళలను పాటించాలి.

✪ చదివేటప్పుడు ఎప్పుడూ నోట్స్ దగ్గర ఉంచుకోవాలి. ఒక చాప్టర్‌ను చదవగానే అందులోని ముఖ్యాంశాలనూ పాయింట్ల వారీగా నోట్స్‌లో రాసుకోవాలి. ఏ సబ్జెక్టులో అయినా ప్రిన్సిపల్స్, కాన్సెప్ట్‌ను పూర్తిగా అవగాహన చేసుకోవాలి. దీనికోసం ఒకటికి రెండుసార్లు చదవాలి. ప్రతి చాప్టర్‌లో ఉండే ముఖ్యమైన పదాలు, అబ్రివేషన్స్, పాయింట్స్‌ను అండర్‌లైన్ చేసుకోవాలి.

✪ కనీసం మూడు సంవత్సరాల ప్రశ్నాపత్రాల్ని నిశితంగా పరిశీలిస్తే ఏ అంశంలో ఎంత లోతుగా, ఏరకంగా సిద్ధపడాలో అర్థమవుతుంది. మోడల్ పేపర్లను ప్రాక్టీసు చేయటం అవసరం. మోడల్ పేపర్లు నిర్ణీత సమయంలో రాయటం అలవాటు చేసుకోండి. ఇంటి వద్ద గడియారం చూసుకుని సరైన టైము ప్రకారం పరీక్ష పేపర్లకు జవాబు రాస్తే, పబ్లిక్ పరీక్షల్లో భయం ఉండదు. మీపై మీరు విశ్వాసం పెరుగుతుంది.

✪ చదివేటప్పుడు పాజిటివ్ ఆలోచనతో ప్రశాంతంగా ఉండాలి. పాఠ్యాంశాలను ఏకాగ్రతతో చదివి అవగాహన పెంపొందించుకోవాలి. చదువుకోవడానికి అనువుగా రూమ్‌లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవాలి. సొంత కాలనిర్ణయ పట్టికను అనుసరించి ఆయా విషయాల్లో నేర్చుకున్న అంశాలను తెల్లకాగితంపై రాసి సరిచూసుకోవాలి.

✪ సిలబస్‌లో ఉండే అన్ని చాప్టర్స్‌ను వాటి ప్రాముఖ్యాన్ని బట్టి విభజించుకుని వారానికి ఎన్ని టాపిక్స్ వస్తాయో గమనించి నిర్దిష్టమైన టైం టేబుల్‌ని తయారుచేసుకోవాలి. రివిజన్ కోసం కొన్ని వారాలు కేటాయించాలి. ఆదివారాలు మాత్రం టెస్ట్‌లు కోసం ప్రత్యేకించుకోవడం మరిచిపోకూడదు.



✪ సరైన సమయంలో తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకొంటే విద్యార్థుల్లో చురుకుదనం పెరగడానికి వీలుంటుంది. సరిగా సిద్ధం కాని విద్యార్థుల ఆందోళన, ఒత్తిడికి గురయ్యే పరీక్షలు సమీపించే నాటికి సిచ్యుయేషనల్ డిప్రెషన్‌కు గురవుతారు. దీనివల్ల వారి పెర్ఫార్మెన్స్ మరింత దెబ్బతింటుంది.

✪ పాఠాన్ని బట్టీపట్టడం వల్ల ప్రయోజనం ఉండదు. ముందు ఆ పాఠంపై అవగాహన ఏర్పరుచుకోండి. పాఠం మొత్తాన్ని ఓ ఇండెక్స్‌లా మలచుకోండి. అంటే పాఠాన్ని చదివి, ప్రతి పేరాలోని 'కీవర్డ్'ని పట్టుకోండి. ఇలాంటి 'కీవర్డ్' అన్ని వరుసగా పేర్చుకుని, గుర్తుపెట్టుకోండి. కీవర్డ్ గుర్తొస్తే ఆ పేరా అంతా గుర్తురావాలన్న మాట. పాఠాన్ని రెండుమూడుసార్లు రివైజ్ చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేసుకోండి. అందువల్ల మరచిపోకుండా పరీక్షల్లో చక్కగా ప్రెజంట్ చేయవచ్చు. మీకు కష్టంగా తోచిన సబ్జెక్టును ముందుగానే చదువుకోవాలి. ఏయే సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో వాటిపై ప్రత్యేక దృష్టి కనబరచాలి. అర్థరాత్రి వరకు చదవడం కన్నా తెల్లవారుజామున చదవడం మంచిది. కాఫీపై ఆధారపడటం మాని, కష్టపడి చదవడం ప్రారంభించాలి.

✪ చదవడం అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వార్తాపత్రికలు, మేగజైన్లు వంటివి కూడా ఫాలో అవడం మంచిది. పరీక్షల్లో అవసరమైన సందర్భాలలో వీటిలో వచ్చిన అంశాలనూ రాస్తే ఎగ్జామినర్ ఇంప్రెస్ అవుతారు.

✪ ఒక్క సబ్జెక్టుకు సంబంధించి ప్రశ్నలకు నోట్స్‌ను మీ సొంత వాక్యాల్లో రాసుకుని చదివితే మంచిది. పరీక్షలో కూడా మీరు ఇదేవిధంగా రాస్తే మీ సమాధాన పత్రం అందరిలోకి భిన్నంగా కనిపిస్తుంది. తప్పులు దొర్లకుండా చూసుకోవడంతో పాటు సమయపాలన కూడా పాటిస్తే ఫైనల్ పరీక్షలు జంకులేకుండా ఆత్మవిశ్వాసంతో అవలీలగా రాసి అనూహ్యమైన ఫలితాలు సాధించవచ్చు.

✪ వ్యాసంగాని, జవాబులు గాని చాలా పెద్దవిగా ఉంటే దానిని భాగాలుగా విడగొట్టుకుని చదివితే గుర్తించుకోవడం సులభం అవుతుంది. చదవడానికి ఒక కాలక్రమ నిర్ణయ పట్టిక టైమ్ టేబుల్ తయారుచేసుకోవాలి. ఏకధాటిగా ఒకే సబ్జెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకుండా సబ్జెక్టులు మార్చి మార్చి చదివేటట్లు తయారుచేసుకోవాలి.

✪ ప్రతి అధ్యయనంలోని ముఖ్య భావన లేవో ఒక చిన్న నోట్‌పుస్తకంలో రాసుకోవాలి. ఒక పట్టికలో కూడా రాసి మీరు చదువుకునే గదిలో గోడకు అతికించండి. వీలైతే భావనలు పదేపదే చూడండి.

✪ చదివేటప్పుడు ఏకాగ్రత అవసరం. తర్వాత పాఠ్యాంశం చదువబోయే ముందు చదివిన పాఠ్యాంశాన్ని మళ్లీ ఒకసారి చదవాలి. చదివేటప్పుడు ఎర్ర ఇంకుపెన్నుగానీ, చేతులో ఉంచుకుని ముఖ్యమైన విషయం క్రింద పెన్నుతో గీత గీయాలి.

✪ మోడల్ పేపరు తయారుచేసి మీ పెర్ఫార్మెన్స్‌ను ఎవరితోనైనా ఎవాల్యుయేట్ చేయించుకోవడం మంచిది. పదిసార్లు చదవడం కంటే రెండుసార్లు రాయడం అలవరచుకుంటే జ్ఞాపకశక్తి అభివృద్ధి అవుతుంది. వీలుంటే సహవిద్యార్థితో చర్చించి కొత్తవిషయాలు నేర్చుకోవాలి. ఇద్దరు ముగ్గురు కలిసి చదవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. చదివిన అంశాన్ని ఒకరికొకరు చెప్పుకోవడం వల్ల బాగా గుర్తుంటుంది.

✪ క్వశ్చన్ పేపర్ మోడల్, మార్కుల విభజన తెలుసుకోవడానికి 4,5 సంవత్సరాల పేపర్లు సేకరించి వాటిలోని ప్రశ్నలను టాపిక్‌ల వారీగా వేరుచేయాలి. దీనివల్ల ఏ చాప్టర్‌లో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో ఏవి ఎక్కువగా రిపీట్ అవుతున్నాయో, ఏ చాప్టర్‌లో ఎస్సే టైప్, ఎందులో షార్ట్ ఆన్సర్ టైప్ ప్రశ్నలు అడుగుతున్నారో తెలుస్తుంది. ఇలా ఒక లిస్ట్ తయారుచేసుకుని వాటిని సమాధానాలు రాసిపెట్టుకోవాలి. ఇద్దరు ముగ్గురు మిత్రులు కలిసి ఎక్స్‌పెక్టెడ్ క్వశ్చన్‌తో మోడల్ పేపర్స్ వేరువేరుగా తయారుచేసుకుని వాటన్నిటిని ప్రాక్టీస్ చేయడం ఎంతో అవసరం.

✪ పరీక్షలు సమీపిస్తున్నందున అతి ముఖ్యమైన పాఠ్యాంశాలను ఎన్నుకుని చదివి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. దీన్నంతా పరీక్షలకు ముందు పునశ్చరణ చేసుకుని పూర్తిగా సన్నద్ధమయితే మంచిది. ఎటువంటి సందేహం ఎదురైనా సంబంధిత ఉపాధ్యాయుడి వద్దకూ వెళ్లి నివృత్తి చేసుకోవాలి.

✪ మార్కుల కోసమే అన్నట్లుగా కాకుండా విజ్ఞానాన్ని పెంచుకునే దిశగా చదవడం మంచిది. విద్యార్థులు పాజిటివ్‌గా ఆలోచించగలిగే విధంగా తల్లిదండ్రులు టీచర్లు మసలుకోవాలి. మార్కులకోసం చదవకుండా మన విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న లక్ష్యంతో చదవడం మంచిది. ఏకాగ్రత, నిర్దిష్ట ప్రణాళిక, వ్యూహం, క్రమశిక్షణతో కూడిన నడవడిక ఎందులోనైనా విజయానికి సోపానాలు. ప్రణాళికాబద్ధమైన అధ్యయనం, చెక్‌లిస్ట్, ఏకాగ్రతకు భంగం కలగని స్థలంలో చదవడం దీనికి తోడ్పడుతాయి. ❐

జర్మన్ మీజిల్స్ ఫీవర్



డాక్టర్. కె.ఉమాదేవి
తిరుపతి

ఇది చిన్న పిల్లల్లో వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. టోగావైరల్ తరగతికి చెందిన రూబెల్లా వైరస్ వల్ల వస్తుంది. దీన్నే రూబెల్లా లేదా మూడు రోజుల మీజిల్స్ అని అంటారు. మీజిల్స్ వేరు జర్మన్ మీజిల్స్ వేరు. మీజిల్స్ లక్షణాలకన్నా ఇది మైల్డ్ దశలో (రాష్ ఫీవర్) ఉండే లక్షణాలతో కల్గి వుంటుందని జర్మన్ పరిశోధకులు తేల్చి చెప్పడంతో దీన్ని జర్మన్ మీజిల్స్ అని అంటారు. ఇది లాటిన్ పదం నుండి వచ్చింది. దీని అర్థం కొద్దిగా ఎరుపుదనం కల్గి వుంటుంది..1814లో జర్మన్ ఫిజిషయన్ జర్మన్ మీజిల్స్ గురించి తెలియచేశాడు. 1740లో ఫ్రెడరిక్ హాసీమన్ గుర్తించినప్పటికి మీజిల్స్, స్కార్‌లెట్ ఫీవర్‌కి మధ్యస్థంగా వ్యాధి లక్షణాలుండడాన్ని గమనించారు. 1866లో దీనికి రూబెల్లా అని పేరు పెట్టినప్పటికి 1866 తరువాత రూబెల్లా ఫీవర్ లేదా జర్మన్ మీజిల్స్‌గా వాడుకలోకి వచ్చింది. వాక్సిన్ కనుగొనడానికి ముందు 12.5 మిలియన్స్ మంది రూబెల్లా ఫీవర్‌తో బాధపడితే వారిలో 20.000 మంది కంజెనిటల్ రుబెల్లాసింద్రోమ్ బాధపడేవారు, 2.000 మంది చనిపోయేవారు. 25-50 మంది రుబెల్లా ఫీవర్‌తో బాధపడేవారంటే దాని తీవ్రతను అంచనా వేసుకోవచ్చు. వాక్సిన్ వేసుకున్న తరువాత స్కానింగ్, మానిటరింగ్ వల్ల 2015 వెస్ట్రెల్ అమెరికాలో,2004లో యుఎస్‌లో డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం రుబెల్లా ఫీవర్‌ను నిర్మూలించగలిగారు. 10-15 సంవత్సరాలు కేవలం 8 కేసులు మాత్రమే గుర్తించగలిగారు.

వసంత కాలంలో ఎక్కువగా ప్రబలే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ స్త్రీపురుషులు అనే తేడా లేకుండా అందరిలో వ్యాప్తిసుంది. ఇది ప్యారిస్ జ్వరమంత ప్రమాదకరమైనది కాదు.

వ్యాప్తి: గాలి, కాంటాక్ట్ వల్ల దగ్గిన, తుమ్మినపుడు వెలువడే తుంపర్లు, ఎండిలి, రక్తం ద్వారా తల్లి నుండి బిడ్డకు ప్లాసెంటా ద్వారా వ్యాపిస్తుంది.

వ్యాధిలక్షణాలు: ఫ్లూజ్వరంలాగా వ్యాధి లక్షణాలు ఆరంభమవుతాయి.101-102 డిగ్రీ ఫీవర్ ఫ్లూ జ్వరం, గొంతు నొప్పి, అలసట, దగ్గు, తలనొప్పి, అనీజీనెస్-కళ్ళు ఎర్రగా ఉండడం (పింక్ ఐ), జలుబు, ముక్కు, కారడం, కండరాలు, జాంటు పెయిన్స్, లింఫ్‌గ్రథుల వాపు, రాష్ ముఖం నుండి ప్రారంభమైన శరీరమంతటా కొద్దిగా ఎర్రగా వ్యాపిస్తుంది. కొన్నిసార్లు రాష్ దురదలుగా వుంటుంది. 3 రోజులకంతా తగ్గిపోవడం వల్ల దీన్నే మూడురోజుల మీజిల్స్ అని అంటారు. ఇన్ఫెక్షన్ సోకిన రెండువారాలకి వ్యాధిలక్షణాలు ప్రారంభమవుతాయి. రూబెల్లా వైరస్ వాసోఫారింక్స్, లిఫోగ్రంధుల్లో వృద్ధి చెంది 5-7 రోజులు రక్తంలో వుండి శరీరమంతటా వ్యాపించి వ్యాధి లక్షణాల్ని కల్గిస్తుంది. రాష్ రావడానికి ఒక వారం ముందు వచ్చిన తర్వాత ఒక వారానికి ఇన్ఫెక్షన్ సోకే అవకాశముంది. పెద్దవారిలో రూబెల్లా ఇన్ఫెక్షన్ వస్తే 100డిగ్రీ జ్వరం, గొంతునొప్పి ముఖం, ఛాతీపై కొద్దిగా రాష్, తలనొప్పి, పింక్ ఐ వంటి లక్షణాలుంటాయి.



గర్భిని స్త్రీలో: రూబెల్లా ఇన్ఫెక్షన్ వల్ల 20 వారాలలోపు అయితే అబార్షన్ కావడం, గర్భస్థ పిండం చనిపోవడం (20 వారాలతర్వాత) నెలలు నిండకుండా పుట్టడం (37 వారాలతర్వాత) కాన్పు తర్వాత పుట్టిన బిడ్డలో కంజెనెటల్ రూబెల్లా సింద్రోమ్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడుతాయి.

12 వారాలకు రూబెల్లా వైరస్ ఇన్ఫెక్షన్స్ సోకితే 85 శాతం 13-16 వారాలకు రూబెల్లావైరస్ ఇన్ఫెక్షన్ సోకితే 50శాతం 16 వారాలపైన రూబెల్లా వైరస్ ఇన్ఫెక్షన్స్ సోకితే 25శాతం గర్భస్థ (రెండవట్రెమిస్టర్‌లో) కంజెనిటల్ రూబెల్లా సింద్రోమ్ (సిఆర్‌ఎస్) : రూబెల్లా వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల పుట్టుకతోనే చెవుడు, శుక్లాలు రావడం, అంధ్వత్వం, తల చిన్నదిగా వుండడం, కండ్లు, కింది దౌడ చిన్నదిగా వుండి ముఖాకృతి అబ్‌నార్మల్‌గా ఉండడం ఎదుగుదల లోపాలు, పుణికె పూడుకోకపోవడం, దంతాలు, మాట నడక ఆలస్యంగా రావడం గ్లకోమా, థైరాయిడ్,హార్మోన్స్ ఇన్ బాలన్స్, కీళ్ళనొప్పులు, వాపులుమెదడు లోపాలు, హెపెటైటిస్,లివర్, స్ప్లీన్, బోన్‌మారో డామేజ్, ఊపరితిత్తుల వాపు, రక్తహీనత, బరువు తక్కువగా వుండడం, పిల్లలు నెలలు తక్కువగా పుట్టడడం, చర్మంపై రాష్, పుట్టిన తర్వాత లోపాలతోబిడ్డ చనిపోవడం బుద్ధి మాంద్యం, అటిజ మ్ డయోబెటిస్, స్రీజోఫ్రీనియా వంటి బిహేవియర్ ప్రాబ్లమ్స్‌తో జీవితాంతం బాధపడాల్సి వుంటుంది. ఇవేకాకుండా అంగవైకల్యం, అవయవలోపాలు, పుట్టుకతో గుండె జబ్బులు, చెవిలోపాలు, బ్లూబె ర్రీముఫిన్ వంటి అరుదైన వింతైన చర్మవ్యాధు లుంటాయి.రూబెల్లా వైరస్ గర్భస్థ పిండంపై తీవ్ర ప్రభావం చూపడం వల్ల అనేక దుష్ఫలితాలు ఏర్పడతాయి.

రిస్క్‌ఫ్యాక్టర్స్: గర్భిణీలు, 40 సంవత్సరాలు దాటిన వారు, స్టూడెంట్స్ పాండమిక్‌గా రూబెల్లా ప్రబలివుండేప్రాంతాలకు వెళ్ళి ట్రావెలర్స్‌లో, హెల్త్‌కేర్ వర్కర్స్‌లో ఎక్కువుగా ప్రబలే అవకాశముంది.

వ్యాధినిర్ధారణ:- రక్తం మూత్ర పరీక్షలు, గొంతు పరీక్షలు అంటిబాడీ టెస్ట్ ద్వారా నిర్ధారించవచ్చు.

కాంప్లికేషన్స్: బ్లీడింగ్ ప్రాబ్లమ్స్, టెస్టిక్యులార్ వాపు, నరాల వాను , న్యూరాల్జియా, న్యూమోనియో,బ్రాంకైటిస్, గర్భిణీలో కంభెకెటల్ రూబెల్లా సింద్రోమ్, కీళ్ళవాతం రక్తహీనత, చర్మవ్యాధులు బుద్ధిమాంధ్యం, సైకలాజికల్ ప్రాబ్లమ్స్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.మెనింజైటిస్, చెవినొప్పి.కర్ణబేరి పగలడం, చీముకారడం వంటివి వుంటాయి.

ముందు జాగ్రతలు చికిత్స: ఇన్ఫెక్షన్ రాకుండా పిల్లలకు ఎమ్ఎమ్ ఆర్ వాక్సిన్‌వేయించాలి 12-18 నెలలకు, 36నెలలకు2 సార్లువాక్సిన్ వేయించడం వల్ల రూబెల్లా ఇన్ఫెక్షన్ భావితరాలకు సోకకుంగా రూబెల్లా వ్యాధిని నిర్మూలించవచ్చు.

ఎమ్ ఎమ్ ఆర్ వాక్సిన్ వేసుకొని గర్భిణీలు ఇన్ఫెక్షన్ రాగానే డాక్టర్ని సంప్రదించాలి. గర్భధారణకు ముందే ఎమ్ఎమ్ఆర్ వాక్సిన్ వేసుకోవడం మంచిది. వాక్సిన్ వెసుకున్న 1-2 నెలల తర్వాత గర్భధారణ రావడం మంచిది.

వ్యాధినిర్ధారించేలోపు. డాక్టర్ని సంప్రదించేలోపు వ్యాధి లక్షణాలు మైల్డ్‌గా ఉండడం వల్ల చాలామంది నెగ్లెక్ట్ చేయడం వల్ల గర్భస్థపిండానికి ప్రమాదం వాటిల్లుతుంది. కనుక గర్భిణీలు ఎమ్ ఎమ్ ఆర్ వాక్సిన్ పట్ల అశ్రద్ధ చేయకుండా డాక్టర్ని సంప్రదించి వాక్సిన్ వెసుకోవడమే అన్ని విధాలా శ్రేయస్కారం.

ప్రస్తుతం 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు సరికొత్త్రగా మీజిల్స్ రూబెల్లా టీకా వేస్తున్నారు. ❐

కలపకూడనివి...!

ఉదయాన్నే కార్బొహైడ్రేట్‌లు పుష్కలంగా ఉన్న బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు కొందరు పళ్లముక్కల్ని తిని ఆరోగ్యంగా ఉంటున్నాం అనుకుంటారు. అది కరెక్టు కాదు. ఒక్క బ్రేక్‌ఫాస్ట్‌లోనే కాదు మిగతా రోజంతా కూడా ఎప్పుడు ఆహారం తీసుకున్నా కొన్ని పదార్థాలను కలిపి తినకూడదు. అలా తిన్నారంటే జీర్ణసంబంధిత సమస్యలు తలెత్తుతాయి అంటున్నారు న్యూట్రిషనిస్టులు. ఆ వివరాలే ఇవి...

ఏవేవి కలపకూడదు...

➧ పళ్ల కార్బొహైడ్రేట్‌లు కలిపితే మంచి బ్రేక్‌ఫాస్ట్ అవుతుందనుకుంటారు చాలామంది. కాని అలా కలపడం వల్ల పళ్ల నుంచి విడుదలయ్యే ఆమ్లాలు కార్బొహైడ్రేట్‌లను జీర్ణం కాకుండా అడ్డుపడతాయి. అందుకని ముందు విడిగా పళ్లు తినడం శ్రేయస్కరం.

➧ కార్బొహైడ్రేట్‌లను యానిమల్ ప్రొటీన్‌తో కలిపి తింటే సరిగా జీర్ణం కావు. దాంతో కడుపు ఉబ్బరం, పులితేన్పులు వచ్చి విపరీతంగా ఇబ్బందిపడతారు. అందుకే పాలు, పాల ఉత్పత్తులతో పాటు పళ్లు కలిపి తినకూడదంటారు. అలాగే పెరుగులో పండు కలుపుకుని తినడం వల్ల కూడా జీర్ణక్రియ సరిగా జరగదు. దాంతో ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, పులితేన్పులు వంటి సమస్యలు వస్తాయి.

➧ భోజనం చేసేటప్పుడు ద్రవపదార్థాల్ని తీసుకోవడం మంచిది కాదు. ఇలా చేసినా జీర్ణక్రియ సరిగ్గా జరగదు. అందుకనే ఆహారం తీసుకునే 30 నిమిషాల ముందు నుంచీ ద్రవపదార్థాలేవీ తీసుకోకూడదు. అలాగే తిన్నాక రెండు గంటల వరకు ద్రవపదార్థాలు తాగొద్దు. ఒకవేళ నీళ్ల తాగాలనిపించినా నాలుక తడుపుకునే వరకే కాని ఎక్కువగా తాగకూడదు.



ఏవేవి కలపొచ్చు...

➧ కార్బొహైడ్రేట్స్, కూరగాయలు కలిపి తినొచ్చు. యానిమల్ ప్రొటీన్, పిండి పదార్థాలు లేని కూరగాయలు కలిపి తింటే త్వరగా జీర్ణం అవుతుంది. మాంసం, ఆకుకూరలు, దోసకాయతో కలిపి తినొచ్చు. గ్రిల్డ్ చేపను మెత్తగా ఉడికించని బీన్స్‌తో కలిపి తినొచ్చు.

➧ సీజన్‌లో లభించే పళ్ల సలాడ్‌ను ఉదయం లేవగానే ఒక గిన్నెడు తినొచ్చు. ఇలా చేయడం వల్ల జీర్ణవ్యవస్థపై భారం పడదు. వ్యవస్థ సరిగా పనిచేస్తుంది.

➧ విటమిన్-సి అధికంగా ఉన్న ఆరెంజ్ జ్యూస్‌ను ఓట్‌మీల్‌తో కలిపి తీసుకోవచ్చు. ఇది ధమనుల్ని శుభ్రపరిచి హార్ట్ ఎటాక్ రాకుండా నివారిస్తుంది. ❐

సుదర్శనం

ఆధ్యాత్మికం

సుదర్శనం అనగా మంచిచూపు. మంచిదృష్టి. మంచీ-చెడు అనునవి చూచేవారి దృష్టిని బట్టి మనస్సుననుసరించీ కలుగుతాయి. అంతా మనం చూసే చూపులోనే ఉంటుంది. దర్శనం అనగా మనం కోరుకున్న వస్తువు మన ముందు కన్పించుట లేదా ప్రత్యక్షమగుట. ఈ ప్రతక్ష్యమనునది ఆధ్యాత్మికపరంగా ఆలోచించినపుడు దైవం గురించి చేసే సాధన-యోగం-తపస్సు వలననే సిద్ధించడం జరుగుతుంది. పురాణాలలో యోగులు-దేవతలు-దానవులు-ఆ యుగాలలోని ప్రముఖులు దైవసాక్షాత్కారం కోసం చేసే నిష్కామ కర్మల ఫలితమే దైవదర్శనం పొందుట జరుగుతూ మోక్షసాధనకు మార్గదర్శనం అవుతుంది.

మన ఆలోచనాపరిధిని బట్టి దర్శనాలు కలుగుతూ ఉంటాయి. లోకంలో భగవంతుడు భక్తుని భావమును ప్రధానంగా చూచుకొనును గాని ఆయన అర్పించే పదార్థముల విలువలను గానీ ఆతడొనరించు పూజల ప్రాధాన్యతను గానీ చూడడు.

భగవద్గీత 11వఅధ్యాయం విశ్వరూప సందర్శనయోగంలో నాల్గవశ్లోకంలో అర్జునుడు పరమాత్మను విశ్వరూపాన్ని చూడాలని కోరుతూ

"మన్యసేయదితచ్ఛక్యం
మయాద్రష్టుమితి ప్రభో
యోగేశ్వర! తలోమేత్వం
దర్శయాత్మా నమవ్యయం" అన్నాడు.

నాశరహితమైన నీ విశ్వరూపమును నాకు చూపుమన్నాడు. కృష్ణపరమాత్మ సంతోషించి తన విశ్వరూపాన్ని చూడమంటూ

శ్లో॥ ఇహైకస్థం జగత్‌కృత్నం-పశ్యాద్య సచరాచరమ్
మమదేహీగుడాకేశ-యచ్చాన్యద్రష్టుమిచ్ఛసి" అంటూ

స్థావరజంగమములతో కూడి సమస్త జగత్తును అవయవరూపంతో నా ఈ దేహంనందు ఒకేచోట ఉన్నదానినిగా దర్శించు ఇతరమైన దేనినీ చూడదలంచుచున్నావో దానిని కూడా మంచి దృష్టితో చూడమన్నాడు పరమాత్మ. మామూలుగానే నీవు దర్శించే నీ నేత్రములు నా విశ్వరూపమును దర్శించలేవు. నీకు దివ్యదృష్టి ప్రసాదిస్తున్నాను. ఈ దివ్యనేత్రము చేతనా మహిమలను దర్శించుము. ఈశ్వరశక్తిని చూడుమన్నాడు.

దివ్యదృష్టివలన ఎన్నో దైవదర్శనాలను చేయ వచ్చును. అర్జునుడు ప్రసన్నచిత్తుడై పరమాత్మ విశ్వరూపాన్ని దర్శించాడు. పిదప పరమాత్మ అర్జునునితో ఇలా అన్నాడు.

శ్లో॥ సుదుర్దర్శమిదం రూపం-దృష్టవానసియన్మమ
దేవా! అస్యస్యరూపస్య-నిత్యం దర్శనకాంక్షిణః॥

మహాతపస్సుచే చూడదగిన నా రూపమును నీవిపుడు దర్శించావో, అట్టి చూడశక్యముగాని, నా ఈ విశ్వరూపమును దేవతలుకూడా సర్వకాలముల యందును దర్శించవలెనని యెదుకోరుకగలవారై యున్నారు. కానీ దేవతలకు నా దర్శనము దుర్లభము అన్నాడు పరమాత్మ.



దర్శన ఫలితాన్ని అద్భుతంగా వర్ణించారు పరమాత్మ.

కృష్ణ పరమాత్మ ఒకనాడు అకాలమున వచ్చి ద్రౌపదిని భోజనం పెట్టమనినాడు. వెంటనే ఆమె వంట పాత్రలో ఒక ప్రక్కనతుక్కున్న ఒక చిన్న మెతుకును భక్తితో వడ్డించినది. దానితోనే కృష్ణుడు తృప్తిపడి ఆకలి తీరిందనీ, ఆమెకు అకాల దర్శనమొసగి ఆమె భక్తిని ప్రశంసించినాడు. ద్రౌపది కృష్ణదర్శనాన్ని పొందుట ఎంతో అదృష్టం.

తులాభార సందర్భమున భక్తితో రుక్మిణి వేసిన తులసీదళముతో సరితూగినాడు శ్రీకృష్ణుడు. అలాగే ఆంధ్రమహాభాగవతంలో కథ కుచేలుదర్పించిన యటుకులనాదరముతో గైకొని వాటి రుచికానందించుచు ప్రేమతో ఆప్యాయంగా ఆరగించినాడు. అవి వట్టి ముడియటుకులు. అవి అంత రుచికరములెట్లైనవి? కుచేలుని పవిత్ర భావమే అటుకులకా రుచిని కల్గించి పరమాత్మ దర్శనం చేయించింది. అటులనే భక్తి ముద్ర పడిన వస్తువు అల్పమైనను దాని విలువ హెచ్చుగా ఉంటుంది. ఆ ముద్రపడని వస్తువులెంత గొప్పవైనను వాటికి విలువలు సున్న. అలాగే మన జీవన వృక్షముల పండిన ప్రేమ ఫలమును భగవంతునికి అర్పించి, దైవ సాక్షాత్కారాన్ని పొందాలి. దర్శించాలి. దైవదర్శనమే సుదర్శనం. విశ్వాసం-మనోనిగ్రహం గలవారికే మంచి దర్శనాలు లభిస్తాయి. ప్రభుదర్శనం కోసం వెళ్లునపుడు రిక్తహస్తములతో పోరాదని కుచేలుని భార్య అటుకులనిచ్చి పంపింది భక్తితో-ఆకలి నిండిన హృదయంతో.

"రిక్తహస్తేననోపేయాత్-రాజానాం-దైవతం-గురుం" అన్నది సూక్తి, శాస్త్రవాక్యం. దర్శనం విషయంలో మనోనిగ్రహం-ధైర్యం-దర్శించే వస్తువుపట్లగానీ, పరమాత్మ పట్లగానీ దృఢనిశ్చయం కలగాలి. ్యసంశయాలుండరాదు. భగవద్దర్శనం కొరకు ఆయన అనుగ్రహం పొందుటకు తనకు అధికారమున్నట్లు నిస్సంకోచముగా పోవలయును. కుచేలుడు అలాగే సహధర్మచారిణి ప్రోత్సాహంతో ధైర్యం కూడగట్టుకుని వెళ్లి పరమాత్మ దర్శనాన్ని పొంది, దైవ ఆతిథ్యాన్ని అందుకొని సకలైశ్వర్య సంపన్నుడై తిరిగి వచ్చుడు తన గృహానికి ఆనందలోలుడై. సుదర్శనం అంటే వివేక దృష్టి. మధురమైన వాక్కు-అర్పణ స్వభావం అలవరచుకోవాలి. దురభిమానం గర్వమును వదులుకుంటే సుదర్శన ప్రాప్తి కలుగుతుంది. భగవంతుని దర్శనంతో అన్ని ప్రాప్తిస్థాయి. రూపదర్శనంలో సద్గుణాలు శోభించాలి. దృశ్యవస్తుదర్శనం అనిత్యం-అశాశ్వతం భగవంతుని దర్శనం శాశ్వతం-సుదర్శనమ్॥ అనన్యభక్తియే సుదర్శనముకు ఆలంబన.

- **రామమూర్తి**



‘మహానటి’లో ‘భాగమతి’?

వైజయంతీ మూవీస్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న చిత్రం ‘మహానటి’.. అలనాటి నటి సావిత్రి జీవిత కథ ఆధారంగా ఈచిత్రాన్ని ‘ఎవడే సుబ్రహ్మణ్యం’ ఫేం నాగ్అశ్విన్ రూపొందిస్తున్నారు.. ఈచిత్రంలో కీర్తి సురేష్, సమంత, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, షాలిని పాండే లాంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది.. ఈ తారాగణానికి మరో ఆసక్తికరమైన పేరు తోడవుతున్నట్టు తెలుస్తోంది.. ఇటీవలే భాగమతి గా ప్రేక్షకుల్ని అలరించిన అనుష్క ఈచిత్రంలో ఓ కీలకపాత్ర పోషిస్తున్నట్టు సమాచారం.. ఆమె సావిత్ర తరంలోని మరో మహానటి భానుమతిగా కన్పించనున్నట్టు తెలుస్తోంది.. చాలా హుందాగా, ఆత్మవిశ్వాసంతో కన్పించే భానుమతి పాత్రకు అనుష్క అయితేనే పర్ఫెక్ట్ అని ఫీలయ్యిందట చిత్రం బృందం.. అనుష్క కూడ ఈపాత్ర చేయటానికి ఆసక్తిచూపిందని సమాచారం..అయితే అధికారిక ప్రకటన వచ్చేదాకా వేచిచూడాల్సిందే మరి.



ఆశాభోస్లేకు యశ్‌చోప్రా అవార్డు

లెజండరీ సింగర్ ఆశాభోస్లేకు అత్యంత ప్రతిష్టాత్మకమైన యశ్‌చోప్రా స్మారక జాతీయ అవార్డు 2018ను టి.సుబ్బరామిరెడ్డి ఫౌండేషన్ ముంబాయిలో ప్రదానం చేసింది.. ఈ కార్యక్రమంలో టి.సుబ్బరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు, బాలీవుడ్ నటి రేఖ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రేఖ ఆశాభోస్లేకి తమ అభినందనలు తెలిపారు.. పాదాభివందనం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.. కార్యక్రమంలో షమ్‌చోప్రా, అల్కయగ్నిక్, జాకీ షాఫ్, పరిణితి చోప్రా, పూనమ్‌థిల్లాన్, , జయప్రద, బాలీవుడ్ సినీ ప్రముఖులు



‘సాక్ష్యం’ రిలీజ్ డేట్ ఫిక్స్

అల్లుడు శ్రీను, స్పీడున్నోడు, జయజానకి నాయక చిత్రంతో మంచి విజయాలు సాధించిన బెల్లంకొండ శ్రీనివాస్ తాజాగా సాక్ష్యం చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మే 11న ఈచిత్రం విడుదల కానుందని యూనిట్ అధికారికంగా ప్రకటించింది.. పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈసినిమాలో మీనా హారోమదర్‌గా నటిస్తున్నారు.. ఈసినిమాలో అన్ని ఇంట్రస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని తెలుస్తోంది.. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈమూవీని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తోంది.. ఫిదా సినిమాకు సంగీతం అందించిన శక్తికాంత్ ఈసినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ రచయిత బుర్రా సాయిమాధవ్ ఈసినిమాకు మాటలు రాస్తున్నారు.



‘మా’ ఆధ్వర్యంలో నాటకోత్సవాలు



మా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా కీ.శే. డి.రామానాయుడు 3వ వర్ధంతి సందర్భంగా మా ఆధ్వర్యంలో తలపెట్టిన నాటకోత్స వాలు ఆదివారం ముగిశాయి. తొలుత పరుచూరి వెంకటేశ్వరరాఉవ, పరుచూరి గోపాలకృష్ణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. తొలిరోజు జనశ్రేణి, విజయవాడవారి గుర్తు తెలియని శవం నాటిక ప్రదర్శరించారు.. అనంతరం నటులు రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణికి ‘మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరి ంచారు. ఈసందర్భంగా హీరో వెంకటేష్ మాట్లాడారు.. మా సిల్వర జూబ్లీ వేడుకల సందర్భంగా తన తండ్రి పేరున నాటకాలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. తనికెళ్లభరణి మాట్లాడుతూ నాయుడుగారికి , నాటకానికి అవినాభావ సంబంధం ఉందన్నారు.. మా తనను సత్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు.. మా అధ్యక్షుడు శివాజీ రాజా మాట్లాడుతూ, కళాకారులు ఎక్కడ సంతోషంగా ఉంటారో ఆ రాష్ట్రం సుఖసంతోషాలతో ఉంటుందన్నారు. రామానాయుడు గారికి కుల, మతాలతో సంబంధం లేదన్నారు. తనలాంటి కళాకారులందరికీ ఆయన దేవుడుతో సమానం అన్నారు. జనరల్ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ సినిమాకు నాటకం అనేది కన్న తల్లి లాంటిదన్నారు. ఆ తల్లిని ఎప్పుడూ గౌరవించుకోవాలన్నారు. కాబట్టి మా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నాటికలను గౌరవించుకోవటం ఓ బాధ్యత గా భావించి నిర్వహించామన్నారు.. కార్యక్రమంలో కోశాధికారి పరుచూరి వెంకటేశ్వరరావు, రామానాయుడు కుటుంబ సభ్యులు, నిర్మాత సురేష్‌బాబు, హీరో వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర పోలీస్‌బోర్డు చైర్మన్ దామోదర్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ (రవీంద్ర భారతి డైరెక్టర్) మామిడి హరికృష్ణ, జూబ్లీ హిల్స్ కార్పొరేటర్ కాజా సూర్య నారాయణ, దర్శకుడు తేజ, పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, రఘుబాబు, మా ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలు ఏడిద శ్రీరామ్, హేమ, కల్చరల్ కమిటీ చైర్మన్ సురేష్‌కొండేటి, కార్యవర్గ సభ్యులు సురేష్, నాగివీడు, ఉత్తేజ్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఫొటో లుక్
-కార్తీక

మరోసారి తండ్రి కాబోతున్న యంగ్‌టైగర్

జూ.ఎన్టీఆర్ కుటుంబంలోకి మరో కొత్త వెలుగు రాబోతోంది.. తారక్-ప్రణతి దంపతులు రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు సమాచారం.. శనివారం రాత్రి నుంచి ఈ వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.. ఎన్టీఆర్‌కు అభయ్‌రామ్ అనే కొడుకున్న సంగతి తెలిసిందే.. 2016లో అభయ్ జన్మించాడు.. మూడేళ్ల విరామం తర్వాత రెండో సంతానానికి జన్మనివ్వబోతోంది ప్రణతి. త్వరలోనే ఈ సంగతిని అభిమానులతో అధికారికంగా పంచుకోబతున ్నట్టు సమాచారం..



సారీ ఐయామ్ నాట్ వేర్..



బ్రిటన్‌కు చెందిన థియేటర్ అర్టిస్ట్ మైకేల్ కోర్సల్ తనకు చాలా స్పెషల్ అనే విషయాన్ని చెప్పకనే చెప్పింది శ్రుతిహాసన్.. గత నెలలో శ్రుతిహాసన్ పుట్టిన రోజు సంద్భంగా అమెరికాలో ఆమె వెంటనే ఉన్నాడు మైకేల్.. అంతకు ముందు మైకేల్ ఇండియాకు వచ్చినపుడు శ్రుతితో కలిసి మీడియా కెమేరాల్లో పడ్డారు.. ఒక కార్యక్రమంలో అతను తమిళ స్టయిల్‌లో పంచెకట్టులోనూ కన్పించటం, పక్కన కమల్ కూడ హ్యాపీగా కన్పించిన సంగతి కూడ తెలిసిందే.. తాజాగా మైకేల్ తనకు ఎంత స్పెషలో చాటి చెప్పేలా ట్విట్టర్‌లో ఒక మెసేజ్ పెట్టింది శ్రుతి.. మైకేల్ పుట్టిన రోజు సందర్భగా శ్రుతి పెట్టిన మెసేజ్ చూస్తే అతడిపై ఆమె ప్రేమ ఎంతటిదో అర్థమవుతుంది.. ‘మై బెస్ట ఫ్రెండ్ పార్టనర్ ఇన క్రైమ్.. నాతో పాటు ప్రపంచాన్ని చుట్టొచ్చేందుకు ఇష్టపడే సహ ప్రయాణికుడు.. ప్రతివిషయంలోనూ నాతోపాటు నవ్వుతుండే.. వ్యక్తికి హ్యాపీ బర్త్‌డే’ అంటూ శ్రుతిహాసన్ ట్వీట్ చేసింది.. ఈ సంతోష సమయంలో నీ చెంత లేనందుకు క్షమించమంటూ కోర్సల్‌ను ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించింది.. అంతేకాదండోయ్ ఫన్నీయెస్ట్ మ్యాన్ ఐ నో.. హార్ట్ ఆఫ్ గోల్డ్.. బర్త్‌డే బాయ్.. సారీ ఐయామ్ నాట్ వేర్.. హ్యాపీ మి హ్యాపీ అస్.. అంటూ హ్యాష్ ట్యాగులు కూడ జోడించింది శ్రుతి..

‘రా..రా’ ప్రీరిలీజ్ వేడుక



హీరో శ్రీకాంత్, నాజియా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చ్రిరం ‘రారా’..శ్రీమిత్ర చౌదరి సమర్పణలో విజి చెర్రీస్ విజన్స్ నిర్మించిన ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదల కానుంది.. విజీ చెర్రీష్ దర్శకుడు.. ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, నాని, తరుణ్ నాని, రఘుబాబు , ఆలీ, హేమ, సదానంద్, నిర్మాత అశోక్ , ప్రతాప్, ఖయ్యూమ్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ, నాని, తరుణ్‌లకు నా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. మమ్మల్ని సపోర్ట చేయటానికి ఇక్కడకు వచ్చిన అందరికీ థ్యాంక్స్ అన్నారు. హారర్ జోనర్‌లో తాను చేసిన తొలిసినిమా అన్నారు. హారర్ సినిమాలు చాలనే ఉన్నా.. ఈసబ్జెక్ట కొత్తగా ఉంటుందన్నారు. ఈనెల 23న విడుదల అవుతున్న ఈ సినిమా తనకు మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. నిర్మాతలు, విజయ్, శ్రీమిత్ర చౌదరిలకు థ్యాంక్స్ అన్నారు. సదానంద్ మాట్లాడుతూ, ఎన్టటైర్ యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని చెబుతూ, సినిమా పెద్ద సక్సెస్‌సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నాని మాట్లాడుతూ, తనకు అష్టాచమ్మా నుంచి శ్రీకాంత్‌గారితో పరిచయం ఉందని, నటుడిగా ఆయనేంటో అందరికీ తెలుసు అని అన్నారు.. ఈసినిమా ఆయనకు మరో హిట్ చిత్రంగా నిలవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తరుణ్, ఆలీ, రఘుబాబు, , నిర్మాత శ్రీమిత్ర చౌదరి, నిర్మాత విజయ్, సంగీత దర్శకుడు షకీల్ తదితరులు మాట్లాడారు.

కలల సినిమా మొదలు



ప్రతిస్టార్ హీరోయిన్ కూడ ఒక వయసు దాటాకజ.. పరిణితి సాధించాక నటిగా ప్రాధాన్యమున్న పాత్రలు చేయాలని ఆశిస్తుంటారు.. సినిమాను ఒకంటి చేత్తో నడిపించాలని, లేడీ ఓరియెంటెడ్ సినిమా చేయాలని కోరుకుంటారు.. సమంత కమర్షియల్ ఓరియెంటెడ్ సినిమా మాత్ర చేయలేదు.. కన్నడలో రెండేళ్ల క్రిత వచ్చిన ‘యు టర్న్’ సినిమా చూసి బాగా ఇంప్రెస్ అయిన సామ్.. ఆ సినిమాను రీమేక్ చేయాలని ఎప్పట్నుంచో అనుకున్నారట ఆమె.. కానీ ఈ ప్రాజెక్టు పట్టాలెక్కటానికి చాలా సమయం పట్టింది.. ఒక దశలో ఈసినిమా ఆగిపోయినట్టు కూడ అనకున్నారు. కానీ ఈమధ్యే ఈసినిమాను మొదలుపెట్టనున్నట్టు ప్రకటించారామె.. ఎట్టకేలకు యు టర్న్ రీమేక్ పట్టాలెక్కనుంది.. రాజమండ్రిలో ఈసినిమా షూటింగ్ మొదలుకాటం విశేషం.. శనివారమే చిత్రీకరణ ఆరంభించారు.. సమంత రాజమండ్రికి వచ్చిన విషయం తెలుసుకుని అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు.. తన కోసం ఫ్యాన్స్ తహతహలాడిపోతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. యుటర్న్ చిత్రీకరణ మొదలైన సంగతిని వెల్లడించారు సామ్.. కన్నడలో యు టర్న్ తీసిన పవన్‌కుమార్ తెలుగులోనూ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రాన్ని తమిళంలో కూడ తీస్తున్నారు.. సమంత ఈ చిత్రంతో నిర్మాతగా కూడ మారుతోంది.. నాగచైతన్యతో కలిసి ఆమె ఈసినిమాను నిర్మిస్తోంది.. ఇది ఒక విభిన్నమైన థ్రిల్లర్ కథతో తెరకెక్కుతోంది.



మోడీ, చోక్సీలకు డొల్ల కంపెనీలు 200

మనీలాండరింగ్‌కు ఉపయోగించారని అభియోగం

సిబిఐ, ఇడి అధికారులు మరిన్ని సోదాలు

ముంబయి,ఫిబ్రవరి 18: పంజాబ్‌నేషనల్‌బ్యాంకు రూ.11,400 కోట్ల కుంభకోణంలో సుమారు 200కుపైగా డొల్లకంపెనీలను వినియోగించారు. అలాగే బినామి ఆస్తులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూపీ లాగుతున్నారు. వీటికితోడు ఐటి శాఖ కూడా తనవంతుగా దర్యాప్తు ప్రారంభించింది. మనీలాండరింగ్‌కోసం ఈ డొల్ల కంపెనీలను వినియోగిస్తున్నట్లు అధికారులు నిగ్గుతేల్చారు. వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ ఆయన బంధువు మెహుల్‌చోక్సీ వ్యాపారంలో డొల్లకంపెనీలు కీలకపాత్రపోషించినట్లు నిఘా అధికారులు చెపుతున్నారు. మోడీ, చోక్సీ వారి కంపెనీలపై నాలుగోరోజు కూడా దాడులు చేపట్టారు. అంతేకాకుండా రెండుడజన్లకుపైగా ఉన్న స్థిరాస్తులను అటాచ్‌మెంట్ చేసుకోవాలని నిర్ణయించారు.

మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వీరిపై కేసులు నమోదు చేసారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం సుమారు 45 ఆవరణలను తనిఖీ చేసారు.జ్యూయెలరీ షోరూంలు, వర్క్‌షాపులు దేశవ్యాప్తంగా ఉన్న అన్నింటిపైనా దాడులు నిర్వహించారు.మొత్తం 29స్థిరాస్తులు మోడీకి ఆయన కుటుంబసభ్యులకు చెందినవిగా ఉన్నాయి. అంతకుముందే ఆదాయపు పన్నుశాఖ వీటిని జప్తుచేసింది. వీటిని కూడా ఇడి అధికారులు పిఎంఎల్‌ఎ చట్టం పరిధిలో పరిశీలిస్తున్నారు.మరికొన్ని ఆస్తులను కూడా వెనువెంటనే అటాచ్‌చేస్తామనిసీనియర్ ఇడి అధికారి ఒకరు వెల్లడించారు. ఇడి ఐటిశాఖలు రెండు కూడా 200కుపైగా ఉన్న డమ్మీ కంపెనీలు లేదా డొల్ల కంపెనీలను గుర్తించినట్లుఆయన వెల్లడించారు.

నిధులు తీసుకునేందుకు నిధులు బదలాయించేందుకు వీటిని వినియోగిస్తున్నారు. నిందితులుగా పేర్కొన్న వీరిద్దరూ కూడా మనీలాండరింగ్‌కోసం వీటిని వినియోగిస్తున్నారు. తద్వారా బినామీ ఆస్తులనుసైతం కూడబెట్టుకుంటున్నారు. భూమి, బంగారం, ఇతర విలువైన రాళ్ల రూపంలో ఆస్తులు పోగుచేసుకుంటున్నట్లు ఐటిశాఖ వెల్లడించింది. ఇడి. ఐటి శాఖలు రెండూ కూడా వీరిపై దర్యాప్తుకోసం ప్రత్యేక టీమ్‌లను నియమించాయి. ఇడివిభాగం అధికారులు బంగారం, జ్యూయెలరీ ఇతర విలువైన రాళ్ల వంటివి మొత్తం 5600 కోట్ల విలువైనవాటిని స్వాధీనంచేసుకున్నారు. ఐటిశాఖ కూడా శనివారం 9బ్యాంకు ఖాతాలను సీజ్‌చేసింది. గీతాంజలి జెమ్స్‌కు సంబంధించి ప్రమోటర్ మెహుల్‌చోక్సీ ఇతరులపైరిట ఉన్న ఖాతాలను స్తంభింపచేసింది. పన్నులెగవేతపరంగా వీటిపై దర్యాప్తుచేస్తోంది. అంతేకాకుండా 20 స్థిరాస్తులను అటాచ్‌చేయగా 105 బ్యాంకుఖాతాలు మోడీకి చెందినవాటివిగా గుర్తించి వాటిని స్వాధీనంచేసుకున్నారు. నీరవ్ మోడీ, ఆయన కుటుంబసభ్యులు సంస్థలు వీటిని కలిగి ఉన్నారు. మోడీ, చోక్సీ ఇతరులపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన బహుళ దర్యాప్తు ఏజెన్సీలు ఒకేసారి దర్యాప్తును చేపట్టాయి. పిఎన్‌బి చేసిన ఫిర్యాదులు ఆధారంగా మాత్రమే వీటిని చేపట్టారు. కొంతమంది బ్యాంకు ఉద్యోగుల ప్రమేయంతోనే వీటిని నిర్వహించినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులుమొత్తం 18 మందికిపైగా సిబ్బంది, అధికారులను సస్పెండ్‌చేసారు. సిబిఐ, ఇడిలు ఈకేసును దర్యాప్తుచేస్తుండగా తాజాగా కేంద్రవిజిలెన్స్ కమిషన్ సైతం విచారణచేపట్టి సమన్లు జారీచేసింది.

‘ఉపాధి’లో మందగమనం

నైపుణ్యం, ప్రతిభ కొరవడ్డాయని అంచనాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: దేశవ్యాప్తంగా ఉపాధి కల్పనలో మందగమనం ఎక్కువ ఉన్నట్లు సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. గత ఏడాది ఏప్రిల్ జూన్ మధ్యకాలంలో 64వేల మందికి మాత్రమే ఉపాధి కల్పన జరిగినట్లు అంచనాలున్నాయి. వాణిజ్యం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీరంగాల్లో మరింత తక్కువగా ఉన్నట్లు తేలింది. సంఘటిత రంగంలో ఉపాధి కల్పన తగ్గడానికి కారణం ఉత్పత్తిరంగంలో కొంతమేర తగ్గడమేనని కొలువులు నిలిపివేయడం కూడా ఒక కారణం అవుతున్నట్లు అంచనా. కొత్త ఉద్యోగాలు 65శాతం క్షీణించి 64 వేలకు పడిపోయాయి. అంతకుముందు అదే ఏడాది జనవరి మార్చినెలల్లో 1.85 లక్షలమందికి కొత్త ఉద్యోగాలిస్తే ఏప్రిల్‌జూన్‌త్రైమాసికంలో గణనీయంగా తగ్గాయి. కార్మికబ్యూరో త్రైమాసిక ఉపాధి గణాంకాల నివేదికలే మందగమనాన్ని స్పష్టంచేస్తున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 77వేలవరకూ కొత్త ఉద్యోగాలుంటే ఈ ఏడాది మరింత తగ్గాయి. సంస్థలవారీగా జాబ్‌సర్వేను ఎనిమిది రంగాల్లో కార్మిక బ్యూరో నిర్వహిస్తోంది. ఉత్పత్తిరంగం, నిర్మాణరంగం, వాణిజ్యం, రవాణా, విద్య, హెల్త్, వసతి రెస్టారెంట్లు, ఐటి రంగాల్లో ఈసర్వే జరుగుతుంది. మొత్తం 81శాతం ఫ్యాక ఈరటల్లో ఈ రంగాల్లోనే ఎక్కువ కొలువులున్నాయి. కనీసం పది మందికి తగ్గకుండా కార్మికులను కొనసాగిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో అయితే ఈ ఏడాది 70 లక్షలమందికి ఉద్యోగాలు సృష్టిస్తామని ఆర్థికమంత్రి స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి రంగంలో ఈ త్రైమాసికంలో గత ఏడాది 87వేలకు పడిపోయాయి.అ ంతకుముందు ఏడాది ఏ ప్రిల్‌జూన్‌నెలల్లో 1.02 లక్షలమందికి కొత్త ఉద్యోగాలిస్తే అవికాస్తా తగ్గిపోయాయి. రవాణారంగంలో మూడువేలకుపైగా ఉద్యోగాలు నిలిపివేసారు. అదే గత ఏడాది జనవరి మార్చినెలల్లో మూడువేల కొత్త ఉద్యోగాలు చేపట్టింది. వాణిజ్యం, ఐటిరంగాల్లో కూడా ఏడువేల కొత్త ఉద్యోగాలుమాత్రమే వచ్చాయి. అదే గత ఏడాది 29వేల మందికి నియామకాలు చేశాయి. ఐటి, బిపిఒ రంగాల్లో రెండువేలు మాత్రమే ఉంటే గత ఏడాది 13వేలకుపైగా కొత్త నియామకాలుచేసాయి. విద్యారంగంలో 2017-18 తొలిత్రైమాసికంలో ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయి. 99వేల కొత్త ఉద్యోగాలు వచ్చాయి. అంతకుముందుత్రైమాసికంతో పోలిస్తే రెండువేలకుపైగా ఉద్యోగాలు వచ్చాయి. నిర్మాణరంగం, రెస్టారెంట్ ఆతిథ్యరంగాల్లో కొంత ఉపాధిసృష్టిపెరిగింది. ఆరోగ్యరంగంలో కొత్త ఉద్యోగాలు అదేస్థాయిలో ఉన్నాయి. జనవరిమార్చిత్రైమాసికం తరహాలోనే 31వేల మందికి ఉద్యోగాలిచ్చాయి. కాంట్రాక్టర్లద్వారా కార్మికుల నియామకం రోజువారి వేతనంపై ఏప్రిల్‌జూన్‌లో మరింత తగ్గింది.



సాంకేతిక రంగపరంగా కొంత ఆధునిక పరిజ్ఞానం కావాల్సి రావడమే ఈ ఉపాధి తగ్గడానికి కారణమని అంచనా. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరత ఎక్కువగా ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి. క్యాజువల్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో నైపుణ్యం తగ్గడం వల్లనే నియామకాలు తగ్గినట్లు ఐజిసి ఇండియా కేంద్ర పథక జాతీయ డైరెక్టర్‌ప్రణబ్‌సేన్ అన్నారు. కాజువల్ వర్కర్లు రోజువారి వేతనంపై పనిచేసేవారు 3వేల మందికిపైగా ఉన్నారు. అంతకుముందుత్రైమాసికంలో 53వేల మందివరకూ ఉంటే గత ఏడాది అక్టోబరు డిసెంబరునెలల్లో 1.52 లక్షలమందికిపైగా నియామకాలు జరిగాయి. ఇక రెగ్యులర్ ఉద్యోగాలపరంగాచూస్తే 1.48 లక్షలమందికిపైగా ఏప్రిల్‌జూన్‌లలో నియామకాలు చేసారు. 1.95 లక్షలమంది అంతకు ముందు త్రైమాసికంలో నియామకాలు పొందారు. రెగ్యులర్ కార్మికుల్లో ఉపాధి నష్టం ఎక్కువగా రవాణారంగంలోనే కనిపిస్తున్నది.



మార్కెట్ల నుంచి రూ.6850 కోట్లు వెనక్కి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకూ 100 కోట్ల డాలర్ల విలువైన పెట్టుబడులను వెనక్కుతీసుకున్నారు. భారతీయకరెన్సీలో చూస్తే ఈమొత్తం 6850 కోట్లుగా ఉంది. అంతర్జాతీయంగా మార్కెట్లలో నెలకొన్న హెచ్చుతగ్గులే ఇందుకు కీలకమని స్పష్టం అవుతోంది. అలాగే ఫిబ్రవరిలో మొత్తంగాచూస్తే 13,780 కోట్లు నిధులుజనవరినెలలో వచ్చాయని డిపాజిటరీస్ తాజా గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. జనవరిలో అమెరికా ఉపాధి కల్పన శాతం 17 ఏళ్ల కనిష్టంగా ఉండి 4.శాతంగా ఉంది.అమెరికా ఫెడ్ రిజర్వులో వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందని, ద్రవ్యోల్బణం నియంత్రించేందుకు ఇదేమార్గమన్న యోచనలో ఫెడ్‌రిజర్వు ఉన్నందున కొంతగా ఈ పెట్టుబడులన్నీ అటువైపు దారిమళ్లాయనే అంచనా. అమెరికా వడ్డీరేట్ల ఆధారంగానే భారత్‌లో విదేశీపెట్టుబడులు వెనక్కు వెళుతున్నాయని గ్రో డాట్‌కామ్ ఆన్‌లైన్ పెట్టుబడులసంస్థ సిఒఒ సహవ్యవస్థాపకులు హర్ష్‌జైన్ వెల్లడించారు. ఇంటెల్లీ ముఖ్యపెట్టుబడుల సలహాదారు నళినీ జిందాల్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. ఇటీవలి బడ్జెట్‌లో దీర్ఘకాలిక మూలధన లబ్దిపై పదిశాతం పన్నువిధించడం కూడా విదేశీ ఇన్వెస్టర్లకు రుచించలేదు. దీనివల్లనే పెట్టుబడులపై ఎక్కువ లబ్దిపొందే అవకాశం లేదని తలంచిన ఇన్వెస్టర్లు ఫిబ్రవరిలోనే ఎక్కువ వెనక్కితీసుకున్నారు. డిపాజిటరీస్ గణాంకాలప్రకారం చూస్తే ఎఫ్‌పిఐలు మొత్తంగా 6844కోట్లు ఈక్విటీరంగంనుంచి ఉపసంహరించుకున్నారు. అలాగే 3215 కోట్ల రూపాయలు డెట్‌మార్కెట్లనుంచి వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. భారత్‌లో పదేళ్ల బాండ్ల రాబడులు 7.5శాతంగా ఉన్నాయి. 2016 జులైనుంచి చూసేత ఇదే మొదటిసారి అని తేలింది. అదేవిధంగా పదేళ్ల ట్రెజరీ రాబడులు కూడా అదేవిధంగా ఉంది. దీనివల్ల ఈక్విటీరంగంలో కొనుగోళ్లు, డెట్ రంగంలో అమ్మకాలు కొత్తిడిపెరగడంతో కొంత ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం.ముడిచమురుధరల పతనం,ఆర్థికఫలితాలు సానుకూలంగా మారడంతో కొన్ని రోజులుగా మార్కెట్లలో సవరణలు జరుగుతున్నాయి. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ అవకాశాన్ని సాకుగా తీసుకుని గడచిన కొన్నిరోజులుగా ఎక్కువ కొనుగోళ్లు చేస్తున్నారు.

349 ప్రాజెక్టుల్లో రూ.2లక్షల కోట్లు పెరిగిన నిర్మాణవ్యయం!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసిన ప్రాజెక్టుల్లో సుమారు 349 ఇన్‌ఫ్రాప్రాజెక్టులకు ప్రస్తుతం అంచనా వ్యయం పెరిగింది. మొత్తం 349 ప్రాజెక్టులకు సంబంధించి ఇపుడు రెండులక్షల కోట్ల రూపాయలకు అంచనా వ్యయం పెరిగిందని అనుమతుల్లో జాప్యంవల్లనే నిర్వహణ భారం పెరుగుతున్నట్లు అధికారయంత్రాంగం భావిస్తోంది. ఈ ప్రాజెక్టులన్నీ కూడా ఒక్కొక్కటి రూ.150 కోట్లకుపైబడి ఉన్న ప్రాజెక్టులేకావడం గమనార్హం. కేంద్ర అర్థగణాంకశాఖ, పథక అమలు శాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల తీరుతెన్నులను పర్యవేక్షిస్తోంది. ఈప్రాజెక్టులకు వాస్తవ నిర్మాణ వ్యయం 1283 ప్రాజెక్టులకు చూస్తే మొత్తం రూ.15.58 లక్షలకోట్లుగా ఉంది. అవి పూర్తయ్యేనాటికి అయ్యేఖర్చును చూస్తే రూ.17.60లక్షలకోట్లకు పెరుగుతున్నట్లు తేల్చింది. దీనిబట్టి నిర్మాణ వ్యయం రూ.2.01 లక్షలకోట్లుపెరుగుతున్నట్లు తేల్చింది. వాస్తవవ్యయంకంటే 12.90శాతంపెరిగిందని మంత్రిత్వశాఖ వెల్లడించింది. గత ఏడాది అక్టోబరులోనే ఈ అంచనావ్యయం పెరుగుదలపై నివేదిక రూపొందించి ప్రధానికి పంపించింది. వీటిలో 1823 ప్రాజెక్టులు ప్రశ్నార్థకంగా ఉంటే 349 ప్రాజెక్టులు నిర్మాణవ్యయం పెరిగితే, 302 ప్రాజెక్టుల కాలపరిమితి సైతం ముగిసింది. గత ఏడాది అక్టోబరువరకూ ఈ ప్రాజెక్టులపై నిర్మాణ వ్యయం 6.59 లక్షలకోట్లరూపాయలుగా ఉంది. మొత్తం వ్యయంలో 37.46శాతం మాత్రమే ఖర్చుచేసినట్లు సమాచారం. మొత్తం 1283 ప్రాజెక్టుల్లో 12ప్రాజెక్టులు పూర్తి అయితే 34 కొత్తప్రాజెక్టులు కార్యాచరణకు వచ్చినట్లుతేలింది. వీటిలో 13ప్రాజెక్టులు షెడ్యూలుప్రకారమే వెళుతున్నాయి. 317 ప్రాజెక్టులు నిర్మాణక్రమంలో వేగంగా ఉన్నాయి. 302ప్రాజెక్టుల్లో జాప్యం కకనిపిస్తోంది. 349 ప్రాజెక్టుల్లో నిర్మాణ వ్యయం పెరిగిపోతుంటే 105 ప్రాజెక్టుల్లో కాలపరిమితి, వ్యయం రెండూ కూడా పెరుగుతున్నాయి. అయితే జాప్యం జరిగిన ప్రాజెక్టులసంఖ్య 258కి తగ్గించారు. 651ప్రాజెక్టులపరంగాచూస్తే వాస్తవంగా ప్రారంభించాల్సిన తేదీలు దగ్గరపడుతున్నాయి. 302 జాప్యం జరిగిన ప్రాజెక్టుల్లో 49 ప్రాజెక్టులు భారీ జాప్యంతో ఉన్నాయి. ఒక నెలనుంచి 12నెలల జాప్యం జరుగుతోంది. 66 ప్రాజెక్టుల్లో 13నుంచి 24 నెలలు, 108 ప్రాజెక్టుల్లో 25నుంచి 60నెలల జాప్యం 79 ప్రాజెక్టులపరంగా 61నెలలకుపైబడి జాప్యంఉన్నట్లు అంచనావేసింది. ఈ జాప్యానికి కారణం అనుమతుల్లో జాప్యం, భూసేకరణల్లో జాప్యం, అటవీశాఖ అనుమతులు, యంత్రసామగ్రి సరఫరా, నిధుల సమస్య, మావోయిస్టు సమస్యలు, న్యాయపరమైన కేసులు శాంతిభద్రతలు సమస్యలు వంటివి జాప్యానికి కారణం అవుతున్నట్లుకేంద్ర అర్థగణాంక,పథక అమలుశాఖ వెల్లడించింది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (19 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	391	Hyderabad
(రిటైల్ ధర రూ.4.50		(Retail Price Rs.4.50)
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	393	Warangal
చిత్తూరు	408	Chittoor
చెన్నై	415	Chennai
ముంబయి	435	Mumbai
న్యూఢిల్లీ	440	New Delhi
కోల్‌కతా	432	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	18 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31120	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	29240	28910
వెండి .999 (కేజీ)	41856	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31100	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	29220	28870
వెండి .999 (కేజీ)	41839	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజీ)	41844	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	31170	30810
22 క్యారెట్లు (10గ్రా)	29290	28930
వెండి (కేజీ)	41874	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31130	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	29250	28890
వెండి .999 (కేజీ)	41856	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజీ)	41856	41547



ప్రపంచ ధోరణులే దిక్సూచి

ముంబయి,ఫిబ్రవరి 18: భారత్ స్టాక్ మార్కెట్లకు వచ్చేవారం మొత్తం అంతర్జాతీయమార్కెట్‌ల తీరుతెన్నులే దిక్సూచి అవుతాయి. త్రైమాసిక ఫలితాలు ఇంచుమించు పూర్తి కావచ్చింది. ఇక ఫోకస్ అంతా కూడా అంతర్థాతీయ ధోరణులపైనే ఉంటుందని మార్కెట్‌నిపుణులు చెపుతున్నారు. గత వారంలో డౌజన్స్ 4.5శాతంపెరిగింది. 50% ఇటీవల నష్టాలనుంచి కోలుకున్నది. అందువల్ల దేశీయ మార్కెట్లలో ఆందోళన తగ్గితే భారతీయ సూచీలు అంతర్జాతీయ ర్యాలీతో సమాంతరంగా నడుస్తాయని అంచనా. ఇక నిధుల రాకపోకలు, ముడిచమురుధరలు, డాలర్ వర్సెస్ రూపాయి కదలికలు సైతం మార్కెట్లకు కీలకం అవుతాయని, మార్కెట్ సెంటిమెంట్‌పై బలంగా పనిచేస్తాయని అంచనా. అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లలో కొంత అనిశ్చితి నెలకొంటుందని, వీటిలోముడిచమురుధరలు, డాలర్‌వర్సెస్ రూపాయి కదలికలు కీలకం అవుతాయని ఎస్‌ఎంసి ఇన్వెస్ట్‌మెంట్స్ డికె అగర్వాల్ వెల్లడించారు. గత వారం బారత్‌రూపాయి 18-19పైసలు పటిష్టం అయి 64.21-22వద్ద ముగిసింది.

చమురుశుద్ధిపై ఐఒసి 70వేల కోట్ల పెట్టుబడి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ చమురుశుద్ధి సామర్థ్యం పెంపొందించేందుకు సుమారురూ.70వేల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి చమురుశుద్ధి సామర్థ్యం 25శాతంపెంచుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా దేశం ఇంధన అవసరాల్లో అత్యధిక వాటా చేజిక్కించుకునే ప్రణాళికతో ఉంది. మొత్తం 116.55 మిలియన్‌టన్నులు వార్షికసామర్థ్యానికి శుద్ధిరంగాన్ని పెంచుకుంటున్నది. ప్రస్తుతం80.7 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం మాత్రమే ఉంది. భారత్‌లో ప్రస్తుత చమురుశుద్ధి సామర్థ్యం సాలీనా 247.6 మిలియన్ టన్నుల సామర్థ్యం మాత్రమే ఉంది. అయితే వినియోగసామర్థ్యం వృద్ధి 3.5 నుంచి నాలుగుశాతంగా ఉంది. ఇక ఇంధన రంగ సమాచార ఏజెన్సీఅమెరికాసంస్థ భారత డిమాండ్‌ను 2040 నాటికి 434 మిలియన్‌టన్నులుగా ఉంటుందని,ప్రస్తుతం194 మిలియన్‌టన్నులుగా ఉన్నట్లు చెపుతోంది. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ ఈ డిమాండ్ 450 మిలియన్‌టన్నులనుంచి 492 మిలియన్‌టన్నులుగా ఉంటుందని అంచనావేసింది. 2030నాటికి ఇంధన డిమాండ్335 మిలియన్‌టను్నలుగా ఉంటుందని అంచనావేసింది. 2020 నాటికి చమురుశుద్ధి సామర్థ్యం కూడా 415 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనావేసింది. 2040 నాటికి శుద్ధి సామర్థ్యం 439 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనావేసింది. మేజర్‌యూనిట్లను టెక్నాలజీపరంగా ఆధునీకరణద్వారా ప్రస్తుత యూరో4, బిఎస్-4 నిబంధనల ఆధారిత పెట్రోలు,డీజిల్‌ను 2020 ఏప్రిల్‌నాటికి తీసుకురావచ్చని అంచనా. ఐఒసి పానిపట్ శుద్ధికేంద్రం 25 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయిస్తే కోయలి రిఫైనరీ కూడా 13.7 ఎంటినుంచి 18 మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెరుగుతుంది. ఒడిశాలోని పరదీప్ రిఫైనరీ సామర్థ్యంఐదుమిలియన్ టన్నులు పెంచుకుంటుంది. ఐఒసి బరౌనీ రిఫైనరీ మూడు మిలియన్ టన్నులు పెరుగుతుందని అంచనావేసింది.

యుపిలోని మథురా రిఫైనరీ కూడా 9.2మిలియన్‌టన్నులకు పెరుగుతుందని వెల్లడించింది. ఇక చెన్నై పెట్రోలియం సంస్థకెపాసిటీని 9 మిలియన్ టన్నులకు పెంచుతామని ఐఒసి చెడుతోంది. ఇతరరాష్ట్ర శుద్ధి సంసథలు సైతం తమతమ సామర్థ్యాన్ని పెంచుతున్నాయి. బిపిసిఎల్ కూడా 36.5నుంచి 56 మిలియన్‌టన్నులకు పెంచుకుంటున్నది. కోచిలో ఐదు మిలియన్‌టన్నులు, మధ్యప్రదేశ్‌లోని బినా రిఫైనరీలో 9 నుంచి 15మిలియన్ టన్నులననుమాలిఘర్ కెపాసిటీని మూడునుంచి తొమ్మిదిమిలియన్‌టన్నులకు పెంచుతోంది. అలాగే హెచ్‌పిసిఎల్ కూడా ముంబై రిఫైనరీ కెపాసిటీ 7.5నుంచి 9.5 మిలియన్‌టన్నులకు పెంచుతున్నది. వైజాగ్ రిఫైనరీ 8.3నుంచి 15మిలియన్‌టన్నులకు పెంచాలనినిర్ణయించింది. ఇక రాజస్తాన్‌లోనిలోని బార్మర్‌వద్ద కొత్తగా 9 మిలియన్ టన్నుల శుద్ధి వ్యవస్థను ఏర్పాటుచేస్తోంది.



మోడీ, చోక్సి లావాదేవీలపై సెబీ ఆరా!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: పంజాబ్‌నేషనల్ బ్యాంకులో నీరవ్‌మోడీ, మెహుల్‌చోక్సిల రూ.11,400 కోట్ల కుంభకోణానికి సంబంధించి స్టాక్ మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబీ మోడీ కి చెందిన సంస్థలు వాటి స్టాక్‌బ్రోకర్ల లావాదేవీలపై దర్యాప్తుచేస్తోంది. మెహుల్‌చోక్సికి చెందిన గీతాంజలి జెమ్స్‌పైకూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. వజ్రాల వర్తకులు, స్టాక్ మార్కెట్ బ్రోకర్లకు ఉన్న సంబంధాలపై కూడా సెబీ ఆరాతీస్తోందని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ ఆర్‌బిఐ కూడా పంజాబ్‌నేషనల్ బ్యాంకు, ఇతర బ్యాంకుల పాత్రపై దర్యాప్తు చేపట్టింది. వజ్రాలు, ఆభరణాల మార్కెట్‌కు సంబంధించి బ్యాంకులు ఇస్తున్న స్వల్పకాలిక రుణాలపై కూడా ఆర్బిఐ ఆరాతీస్తోంది. ఇక కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కూడా ఈ కంపెనీలు తమ పరిధిలో రిజిష్టరు అయి ఉన్నాయా లేదా అన్న అంశంపై పరిశీలన చేస్తోంది. మోడీ, చోక్సీ కంపెనీలు కొన్ని డజన్లకు పైబడి ఉన్న సంగతి తెలిసిందే. వీటితోపాటు కార్పొరేట్ మంత్రిత వ్యశాఖ తన రికార్డులపరంగా మొత్తం 150 డొల్లకంపెనీలపై విచారణ చేపట్టింది. మోడీ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలు భారత్‌లో నాలుగు మాత్రమే రిజిష్టరు అయ్యాయి.మరో ఎల్‌ఎల్‌పిలు నాలుగువరకూ ఉన్నాయి. లెక్కకుమించిన సంస్థల్లో మోడీ డైరెక్టర్‌గా కొనసాగలేదు. తన సొంతపేరుమీద ఎలాంటి లావాదేవీలు నిర్వహించేందుకు ఇష్టపడకపోవడమేనని తేలింది. మోడీ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలు ఫైర్‌స్టార్ డైమండ్ ప్రైవట్ లిమిటెడ్, ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేసనల్ ప్రైవేట్ లిమిటెడ్, రాధాషిర్ జ్యూయెల్రీ కంపెనీ అండ్ జ్యూయెలరీ సొల్యూషన్స్ ఇంటర్నేషనల్ కంపెనీలున్నాయి. మరో నాలుగు లిమిటెడ్‌లయబిలిటీ పార్టనర్‌షిప్(ఎల్‌ఎల్‌పి)సంస్థలు పాంచజన్య డైమండ్స్ ఎల్‌ఎల్‌పి, నీషాల్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి, పారగాం జ్యూయెలరీ ఎఎల్‌ఎల్‌పి, పారగావ్ మర్చండైజింగ్ సంస్థల్లో డైరెక్టర్‌గా ఉన్నారు. అందిన వివరాలను పరిశీలిస్తే మోడీ అవినీతి విధానాల్లోనే పిఎన్‌బి గ్యారంటీలను పొందారని, ఆ తర్వాత విదేశీ బ్యాంకులనుంచి రుణాలు పొందేందుకు వినియోగించినట్లు చెపుతున్నారు. అయితే మోడీ కార్యకలాపాలు లాంటివి వజ్రాల వ్యాపారంలో కొత్తేమీకాదు. సెబీ ఇలాంటి మరికొన్ని సంస్థలపై కూడా దర్యాప్తుచేస్తోంది. అలాగే స్టాక్ మార్కెట్లపరంగా జరిగిన అవకతవకలపై కూడా సెబీ పరిశీలన చేస్తోంది. ఇటీవలికాలంలో ఉన్నతస్థాయి వ్యక్తులుసంస్థల బకాయిపడ్డ కేసులు కూడా వెలుగులోనికి వచ్చాయి.

ఇవన్నీ కూడా వజ్రాల వ్యాపారంతో లింక్ అయి ఉన్నాయి. బ్యాంకులుకూడా వీటిపై అప్రమత్తంగా ఉండాలని, ఈరంగానికి రుణాలిచ్చే సమయంలో బహుజాగ్రత్తగా ఉండాలనినిర్ణయించాయి. వజ్రాలవ్యాపారంలో మనీలాండరింగ్ కార్యకలాపాలకు ఎక్కువ ఆస్కారం ఉంది. అవకతవకలకు ఎక్కువ ఆస్కారం ఉందని అంచనా. హైప్రొఫైల్ డిజైనర్ నీరవ్‌మోడీ చైన్ వజ్రాల వ్యాపారం రిటైల్‌స్టోర్లను ప్రారంభించారు. మోడీ ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో సంపన్న భారతీయ కుబేరునిగా వెలుగొందారు. ఆయన ఆస్తులు సంపద మొత్తం 1700 కోట్లుగా నిర్ణయించారు. అనేకమంది చలనచిత్ర నటీమణులు కేట్ విన్‌స్లెట్, ప్రియాంక చోప్రా, కరీనాకపూర్, ఆలియాభట్, శిల్పా షెట్టి వంటివారు ప్రచారకర్తలుగా వ్యవహరించారు.



ఐదు సంస్థల టర్నోవర్‌లో రూ.39వేల కోట్ల నష్టం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: బాంబేస్టాక్‌ఎక్ఛేంజిలోని టాప్ పది సంస్థల్లో ఐదు సంస్థల మార్కెట్ విలువలు భారీ పతనం చవిచూసాయి. మొత్తంగాచూస్తే రూ.38, 724.25కోట్లు నష్టపోయాయి. వీటిలో ఎస్‌బిఐ భారీ పతనం చవిచూసింది. ఇతర సంస్థలపరంగా కూడా భారీ నష్టాలు చవిచూసాయి. ఫలితంగా వాటిమూలధన విలువలు క్షీణించాయి. టిసిఎస్, ఐటిసి, మారుతిసుజుకి ఇండియా, ఒఎన్‌జిసి సంస్థల్లో సైతం భారీ నష్టాలు నెలకొన్నాయి. ఇకలాభపడిన సంస్థలపరంగాచూస్తే రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, హిందూస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్ సంస్థలున్నాయి. ఎస్‌బిఐ మార్కెట్ విలతువలు 21,278.01 కోట్లు క్షీణించి 2,34,576.06 కోట్లకు చేరుకున్నాయి. టిసిఎస్ విలువలు రూ.6719.15కోట్లు క్షీణించి రూ.5,62,274.55 కోట్లకు చేరుకున్నాయి. ఇక ఐటిసి విలువలపరంగా చూస్తే రూ.6035.62 కోటుల్లఆ ఉన్నాయి. రూ.3,24,765.15కోట్లకు పడిపోయాయి. మారుతిసుజుకి ఇండియా 3215.65 కోట్లు తగ్గిపోయి 2,67,038.77 కోట్లుగా ఉన్నాయి. ఒఎన్‌జిసి మార్కెట్ విలువలుసైతం 1475.82 కోట్లు క్షీణించి రూ.2,39,468.17 కోట్లుగా ఉన్నాయి. ఇరత్రా రిలయన్స్ విలువలు 15,043.55కోట్లుపెరిగి 5,83,816.17 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మార్కెట్ విలతువలు 7037 కోట్లుపెరిగి 4,87,243.46 కోట్లుగా ఉన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి విలువలు 6803.31కోట్లుపరిగి 2,90,139.72కోట్లకు చేరింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్‌సంస్థ విలువలుసైతం 3690.43కోట్లుపెరిగి 2,92,734.90 కోట్లకు చేరాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ టర్నోవర్‌కు 2850.24కోట్లు అదనంగా వచ్చిపడ్డాయి. రూ.2,45,677.60 కోట్లుగా అంచనావేసారు. గత వారంలో సెన్సెక్స్ 286.71 పాయింట్లు తగ్గితేనిఫ్టీ కూడా 93.20 పాయింట్లు దిగజారింది. ఇక టాప్ పది సంస్థల ర్యాంకింగ్ వరుసగా మొదటిస్థానంలో రిలయన్స్ ఆతర్వాత టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐటిసి, హిందూస్తాన్‌యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి, మారుతిసుజుకి ఇండియా, ఇన్ఫోసిస్, ఒఎన్‌జిసి, ఎస్‌బిఐలుగా నిలిచాయి.

త్రిపురఎన్నికల్లో 76% పోలింగ్

అగర్తలా, ఫిబ్రవరి 18: త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివారం జరిగిన పోలింగ్‌లో సగటున 74శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్‌ముగిసేనాటికి 76శాతంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు అంచనావేసారు. 41నియోజకవర్గాల్లో సాయంత్రం నాలుగు గంటలప్రాంతానికే 76శాతంవరకూ సైతం పోలింగ్ జరిగింది. మొట్టమొదటిసారిగా త్రిపుర ఎన్నికల్లో వివిపాట్‌మెషిన్‌లను వినియోగించారు. 25 ఏళ్ల సిపిఎం పార్టీకి తిరిగి అధికారం వస్తుందా లేక మొట్టమొదటిసారి పగ్గాలుచేపట్టాలని విస్తృత వ్యూహాలువేసిన బిజెపికి ప్రజలుమొగ్గుచూపిస్తారా అన్నది ఆదివారం నాటిపోలింగ్‌తో తెరపడుతుందని నిపుణుల అంచనా. పోలింగ్ మొత్తం నాలుగు గంటలకు ముగిసింది. అయినప్పటికీ బారులు తీరిన క్యూలలో వోటర్లు నిలిచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. 60 అసెంబ్లీ స్థానాలకు గాను 59 స్థానాల్లో ఆదివారం పోలింగ్ జరిగింది. చారిలమ్ స్థానంలో మార్చి 12వ తేదీ ఎన్నిక జరుగుతుంది. సిపిఎం అభ్యర్థి రామేంద్ర నారాయణ్‌దేబ్‌బర్మ మృతికారణంగా పోలింగ్‌వాయిదా పడింది. త్రిపుర ఎన్నికల ఫలితాలు వచ్చేనెల 3వ తేదీ వెల్లడిస్తారు. నాగాలాండ్, మేఘాలయ పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎలాంటి ఉద్రిక్తకర సంఘటనలు ఎక్కడాకూడా నమోదుకాలేదని, రెండుక్రూడ్ బాంబులను గుర్తించి వెంటనే నిర్వీర్యం చేశామని ఎన్నికల సంఘంప్రకటించింది. అనేకచోట్ల ఇవిఎంలు పనిచేయలేదని వచ్చినఫిర్యాదుల్లో ఎక్కువశాతం అవాస్తవమేనని 12 బ్యాలెట్ యూనిట్లను మార్చినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. మధ్యాహ్నం 3గంటల ప్రాంతానికే



ఆదివారం త్రిపురలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

65శాతం పోలింగ్‌నమోదయింది. 2013, 2008 అసెంబ్లీ ఎని క్నల్లో త్రిపురలో పోలింగ్ 92శాతం, 91శాతంగా నమోదయినట్లు తేలింది. కొన్నిచోట్ల వచ్చిన సాంకేతిక లోపాలకారణంగా పోలింగ్ నెమ్మదిగా సాగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాలు ప్రజలు శాంతియుతంగా ఎక్కువసంఖ్యలో వచ్చి ఓట్లువేయాలని కోరారు. అభివృద్ధికి పట్టం కట్టండి అంటూ బిజెపి ఈ ఎ న్నికల్లో నినాదాలిచ్చిన సంగతి తెలిసిందే. త్రిపుర బిజెపి అధ్యక్షుడు బిప్లబ్‌కుమార్‌దేబ్ మాట్లాడుతూ ఓటర్లను భయపెట్టడంద్వారా సిపిఎం అధికారంలోనికి రాలేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బిరాజిత్ సిన్హా పోలింగ్ అధికారులు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. త్రిపుర ఎన్నికల అధికారి శ్రీరామ్ తరణికాంతి మాట్లాడుతూ మొత్తం 180 మంది ఇంజనీర్లు ఇవిఎం లోపాలు సరిదిద్దేందుకు నియమించామన్నారు. సెక్యూరిటీ సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారని కమాల్‌పూర్ పోలింగ్‌కేంద్రం 54,55 వద్ద దురుసుగా ఉన్నారనిసిపిఎం అభ్యర్థి బిజయ్ లక్ష్మీసింఘా ఆరోపించారు. 11.30 గంటలకు 23.25 శాతం ఓటర్ల నమోదు జరిగిందనిఅన్నారు. ఇవిఎంలలో సాంకేతిక సమస్యల కారణంగా కొన్ని పోలింగ్ బూత్‌లలో నెమ్మదిగా పోలింగ్ జరిగింది. కుర్తి కదంతల, బముటియా, బాగ్‌బాసా కేంద్రాల్లో నెమ్మదించిందని తర్వాతపెరిగిందన ఇసిఇఒ అన్నారు. ఇవిఎంలను బదలాయించామని అన్నారు. కేంద్రమంత్రి రాజ్యవర్ధన్‌సింగ్‌రాథోర్ ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. సిఎం మాణిక్‌సర్కార్ సతీమణి సిపిఎం ఈపర్యాయంకూడా అధికారంలోనికి రాగలదని ధీమా వ్యక్తంచేసారు. మాసమస్యలు అర్థంచేసుకుని, అవసరాలు గుర్తించి అభివృద్ధికి పనిచేసేప్రభుత్వాన్ని ఎన్నుకుంటామని ఓటరు ఒకరు వెల్లడించారు. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ ధన్‌పూర్‌నుంచి పోటీచేస్తుండగా ఆయన అగర్తలో ఓటుహక్కువిని యోగించుకు న్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బిప్లవ్‌కుమార్ దేబ్ తన ఓటును ఉదయ్‌పూర్‌లో వేసారు. త్రిపుర బిజెపి అధ్యక్షునితో కేంద్రెన్నికల సంఘం నియమించిన ప్రత్యేక పరిశీలకులు రహస్యసమావేశం నిర్వహించడాన్ని సిపిఎం అభ్యంతరం వ్యక్తంచేసింది. ఉదయం ఏడుగంటలకే పురుషులు, మహిళలు బారులు తీరిన సంఖ్యలో పోలింగ్‌కేంద్రాలవద్దకు వచ్చారు. మొత్తం 292 మంది అభ్యర్థులు పోటీచేస్తుండగా వీరిలో 23 మంది మహిళలున్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా సిపిఎం పాలనకు తెరదించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాయి. 25 ఏళ్లుగా త్రిపురలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపైనే బిజెపి వ్యూహం అమలుచేస్తోంది. మొత్తం 50వేలమందికిపైగా పారామిలిటరీదళాలు ఎన్నికలకు నియమితులు కాగా, రెండు వైమానిక నిఘా బృందాలు సీనియర్‌అ ధికారుల పర్యవేక్షణలో హెలికాప్టర్ల ద్వారా నిఘా వేసాయి. రాష్ట్రంలో బిజెపి పరంగా ప్రధానిమోడీతోపాటు కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ, రాజ్‌నాథ్‌సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ వంటి వారు నిరంతరప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన అనేకమంది నేతలు గత ఏడాది బిజెపిలో చేరడంతో ఆపార్టీకి బలం పెరిగింది. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారు. సిపిఎం 57 మంది అభ్యర్థులను పోటీకి నిలబెడితే, మూడు స్థానాలు మిత్రపక్షాలకు వదిలింది.

కన్నతండ్రిని రోడ్డుపాలు చేశారు!



కుమారుడు ఇంటి ముందు జాగారం చేస్తున్న మల్లయ్య

వనస్థలిపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: రోజు రోజుకు మానవత్వం మంటకలిసిపోతుంది. కని పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానంలో ఉంచిన కొడుకులు చివరకు ఆ కన్నతండ్రికే పట్టెడన్నం పెట్టలేక చివరకు ఆ తండ్రిని రోడ్డు పాలుచేసిన దుస్థితి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన అర్థం మల్లయ్య (90) కు ఐదుగురు కుమారులు, ఐదుగురు కూతుళ్లు. కాగా వయసులో ఉన్నప్పుడు కిరాణవ్యాపారం చేస్తూ పిల్లలను చదివించి కొందరికి వివాహం చేశాడు. వయస్సు మీద పడడంతో పని చేతకాక ఉన్న ఊరు వదిలి బిఎన్‌రెడ్డినగర్‌లోని రెండోవ కుమారుడు చంద్రశేఖర్ ఇంట్లో గత 15 నెలల నుండి ఉంటున్నాడు. కాగా మొదటికుమారుడు ఆర్థం గణేష్ సమీపంలోని వైదేహీనగర్‌లో నివాసముంటున్నాడు. ఈక్రమంలో శనివారం రాత్రి గణేష్ ఇంట్లో ఉండడానికి మరో కుమారుడు విశ్వనాథం తండ్రి మల్లయ్యను తీసుకవెళ్ళాడు. ఐతే విషయాన్ని గ్రహించిన గణేష్ కుటుంబసభ్యులతో కలిసి తన ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. దీంతో చేసేదిలేక రాత్రంతా మల్లయ్యతో పాటు విశ్వనాథంలు గణేష్ ఇంటిముందే జాగరం చేశారు. వారి స్థితిని గమనించిన ఇరుగుపొరుగు వారు వారికి రాత్రి అన్నం, ఉదయం అల్పహారంలు సరఫరా చేశారు. విషయాన్ని తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు మల్లయ్య వద్దకు వచ్చి వివరాలు తెలుసుకుని కుమారులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి మల్లయ్యను వారి కుమారులకు అప్పగించారు.

సిటీయూనియన్‌బ్యాంకుపై సైబర్‌నేరగాళ్ల దాడి

పదిమిలియన్ డాలర్లు విదేశీ బ్యాంకులకు బదలీ

ముంబయి, ఫిబ్రవరి 18: సిటీయూనియన్‌బ్యాంకులో సైబర్‌క్రిమినల్స్ హ్యాకింగ్‌చేయడంద్వారా సుమారు రెండుమిలియన్ డాలర్ల సొమ్మును మూడు అనధికారిక లావాదేవీలు నిర్వహించి విదేశాల్లోని బ్యాంకులకు జమచేసినట్లు బ్యాంకు గుర్తించింది. స్విఫ్ట్ ఆర్థికవ్యవస్థలో ఈ లావాదేవీలు చోటుచేసుకున్నాయి. దుబాయి, టర్కీ, చైనాల్లోని విదేశీ బ్యాంకులకు ఈ చిన్న ప్రైవేటు బ్యాంకునుంచి స్విఫ్ట్‌వ్యవస్థను హ్యాక్‌చేసి రెండుమిలియన్ డాలర్లను బదలాయించారని సమాచారం. బ్యాంకు సిఇఒ ఎన్.కామకోటి ఈ కుట్ర మరికొన్ని దేశాల్లో సైతం జరిగిందని, బ్యాంకు మరింతగా దర్యాప్తుచేస్తున్నదని అన్నారు. ఈ స్విఫ్ట్‌వ్యవస్థలో ఎలా జొరబడి ఎలా నిధులు బదలాయించారన్న వైనంపై బ్యాంకు మరింత కూపీలాగుతున్నదని అన్నారు. ప్రాథమికంగా అంతర్జాతీయ సైబర్‌నేరగాళ్ళపనేనని సిఇఒ నిర్ధారించారు. బ్యాంకు సిబ్బంది పాత్ర ఉన్నట్లు ఏమీ కనిపించలేదని అన్నారు. కొందరు ఖాతాదారుల పాత్ర ఉన్నట్లు తెలుస్తున్నదని అన్నారు. పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో రూ.11,400 కోట్ల కుంభకోణం వెలుగుచూసిన వెంటనే భారత్‌లోని బ్యాంకులన్నీ అప్రమత్తం అయ్యాయి. అనధికారికంగా రుణమొత్తాలను బ్యాంకు సిబ్బంది సాయంతో బదిలీచేస్తున్నవైనంపై కన్నేశాయి. సిటీయూనియన్‌బ్యాంకు శనివారమే ఈ అంశాన్ని గుర్తించింది. మొత్తం ఐదులక్షల డాలర్లు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు ఖాతాద్వారా న్యూయార్క్‌కు వెళ్లాయని, దుబాయి కేంద్రంగా ఉన్న ఒక బ్యాంకుకు మళ్లించినట్లు తేలిందన్నారు. రెండోసారి 3,72,150 డాలర్లు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకుద్వారానే ఫ్రాంక్‌ఫర్ట్‌మీదుగా టర్కిష్ ఖాతాకు బదిలీ అయ్యాయని అన్నారు. అయితే టర్కిష్ బ్యాంకు ఈలావాదేవీని స్తంభింపచేయడంతో బదిలీ నిలిచిందన్నారు. ఇక మూడోసారి పదిలక్షల డాలర్లు బ్యాంక్ ఆఫ్ అమెరికా ఖాతాద్వారా న్యూయార్క్‌లోని చైనా కేంద్రంగా పనిచేసే బ్యాంకుశాఖకు వెళ్లాయని తెలిపారు.

చైనాలోని జెఝియాంగ్ గ్రామీణ రుణసహకార యూనియన్ హాంగ్జౌకు వెళ్లినట్లు గుర్తించామని కామకోటి వెల్లడించారు. భారత అధికారులతోకలిసి ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అంతర్గత పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్టంచేసుకుంటున్నామన్నారు. బ్రెస్సెల్స్ కేంద్రంగా ఉన్న స్విఫ్ట్ వ్యవస్థ బ్యాంకుల్లోని కంప్యూటర్ల సెక్యూరిటీనిమరింత పటిష్టంచేసుకోవాలని సూచిస్తోంది. బంగ్లాదేశ్ బ్యాంకు 2016 ఫిబ్రవరిలో 81 మిలియన్ డాలర్లు నష్టపోయినప్పటినుంచి సైబర్‌వ్యవస్థ సుపటిష్టం చేయాలని సూచిస్తూ వస్తోంది. స్విఫ్ట్ సందేశ వ్యవస్థపై ఆధారపడిన భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ మరింత నిఘా పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం వందకుపైగా ఆర్థికరంగ సంస్థలు భారత్‌లో స్విఫ్ట్ వ్యవస్థతో నడుస్తున్నాయి. వీటిలో రిజర్వుబ్యాంకు సైతం ఉన్నట్లు అంచనా

బ్యాంకుల్లో ప్రభుత్వ వాటా తగ్గించాల్సిందే

అప్పుడే బాధ్యతలు పెరుగుతాయి: అసోచామ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో, అవినీతి, అవకతవకలు తగ్గాలంటే ఈ బ్యాంకుల్లోప్రభుత్వ వాటాను 50శాతంకంటే తక్కువకు కుదించాల్సిన అవసరం ఉందని అసోచామ్ అభిప్రాయపడింది. పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో వెలుగుచూసిన 11,400 కోట్ల కుంభకోణం ప్రభుత్వరంగ బ్యాంకుల్లో వాటా తగ్గింపు అనివార్యం అని సూచిస్తోందని అసోచామ్ గుర్తించింది. ప్రైవేటురంగ బ్యాంకులకు ధీటుగా పనిచేయాలంటే వాటిలో ఉన్న ప్రభుత్వ వాటాను 50శాతంకంటే తగ్గించాలని, అప్పుడే వాటాదారులపట్ల కొంత బాధ్యతపెరుగుతుందని, డిపాజిటర్ల సొమ్ముకు భద్రత చేకూరుతుందని పారిశ్రామిక సంఘం అభిప్రాయపడింది. విదేశాల్లోని భారతీయ బ్యాంకుశాఖలనుంచి స్వదేశంలో సాధించిన ఎల్‌ఒయుల ఆధారంగా రుణాలు పొంది వేలకోట్లు అవినీతికి పాల్పడిన



నీరవ్‌మోడీ కేసుతో ప్రభుత్వరంగ బ్యాంకుల పునరేకీకరణ అనివార్యం అని తెలుస్తున్నట్లు అసోచామ్ వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకదానివెంట ఒకటి సంక్షోభాలకు నెలవుగా మారుతున్నాయని అందువల్ల వాటికి బెయిల్‌ఔట్ పాకేజి ఇవ్వడానికి సైతం ఒక పరిమితి ఉంటుందని పన్నుచెల్లింపుదారుల సొమ్ముతోనే వాటికి ప్యాకేజిలు ప్రకటిస్తున్నదని అసోచామ్ చురకలు వేసింది. ఇపుడు బ్యాంకింగ్‌రంగంలోని టాప్ ఉద్యోగాలన్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగాలకు పొడిగింపుగా వస్తున్నాయని, వారి నాణ్యతాప్రమాణాలుమొత్తం, అధికార వికేంద్రీకరణ మొత్తం ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు మాత్రమే నడుస్తున్నట్లు తేలింది. దీనితో కోర్‌బ్యాంకింగ్‌విధులు మందగిస్తున్నాయి. అంతేకాకుండా రిస్క్ మేనేజ్‌మెంట్ అంశం వెనక్కు తగ్గుతోంది. ఒకసారి ప్రభుత్వం బ్యాంకుల్లో తన వాటాను 50శాతం కంటే తగ్గించుకున్నపక్షంలో కొంత స్వయంప్రతిపత్తి కలుగుతుందని, బాధ్యత, అంకితభావం వంటివి సీనియర్‌మేనేజ్‌మెంట్ స్థాయిలో పెరుగుతాయని అన్నారు. బ్యాంకుల బోర్డులు విధివిధానాలు నిర్ణయిస్తే వాటి సిఇఒలు పూర్తి అధికారయుతంగా విధినిర్వహణ చేస్తారని, దీనివల్ల బాధ్యత పెరుగుతుందని, ఉన్నతాధికారుల ఆదేశాలు వంటివి కొంత తగ్గుతాయని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కొత్త టెక్నాలజీ అమలులో కొన్ని లోపాలు ఉండటంవల్లనే ఇలాంటి భారీ కుంభకోణాలు జరుగుతున్నట్లు అసోచామ్ సెక్రటరీ జనరల్ డిఎస్‌రావత్ అన్నారు. బ్యాంకింగ్ రంగానికి స్వచ్ఛమైన బ్యాంకింగ్ బిజినెస్ ప్రమాణాలు రావాలంటే కొన్ని నాణ్యతాప్రమాణాలు మెరుగుపడాలని ఆయన అన్నారు. ఇందుకోసం రిజర్వుబ్యాంకు నాయకత్వ పాత్ర పోషించాలిన ఉంటుంది. ఇక ఆర్థికరంగంలోని మొత్తం వ్యాపారాన్ని ప్రక్షాళన చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ రంగం అయినా, ప్రైవేటురంగం అయినా బ్యాంకింగ్ రంగంలో నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు సైతం ప్రక్షాళనకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

మహారాష్ట్రలో అంబానీ సమీకృత డిజిటల్ కేంద్రం

పదేళ్లలో రూ.60వేల కోట్ల పెట్టుబడులు

ముంబయి, ఫిబ్రవరి 18: బిలియనీర్‌ముకేష్ అంబాని మహారాష్ట్రలో రూ.60వేల కోట్ల పెట్టుబడితో డిజిటల్ పారిశ్రామిక నగరం నిర్మించేందుకు ముందుకువచ్చారు. ముంబయిలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సులో అంబాని మాట్లాడుతూ వచ్చే పదేళ్లలో ఇతర అంతర్జాతీయ కంపెనీలతో కలిసి భారీ పెట్టుబడులు పెడతామని అంతేకాకుండా మొట్టమొదటి సమీకృత డిజిటల్ పారిశ్రామికనగరం నిర్మిస్తామని రిలయన్స్ ఛైర్మన్‌ముకేష్ అంబాని పేర్కొన్నారు. మ్యాగ్నటిక్‌మహారాష్ట్ర పేరిట జరిగినిన్వెస్టర్ల సదస్సులో అంబాని మాట్లాడుతూ అయితేమహారాష్ట్రలో ఎక్కడ ఈ డిజిటల్ సిటీ నిర్మాణం అన్న ప్రతిపాదనలను ఆయన వెల్లడించలేదు. రిలయన్స్ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీలనుంచి మంచి స్పందన రాబట్టిందనిఈప్రాజెక్టులో పెట్టుబడులకు అనేక సంస్థలు ముందుకువచ్చామయన్నారు. కొన్ని వారాల్లోనే 20కిపైగా గ్లోబల్ కంపెనీలు తమతో కలిసి పెట్టుబడులకు ముందుకువచ్చాయన్నారు. సిస్కో, సీమెన్స్, హెచ్‌పి, డెల్, నోకియా,



ఎన్‌విడియా వంటిసంస్థలున్నాయన్నారు. చైనా కూడా తన ఉత్పత్తిరంగ విప్లవాన్ని భారత్‌లో ప్రారంభిస్తున్నదని అన్నారు. నాలుగోపారిశ్రామిక విప్లవానికి నాందీప్రస్తావన జరుగుతున్నదని అంబానిపేర్కొన్నారు. రిలయన్స్ ఇప్పటికే టెలికాం నెట్‌వర్క్‌పై 1.4 లక్షలకోట్లరూపాయల పెట్టుబడులు పెట్టిందన్నారు. ఆర్‌జియో నెట్‌వర్క్‌పై ఇప్పటికిప్పుడు దేశంలోనే నంబర్‌వన్ డేటా సంస్థగా నిలిచిందని, దీనివల్లనేభారత్‌ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థానానికి వస్తోందని, ఆర్‌జియో రాకముందు 155వ స్థానంలో ఉందన్నారు.

హాజ్‌యాత్రికులకు అన్నిసౌకర్యాలను కల్పిస్తాం

ఉపముఖ్యమంత్రి మహమూద్‌ఆలీ

మలక్‌పేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: హాజ్ యాత్రకు వెళ్లేవారికి తెలంగాణ ప్రభుత్వం అన్నిసౌకర్యాలను కల్పిస్తుందని ఉపముఖ్యమంత్రి మహమూద్‌ఆలీ పేర్కొన్నారు. ఓల్డ్‌మలక్‌పేట హైటెక్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన హాజ్ యాత్రికు అవగాహన సదస్సును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం హాజ్‌యాత్రికులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. హాజ్‌యాత్రికులకు సౌకర్యాలను కల్పించడం కోసం ఇఒ షకుర్ కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో హాజ్‌కమిటీ బడ్జెట్ కొటిన్నర ఉండగా దాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేయడం జరిగిందని వివరించారు. హాజ్‌యాత్రికుల కోసం ఎంత ఖర్చు అయినా కేటాయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నడం జరిగిందన్నారు. హాజ్ యాత్రికులు సేవ చేసుకోవడం హాజ్‌చేసుకున్నంత పుణ్యమని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నరని తెలిపారు. హాజ్ అనేది మనం తలుచుకుంటే జరగదని, భగవంతుడి అనుగ్రహం ఉంటెనే హాజ్‌యాత్ర జరుగుతుందన్నారు. రాష్ట్రం బాగుండలని, ముఖ్యమంత్రి బాగుండలని, ప్రజలు బాగుండాలని



హాజ్‌యాత్రికుల అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి మహమూద్‌ఆలీ

హాజ్‌యాత్రికులు ప్రార్థించాలన్నారు. ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ హాజ్‌యాత్రికుల కోసం రాష్ట్ర పభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందన్నారు. రాష్ట్రం బాగుండాలని హాజ్‌యాత్రికులు ప్రార్థన చేయాలన్నారు. ఇఒ షకుర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి హాజ్‌యాత్ర కోసం సుమారు 17130 దరఖాస్తులు రావాడం జరిగిందని, మన రాష్ట్రనికి 4066 కోటా మంజూరు చేయడం జరిగిందని వారిని డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రిజర్వు కేటగిరి కింద 70 సంవత్సరాలపైబడిన వారికి డ్రాలేకుండా ఎంపిక చేయడం జరిగిందని, ఈ విధంగా 508 మందిని ఎంపిక చేశామన్నారు. రెండు సంవత్సరాలలోపు చిన్నారులు 17 మంది ఉన్నారన్నారు. హైదరాబాద్ జిల్లా నుంచి అధికంగా దాదాపు 10,908 దరఖాస్తులు రావాడం జరిగిందని, భుపాలపల్లి జిల్లా నుంచి అతిస్వల్పంగా 6 దరఖాస్తులు రావాడం జరిగిందని వివరించారు. జులై 11 నుంచి హాజ్‌యాత్రకు విమాన ప్రయాణం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాజ్‌యాత్రికులకు వసతి, ట్రాన్స్ పోర్టు సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజ్‌కమిటీ ఛైర్మన్ మసిఉల్లఖాన్, నాయకులు షఫి తదితరులు పాల్గొన్నారు.

నేడు బాహుబలి మహామస్తకాభిషేకాలకు ప్రధాని రాక

బెంగళూరు, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త): కర్ణాటక హాసనజిల్లా శ్రవణబెళగొళలో జరుగుతున్న మహా వైరాగ్యమూర్తి భగవాన్ బాహుబలి మహా మస్తకాభిషేకం ఉత్సవాల్లో నేడు ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈమేరకు ఆదివారం రాత్రి మైసూరు నగరానికి విచ్చేయనున్న ప్రధాని ఇక్కడ బసచేస్తారు. మైసూరు నగరంలో 19న పలు రైల్వే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇఎస్‌ఐ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రధాని పాల్గొంటారు. అంతకు ముందు ఉదయం మైసూరు నుంచి శ్రవణబెళగొళకు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళతారు. శ్రవణబెళగొళలో వింధ్యగిరిపైన విరాజిల్లుతున్న భగవాన్ బాహుబలి స్వామికు ప్రధాని మహామస్తకాభిషేకం చేయనున్నారు. కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత ఉదయం 11.30గంటలకు మైసూరుకు చేరుకుని సార్వత్రిక కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు మైసూరులోని ప్యాలస్ మైదానంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగసభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. దీంట్లో రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్రమంత్రులు పాల్గొంటారు. ప్రధాని రాకను పురస్కరించుకుని మైసూరు నగరంలో భారీఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు.

ప్రైవేటులో సిజేరియన్లే ఎక్కువ!

అడ్డగోలుగా ఆపరేషన్లు చేస్తున్న ఆస్పత్రులు

గర్భిణుల్లో ధైర్యం నింపని వైద్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త: నగరంలో వైద్యం పెద్ద వ్యాపారంలా కొనసాగుతోందనే విషయం అందరికి తెలిసిందే. ఈ వ్యాపారాన్ని మరింతగా ముందుకు తీసుకొని పోవాలనే ఉద్దేశంతో కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు వైద్యం పేరుతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికిత్స పేరుతో అనవసరపు సర్జరీలకు కొన్ని బడా ఆస్పత్రులు పాల్పడుతున్నాయి. రోగి ఆరోగ్యం తమకెందుకులే..అనే దోరణిలో స్వలాభం కోసమే ఇలాంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొండనాలుకకు మందు వేసుకుందామని వెళితే...ఉన్న నాలుక ఊడినట్లుగా మారుతుంది రోగుల పరిస్థితి. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసమని సౌదీ అరేబియాకు చెందిన ఓ వ్యక్తి నగరంలోని ఓ సెంటర్‌కు వెళితే సర్జరీ వికటించి కంటి చూపును కొల్పోయాడు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ఇలాంటివి నగరంలో గుట్టుచప్పుడు కాకుండా చాలానే జరుగుతున్నాయి. ఫెర్టిలిటీ సెంటర్, ప్రసవాలు, అప్పెండిసైటీస్ ఆపరేషన్లు, ఉదర సంబంధిత సర్జరీలు, చెవీ, ముక్కు, కంటి ఆపరేషన్లు వికటించిన సందర్భాలెన్నో ఉన్నాయి. మందులతో నయం కావాల్సిన జబ్బులకు సైతం రోగులను భయపెట్టి అనవసరపు సర్జరీలకు కొందరు వైద్యులు చేస్తున్నారు. అనవసరపు సర్జరీల్లో ఎక్కువగా జరిగేవి ప్రసవాలు(డెలివరీ) అని చెప్పుకోవచ్చు. ప్రసవ కోతలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏటా ఇవి పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. ప్రైవేటు ఆస్పత్రులకు వచ్చే కాన్పుల్లో సుమారు 70 శాతం సిజేరియన్లు ఉంటున్నాయి. పురుడు పోసుకునేందుకు వచ్చే గర్భిణీల్లో అక్కడి వైద్యులు, వైద్య సిబ్బంది ధైర్యాన్ని నింపడం లేదు. ఎవో కారణాలు చెప్పి సిజేరియన్లు చేస్తున్నారు. దీంతో తొలి కాన్పునకు వచ్చే గర్భిణీలు మరింత ఆందోళన చెందుతున్నారు. వీరికి ఒకప్పుడు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే ఉన్న ఈ సంస్కృతి ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకూ సోకుతోంది. అసలు ఆస్పత్రికి పురుడు కోసం వచ్చే గర్భిణీలకు శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా ధైర్యాన్ని నింపి సాధారణ కాన్పులకు ప్రోత్సహించాలి . అందుకు వారిని సంసిద్ధులను చేయాల్సిన బాధ్యత వైద్యులు, నర్సులు పైనే ఉంటోంది. ఇలాకాకుండా తమకెందుకులే అనే ధోరణిలో ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ రిస్క్ తీసుకొని సుఖ ప్రసవం చేస్తే ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు భరిస్తారని మిన్నకుండిపోతున్నారు. మరికొన్ని ఆస్పత్రులైతే ఈ రిస్క్‌ని పక్కనపెట్టి కేవలం డబ్బుల కోసమే చేస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ప్రాంతీయ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రసవాలకు వచ్చిన గర్భిణీలను కాన్పుల కోసంజిల్లా కేంద్ర ఆస్పత్రి, సుల్తాన్ బజార్ ప్రసూతి, పేట్లబురుజు, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు వైద్యులు తరలిస్తున్నారు. సుఖ ప్రసవం అయ్యే అవకాశాలు ఉన్నా...డబ్బుల కోసం సిజేరియన్లకే మొగుచూపుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్లకు సంబంధించి దస్త్రాలు నిర్వహించడం లేదు. ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగుతున్న ఈ వ్యవహారంపై వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు చేయడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులకు ఆస్పత్రుల నుంచి మామూళ్లు అందుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో దాదాపు 70 శాతం వరకు కాన్పులు సిజేరియన్లు ఉంటే ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 శాతం వరకు జరుగుతు

అనవసరంగా చేస్తున్నారు...

కొన్ని రకాల జబ్బులకు కచ్చితంగా సర్జరీ చేయాల్సిందే. అది కూడా వైద్యుడు అన్ని రకాల పరీక్షలు నిర్వహించినాకానే. లేకుంటే అవసరం లేదు. మందులతో నయమయ్యే జబ్బులకు సైతం కొన్ని ఆస్పత్రులు దనార్జనే లక్ష్యంగా చేసుకొని అనవసరపు శస్త్ర చికిత్సలకు పాల్పడుతున్నారు. ఉదాహరణకు ఇరువై నాలుగు గంటల నొప్పి, గర్భసంచి తొలగించడం, సైనసైటిస్, హెర్నియా ఆపరేషన్ లాంటివి. వీటికి సంబంధించిన సమస్యలకు చాలా వరకు మందులతోనే జబ్బును నయం చేయవచ్చని వైద్యులు తెలుపుతున్నారు. కొన్ని నెలల వరకు మందులు వాడితే తగ్గిపోయే జబ్బులకు సైతం అనవసరంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. కానీ అలాకాకుండా సంపాదన కోసమే అన్నట్లుగా సర్జరీలను చేసేస్తున్నారు. సిజేరియన్ కాన్పు తరువాత తలెత్తుతున్న సమస్యలతో గర్భసంచీలను తొలగించడం జరుగుతోంది. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యల కారణంగా వీటిని తీసేయ్యడం ఈ మధ్య కాలంలో మామూలు విషయంగా మారింది. కానీ దీని ప్రభావం ఆరోగ్యంపై పడుతోందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం సాధారణ కాన్పులకన్నా సిజేరియన్లే ఎక్కువగా జరుగుతున్నాయి. కడుపులోని బిడ్డకు తొమ్మిది నెలలు నిండుతుంటే ఏ సమ్యంలో నొప్పులు వస్తాయో తెలియని పరిసి తి. ఉన్న పలానా వచ్చే నొప్పులను భరించలేని పరిస్థితి ఉంటోంది. తల్లి ఆ నొప్పులను భరించి బిడ్డకు జన్మనిస్తే సాధారణ ప్రసవం అవుతోంది. కొంత మంది నొప్పులను భరించలేక సిజేరియన్ చేయించుకుంటున్నారు.

మరి కొంత మంది మహిళలు థైరాయిడ్, బీపీ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారు ఎక్కువగా సిజేరియన్ చేయించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యలు ఉన్న మహిళల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండదు.

విజిలెన్స్ అవార్డు పొందిన బ్యాంకులోనే కుంభకోణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: బ్యాంకుల్లో విజిలెన్స్ కార్యకలాపాలకోసం ప్రత్యేక విభాగాన్ని సైతం ఏర్పాటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఈవిధానం మరింతగా అమలవుతోంది. అయినప్పటికీ వేలకోట్ల కుంభకోణాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వరంగంలోని పంజాబ్‌నేషనల్‌బ్యాంకు అత్యుత్తమవిజిలెన్స్ అవార్డును అందుకుంది. అలాంటి బ్యాంకులోనేముంబై శాఖలో 11,400 కోట్ల రూపాయల కుంభకోణం వెలుగుచూసింది. ఆనాడు బ్యాంకు ఛీఫ్ విజిలెన్స్ అధికారి నాగ్‌పాల్ కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఛైర్మన్ కెవిచౌదరి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అవినీతినిరోధక విధానాలు, ప్రభుత్వ నియమనిబంధనలు, ఆర్‌బిఐ, సివిసి జారీచేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా ఆచరించినందుకుగాను ఈ పంజాబ్‌నేషనల్ బ్యాంకుకు ఉత్తమ అవార్డు లభించింది. అంత కట్టుదిట్టమైన విజిలెన్స్ విభాగం ఉన్న బ్యాంకులోనే తాజాగా రూ.11,400 కోట్ల కుంభకోనం వెలుగుచూడటం పట్ల బ్యాంకుల్లో నిఘా వ్యవస్థ ఎంతమాత్రం పనిచేస్తున్నదో అవగతం అవుతున్నది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఒకసదస్సులో ఈ వార్డును పంజాబ్‌నేషనల్‌బ్యాంకు ఛీఫ్ విజిలెన్స్ అధికారి నాగ్‌పాల్‌కు సివిసి స్వయంగా అందచేసారు. నిరంతర విజిలెన్స్ పర్యవేక్షణలోనే ఉన్న బ్యాంకులో ఈకుంభకోణం చోటుచేసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తంఅవుతున్నాయి సరికదా పిఎన్‌బికి ఇచ్చిన అవార్డును వెక్కిరిస్తూ భారీ కుంభకోనం వెలుగుచూసిందన్న విమర్శలు వెల్లువెత్తాయి.

దివ్యాంగుల హక్కులకు న్యాయ వ్యవస్థ దన్ను

దివ్యాంగుల హక్కుల ఉద్యమానికి డిసెంబర్15న న్యాయపరమైన మద్దతు లభించింది. దివ్యాంగులకు ఉన్నత విద్యావకాశాల కల్పన, వారి వ్యక్తిగత హక్కుల పరిరక్షణకు సంబంధించి సుప్రీం కోర్టు రెండు ముఖ్యమయిన తీర్పులను వెలువరించింది. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ పై ఐక్య రాజ్యసమితి తీర్మానించడం, ఆ తీర్మానాన్ని భారత దేశం ఆమోదించడం ఇదంతా జరిగి పదేళ్ళు పూర్తయ్యాయి. అలాగే వికలాంగులను సమాజం లో తోటివారితో సమానంగా చూడడం, వారి హక్కులను అమలు చేయడానికి సంబంధించిన పెర్సన్స్‌విత్ డిసేబిలిటీస్ (సమాన అవకాశాల,హక్కుల పరిరక్షణ. సంపూర్ణ (ప్రాతినిథ్యచట్టం) 1995 చట్టానికి బదులు దివ్యాంగుల హక్కుల చట్టం2016 కొత్తగా రూపొందింది. 2016 డిసెంబర్ 27 నుంచి ఇది అమలులోకి వచ్చింది. ఈ కొత్త చట్టంఅమలు లోకి వచ్చి ఏడాది పూర్తికావడం, ఐక్యరాజ్యసమితి తీర్మానం ఆమోదం పొంది పదేళ్ల కావడం ఇవన్నీ కలసి రావడంతో సుప్రీంకోర్టు దివ్యాంగుల హక్కుల పరిరక్షణ తప్పనిసరి చేస్తూ ఇచ్చిన తీర్పులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వికాలాంగులలో ఉన్నత విద్యావకాశాలు కల్పిచడంలో ఎలాంటి అడ్డంకులు కల్పించరాదని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలను, ఉన్నత విద్యాసంస్థలను ఆదేశించింది. దివ్యాంగుల పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉదాసీన వైఖరిని చూపుతుండడాన్ని ఆక్షేపించింది. 2016 చట్టం సెక్షన్ 32 ప్రకారం ఉన్నత విద్యా సంస్థలు అన్నీ దివ్యాంగులకు అవకాశాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించింది. న్యాయ కళాశాలలు దివ్యాంగులకు అడ్మిషన్ల కొరతూరాకుల్లెలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు పై తీర్పులు వెలువరించింది. కొత్త చట్టం వల్ల ఉన్నత విద్యాసంస్థల్లో చదువు కోడానికి వీలుగా దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించవలసిన అవసరం ఉంది. ఏ ఒక్కదివ్యాంగుడికీ ఈ విషయంలో పరిమితుల పేరుతో ఆటంకాలు కల్పించరాదు. సుప్రీం కోర్టు ఈ అవకాశాన్ని దొరక పుచ్చుకొని అన్ని విద్యాసంస్థలకు తన ఆదేశాలను విస్తరింప చేసింది. చట్ట ప్రకారం కల్పించే రిజర్వేషన్‌ను కేవలం అనుసరించడమే కాకుండా వారికి విద్యాబోధన ఫల ప్రదమయ్యేలా చూడాలని ఆదేశించింది.విద్యా సంస్థలో అన్నివిధాలా దివ్యాంగులకు సులువైన అనుసంధానం కల్పించకపోతే అంతిమ లక్ష్యం న్యాయం సిద్ధించదని పేర్కొంది.



సంపూర్ణ (ప్రాతినిథ్యచట్టం) 1995 చట్టానికి బదులు దివ్యాంగుల హక్కుల చట్టం2016 కొత్తగా రూపొందింది. 2016 డిసెంబర్ 27 నుంచి ఇది అమలులోకి వచ్చింది.ఈ కొత్త చట్టంఅమలు లోకి వచ్చి ఏడాది పూర్తికావడం, ఐక్యరాజ్యసమితి తీర్మానం ఆమోదం పొంది పదేళ్ల కావడం ఇవన్నీ కలసి రావడంతో సుప్రీం కోర్టు దివ్యాంగుల హక్కుల పరిరక్షణ తప్పనిసరి చేస్తూ ఇచ్చిన తీర్పులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వికలాంగులలో ఉన్నత విద్యావకాశాలు కల్పించడం లో ఎలాంటి అడ్డంకులు కల్పించరాదని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలను, ఉన్నత విద్యాసంస్థలను ఆదేశించింది.

ఈ విషయంలో సుప్రీంకోర్టు దివ్యాంగులకు సరయిన విద్యా వకాశాలు కల్పించడంలోని లోపాలను విచక్షణను స్పష్టంగా గమనించింది. నిబంధనలతోకూడిన కమిటీని ఏర్పాటు చేసి, యూనివర్శిటీలు, కాలేజీలలో వికాలాంగులు సులువుగా అడ్మిషన్ పొందేలా మార్గదర్శకాలను రూపొందించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (జిసి) కు సూచించింది. ప్రతి విద్యాసంస్థలో దివ్యాంగులకు సహక రించడానికి వీలుగా వ్యవస్థీకృత అంతర పాలకవర్గాన్ని నియమిం చేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కూడా యుజిసికి సుప్రీం కోర్టు సూచించింది. సుప్రీం కోర్టు తీర్పు నుంచి తీసుకోవలసిన మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి. అన్ని విద్యాసంస్థల్లో రిజర్వేషన్ సౌకర్యాన్ని విస్తరింప చేయాలి. చట్టంతో ప్రమేయం లేకుండా వివిధ సౌకర్యాలు కల్పించాలి. వివక్షత లేకుండా దివ్యాంగుల బాగోగులను పట్టించు కునే అంతర పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలి. కొత్త చట్టం ప్రకారం అన్నినిబంధనలను నిర్దిష్ట గడువులో సమర్థవంతంగా అమలు చేయవలెనాలి. అంధులైన వారికి అన్ని మార్గాలు,అవసరాలు సులువుగా అందు బాటులో ఉండేలా చూడాలి. ఎలాంటిఅడ్డంకులు లేకుండా నడిచే ప్రాంతాలతో పాటు రవాణా సౌకర్యాలను వినియోగించేకునే అవకాశం కల్పించాలి. వికలాంగుల హక్కుల చట్టం 2016లో 8వ అధ్యాయం కింద వికలాంగులకు ఎలాంటి అడ్డంకులు లేని వాతావరణం కల్పించవలసి ఉంది. ఆమేరకు భౌతికంగా సహకరించే వాతావరణం ఉండాలి. ఈ విధమయిన సదుపాయాలు లేకుంటే దివ్యాంగుల ఉద్యమం కుంటుపడుతుంది. అలా అయితే రాజ్యాంగంలోని 19ఎ ఆర్టికల్ ప్రకారం వారి ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కింద పరిగణించవలసి ఉంటుంది. రవాణా సౌకర్యాలలోనూ, ప్రభుత్వకార్యాలయ భవనాలలో దివ్యాంగులు సులువుగా మసలకలిగేలా సౌకర్యాలు విస్తరింప చేయాలని ఆదేశిస్తు ఆమేరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని గడువులు నిర్ణయించింది.

ప్రభుత్వ కార్యాలయ భవనాల్లో 50 శాతం భవనాలను గుర్తించి అవి దివ్యాంగులకు పూర్తిగా మసలేందుకు అనుకూలంగా ఎంతవరకు ఉన్నాయో ఫిబ్రవరి 28లోగా గుర్తించాలని రాష్ట్రాలకు గడువు నిర్ణయించింది.ఈ విషయంలో ఇక గడువును పొడిగించే ప్రసక్తి లేదని హెచ్చరించింది. ప్రతి రాష్ట్రంలో 10 ముఖ్యమయిన నగరాలను ఎంపిక చేసి ప్రభుత్వ భవనాల్లో 50శాతం దివ్యాంగులకు వెలుసు బాటు కలిగేలా ఫిబ్రవరి 28 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఆదేశించింది. ఈ మార్గదర్శకాలు ఎలా అమలు అవుతున్నాయో మూడు నెలల్లోగా నివేదికలు తయారు చేయాలని సూచించింది. ఆ తరువాత తాజాగా మరిన్ని ఆదేశాలు జారీఅవుతాయి.

-వార్త రిసెర్చ్ డెస్క్

పంచాయతీల్లో పన్ను వసూళ్లు పూర్

ముంచుకొస్తున్న ఆర్థిక సంవత్సరం,మరో నెల రోజులే గడువు

పన్నులపై దృష్టి సారించని అధికారులు,లక్షలు...కోట్లలో పన్నుల బకాయిలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచా యితీలలో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నులు వసూలుచేసేందుకు గడువు ముంచుకొస్తుంది. మరో నెలన్నర మాత్రమే గడువు ఉంది. ఈ గడువులోపు అనుకున్న లక్ష్యాలను చేరుకునే పరిస్థితి కనిపించడం లేదు. కొత్త లక్ష్యాలతో పాటు బకాయి మొత్తాలు కూడా చాలా ఉన్నాయి. ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో ఈ మొత్తాలను వసూలు చేసేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయితీలలో స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి సాధ్యమేనా? అంటే కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. మరో నెలన్నర గడిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తి కానుంది. అయినప్పటికీ ఇప్పటి వరకు చాలా తక్కువగా పన్నులు వసూలు అ య్యాయి. పన్నులు వసూలైతే తప్ప ఆర్థికంగా ముందుకు సాగేలా కనిపించడం లేదు. కానీ ప న్నులు మాత్రం వసూలు కావడం లేదు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీలలో చాలా వరకు ఆర్థిక పరిస్థితులు ఆశించినంత స్థాయిలో ఎదుగుదల లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏ ఒక్క పంచాయితీ కూడా ఆర్థిక స్థితి బాగుంది అన్నట్లుగా కనిపించడం లేదు. పంచాయితీలకు వచ్చే ఆదాయ వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వస్తున్న సహకారం కూడా అంతంత మాత్రంగానే చెప్పాలి. ప్రతి సంవత్సరంలో ఆర్థికంగా నిధులు లేకపోవడంతో ఉన్న నిధులతో ఏదో విధంగా నెట్టుకుని వస్తున్నారు. కానీ రానురాను పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కాలంలో గ్రామపంచాయితీలలో పరిస్థితి ఆశించినంత స్థాయిలో ఎదుగుదల కనిపించడం లేదు. స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి కలిగి ఉండాలంటే ఆర్థిక వనరులపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే పన్నుల వసూళ్లు అంటే కీలకమైంది. ఆస్తిపన్ను, భవన నిర్మాణ పన్నులు, వాణిజ్య లైసెన్సులు ఇలా పలు రకాల పన్నులపై దృష్టిసారించాలి. వాటిపై దృష్టిసారించాలంటే ముందుగా అధికారుల వద్ద ఎన్ని నివాసాలు ఉన్నాయో లెక్కలు అవసరం.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీలలో చెల్లించాల్సిన ఆస్తిపన్నులను పరిశీలిస్తే రూ.44,209లక్షల డిమాండ్ ఉంటే వసూలు చేసింది 29,612లక్షలు మాత్రమే వసూలు జరిగింది. వీటితో పాటు నాన్‌టాక్స్, అసైన్డ్ రెవెన్యూ, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కూడా చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పొచ్చు. వసూళ్లు తక్కువగానే ఉన్నాయి, ప్రభుత్వం దృష్టిసారించడం కూడా చాలా తక్కువగా ఉందని చెప్పొచ్చు. వాస్తవంగా గ్రామస్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నాయి, వాటికి సంబంధించిన పన్నులు ఎంత మంది చెల్లిస్తున్నారు, ఎంత మంది చెల్లించడం లేదన్న పూర్తి స్థాయి వివరాలు సేకరించాలి. కానీ ఇప్పటి వరకు అలా సేకరించిన దాఖలాలు కనిపించడం లేదు. ఉన్న నివాసాలు ఎన్ని, వాటిని ఎన్ని అంతస్థులలో భవనాలు నిర్మించారు...అందులో ఎంత స్థలం వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు... వీటికి సంబంధించి ఎంత మేర పన్నులు చెల్లిస్తున్నారన్న అంశాలను పరిశీలించాలన్నమాట. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితులు, పన్ను చెల్లించే పరిస్థితులు అందుకు చాలా భిన్నంగా కనిపిస్తున్నాయి. గృహ అవసరాలను, వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చేస్తున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం పన్ను రూపంలో గ్రామ పంచాయితీలకు పన్నుల ఎగవేతల శాతం పెరుగుతూ పోతుంది. ఇకపోతే ప్రతి సంవత్సరం పూర్తిస్థాయిల్లో వందశాతం పన్నులు మాత్రం చెల్లింపులకు నోచుకోవడం లేదు. అధికారుల లెక్కల ప్రకారం వంద శాతం పన్నులు చెల్లిస్తున్న గ్రామాలు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30జిల్లాలో 438 మండలాలు, 8684 గ్రామ పంచాయితీలు ఉన్నాయి.

ఇక వీటిలో 6441 మంది ఎంపిటిసిలు, 87838 వార్డు సభ్యులు ఉన్నారు. ఒక్కోక్క వార్డు నుంచి గానీ వార్డు స భ్యులుగానీ, పరిశీలించిన నిధులను వసూలు చేయాల్సి ఉండగా అలాచేస్తున్న దాఖలాలు కని పించడం లేదు. అంతేకాకుండా గ్రామ పంచా యితీలలో పూర్తి స్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నా యన్న విషయంపైనే స్పష్టత కనిపించడం లేదని చె ప్పొచ్చు. కొత్త కొత్తగా నివాసాలు పుట్టు కొస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇక పోతే కొత్తగా ఎంత మంది దరఖాస్తులు చేసు కుంటు న్నారు, పాతవి ఎన్ని నివాసాలు ఉన్నాయి, పాత వాటిలో ఎన్ని నివాసాలు కూల్చివేతలు జరు గుతున్నాయి, కొత్తగా ఎన్ని నిర్మాణాలు జరు గుతు న్నయన్న వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఉండాల్సి ఉండగా అలా జరగడం లేదు. వాస్తవంగా ఉన్న పరిస్థితులకు అధికారులు చెప్పిన సమాధానాలకు, రికార్డులుకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. దీంతో పన్నుల రూపంలో రావా ల్సిన మొత్తాలు చేరడం లేదు. దీంతో కోట్లు నష్ట పోవాల్సి వస్తుంది.గ్రామపంచాయితీలలో అధికారులు ఇంటింటికి తిరిగి సర్వేనిర్వహించి పన్నులు వసూలు చేస్తే భారీగా ఆదాయం సమకూరేది. ప్ర స్తుతం వస్తున్న ఆదాయం కంటే మూడు, నాలుగు రెట్లు అదాయం వచ్చే అవకాశం ఉంది. అంతే కా కుండా నివాసాల సంఖ్య కూడా భారీగా పెరిగే అవ కాశాలు ఉన్నాయి. ఏదీఏమైనా ఇప్పటికైన ఆదా యాలపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శిరోజాలు రాలే సమస్యకు రసాయనాల వాడకమే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : శిరోజాలు ఊడిపోయి వృద్ధుల్లా కనిపిస్తున్నారా ? శిరోజాలు రాలిపోవడం మీ ఆత్మవిశ్వాసం తగ్గిపోవడానికి ప్రధాన కారణం అవుతోందా? అయితే వాటికి పరిష్కార మార్గం చూపుతున్న జపాన్‌కు చెందిన కంపెనీ రువాన్. శిరస్సుపై ఊడిపోయిన శిరోజాలను వచ్చేలా చేయడంతో 30 సెకన్లలో యువకులుగా తీర్చిదిద్దడానికి రువాన్ సంస్థ తయారు చేసిన సూపర్ మిలియన్ హెయిర్ అందుబాటులో ఉంది. ఇది ఒక ఏజెంట్ మాదిరిగా వ్యవహరిస్తూ పీచు మాదిరిగా జుట్టుకు అతుక్కుపోతుంది.

అది గంటల తరబడి వర్షం కురుస్తున్నా, ఈదురుగాలి వీస్తున్నా, చమట పట్టినా గట్టిగా అతుక్కుపో యింది. 30 సంవత్సరాలుగా రువాన్ సంస్థ తమ వినియోగదారులకు సేవలు అందిస్తున్నది. ఇది అద్భుతమైన కాస్మటిక్ పరిష్కార మార్గం కానుంది. సూపర్ మిలియన్ హెయిర్ మీ తలను బట్టతల కాకుండా నివారించొచ్చు. కానీ, ఇది మీ తల నిండా పూర్తిగా శిరోజాలనకు నింపి ఉంచుతుంది. దీనిని సాధారణంగా సురక్షితంగా తేలికగా వాడొచ్చు. ఏ ఒక్కరూ కూడా మీ తలపై సాధారణ స్థాయిలో శిరోజాలు ఉన్నాయన్న అభిప్రాయం కలిగిస్తాయి.

సూపర్ మిలియన్ తక్షణం సాధారణంగా కనిపిస్తూ ఉంటుంది. అత్యున్నత స్థాయిలో సురక్షితంగా ఉంటుంది. నీటి నుంచి, ఈదురు గాలుల నుంచి నిరోధిస్తూ ఉంటుంది. యాంటీ బ్యాక్టీరియా శక్తి కలిగి ఉంటూ శిరోజాల పెరుగుదలకు సుపీరియర్ టెక్నాలజీ ఉపయుక్తంగా ఉంటుంది. స్త్రీ, పు రు షుల్లో అన్ని వయసుల వారికి సూపర్ మిలియన్ హెయిర్ ఉపయుక్తంగా,రసాయనాలతో విషపూ రితం కాకుండా ఎటువంటి దుష్ప్రభావం లేకుండా ఉంటుంది.

హెయిర్ లాస్‌కు ఉదహారణగా నిలవ కండి, సూపర్ మిలియన్‌హెయిర్‌ను ఎంచుకోండి.

రాష్ట్రంలో కార్పొరేట్ స్కూళ్లు..కాలేజీల్లో జోరుగా అడ్మిషన్లు

విద్యా సంవత్సరం దగ్గరపడుతున్నా ఫీజుల నియంత్రణపై ఇంకా ప్రభుత్వం చోద్యం!

అధిక ఫీజులు భరించలేమంటూ లబోదిబోమంటున్న తల్లిదండ్రులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో జోరుగా అడ్మిషన్ల ప్రక్రియ సాగుతున్నా..వీటిల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చోద్యం చూస్తుందనే విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. అడి్మషన్ల షెడ్యూల్ ప్రకటించిన తర్వాతే ఆయా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవలే ప్రకటించినా..దాన్ని భేఖాతరు చేస్తూ..దొడ్డిదారిన ఆయా సీట్లకు ముందుగానే డబ్బులు తీసుకుని రిజర్వు చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణకు ప్రొఫెసర్ తిరుపతిరావు ఆధ్వర్యంలో నియమించని కమిటీ ఇచ్చిన నివేదిక వివాదస్పదంగా మారటంలో దాన్ని ఈవిద్యా సంవత్సరంలో అమలు చేయవద్దనీ..పాత ఫీజులను వసూలు చేయా లని ఉపశమనంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే వాటిని అమలు చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించడ లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పది శాతం ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుకోవచ్చని సదరు కమిటీ ఇచ్చిన సిపార్సులపై సర్వత్రా నిరసన వ్యక్తమైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో దాదాపు పదివేల వరకు ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు..కాలేజీల్లో పాత పద్దతిలోనే వేలకువేలు ఫీజులను వసూలు చేస్తూ సదరు యాజమాన్యాలు తల్లిదండ్రుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. దీంతో ఈ ఫీజుల భారం భరించలేక విద్యార్థులు వారి తల్లిదండ్రులు నానా కష్టాలకు గురువుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వేర్వేరుగా గురుకులాలు ఏర్పాటు చేసింది. అయితే వీటిల్లో వందల సంఖ్య లో సీట్లు ఉంటే..వేల సంఖ్యలో దరఖాస్తులు చేసు కున్న విద్యార్థులు ఉన్నారు. సీట్లు దొరకని వారు కొంత మంచి నాణ్యత ఉన్న ప్రైవేటు స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి చూపు తు న్నారు. ఈ దశలో కేవలం 1వ తరగతిలో అడ్మి షన్లకే వేల రూపాయల డొనేషన్లు, ఫీజులు, ఇతర సామాగ్రికి చెల్లించాల్సి వస్తోంది. తమకు ఎన్ని ఆర్థిక



ఇబ్బందులు ఉన్నా పిల్లలకు మంచి ప్రమాణాలు ఉన్న విద్యను అందించాలనే లక్ష్యంతో సదరు తల్లిదండ్రులు అప్పోసప్పో చేసి తమ పిల్లలను ఆయా కార్పొరేట్ స్కూళ్లు..కాలేజీల్లో చేర్పి స్తున్నారు. కార్పొరేట్ సంస్థలు కూడా లోపాయికారిగా ప్రభుత్వంలోని కీలక వ్యక్తులతో సంబంధాలు పెట్టుకుని తమ వసూలు చేస్తున్న ఫీజులపై నియంత్రణ లేకుండా చూసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు కార్పొరేట్ సంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజుల నియంత్రణపై తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో అనేక నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కోర్టును కూడా ఆశ్రయించారు. అయినా ప్రభుత్వంలో ఎగంగా స్పందించిన దాఖలాలు కనిపించిన పరిస్థితి కనిపించలేదనే విమర్శలు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కూడా రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యా సంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులపై నియంత్రణకు పూనుకోవటం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు..పోస్టు గ్రాడ్యుయేట్లు స్వయం ఉపాధి కోసం అనేక పాఠశాలలు, కాలేజీలన నెలకొల్పి గత కొన్నేళ్లుగా నడుపుతున్నారు. తమతోపాటు మరి కొందరు నిరుద్యోడులకు వారు ఉద్యోగాలను కల్పిస్తున్నారు. ఈదశలో కార్పొరేట్ కాలేజీల్లో వసూలు చేస్తున్న ఫీజుల కంటే వీటిల్లో కాస్తా తక్కువగా..తల్లిదండ్రులకు భారం కాకుండా ఫీజులు వసూలు చేస్తున్నామని వారు అంటున్నారు. కార్పొరేట్ కాలేజీల పేరుతో స్వయం ఉపాధికి ప్రారంభించిన తమ కాలేజీలపై ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలు పెట్టడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద నెలకొల్పిన ప్రైవేటు స్కూళ్లు..కాలేజీలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో చూడాలని..విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ సంస్థలను మాత్రం కఠినంగా నియంత్రించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మధ్యతరగతి వర్గాలకు కూడా అందుబాటులో ఉండే విధంగా తాము ఫీజులు వసూలు చేస్తు న్నామని..అందుకే ఇటీవల కేజీ టు పీజీ' పేరుతో ఒక కమిటీగా ఏర్పడి ప్రభుత్వానికి తమ వాదనలను వినిపిస్తున్నామంటున్నారు.విద్యను వ్యాపారంగా భావించి నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్య సంస్థల అధిక ఫీజులను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తం అవుతోంది. తిరుపతిరావు కమిటి చేసిన సిఫార్సులు కాకుండా..వాస్తవ పరిస్థితికి అను గుణంగా కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో ఫీజులను ప్రభుత్వమే నిర్దేశించాలని వారు కోరుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి మందే ప్రస్తుతం రాష్ట్రంలోని బడాబడా కార్పోరేట్ స్కూళ్లు..కాలేజీలు వేలకు వేలు..లక్షలకు లక్షలు డోనేషన్లు, ఫీజుల పేరుతో వసూలు చేస్తు జోరుగా అడ్మిషన్ల పరంపరను కొనసాగిస్తున్నాయి. ఇంకా ప్రభుత్వం ఫీజులను నియంత్రిస్తుందనే వేచిఉంటే సీట్లు దక్కవనే ఆందోళనలతో కొంత అడ్వాన్స్‌గా చెల్లించి ఆయా కార్పొరేట్ విద్యా సంస్థల్లో సీట్లను సదరు తల్లిదండ్రులు రిజర్వు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం.. విద్యాశాఖ ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ సంస్థలను నియంత్రించాలని రాష్ట్రంలోని మధ్యతరగతి తల్లి దండ్రులు కోరుతున్నారు.



ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

సిఎం కెసిఆర్ హయాంలో సామాజిక న్యాయం జరిగే పరిస్థితి లేదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

చిక్కడపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: బహుజన రాజ్యాధికారం దిశగా సాగేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మాజీ లోకసభ సభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దళిత సంఘటర్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయం.. సమగ్రాభివృద్ధి' అనే అంశంపై సదస్సు జరిగింది. సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సామవేశంలో విశిష్ట అతిథులుగా టి-మాస్ రాష్ట్ర కన్వీనర్ జాన్ వెస్లీ, డిఎస్ఎస్ నేషనల్ కోఆర్డినేటర్ నల్లా రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం మాట్లా డుతూ సామాజిక తెలంగాణ సాధన...సమగ్రా భివృద్ధి కోసం దళిత సంఘర్షణ సమితిలాంటి కుల సంఘాలు మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. తాను పాదయాత్ర చేసిన ఫలితమే సీతా రామ ప్రాజెక్టు ముందుకు వచ్చిందని, ఇంకా ఇలాంటి ఎన్నెన్నో సమస్యలు ప్రభుత్వం ప్రస్తుతం తెరమీదకు తెచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో తెలంగాణలో సామాజిక న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. బహుజన రాజ్యంవచ్చే విధంగా కృషి సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోప్రజలను బాగు చేసే ప్రభుత్వం ప్రస్తుతం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా ఇచ్చే పరిస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం లేదని, రైతాంగానికి అన్ని విధాలుగాను టిఆం ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజా సమస్యలను కూడా పట్టించుకోవడం లేదన్నారు. సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కురపాటి సుధారాణి, రాష్ట్ర కోశాధికరాఇ పి.జి. సుదర్శన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీరుడు కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి పద్మారావు మూ దిరాజ్, నాయకులు బి.మధు, ఎ.ప్రవీణ్, డి.సందీప్‌రాజ్, వేదాంతం శ్రీకాంత్, అడకపురం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ఆదరించి గౌరవించాలి

తెలంగాణ రాజకీయ జెఏసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్



ప్రసంగిస్తున్న తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

చిక్కడపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వివిధ కులవృత్తులను ఆదరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ఆ దిశలో ప్రస్తుత ప్రభుత్వం ముందుకు సాగడం లేదని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో 'వృత్తులు - ఉపాధి - సమస్యలు - పరిష్కారాలు' అనే అంశంపై సెమినార్ వేదిక అధ్యక్షులు గురిజాల రవందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ప్రతి కుల వృత్తిని గౌరవించడంతో పాటు వారిని ఆదరించాల్సిన అవసరం ప్రభుత్వాలతో పాటు ప్రజలపై కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు ఎలాగైతే పారిశ్రామిక రంగాలను ఏ విధంగానైతే ఆదరి స్తున్నారో అదే తరహాలో వివిధ కులవృత్తులకు ప్రోత్సాహాలను కల్పిస్తూ వారిని ఆదరించి గౌరవించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల విషయంలో ఆయా వృత్తుల్లో ఉన్న వారితో పాటు వారి పిల్లలను కూడా ఆయా వృత్తులపై అవగాహన కల్పించే విధంగా వారిని తీసుకెళ్లి చూపించి వారిలో చైతన్యం తేవాలన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఆధునిక పద్దతులపై కూడా వారిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. నేటికి కూడా తెలంగాణ రాష్ట్రంలో వివిధ కుల వృత్తులపై ఆధారపడ్డ వారి జీవితం చాలా దుర్భరంగా ఉందని, కొన్ని లక్షల కుటుంబాలు ఆయా వృత్తులపైనే జీవనాధారం అని, అటువంటి కుటుంబాలను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆయా వృత్తులవారిని చేరదీసి వారికి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రధానంగా మద్యదళారుల దోపిడీని అరికట్టడంతో పాటు వారిని మనిషిమనిషిగా గుర్తించాలన్నారు. ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ పురుషోత్తమ్, వేదిక ప్రతినిధులు తిప్పర్తి యాదయ్య, మోహన్‌రావు, హుజూరమ్మ, జనార్దన్ పాల్గొన్నారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని "మార్చి 5న" ఛలో ఢిల్లీ

హైదరాబాద్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: రాజ్యాంగ బద్ద తలేని లంబాడి కులాలను ఎస్టీ జాబితాల్లోనుండి తీసివేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అదివాసి ఉద్యోగ విద్యార్థి ప్రజాసంఘాల సమాఖ్య తెలిపింది. ఆదివారం కాచిగూడలోని జాగృతి భవన్‌లో అదివాసి(గిరిజన) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ఎస్టీ రిజర్వేషన్లలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించారు. అదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొంది వెంకట రమణ మాటా్లడుతూ 1976లో ఎమర్జన్సీ చీకటిరోజుల్లో ఓటు బ్యాంక్ రాజకీయం కోసం ఎస్టీ జాబితాల్లో అక్రమంగా కేవలం 1.1శాతం విద్యా రిజర్వేషన్‌పేరుతో చొరబడిన లంబాడా సామాజిక వర్గకులాలు అది వాసీలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలు అంద కుండా చేస్తున్నారన్నారు. ఎస్టీ రిజర్వేషన్ నుండి లంబాడీలను పూర్తిగా తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో గత నాలుగు శతాబ్దాల్లో లంబాడీల రిజర్వేషన్ దోపిడీని అరికట్టాలని రాష్ట్ర పతితోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులను కలవనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థి, ఉద్యోగ,సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో మార్చి 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సులో అదివాసీ ఉద్యోగ సంఘం ప్రధాన కారదర్శి మంకిడి బుచ్చయ్య,ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు, పొడిగంబాలరాజు, నెట్ల పాపయ్య,వీరమల్లు,గెడ్డం జనార్ధన్ పాల్గొన్నారు.

నదుల్లో విస్తరిస్తున్న హానికర బాక్టీరియా

గంగ నదీపాయలు, ఉపనదులైన భగీరథీ, హుగ్లీ లలో అనుమతించే మొత్తం స్థాయి 500కు మించి చాలా ఎక్కువ సంఖ్యలో కోలీఫారమ్ బ్యాక్టీరియా సంఖ్య ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. ముర్షీరాబా ద్ జిల్లాలోని బహరంపూర్ వద్ద గంగానదిలో మొత్తం కోలీఫారం బ్యాక్టీరియా సంఖ్య1.10 లక్షల వరకు ఉన్నట్టు 2015 అక్టోబర్‌లో కనుగొనడమైంది.ఉత్తర 24 పరగణాల జిల్లా దక్షిణేశ్వర్‌లో 4 లక్షల వరకు హౌరా జిల్లాలోని శివపూర్ వద్ద 2.80 లక్షల వరకు బ్యాక్టీరియా సంఖ్య ఉండడం విశేషం.



గంగానదీ స్నానం ఎంతో పవిత్రం అనే నమ్మకం చాలా మందిలో ఉంది. కానీ పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో గంగ, ఇతర నదులే కనీసం స్నానానికి కూడా పనికిరావని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవల వెలడించిన పర్యావరణ నివేదికలో గంగానదితో పాటు 17 పెద్దనదుల్లో కోలిఫారం బ్యాక్టీరియా స్థాయిలు అత్యంత ప్రమాదకరంగా పెరిగాయని వెల్లడయింది. కోలిఫారమ్ బ్యాక్టీరియా సాధారణంగా మానవ మలంలో ఎక్కువగా కనిపిస్తుంది. అనుమతించే పరిమితస్థాయి మించి ఈ బ్యాక్టీరియా విస్తరించినట్లు బయట పడింది. వంద ఎం.ఎల్.లో అనుమతించే స్థాయికి మించి ఎక్కువ సంఖ్యలో ఉంది. పొల్యూషన్ కంట్రోలు బోర్డు మార్గదర్శకాల ప్రకారం 500 కు మించి సంఖ్య ఉండరాదు.2015 డేటా ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలకు భిన్నంగా ఈ నదులన్నీ ఏ మాత్రం ఉపయోగం కానీ స్థితిలో ఉన్నాయని స్పష్టమయింది.గంగ నదీపాయలు, ఉపనదులైన భగీరథి, హుగ్లీలలో అనుమతించే మొత్తం స్థాయి 500కు మించి చాలా ఎక్కువ సంఖ్యలో కోలీఫారమ్ బ్యాక్టీరియా సంఖ్య ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. ముర్షీరాబాద్ జిల్లాలోని బహరంపూర్ వద్ద గంగా నదిలో మొత్తం కోలీఫారం బ్యాక్టీరియా సంఖ్య1.10 లక్షల వరకు ఉన్నట్టు 2015 అక్టోబర్‌లో కనుగొనడమైంది.ఉత్తర 24 పరగణాల జిల్లా దక్షిణేశ్వర్‌లో 4 లక్షల వరకు హౌరా జిల్లాలోని శివపూర్ వద్ద 2.80 లక్షల వరకు బ్యాక్టీరియా సంఖ్య ఉండడం విశేషం. కోల్‌కతా ఆగ్నేయ దిశలో గార్డెన్ ప్రాంతంలో గంగానదిలో 2.40 లక్షల బ్యాక్టీరియా విస్తరించింది. ఉత్తర బెంగాల్ లోని పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదు. సిలిగురి వద్ద మహానంద నదిలో 14.000 వరకు బ్యాక్టీరియా సంఖ్య కనిపిస్తోంది. సిలిగురిలోని తీస్తావద్ద 7000 వరకు రికార్డు అయింది. జలపాయ్‌గురి వద్ద కరోలా నదిలో, అలిపుర్‌దార్ వద్ద కర్జాని నదిలో, వంద ఎం. ఎల్. పరిమాణంలో 14000 వరకు బ్యాక్టీరియా విస్తరించింది.2014తో పోల్చి చూస్తే ఉత్తర బెంగాల్ లోని నాలుగు ప్రధాన నదుల్లో బ్యాక్టీరియా చెప్పుకోదగిన సంఖ్యలో విస్తరిస్తోందని పశ్చిమ బెంగాల్ కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. దక్షిణ బెంగాల్‌లో కూడా ఒకప్పుడు బ్యాక్టీరియా స్థాయిలు అపరిమితంగా ఉండేవి. పశ్చిమ బర్ధమన్ జిల్లాలోని అసన్‌సోల్ వద్ద దామోదర నదిలో 90.000 బీర్భమ్ జిల్లాలో తరపిథ్ వద్ద బరకర్ నదిలో 17000, పశ్చిమ మెదినంపూర్ జిల్లా కన్సాయి నదిలో 17000, తారాపిట్ వద్ద ద్వారకానది లో 3400 వరకు బ్యాకీరియా స్థాయిలు ఉంటున్నాయి.ఎలాంటి ప్రక్షాళన లేని వ్యర్థజలాలను నదుల్లో విడిచి పెట్టడమే బ్యాక్టీరియా విస్తరించడానికి కారణమని డెహ్రాడూన్ హీవుల్స్ సైన్స్ ఇనిస్టిట్యూట్ ఫాకల్టీ సభ్యుడు అనిల్ గౌతమ్ పేర్కొన్నారు. హరిద్వార్ నుంచి గంగాసాగర్ వరకు నదిలో ఎక్కడైనా బ్యాక్టీరియా విస్తరించి ఉంటోందని పశ్చిమ బెంగాల్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కల్యాణ రుద్ర పేర్కొన్నారు.కొన్ని శతాబ్దాలుగా పవిత్ర జలాలతో కొన్ని కోట్ల మందికి జీవనాధారంగా చరిత్ర కెక్కిన గంగానది తన పవిత్రతను కోల్పోయి వ్యాధుల కారక బాక్టీ రియామయంగా తయారవుతోందని పరిశోధనలో వెల్లడయింది. కలుషిత జలాలతో విషరసాయనాలతో వర్ధిల్లుతోంది. భారతదేశానికి వచ్చిన పర్యాటకులు తరచుగా గర్భాశయ వ్యాధులకు గురవుతుంటారు. వాంతులు, విరోచనాలు, అనారోగ్యం పాలవు తున్నారు. భారతదేశ జనాభా 1.3 బిలియన్ మందిలో సగానికి సగం మందికి కనీసం మరుగుదొడ్ల సౌకర్యం లేదు. వారు బహిరంగంగానే మలవి సర్జన చేస్తుంటారు. ఈ వ్యర్థాలన్నీ చివరకు గంగా నదిలోనూ, ఇతర నదుల్లోనూ కలుస్తుంటాయి. న్యూఢిల్లీ మెటల్లో-బీటాలాక్టమేస్ (ఎన్‌డిఎం-1) అనే జన్యువును ఇటీవలనే కనుగొన్నారు. గంగానదిలో కలిసే పారిశ్రామిక వ్యర్థజలాలు, మురికినీరు వల్ల ఈ జన్యువు ఉనికి బయటపడింది.ఇదే బాక్టీరియా వ్యాప్తిచెంది 2009లో తన ఆస్పత్రిలో శిశు వులు చనిపోయారని ఉత్తరప్రదేశ్‌లోని బిజునోర్‌కు చెందిన పిల్లల డాక్టర్ విపిన్ వశిష్ట పేర్కొన్నా రు.ఎన్‌డిఎం జన్యువులు బాక్టీరియాను ముమ్మ రంగా సృష్టించి దేశం మొత్తంమీద మనుషులకు జంతువు లకు సంక్ర మింపచేస్తున్నాయి. చివరకు ప్రపంచంలోని ప్రజల గర్భకోశాల్లో చేరుతు న్నాయి. ఇవన్నీ అధ్యయనం చేశాక ఎక్కువగా ఔషధాలను ప్రతిఘటించే మొండి బ్యాక్టీరియా ఎన్‌డిఎం-1 అని భారత్, బ్రిటన్ దేశాల శాస్త్రవేత్త లు తమ పరిశోధనల ద్వారా ధ్రువీ కరిస్తున్నారు. ఈ బ్యాక్టీరియాకు పుట్టిల్లు యమునా నది అని స్పష్టమవుతోంది. ఇది ఢిల్లీ మీదుగా ప్రవహించి ప్రధాన స్రవంతి గంగాలో కలుస్తోంది. ఈ బ్యాక్టీరియా అత్యధికస్థాయిలో మలంలోని కోలిఫారమ్ బ్యాక్టీరియా తో కలుస్తోంది. అందువల్ల మానవ అపారిశుద్ధ్య వ్యర్థాలతో ఈ బ్యాక్టీరియా నదుల ద్వారా విస్తరిస్తోంది. హరిద్వార్ వద్ద ఎగువ గంగానదిలో బ్యాక్టీరియా కాలుష్యం అత్య ధికంగా ఉంటోందని ఆ నీటి నమూనాలు స్పష్టం చేస్తున్నాయి. పవిత్ర స్నానాలు చేశామని భావించే వారి వల్ల ఈ బ్యాక్టీరియా సులువుగా వ్యాప్తి చెందుతోంది.

-వార్త రీసెర్చ్ డెస్క్

హైటెక్ హైదరాబాద్‌లో దొంగ బాబాల రాజ్యం

మూఢ నమ్మకాలను సొమ్ము చేసుకుంటూ దండిగా ఆర్జిస్తున్న గోల్‌మాల్ పూజారులు

ఓవైపు క్షుద్ర పూజలు, మరోవైపు నరబలి... నిరంతరాయంగా కొనసాగుతున్న జంతు బలులు

మోసపూరిత ప్రకటనలపై చర్యలు తీసుకోలేక పోతున్న పోలీసులు

ప్రజల్లో చైతన్యం కలిగించలేక పోతున్న సర్కారీ విభాగాలు

(డి.మురళీధర్ అమర్‌నాథ్/ హైదరాబాద్)

హైటెక్ నగరం హైదరాబాద్‌లో మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్నాయి. నిన్న మొన్నటి వరకు క్షుద్ర పూజల వరకే పరిమితమైన ఈ నమ్మకాలు నేడు ఏకంగా నర బలి వరకు చేరడం ప్రజల్లో పెరిగిపోతున్న మూఢత్వానికి పరాకాష్టగా చెప్పాలి. అనారోగ్యంతో వున్న తన భార్య కుదుట పడేందుకు ఉప్పల్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ రా జశేఖర్ ఏకంగా ఓ చిన్నారిని బలి ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో చిన్నారి తలను మాత్రమే స్వాధీనం చేసుకున్న పోలీసులు మొండెం కోసం ఇంకా వెతుకుతుండడంతో పాటు ఆ పాప ఎవరి బిడ్డో ఇంకా తేల్చలేదు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా దొంగ బాబాలు అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘట నలు పదుల సంఖ్యలో వెలుగు చూస్తున్నా వీటిని నివారించడంలో సర్కారీ విభాగాలు పూర్తిగా విఫలమవుతుండడం విమర్శలకు తావిచ్చేదిగా వుంది. ఇంకోవైపు దొంగ బాబాలు, మంత్రగాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మోసపూరిత ప్రకటనలతో అమాయకుల జీవితాలతో ఆటలాడుకుంటున్నా పోలీసులు చోద్యం చూస్తుండడం గమ నార్హం. బాబాలు, మంత్రగాళ్ల మాయలో పడి ఉన్నత విద్యావంతులు సైతం మోస పోతుండడం ఒక ఎత్తయితే వీరికి రాజకీయ నాయకులు, అధికారులు జీ హుజూర్ అంటుండడం మరో ఎత్తు. బాబాల చేతుల్లో మోసపోయిన బాధితులు ఎవరైనా ఫిర్యాదులు చేసిన సమయంలో గోల్‌మాల్ పూజారులను పోలీసులు అరెస్టు చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త వారు పుట్టుకు వస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు వైద్య రంగంలో దేశంలోని ఇతర నగరాలకన్నా ఎంతో ముందంజలో వుంటూ అంతర్జాతీయంగా ఖ్యాతిని గడించిన జంట నగరాలలో ఇప్పటికీ మూఢ నమ్మకాలు చాలా మంది ప్రజలను వీడక పోవడం పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. మూఢ నమ్మకాల నుంచి ప్రజలను దూరంగా వుంచేందుకువారిని చైతన్య పరిచే క్రమంలో కొన్ని అంశాలలో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థ సంస్థలు కొంతమేర ఫలితాలు సాధించినా బాబాలు, మంత్రగాళ్ల విషయంలో విజయం సాధించకలేక పోవడం గమనార్హం. సరిగ్గా ఈ క్రమంలోనే బాబాలు, మంత్రగాళ్లు, కోయ దొరల పేరిట నకిలీ పూజారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. పాతబస్తీలో ఆరు నెలల వెలుగు చూసిన ఓ నూనె బాబా ఘటన మరువక ముందే తాజాగా ఉప్పల్‌లో కోయ దొర చెప్పాడని చెబుతూ ఓ క్యాబ్ డ్రైవర్ మూడు నెలల పసికందును బలి ఇవ్వడం సంచలనంగా మారింది. ఇటీవల జరిగిన మేడారం జాతరకు వెళ్లిన రాజశేఖర్ అ నే క్యాబ్ డ్రైవర్ తన భార్య ఆరోగ్యం కుదుట పడాలంటే ఓ చిన్నారిని చంద్ర గ్రహణం రోజున బలి ఇచ్చాడు. ఇదంతా ఓ కోయ దొర చెప్పడం విశేషం. కోయ పూజా రి చెప్పినట్లు ఓ చిన్నారిని ఎక్కడి నుంచో కొనుగోలు చేయడం లేదా దొంగిలించడం చేసిన రాజశేఖర్ అనంతరం ఆ పాపను మరో చోట బలి ఇచ్చి మొండాన్ని అక్కడే పడవేసి తలను మాత్రం తన ఇంటిపైన డాబా మీద వుంచాడు. మరుసటి రోజున ఈ తలను కొందరు చూడడంతో వ్యవహారం బయటకు వచ్చింది. అనంతరం వరుస గా చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఘటనను నరబలిగా తేల్చాయి. అయితే ఈ కేసులో నిందితుల అరెస్టు పోలీసులకు పెను సవాల్‌గా నిలిచింది. ఆఖరుకు ఫోరెన్సి క్ ల్యాబ్ నిపుణుల సహాయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ కేసులో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. రాజశేఖర్ దంపతులు నరబలి సమయంలో నగ్నంగా వుండి క్షుద్ర పూజలు చేయడం వారిలో పెరిగిపోయిన మూఢత్వానికి ప్రతీకగా చెప్పాలి. నగరంలో ఇలాంటి ఘటన జరగడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి కావడం గమ నార్హం. ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసినా నరబలిలో ప్రాణాలు కోల్పోయిన పాప మొండెం ఎక్కడున్న విషయాన్ని కనుగొనలేక పోయారు. దీంతో పా టు ఆ పాప ఎవరి బిడ్డ అన్నది కూడా ఇంకా తేలలేదు. తమ బిడ్డను ఎవరైనా పోగొట్టుకుని వుంటే దానిపై పోలీసులకు ఫిర్యాదు చేసి వుంటే దాని ఆధారంగా విచార ణకు పోలీసులు సిద్ధమవుతున్నారు. నగరంలో నరబలి ఘటనతో బాబాల హాల్‌చల్ అమాయక ప్రజలపై ఏ స్థాయిలో ఉందో చెప్పవచ్చు. అంతకు ముందు పాతబస్తీ లో ఒక దొంగ బాబా చేసిన నిర్వాకం పచ్చని సంసారంలో చిచ్చురేపింది. గర్భిణిగా వున్న తమ కోడలికి కుమారుడు కావాలని అత్తా మామలు అబ్దుల్ షేక్ అనే బా బాను కోరగా ఇదే అదనుగా అతను నిండు గర్భిణి అయిన యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన అత్త మామలకు చెప్పినా వారు పట్టించుకోలేదు. చివరకు తాను ఇచ్చిన మంత్రించిన నూనెను ఆ యువతి తల, కడుపు భాగంలో నిష్టగా రాయాలని దొంగ బాబా చెప్పాడు. అ తను చెప్పినట్లే కుటుంబీకులు చేసినా ఆ యువతి మాత్రం ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. దీనిపై ఆ యువతి అత్తమామలు బాబాను నిలదీయగా తాను చెప్పినట్లు నిష్టగా చేయనందునే అమ్మాయి పుట్టిందని బుకాయించాడు. దీంతో ఆ యువతి అత్తమామలు తమ కోడలిని వేధించగా, ఆమె భర్త దుబాయ్ నుంచి ఏకంగా విడాకులు ఇచ్చాడు. ఈ ఘటన హైదరా బాద్‌లో సంచలనం రేపగా దీనిపై స్పందించిన పోలీసులు సదరు దొంగ బాబాతో పాటు ఆ యువతి అత్త మామలను కటకటాల్లో నెట్టారు. ఈ తరహా ఘటనలు పాతబస్తీతో పాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్నా చాలా ఉదంతాలు వెలుగు చూడడం లేదు. నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే పాతబస్తీలో అనేక మంది ప్రజలు, గ్రామీణ ప్రాంతంగా వుండే శివారు ప్రాంతాలలో ఇప్పటికీ మూఢ నమ్మకాలపై ఎక్కువగా విశ్వాసం చూపుతుండడం చెప్పుకోదగ్గ అంశం. సరిగ్గా ఈ నేపథ్యంలోనే పదుల సంఖ్యలో మంత్రగాళ్లు, బాబాలు అమాయకుల నమ్మకాలను సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే బాణామతి, చేతబడి, కణికట్టు విద్య లు వున్నాయని దొంగ బాబాలు స్థానిక మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ప్రచారాన్ని నమ్ముతూ తమ వద్దకు వస్తున్న వారిని నమ్మిస్తూ వారిని బురిడి కొట్టిస్తున్నారు. ఈ బాబాలు, మంత్రగాళ్ల వద్దకు పాతబస్తీయే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా పెద్ద సంఖ్యలో వస్తుండడం విశేషం. అనారోగ్యంగా వున్న వారు, ఇంట్లో సమస్యలు వున్న వారు, కుటుంబ గొడవలు వున్న వారు ఇలా పలు రకాల ఇబ్బందుల్లో వున్న వారు బాబాలను, మంత్ర గాళ్లను ఆశ్రయిస్తుంటారు. ఇలా తమ వద్దకు వచ్చే వారిని మంత్రగాళ్లు బాబాలు లేనిపోని భయాలతో బెదరకొడుతూ వారిని మరింత హడలెత్తిస్తున్నారు. మిమ్మల్ని కొం దరు బాణామతి, చేతబడి, కణికట్టు విద్యలతో ఇబ్బంది పెడుతున్నారు, మీరు ఈ శక్తుల నుంచి దూరం కావాలంటే పూజలు చేయాలి, అంటూ చెబుతూ వారి నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. ఇలా దొంగ బాబాలు, మంత్రగాళ్ల బారిన పడ్డ వేలాది మంది తమకు ఎలాంటి మేలు జరగడం లేదని చాలా కాలం తరువాత కానీ తెలుసుకోలేక పోతున్నారు. ఇలా నిండా మునిగిన అనేక మందిలో కొందరు ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఈ తరహా ఫిర్యాదుల కారణంగా గడచిన కొన్ని నెలలుగా నగరంలో వంద మందికి పైగా మంత్రగాళ్లు, బాబాలు అరెస్టు కాగా ఇందులో ఒక్క పాతబస్తీలోనే మెజారిటీ సంఖ్యలో పట్టుబడ్డారు. నగరంలో బాబాలు, మంత్రగాళ్లు ఇలా వ్యవహరించడానికి పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు కూడా కొంత మేర కారణంగా చెప్పాలి. దొంగ బాబాలు నిత్యం అనేక ప్రాంతాలలో ఏదో ఒకరకమైన తాంత్రిక పూజలు చేస్తున్నారు. ఇదే సమయంలో జంతు బలులు జరుపుతున్నా వారిపై ఏ విభాగం అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు. ఉన్నత విద్యావంతులు సైతం బాబాల బారిన పడుతుండడం విశేషం. బాబాలు, మంత్రగాళ్లకు ఆయా ప్రాంతాలలోని రాజకీయ నాయకులు, అధికారులు జీ హుజూర్ అంటుండడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది.

ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలు శూన్యం...పట్టుబడుతున్న బాబాలపై కఠిన చర్యలు ఏవీ...?

ఇదిలావుండగా ప్రజల్లో వున్న మూఢ నమ్మకాలను దూరం చేసేందుకు సర్కారీ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు గట్టి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పాలి. ఇ దే సమయంలో ప్రజలను మోసం చేస్తున్న బురిడి బాబాలు పట్టుబడుతున్న సందర్భాలలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న ఉదంతాలు కూడా లేక పోవడం గమ నార్హం. నిరక్షరాస్యత ఎక్కువగా వున్న పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాలలో మూఢ నమ్మకాలకు విరుద్ధంగా చైతన్య కార్యక్రమాలు చేబట్టాల్సి వుండగా ఈ విషయ ంలో ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా పెద్దగా చేసిందేమి లేదనే చెప్పాలి. మూఢ నమ్మకాలకు సంబంధించి అనేక అంశాలలో ప్రజలను చాలా మేరకు చైతన్యం చేసిన స్వచ ్ఛంద సంస్థలు సైతం దొంగ బాబాలు, మంత్రగాళ్ల నుంచి అమాయకులను దూరం చేయలేక పోతున్నాయి. ఇదే సమయంలో పోలీసులకు పట్టుబడుతున్న బాబాలకు కఠిన శిక్షలు కూడా వేయించలేక పోతుండడం ప్రాసిక్యూషన్ విభాగం వైఫల్యంగా పలువురు చెబుతున్నారు. ఉప్పల్‌లో వెలుగు చూసిన నరబలి ఘటన తరువాతైనా బాబాలు, మంత్రగాళ్ల విషయంలో సర్కారు కఠినంగా వ్యవహరించాల్సి న అవసరం ఎంతైనా వుంది. ఇదే సమయంలో ప్రజలను మూఢ నమ్మకాల వైపు మళ్లించేందు కుగానూ మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాల్సి వుంది.

మార్కెట్‌లోకి ఫ్యూచర్ కన్స్యూమర్ థిక్ స్కిన్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : నూతన తరం ఎఫ్‌ఎంసీజీ కంపెనీ ఫ్యూచర్ గ్రూప్ అనుబంధ సంస్థ ఫ్యూచర్ కన్స్యూమర్ మార్కెట్‌లోకి థిక్ స్కిన్ పేరుతో సమకాలీన వ్యక్తిగత శరీర సౌందర్య పరిరక్షణ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతీయ వినియోగదారులు స్నానపానాదులు చేసేందుకు థిక్ స్కిన్ ఉపయుక్తంగా ఉంటుంది. మార్కెట్‌లోకి విడుదల చేసిన వినియోగదారులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. ప్రస్తుతం థిక్ స్కిన్ ఐదు రకాలుగా మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఆక్వా స్నాష్, యాక్టివ్ స్పోర్ట్స్, వైల్డ్ రోజ్, శాండల్ క్లియర్, లెమన్ ఫ్రెష్ పేరుతో మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి. ఈ సబ్బు ధర రూ. 39 నుంచి 79 వరకు ఉంది. థిక్ స్కిన్ బాడీ వాషెస్ బాటిళ్ల రూపంలో వినియోగదారులకు సౌకర్యవంతమైన రూపంలో అందుబాటులో ఉంది. 100 మి.లీ., 250 మి.లీ.ల సామర్థ్యం కలిగిన బాటిళ్ల రూపంలో వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ సందర్భంగా ఫ్యూచర్ కన్స్యూమర్స్ లిమిటెడ్ హోం అండ్ పర్సనల్ కేర్ విభాగం అధిపతి కేశవ్ బియానీ మాట్లాడుతూ నూతన తరం వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా తాము వినూత్న ఉత్పత్తులు అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అందుకే షాంపూ, సబ్బు రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ ఉత్పత్తులను బిగ్ బజార్, బిగ్ బజార్ జన్‌ఎన్‌ఎక్స్‌టీ, నీల్‌గిరీస్, హెరిటేజ్, ఈజీడే స్టోర్స్‌లో వినియోగదారులు కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు.

కర్ణాటకలో ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి :పిజిఆర్ సింధ్యా

బెంగళూరు,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త): కర్ణాటకలో పలు దశకాలుగా సామాజికసేవల్లో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సమాజం వారికి రాజకీయంగా ప్రాతినిధ్యం పెంపుచేయాలని మాజీ మంత్రి జెడిఎస్ నాయకుడు పీజీఆర్.సింధ్యా కోరారు.ఆయన ఆదివారం స్థానిక ప్యాలస్ మైదానంలో జరిగిన కర్ణాటక ఆర్యవైశ్య సమాజం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసముదాయం నుంచి వచ్చిన పలువురు రాజకీయాల్లోను రాణిస్తున్నారని చెప్పారు.కర్ణాటక విధానపరిషత్ అధ్యక్షుడు డిహెచ్.శంకరమూర్తి రాష్ట్ర రాజకీయాల్లో పలు దశకాలుగా వివిధ హోదాల్లో సేవలందించారని కొనియాడారు.సమాజానికి చాలా ముఖ్యమైన ఆర్యవైశ్య సముదాయం విద్యావ్యాపార రంగాల్లో తమ సేవలను అందిస్తోంది.వీరికి చట్టసభల్లో తగినంత రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తే ఈ సమాజం ఇంకా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.వచ్చే విధానసభ ఎన్నికల్లోను జెడిఎస్ పార్టీ నుంచి పలువురు ఆర్యవైశ్య అభ్యర్థులను బరిలోనికి దింపుతామని చెప్పారు. కర్ణాటకలో ప్రజాస్వామిక శక్తులను ఏకం చేసేందుకు మాజీ ప్రధాని దేవెగౌడ జరుపుతున్న కృషిని సింధ్యా అభినందించారు.ఎన్నికల్లో ప్రాంతీయపార్టీ గెలిస్తే ఇక్కడి రూపురేఖలు మారుతాయని చెప్పారు.

ప్రజాస్వామ్య శక్తులు బలోపేతం కావాల్సి న అవసరం ఉంది. మతో న్మాదుల ఆగ డాలు పెచ్చుమీరుతున్న కర్ణాటకలో సెక్యులర్‌శక్తులు చురుగ్గా కదలాలని కోరారు.సభలో మాజీ ప్రధాని దేవెగౌడ,మాజీ మంత్రి బసవరాజ హొరట్టి,కర్ణాటక ఆర్యవైశ్య మహాసభ నాయకుడు విధానపరిషత్ సభ్యుడు టిఎ.శరవణ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యుడి కుమారుడిని తక్షణం అరెస్టు చేయాలి : యెడ్యూరప్ప డిమాండ్

బెంగళూరు,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త): బెంగళూరు నగరంలో శనివారం అర్ధరాత్రి ఒకహోటల్లో అమాయక యువకుడిపై దౌర్జన్యం జరిపిన శాంతినగర ఎంఎల్‌ఎ తనయుడు మహమద్ నలపద్‌ను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని బిజెపి అధ్యక్షుడు బిఎస్.యడ్యూరప్ప డిమాండ్ చేశారు.ఈమేరకు ఆదివారం ఆయన మీడియాకు తెలిపారు.రాష్ట్రంలో నానాటికి శాంతిభద్రతల పరిస్థితి ఘోరంగా తయారవుతోంది. పాలకపక్షం నాయకులు వారి కుటుంబసభ్యులు పలుచోట్ల అమాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నా కూడా ముఖ్యమంత్రి వీటిని చూస్తూ పట్టించుకోవటం లేదని విమర్శించారు.ప్రజలకు పరి పాలనపై నమ్మకం పోతుందని చెప్పారు .శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి ఊరికే వదిలిపెట్టకూడదని కోరారు.ఎంఎల్‌ఎ తనయుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. నగర పోలీసులు వెంటనే సదరు వ్యక్తిను అరెస్టు చేసి ప్రజలకు ప్రభుత్వం పై ఉన్న నమ్మకాన్ని రుజువుచేసుకోవాలని కోరారు.

తల్లిపాలు అందని నవజాత శిశువులే ఎక్కువ

పుట్టిన బిడ్డ గంటలో తల్లి పాలను తీసుకునే అవకాశం కలిగితే అటువంటి బిడ్డలకు ఎలాంటి రుగ్మతలు ఉండవు. అలాకాకుం టే డయేరియా, న్యుమోనియా తదితర వ్యాధులు ముంచుకు వచ్చే ప్రమాదం ఉంటుంది. జాతీయ స్థాయిలో ఈ విధంగా సరాసరిన 41.6 శాతం మంది బిడ్డలు పుట్టిన గంటలో తల్లి పాలను తీసుకో గలుగుతున్నారు. కానీ తెలంగాణలో ఈ శాతం 37.1 శాతం కన్నా తక్కువగా ఉంటుందని నేషనల్ ప్రైమరీ హెల్త్ సర్వే -4 (ఎన్ ఎఫ్ హెచ్ ఎస్) నివేదిక వెల్లడించింది. 67.5 శాతం మంది శిశువులు తొలిగంట తల్లిపాలకు నోచుకోవడం లేదు. 23.2 శాతం మందికి మాత్రమే తొలిగం టలో తల్లిపాలు అందుతున్నాయి. పుట్టిన రోజులో స్తన్య పోషణ అందే బిడ్డల శాతం 74.2 శాతం వరకు తెలంగాణలో ఉందని నివేదిక పేర్కొంది. తల్లి పాలు బిడ్డకు ఇవ్వగానే తల్లి శరీరంలో హార్మోన్లు విడుదల అవుతాయి.అవే సహజమయిన రక్షణ కల్పిస్తాయని స్పెషలిస్టులు వివరించారు. అయిదేళ్లలో తల్లులకు పుట్టిన ఆఖరి బిడ్డల వివరాలు ఆధారంగా ఆ సర్వే 2016 ఫిబ్రవరి నుం చి మే వరకు జరిగింది.ప్రసవించిన కొద్ది రోజుల వరకు స్రవించే ముర్రుపాలను కొందరు తల్లులు తమ బిడ్డలకు ఇవ్వడానికి ఇష్టపడరు. అలాచేస్తే జీర్ణంకావు అని అపోహ పడుతుంటారు. కానీ మొదట స్రవించే ఆ స్తన్యమే రోగనిరోధక శక్తి గలిగినదని చాలా మంది తల్లులకు తెలియదు. ఈ తొలి స్తన్యం లోనే యాంటి బయోటిక్స్ ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయని రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు చెప్పారు. కొందరు తేనె, నీళ్ల కలిపి పాలకు బదులుగా ఇస్తుంటారు. కానీ అవి చాలవు.ప్రసవం కాగానే అరగంటలోగా తల్లి పాలు బిడ్డకు చేర్పడం చాలా అవసరం. ఆరు నెలల వరకు తల్లి పాలు ఇస్తుండాలి. తల్లిపాలు పుష్కలంగా ఉన్నప్పుడు మంచి నీళ్ల బిడ్డకు పట్టనక్కరలేదు. ఆరు నెలల తరువాత గోధుమ తో చేసిన మెత్తని ఆహార పదార్థాలు, రాగి జావ, తల్లి పాలతో పాటు బిడ్డకు పెట్టవచ్చు. బిడ్డకు రెండేళ్లు వచ్చేవరకు ఇది కొనసాగించాలి. సర్వే నివేదిక ప్రకారం ఆరు నెలలలోపు బిడ్డలు 67శాతం మంది మాత్రమే తల్లిపాలను తీసుకొంటున్నట్టు తేలింది. 26 శాతం మంది బిడ్డలకు ఎలాంటి స్తన్యపోషణం ఉండడం లేదు. వీరికి మొదటి మూడు రోజులు తల్లి పాలుకాక వేరే పాలను అందిస్తున్నట్టు తేలింది. ఏడాది వరకు 81 శాతం మంది తల్లిపాలే తాగుతుండగా 71 శాతం మంది రెండేళ్ల వరకు తల్లి పాలు తాగడాన్ని కొన సాగిస్తున్నారు. సిజేరియన్ ఆపరేషన్ అయిన తల్లులు తమ పాలను బిడ్డకు ఇవ్వవచ్చునా అన్న సందేహం కొందరిలో ఉంది. కానీ వారు కూడా సహాయకుల సహాయంతో బిడ్డకు పాలు ఇవ్వవచ్చు బిడ్డలుంటేగానీ తల్లిపాల ఉత్పత్తి లేకుంటే తల్లి కోలుకున్న తరువాత పాలను అందించవచ్చని వైద్య నిపుణులు సూచించారు.గత ఏడాది నవజాతి శిశుసంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందిన మొత్తం 29.902 మంది శిశువుల్లో22.9 శాతం మంది కామెర్ల కారణంగానే సంరక్షణ కేంద్రాల్లో చేరినట్టు యునిసెఫ్ తాజా నివేదికల్లో వెల్లడయింది. ఈ కేంద్రాల్లో జాతీయ స్థాయిలో 12శాతం మంది మృతి చెందగా, దక్షిణాది రాష్ట్రాల్లోని తెలంగాణ లోని శిశు సంరక్షణ కేంద్రాల్లోనే మృతి శాతం తక్కువని నివేదిక వెల్లడించింది.ఈ కేంద్రాల్లో చికిత్స పొందిన వారిలో77 శాతం అంటే 22.297 మంది క్షేమంగా చికిత్స పొంది ఇంటికి వెళ్లగా 8.8 శాతం మంది అంటే 2547 మంది శిశువులకు మెరుగైన చికిత్స కోసం మరో ఆస్పత్రికి చేర్చవలసి వచ్చింది. 1800 గ్రాముల కంటే తక్కువ బరువుతో శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందిన వారిలో 53.9 శాతం మంది క్షేమంగా ఇంటికి చేరుకో గలిగారు.25.3 శాతంమంది మృతి చెందారు.

41.6 శాతం మంది బిడ్డలు పుట్టిన గంటలో తల్లి పాలను తీసుకో గలుగుతున్నారు. కానీ తెలంగాణలో ఈ శాతం 37.1 శాతం కన్నా తక్కువగా ఉంటుందని నేషనల్ ప్రైమరీ హెల్త్ సర్వే -4 (ఎన్ ఎఫ్ హెచ్ ఎస్) నివేదిక వెల్లడించింది. 67.5 శాతం మంది శిశువులు తొలిగంట తల్లిపాలకు నోచుకోవడం లేదు. 23.2 శాతం మందికి మాత్రమే తొలిగంటలో తల్లిపాలు అందుతున్నాయి. పుట్టిన రోజులో స్తన్య పోషణ అందే బిడ్డల శాతం 74.2 శాతం వరకు తెలంగాణలో ఉందని నివేదిక పేర్కొంది.



-వార్త రీసెర్చ్ డెస్క్

తమిళ కూలీల అనుమానాస్పద మరణం

ఒంటిమిట్ట చెరువులో మృతదేహాలు లభ్యం

దర్యాప్తు జరుపుతున్నట్లు ఓఎస్డి నయూమ్ వెల్లడి

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ మల్లికార్జునరెడ్డి



ఆదివారం మృతదేహాలను పరిశీలిస్తున్న ఓఎస్డి నయూం, రాజంపేట డిఎస్పీ తదితరులు

రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికేందుకు వచ్చిన 5గురు తమిళ కూలీలు ఒంటిమిట్ట చెరువులో శవాలై తేలారు. ఆదివారం కడప చెన్నై ప్రధాన రహదారిలోని ఒంటిమిట్ట చెరువులో మృతదేహాలు బయటపడ్డాయి. తమిళ కూలీల మరణం మిస్టరీగా మారింది. జిల్లాలో ఈ సంఘటన సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కడప జిల్లా ఒంటిమిట్ట చెరువులో ప్రధాన రహదారి పక్కనే కొన్ని మృతదేహాలు తేలియాడుతున్నట్లు సమీప రైతులు గుర్తించారు. ఈ విషయాన్ని ఒంటిమిట్ట పోలీసులకు సమాచారం అందించారు. ఒంటిమిట్ట పోలీసులు స్థానిక మత్స్యకారుల సహకారంతో చెరువులోకి దిగి సుమారు 3గంటలు కష్టపడి మృతదేహాలను తాళ్లతో లాగి ఒడ్డుకు చేరా ్చరు. మృతుల వద్ద ఉన్న బ్యాగులలో టార్జి లైటు, కొంత సొమ్ము కనిపించింది. మృతులు తమిళనాడు నుంచి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికేందుకు వచ్చిన కూలీలై ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుల బ్యాగుల్లో లభించిన వస్తువులను పరిశీలిస్తే ఈ విషయం దాదాపు స్పష్టమవుతున్నది. మృతదేహాలు చెరువులో లభించిన ప్రదేశం పరిశీలిస్తే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మోకాటి లోతు నుంచి నడుము వరకు లోతు ఎక్కడా కనిపించడం లేదు. ఈత రాక మృతి చెందినారు అనుకుంటే ఐదు మందికి ఈత రాదా అని అనుమానం వ్యక్తమవుతున్నాయి. వీరి మృత దేహాలను వడ్డుకు తీసుకువచ్చేందుకు వెళ్లిన స్థానిక మత్స్యకారులు చెరువులోకి నడుచుకుంటూ వెళ్లి తాళ్లతో లాకోచ్చారు. దీనికి తోడు మృతదేహాలు కొంత వరకు కుళ్లిపోయి ఉనా ్నయి. ముఖ్యంగా లభ్యమైన ఐదు మృతదేహాలకు నాలుక బయటకు వచ్చి వళ్ల గగుర్పాటు కలిగిస్తున్నాయి. ఈత రాక మృతి చెందివుంటే నాలుక బయటక వచ్చే అవకాశం లేదని సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతునా ్నయి. ఎక్కడైనా హత్య చేసి చెరువులో పడవేశారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు విద్యుత్ఘాతంతో మృతి చెంది ఉంటే చెరువులో పడవేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలన్ని నల్లగా ఉండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మూడు రోజులు క్రితం ఎర్రచందనం టాస్ క్ఫోర్సు బలగాలు ఒంటిమిట్ట అటవీ రేంజ్లోకి తమిళ కూలీలు ప్రవేశించారని సమాచారం అందడంతో పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహించారు. అలాగే ఒంటిమిట్ట చెరువు కట్టపై పోలీసు, ఫారెస్టు అధికారులు వాహనాలను కూడా తనిఖీ చేశారు. కూంబింగ్ సందర్భంగా పోలీసు బలగాలకు తమిళ కూలీలు తారస పడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమమంలో చెరువులోకి దూకి వుంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఎక్కడైనా పోలాల్లోకి పారిపోయే క్రమంలో పొలం చుట్టూ తీసిన విద్యుత్ వైర్లపై పడి ఉండవచ్చునన్న అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. ఏది ఏమైనా మృతదేహాలు చెరువులో తేలియాడడంపై పలు అనుమానాలతో పాటు చర్చింనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం కడప ఓఎస్డి నయూమ్ ఆద్మీ రాజంపేట డిఎస్పీ లక్ష్మినారాయణ, ఆర్డీవో వీరభద్రమ్మం ఒంటిమిట్టకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓఎస్డి నయూం విలేకరులతో మాట్లాడుతూ మరణించిన వ ్యక్తులు తమిళ కూలీలై ఉండవచ్చునని ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూలీల కోసం ఆఫరేషన్ నిరంతరంగా జరుగుతుందని వాహనాల తనిఖీ కూంబింగ్ కూడా అంతే అన్నారు. చెరువులో ఇంకా మృతదేహాలు ఉండే అవకాశం ఉందా అని ప్రశ్నించగా ఆపరేషన్ కొనసాగుతుందని జరిగిన సంఘటపై దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు. 124 పి.ఆర్.సి.సి. ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలుతాయని తెలిపారు. సంఘటన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జున రెడ్డి, పరిశీలించారు. మరణించడం బాధాకరమని సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేపడితే ఎలా జరిగిందని తెలుతుందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా వసంతోత్సవం-ధ్వజావరోహణం



ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధ్వజావరోహణ సందర్భంగా వసంతోత్సవ కార్యక్రమాల్లో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు,ఇఒ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సందర్భంగా ఆదివారం ఆలయంలో ధ్వజావరోహణ కార్యక్రమాలు సాయంత్రం ప్రారంభించారు. ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలకు ప్రత్యేక పూజలుజరిపారు. తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అక్కడ ఏర్పాటు చేసిన హోమాలు, కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్ల ఉత్సవరకు అభిషేకాలు జరిపారు.తరువాత స్వామి అమ్మవార్లను ఊరేగింపుకు అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సూరి గురుకులు చక్కగా ముస్తాబు చేసారు.అక్కడ నుంచి ఆలయ సంప్రదాయం ప్రకారం పాతాళ వినాయక ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ స్వామివారిని బోయిలు ఆలయాధికారులు అర్చకులు మేళతాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను ఆలయం నుంచి ఊరేగింపు తీసుకొచ్చారు. జలవినాయక ఆలయం ఎదురుగా ఉన్న వసంత మండపంలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించారు. వసంతోత్సవాన్ని సాగించారు. స్వామి అమ్మవార్లకు సూర్యపుష్కరిణి నుంచి నీటిని తెచ్చి అభిషేకించారు. తరువాత షోడశాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, ఉత్సవాల ఇన్చార్జులు ఎఇఒ. శ్రీనివాసులురెడ్డి, లోకేష్రెడ్డిలు తోడు రాగా సాగించారు.

ధ్వజావరోహణం:- శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయంలో గత నెల 9న ధ్వజారోహణం సంబంధించిన ధ్వజస్తంభంపై అధిరోహించిన భక్తుల సమరి ంచిన వీరలను మళ్లీ భక్తులకు చేర్చించుటకు ధ్వజావరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా ఆలయ ఉప ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్లు, దీక్షా గురుకుల్లు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ వరదా గురుకులు సారధ్యంలో నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ సంప్రదాయం మేరకు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అభిషేకం నైవేద్యం సమర్పించి ధ్వజావరోహణ కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.భ్రమరాంబ దంపతులు ప్రారంభించగా ఇఇ వెంకటనారాయణ సారధ్యంలో నిర్వహించారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం,ఎఇఒ శ్రీనివాసు లురెడ్డి,సూపరింటెండెంట్ హేమమాలిని,పిఆర్ఒలు బాబు, నాగయ్య, ఉత్సవాలను పర్యవేక్షిస్తున్న సారధి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పవన్ గారూ..ఇబ్బందుల్లో ఉన్న చంద్రబాబును గట్టెక్కించడమే మీ పనా?

ఎంపిల రాజీనామాలంటే అవిశ్వాసాన్ని తెరమీదకి తెస్తారేమి? వైఎస్సార్సీ నేత చిన్నశ్రీను ఆక్షేపణ

బొబ్బిలి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల్లో చులకనైపోయి ఇబ్బందుల్లో ఉన్న ప్రతీసారీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రంగప్రవేశం చేసి ఆయనను గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా వైస్సార్ కా ంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తీవ్రంగా ఆక్షేపించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్కళ్యాణ్ వైఖరిని తప్పుబట్టారు. అనంతపురం సభలో రాష్ట్ర ఎంపీలంతా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేసిన పవన్ ఇప్పుడేమో తన స్వరం మార్చారన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ నిర్మాణాత్మకవైఖరితో ఎంపీల రాజీనామాలు చేస్తారని ప్రకటించగానే లోక్సభలో అవిశ్వాస తీర్మానం పెట్టాలని పవన్ ప్రతిపాదించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 25 మంది ఎంపీలున్న రాష్ట్రం నుంచి అవిశ్వాసం పెట్టడం సాంకేతికంగా సాధ్యమవుతుందా అని ఆయన ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలంతా కలిసి ప్రత్యేకహోదా కావాలని కోరుతున్న తరుణంలో లెక్కల కమిటీ అని చెప్పి గత కొద్ది రోజులుగా ఊదరగొడుతున్నారన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఏ పౌరుడైనా ప్రభుత్వం నుంచి లెక్కలు పొందవచ్చన్నారు. ప్రజలను, ప్రజాభీష్టాన్ని దారిమళ్లించేందుకు జనసేన అధినేత తాపత్రయ పడుతున్నారని, ఆయన ముసుగు తొలగిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు కేసు పుణ్యమా అని చంద్రబాబు రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టేశారని దుయ్యబట్టారు. 2014 నుంచి వైసీపీ ఒకే అజెండాతో వ్యవహరిస్తుండగా చంద్రబాబు మాత్రం రోజుకో డిమాండ్ను తెరమీదికి తెస్తూ గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపాలని జగన్ ఎప్పుడో డిమాండ్ చేశారని అయినా పట్టించుకోలేదన్నారు. భారీ కుంభకోణాల్లో ఇరుక్కున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని జనసేన అధినేత మరోసారి కాపాడాలనుకోవడం సరికాదన్నారు. ఇదే పంథాలో ఆయన నడిస్తే 2019 లో చంద్రబాబుతో సహా ఆయనకు కూడా ప్రజలు శిక్షవేస్తారన్నారు. పవన్కళ్యాణ్కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మోడీ, చంద్రబాబులను గట్టిగా నిలదీయాలని డిమాండ్ చేశారు. లెక్కలు అడగడానికి మీరెవరని, ప్రజలే నిగ్గు తేలుస్తారని అన్నారు. ఇకనైన పవన్కళ్యాణ్ ప్రజల డిమాండ్ మేరకు నడుచుకోవాలని చిన్నశ్రీను హితవు పలికారు. ఈ సమావేశంలో బొబ్బిలి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి డాక్టర్ పోల అజయ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సావు కృష్ణమూర్తి, సీనియర్ నేత ఇంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పరాకాష్ట అనంత కార్పొరేషన్

వైఎస్సార్సీ సంయుక్త కార్యదర్శి వైటిశివారెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ప్రత్యేక హోదా కోసం అలుపెరుగని పోరాటం చేస్తు న్న వైఎస్ జగన్ కార్యదీక్షతకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్నదని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి శివారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ పోరాటాన్ని, సీమ వాసుల ఆకాంక్షలను ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రయత్నించడం అమానుషమని వైటి అన్నారు. నగరంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రత్యేక హోదా, ప్యాకేజీ, నగర సమస్యలపై మాట్లాడారు. ప్యాకేజీల పేరుతో బిజెపి, తెలుగుదేశం పార్టీలు చేస్తున్న మోసం బట్టబయలు కావడంతో ఆయా పార్టీలు ఆత్మరక్షణలో పడ్డాయని ఆయన ఆరోపించారు. దీంతో సమస్యను పక్కదారి పట్టించేందుకు రెండు పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకొంటున్నాయని ఆయన విమర్శించారు. బిజెపి, టిడిపి పార్టీలు లోపాయికారి ఒప్పందం ప్రకారమే ప్యాకేజీని తెరపైకి తెచ్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంపై ముడుపుల విషయంలో వచ్చిన ఆరోపణలతో కేంద్రం నిధుల విషయంలో కఠినంగా వ్యవహించడంతోనే అసలు సమస్య మొదలైం దన్నారు. కమీషన్ల కోసమే తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ప్రభుత్వం వల్ల ప్రజలకు ఒరిగిం దేమీ లేదనే విషయం ప్రజలకు అర్థం అయిందన్నారు. ప్రత్యేక హోదాతోనే నిరుద్యోగ సమస్య, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అనే విషయంపై మా అధినేత ఆయన భజన గణం వ్యక్తిగత విమర్శలు చేస్తూ సమస్యను పక్కదోవ పట్టిస్తు న్నారని వైటి శివారెడ్డి ఆరోపించారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలోనే హైకోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుండడంతో వారి పోరాటంపై ప్రభుత్వం పలు ఆంక్షలు అమలు చేస్తున్నదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు చేస్తున్న దీక్షలను భగ్నం చేయడం, అనుమతుల విషయంలో పక్షపాతం చూపిస్తుడడం బాధకరమన్నారు.



ఆదివారం పాఠశాలను ప్రారంభిస్తున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రి సునీత, కలెక్టర్

కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య

బిసి సంక్షేమశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

రాప్తాడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సమాజంలో స్త్రీ విద్యావంతురాలైతేనే దేశాభివృద్ధి సాధ్యమవు తుందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామం వద్ద రూ.14.50కోట్లతో నిర్మించి మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలను రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీతతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు వేసి మొక్కుకున్నారు. అనంతరం పాఠశాల ప్రారంభోత్సవ గుర్తుగా మొక్కలు నాటి నీరుపోశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జ్యోతిభా పూలే మహారాష్ట్రకు చెందిన సంఘ సంస్కర్తగా పేరుగాంచిందన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారన్నారు. అందువలన స్త్రీలు విద్యావంతులు కావాలని అనుకున్నాడన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపాడన్నారు. బాలికలకు పాఠశాలను స్థాపించిన ఆయన కుల,మత బేధాలు లేకుండా ఆనాడే అందరికీ ప్రవేశాలు కల్పించిన మహనీయుడుగా గుర్తింపుపొందరన్నారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారతదేశానికి ముఖ్యమనే సందేశాన్ని అందించిన మహాత్మాపూలే తన గురువు అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రకటించారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికి చేసిన కృషికి ఆయనకు “మహాత్మా” అని బిరుదు ఇచ్చారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఈరోజు రాష్ట్రంలోనే తొలిసారి రూ.14.50కోట్ల విలువతో జ్యోతిభాపూలే ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను రామగిరి మండలం నసనకోటలో ప్రారంభం కావడం గర్వకారణమన్నారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో లేనివిధంగా పిల్లలకు ఈ పాఠశాలలో 28 తరగతి గదులతోపాటు భౌతిక, రసాయన, వృక్ష, జంతు, కంప్యూటర్ ల్యాబ్స్ను వేర్వేరుగా నిర్మించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ పాఠశాలలో 720మంది అమ్మాయిలు 5 నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం చదవడానికి వెసులుబాటు ఉందన్నారు. పిల్లలందరికీ వంట వండటానికి వంట గది మరియు 320మంది విద్యార్థులు ఒకేసారి బోజనం భుజించడానికి వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు వసతిగృహంలో 18 డార్మిటరీలతో 720మందికి వసతి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు క్రీడలు, ఆటలు ఆడుకోవడానికి ప్రత్యేకంగా ఆటస్థలం సైతం తీర్చిదిద్దడం హర్షణీయమన్నారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ క్వార్టర్స్, సిబ్బందికి ప్రత్యేకంగా గదులు ఏర్పాటుచేశామన్నారు. మంత్రి సునీత మాట్లాడుతూ తన భర్త పరిటాల రవి నిరుపేద బీసీలు ఉన్నత చదువులు చదవాలని కోరుకున్నారని ఆయన ఆశయం ప్రస్తుతం నెరవేరిందన్నారు. కార్పొరేట్ కంటే మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించిన సీఎం చంద్రబాబునాయుడుకు, బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చెన్నాయుడుకు సంబంధిత అధికారులకు మంత్రి పరిటాల సునీత ప్రత్యేక కృతజ ్ఞతలు తెలిపారు. పేదవారు కూడా కార్పొరేట్ పాఠశాలలకు ఆకర్షితులు కాకుండా ఇక్కడే చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. మారుమూల గ్రామంలో ఇలాంటి పాఠశాలను నిర్మించడం సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబు టీడీపీ అధికారంలోకి వస్తేనే నిధులు మంజూరు చేసి పేద ఆడబిడ్డల చదువు కోసం ఇలాంటి పాఠశాలను స్థాపించడం మరిచిపోలేనిదన్నారు. కలెక్టర్ జి.వీరపాండియన్, జేసీ-2 ఖాజామొహిద్దీన్లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎంతగానో కృషిచేస్తోంది. క్రమిశిక్షణతో కూడిన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీ గురకుల పాఠశాల కార్యదర్శి కృష్ణమోహన్, యువనేత పరిటాల శ్రీరామ్, జడ్పీ మాజీ ఛైర్మన్ చమన్సాబ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

తిరుమలలో ప్రముఖులు



ఆదివారం తిరుమలలో వెంకన్నను దర్శించుకున్న అనంతరం జస్టిస్ దుర్గాప్రసాద్, తదితరులు

తిరుమల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లుబిసి హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్,తెలంగాణా ఎమ్మెల్సీ ప్రభాకర్రావు, తమిళనాడుమంత్రి రామచంద్రన్ తెలిపారు. శ్రీవారి దర్శనార్థం ఆదివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుమలలో పెరిగిన భక్తులు



తిరుమల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్తప్రతినిధి: వారాంతపుసెలవులతో ఆదివారం కూడా తిరుమలలో భక్తులరద్దీ కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రానికి తిరుమలలో భక్తులు ఎక్కువగానే వున్నారు.సాయంత్రానికి అధికంగానే తిరుమలకొండకు చేరుకున్నారు.ఉన్నభక్తుల రద్దీతో ఆదివారం సాయంత్రానికి వైకుంఠం-2లో 25కంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 7గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 47,894 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో 3.70కోట్లు ఆదాయం చేకూరింది.

దేశప్రజలు సంతోషంగా ఉండాలి

శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం జడ్జి జస్టిస్ గగోయ్

తిరుమల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవదేవుడు తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్గగోయ్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్దర్శనాల సమయంలో జస్టిస్ గగోయ్ కుటుంబసమేతంగా ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంధ్ర నాథ్,ఆలయ ఓఎస్డి పాలశేషాద్రి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహుకరించి చిత్రపటాన్ని అందించారు. వీరివెంట ఓఎస్డి లక్ష్మీనారాయణ యాదవ్, ఏవిఎస్వో కూర్మారావు వున్నారు.

ప్రధాని మోడీ ఎపికి అన్యాయం చేశారు

కాంగ్రెస్సీనియర్నేత జైరాంరమేశ్

తిరుమల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ ఏపికి తీవ్ర అన్యాయం చేశారని, లలిత్మోదీ,నీరవ్మోదీలకు లాభం చేకూర్చారని కాంగ్రెస్సీనియర్నేత జైరాంరమేశ్ విమర్శించారు. 29సార్లు ఢిల్లీకి వెళ్ళానని చెప్పుకుంటున్న ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సాధించింది మాత్రం శూన్యమని అన్నారు.చంద్రబాబు ఢిల్లీపర్యటనలో నియోజకవర్గాల పెంపుపై తప్ప విభజన హామీలపై కేంద్రంతో చంద్రబాబు చర్చించలేదని అన్నారు. విభజన అశాస్త్రీయంగా జరిగిందని పదేపదే చెబుతున్న సిఎం చంద్రబాబు కేంద్రంతో చరి ంచి శాస్త్రీయంగా మార్చుకోవచ్చుకదా అని ప్రశ్నించారు. విభజన ప్రక్రియను విమర్శిస్తూనే లాభాలు పొందుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలని జైరాంరమేశ్ డిమాండ్చేశారు. శ్రీవారి దర్శనార్థం ఆదివారం ఉదయం తిరుపతి మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్తో కలసి తిరుమలకు చేరుకున్న జైరాంరమేశ్ ఉదయం విఐపి బ్రేక్దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

హోదాపై తొలినుంచి వైఎస్సార్సీ పోరాటం

రాష్ట్ర నాయకులు అంబటి రాంబాబు



ఆదివారం మదనపల్లెలో విలేకర్లతో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ప్రత్యేక హోదాపై తొలినుంచి పోరాటం చేస్తున్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు తెలిపారు. ఆదివారం చిత్తూరు జిల్లా మదనపల్లెకు విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి కేంద్రంలో భాగస్వామ్యంగా ఉంటూ పదవులు పొంది ప్రత్యేక హోదాపై కపట ప్రేమ చూపిస్తోందన్నారు. గత నాలుగేళ్ళగా తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది శూన్యం అన్నారు. బడ్జెట్ కేటాయింపులో కూడా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రత్యేక హోదా కోసం వైకాపా ఎంపిలు రాజీనామాలు చేస్తారంటూ తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి ప్రకటించగానే టిడిపిలో వనుకు పుట్టిందన్నారు. హడావుడిగా మేము పోరాటానికి సద్ధం అన్నట్లుగా ప్రకటిస్తున్నారే తప్పా ఇంతవరకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కలిసి రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలకు గండి కొడుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వైఎస్ఆర్ సిపితోనే సాధ్యం అవుతుందన్నారు. జగన్మోహన్రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్ప యాత్రతో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటి కూడా నెరవేర ్చలేదని ఆయన ఘాటుగా విమర్శించారు.

బలిజలు రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

మదనపల్లె బలిజ మహానాడులో విహెచ్ పిలుపు

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : బలిజ కులస్థులు రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపి విహెచ్.హనుమంతురావు పిలుపునిచ్చారు. చిత్తూరుజిల్లా మదనపల్లెలో ఆదివారం నిర్వాహకులు తంగాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో బలిజ మహానాడు-వనమహోత్సవ ఆత్మీయ కలయిక జరిగింది. మదనపల్లె నుండి ఐదు కిలోమీటర్ల వరకు సుమారు పదివేల మంది బలిజ సంఘం నాయకులు, కులపెద్దలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఎంతో ఉత్సాహంగా వనమహోత్సవంలో పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత విహెచ్.హనుమంతురావ్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు అంబటి రాంబాబు, కాపుసంఘం రాష్ట్ర నాయకులు పిల్లా వేంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర నాయకులు పసుపులేని హరిప్రసాద్, మదనపల్లె బలిజసేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి, నాయకులు కె.హనుమంతు, బోర్వెల్ సుధాకర్, కె.నాగరాజ, కాలం రఘుపతిలు పాల్గొని మహానాడు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ప్రముఖ రాజకీయ నాయకులు విహెచ్.హనుమంతరావు, అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలో ఉన్నా కులం కోసం కృషి చేయాలన్నారు. జాతికి అన్యాయం జరిగితే కట్టిగా పోరాడాలన్నారు. మదనపల్లెలో వనభోజనాలు, బలిజ మహానాడు కార్యక్రమాలు నిర్వహించి తమ కులం సత్తా చాటుకోవడం సంతోషమన్నారు.

బెంగళూరులో హోటల్లో శాసనసభ్యుడి కుమారుడి ప్రతాపం

బెంగళూరు,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త): బెంగళూరులోని శాంతినగర శాసనసభ్యుడు ఎన్ఎ.హ్యారీస్ కుమారుడు మహమద్ నలపద్ శనివారం అర్థరాత్రి ఒక హోటల్లో పార్టీకు వెళ్లి విద్వత్ అనే యువకుడిపై చేయిచేసుకున్నారు.ఇది సదరు ఎంఎల్ఎ తనయుడి దౌర్జన్యంగా కేసు నమోదై తుదకు అతడు కాంగ్రెస్పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యే స్థితికి చేరుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహమద్ నలపద్ రాత్రి తన ముగ్గురు సహచరులతో కలసి విఠల్మల్య రోడ్డులోని యుబి సిటి హోటల్కు భోజనాలు పార్టీకు వెళ్లారు.అక్కడ తనకు మోకాలు అడ్డుపెట్టాడన్న అక్కసుతో విద్వత్ అనే యువకుడిపై స్నేహితులతో కలసి దాడికు దిగాడు. ఇదంతా అక్కడి హోటల్ సిసి కెమేరా లో దాఖలు అయ్యింది.నిరసనధర్నాకు దిగారు లోపే సదరు ఎంఎల్ఎ తన కుమారుడి పోలీసుల ముందుహాజరుపరిస్తే మంచిదని చెప్పారు.

అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించడం తప్పనిసరి?

2012 ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించింది. ఈ నిబంధనలను అఫిడవిట్ ఫార్మేట్‌లో పొందుపరిచింది. దీని ప్రకారం అభ్యర్థులు తమ ఆస్తులు, ఇతర ఆదాయవనరులు, తమ భార్య,కుటుంబ సభ్యుల ఆస్తులు, ఇతర వివరాలు, నేర చరిత్ర,విద్యార్హతలు ఇవన్నీ అఫిడవిట్‌లో తప్పనిసరిగా పేర్కొనాలి. అభ్యర్థులు తమ అఫిడవిట్‌లో అవాస్తవాలు వెల్లడించినా, లేదా గోప్యంగా ఉంచినా, ప్రజాప్రాతి నిధ్య చట్టం ప్రకారం ఎన్నికల నేరంగా పరిగణిస్తారు.



ఓట్ల కోసం నోట్లు వెదజల్లుతుంటారు. ఆ నోట్లు స్వయంగా తమ సంపాదనా లేక విరాళమా అన్నది చెప్పరు. ఎలాగోలా గెలిచిన తర్వాత కోట్లు కూడబెడుతుంటారు. ఆ డబ్బు వచ్చే మార్గాలేమిటో చెప్పరు. నేత నీతి మంతుడైతే ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉంటుంది. రాజకీయ అవినీతిని పట్టించుకోకపోతే చివరికి అది ప్రజాస్వామ్య వ్యవస్థ విధ్వంసానికి, మాఫియా పాలనకు దారి తీస్తుందని సుప్రీం కోర్టు శుక్రవారం హెచ్చరించింది పటిష్టమైన, ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యం నెలకొనాలంటే ఎన్నికల పక్రియ పారదర్శకంగా, పవిత్రంగా ఉండాలి. ప్రజాప్రతినిధులు వారి భార్య పిల్లలు కుంటుంబ సభ్యుల ఆస్తులు ఆదాయ మార్గాల వివరాలు తెలిస్తే ఒటరు అ ప్రజాప్రతినిధిని ఎన్నుకోవచ్చునా? లేదా? అన్న విచక్షణను పాటించడానికి వీలు కలుగుతుంది. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధుల ఆస్తుల వివరాలను సేకరించే యంత్రాంగం ఏర్పాటు చేయడం అవసరం అని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆదాయానికి మించి అపరిమిత ఆస్తులు ఉన్నట్టు తేలితే ఆయా ప్రజాప్రతినిధులపై సంబంధిత చట్టసభకు నివేధిక ఇవ్వాల్సి ఉంటుంది. వారిని చట్టసభల్లో కొనసాగించాలో వద్దో అనే నిర్ణయం తీసుకోవాల్సింది చట్టసభలే. అభ్యర్ధి తన కుటుంబ సభ్యుల ఆదాయ వివరాలు, మార్గాలు వెల్లడించకపోవడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని అవినీతి వ్యవహారాల కిందకు వస్తుంది. ఈ వివరాలు అన్నీ తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు. ఈ మేరకు పూర్తి వివరాలు అభ్యర్థి తనకుతాను వెల్లడించే విధంగా చట్టం తీసుకురావల్సిన అవసరం ఉంది. అలాగే ఎమ్‌ఎల్‌ఏలు ఎంపిల కుటుంబ సభ్యుల ఆస్తులు అపరిమితంగా పెరిగి నట్టు తేలితే దర్యాప్తు చేయడానికి శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఒక స్వచ్చంధ సంస్థ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంలో కోరింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అభ్యర్థులు ఇక నుంచి తమ అఫిడవిట్ (ప్రమాణ పత్రం) లో కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలే కాక ఆదాయ మార్గాలను వెల్లడించవలసి రావడం అభ్యర్థులకు సంధిగ్ధ పరి స్థితే. తప్పుడు అఫిడవిట్లు సమర్పించే అభ్యర్థులను దోషులుగా పరిగణించి కనీసం రెండు నుంచి మూడేళ్లయినా కారాగార శిక్ష విధించేలా చట్టంలో సవరణలు తీసుకురావాలని గత కొన్నేళ్లుగా ఎన్ని కల కమిషన్ ప్రభుత్వానికి నివేదిస్తున్నా ప్రభుత్వం కిమ్మనడం లేదు. ప్రస్తుతం దోషులైన అభ్యర్థులకు ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించి సరిపెడుతున్నారు. ఈ అంశం మళ్లీ చర్చకు దారి తీస్తోంది. తప్పుడు అఫిడవిట్లు సమర్పించిన అభ్యర్థులకు శిక్ష మరింత అంటే కనీసం మూడే ళ్ల యినా కారాగార శిక్ష పడేలా చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము ఇప్పటికి 43సార్లు నివే దించామని ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు వివ రణ ఇచ్చుకుంది. అభ్యర్థి ఎన్నికయినా తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసినట్టు రుజు వైతే ఆ అభ్యర్థి ఎన్నిక చెల్లదని నిర్ణయించే అధికారం కోర్టులకు ఉందని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. దీనిపై న్యాయ నిపుణులు అటువంటి అభ్యర్థిని ఎన్నిక నుంచి తప్పించడమే మంచిదని సలహాయి స్తున్నారు. ఆ అఫిడవిట్‌పై దర్యాప్తు చేయించి వాస్త వాలు బయటపెట్టాలని అభ్య ర్థిని ఎన్నికలపోటీకి అనర్హుడుగా చేయాలని సూచిస్తున్నారు. రాజ్యాంగ పరంగా అటువంటి అభ్యర్థిని అనర్హుడుగా చేసే అది .కారం ఎన్నికలకమిషన్‌కు ఉందా? అన్నదే ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. దాదాపు పదిహేనేళ్ల క్రితం అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫా ర్మ్స్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ అభ్యర్థుల నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు విద్యార్హ తలకు సంబంధించిన సమాచారం ముందుగానే తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు అని 2002 మే 2న స్పష్టం చేసింది. ఈ మేరకు మార్గదర్శకాలు అమలుచేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. దీనిపై ఎన్నికల కమిషన్ 2002 జూన్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థులు తమ నామినేషన్‌లతోపాటు తమ నేర చరిత్ర, తమ పేర,తమ కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తులు, ప్రభు త్వరంగ సంస్థలకు చెల్లించవలసిన అప్పులు, విద్యార్హతలు తదితర వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంతేకాదు అఫిడవిట్‌లో వాస్తవాలు దాచిపెట్టి తప్పుడు సమాచారం ఇస్తే తిరస్కరించడమవుతుందని హెచ్చరించింది. అయితే ఈ పరిణామాలు అప్పటి రాజకీయ పార్టీల్లో కలవరం పుట్టించాయి. అప్పటి ఎన్‌డిఎ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును, ఎన్నికల సం ఘం ఉత్తర్వులను పట్టించుకోలేదు. ఎన్నికైన అభ్యర్థులు తమ ఆస్తి, అప్పుల వివరాలు, సభాధ్యక్షులకు సమర్పిస్తే సరిపోతుందని సమర్థించాయి. రెండు ఘోర నేరాల్లో అభియోగాలు దాఖలయిన వారిని మాత్రమే అనర్హులుగా ప్రకటించాలని ఎన్‌డిఎ ప్రభుత్వంతోపాటు పార్టీలు కలిసి నిర్ణయించాయి. ఈ మేరకు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సవరణ బిల్లు (2002) పేరిట రూపొందించిన బిల్లును ఆర్డినెన్సుగా మార్చి ఆమోదింప చేశాయి. ఏదెలాగైనా అప్పటి నుంచి తప్పుడు అఫిడవిట్లు సమర్పించే అభ్యర్థులను దోషులుగా నిర్ణయించి కఠినంగా శిక్షించడం, పోటీకి అనర్హులుగా చేయడం అన్నది చర్చగానే సాగుతోంది తప్ప ఒక కొలిక్కిరావడం లేదు. నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు తప్పుడు సమాచారంతో అఫిడవిట్లు దాఖలు చేసినా ఆ అభ్యర్థి అనర్హుడని నిర్ణయించడంలో తమ నిస్సహాయ తను ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టు ఎదుట వ్యక్తం చేసింది. 1961 నాటి ఎన్నికల నిబంధనలను 2012 ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించింది. ఈ నిబంధనలను అఫిడవిట్ ఫార్మేట్‌లో పొందుపరిచింది. దీని ప్రకారం అభ్యర్థులు తమ ఆస్తులు, ఇతర ఆదాయవనరులు,తమ భార్య,కుటుంబ సభ్యుల ఆస్తులు, ఇతర వివరాలు, నేర చరిత్ర,విద్యార్హతలు ఇవన్నీ అఫిడవిట్‌లో తప్పనిసరిగా పేర్కొనాలి. అభ్యర్థులు తమ అఫిడవిట్‌లో అవాస్తవాలు వెల్లడించినా, లేదా గోప్యంగా ఉంచినా, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల నేరం గా పరిగణిస్తారు. సెక్షన్ 125(ఎ) నిబంధనల ప్రకారం ఆరు నెలల వరకు జైలుశిక్షలేదా అపరాధరుసుం చెల్లింపు తప్పనిసరిగా విధించ బడుతుంది. అయితే బూటకపు అఫిడవిట్లపై చర్య తీసుకునే అంశం ఎన్నికల కమిషన్‌పరిధిలోకిరాదని న్యాయవాదులు చెబుతున్నారు. అయితే ఎన్నికయిన అభ్యర్థి అఫిడవిట్‌ను ఛాలెంజ్ చేస్తూ కోర్టుకు వెళ్లాలే తప్పమరే దారిలేదని న్యాయవాదులు పేర్కొంటున్నారు.

2012 ఆగస్టుకు ముందు రిటర్నింగ్ ఆఫీసర్ పరిధిలో ఇదంతా ఉండేది. అభ్యర్థి అఫిడవిట్ సరైనది కాకపోతే ఎఫ్‌ఐఆర్ దాఖలు చేసి తరువాత విచారణ సాగించే వీలుండేది. అయితే ఎన్నికల కమిషన్ నిబంధనలను సవరించి ఆ చిక్కునుంచి ప్రభుత్వ అధికారులను తప్పించింది. ఎందుకంటే అఫిడవిట్లు భారీ సంఖ్యలో దాఖలవు తుంటాయి. వాటిలో బూటకమేవో, వాస్తవమేవో పరిశీలించడం రిటర్నింగ్ అధికారులకు అత్యంత శ్రమతో కూడుకున్న పని. అఫిడవిట్ సరైనది కాకపోతే వాస్తవాలకు దూరంగా ఉంటే ఆ అభ్యర్థిని శిక్షించే హక్కు ఉందని ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పిఎ) సెక్షన్ 125(ఎ) చెబుతోంది. శిక్ష లేదా జరిమానా, లేదా శిక్ష, జరిమానా రెండూ కలిపి విధించడం వరకే ఆర్‌పిఎ పరిధిలో విధి. అభ్యర్థిని అనర్హుడిని చేసే హక్కు మాత్రం ఇందులో పేర్కొనలేదని హైదరాబాద్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ఒకరు చెప్పారు. ఎన్నికయిన అభ్యర్థి దోషిగా నిరూపించబడి, రెండు లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు జైలు శిక్షకు గురైనా అప్పుడు ఆర్‌పిఎ సెక్షన్ 8 ప్రకారం అనర్హుడ వుతాడు. ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 181ప్రకారం తప్పుడు అఫి డవిట్ సమర్పించడం నేరంగా పరిగణించబడుతుంది. ఇదే సెక్షన్‌లో ఉన్న ఇతర నిబంధనలు అనుసరించి ప్రజాసేవకులు ప్రమాణ సమయంలో తప్పుడు ప్రకటన వెలువరించినా శిక్షార్హమైన నేరమే అవుతుంది. మూడేళ్లవరకు శిక్షకు జరిమానాకు అవకాశం ఉంటుంది. అయితే ఈ సెక్షన్‌లో కూడా అభ్యర్థిని అనర్హుడ్ని చేయాలని ఎక్కడా నిర్దిష్టంగా పేర్కొనలేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్ అనేక సందర్భాల్లో ఆర్‌పిఎ చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దోషులైన అభ్యర్థులకు రెండేళ్లవరకు కఠిన కారాగార శిక్ష పెంచాలని కూడా కోరింది. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్లలో పేర్కొన్న అంశాలపై పోలీసులచే లేదా నిఘా సంస్థల చే ప్రాథమికంగా దర్యాప్తు చేయిస్తే ఆయా అభ్యర్థులను తప్పుడు విధానాల నుంచి తప్పించడానికి వీలవుతుందని ఏపి హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేసే అభ్యర్థు లను తిరస్కరించగలిగేలా నిబంధనను ఎన్నికల కమిషన్ చేర్చాలని సూచించారు. చాలా మంది అభ్యర్థులు అఫిడవిట్ల విషయంలో నిబంధనలు పాటించకపోవడం పరిపాటిగా వస్తోంది. తమ ఆస్తుల వివరాలు కానీ పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు కానీ అఫిడవిట్‌లో కచ్చితంగా పేర్కొనడం లేదు. ఎన్నికలు కచ్చితంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్‌కు పూర్తి అధికారాలు రాజ్యాంగపరంగా సంక్రమింపచే యవ లసిన అవసరంఉందనిన్యాయశాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

పిఎన్‌బి అక్రమాల పట్ల ప్రధాని మోడీ మౌనం వీడాలి

దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి :కర్ణాటక ముఖ్య మంత్రి సిద్దరామయ్య

బెంగళూరు,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త): పంజాబ్ నేషనల్‌బ్యాంక్‌లో జరిగిన 11500కోట్ల రూపాయల గోల్‌మాల్ గురించి ప్రధాని మోదీ ఇకనైనా మౌనాన్ని విడిచిపెట్టి దేశప్రజలకు సమాధానం చెప్పాలని సిఎం సిద్దరామయ్య డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం రాయచూరు జిల్లా మస్కి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి విలేకరులతో మాట్లాడారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న బ్యాంక్ అధికారులపైన బ్యాంకు బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకునేలా ప్రధాని ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ దేశం ఎదుర్కొంటున్న గంభీర సమస్యల పట్ల ఇటీవల కాలంలో మౌనాన్ని పాటిస్తూ ఇవేమీ తనకు పట్టవట్టనట్టు ప్రవర్తిస్తున్నారు. దేశ ప్రధా నికు అప్పుడే ప్రజలను ఎదిరించేందుకు ధైర్యం చాలటంలేదన్నారు. పిఎన్‌బి బ్యాంకు వంచనకు కారకుడైన నీరవ మోదీ వ్యవహారం పట్ల కేంద్ర ప్రభుత్వం చూసీచూడనట్టు ఉందని ఇది ఒక బాధ్య తాయుత ప్రభుత్వానికి తగదని చెప్పారు. నీరవ్ మోదీ అక్రమాల పట్ల కేంద్ర ప్రభుత్వంలో పలువురు కేంద్ర మంత్రులకు సరైన సమాచారం ఉన్నా కూడా దీనిని ధైర్యంగా ప్రకటించేందుకు ఎవ్వరూ సాహసించటం లేదని ఆరోపించారు. ప్రధాని మోదీ తనలాగా మీడియాకు ఎప్పుడుపడితే అప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి కాదన్నారు. మోదీ నుంచి మీడియా ప్రశ్నలకు జవాబులు పొందటం చాలా కష్టమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని చేజి క్కించుకునేందుకు జెడిఎస్ పార్టీ నాయకులు బీ ఎస్పీ తో పొత్తు పెట్టుకోవటం పట్ల స్పందిస్తూ ఈ రెండుపార్టీల పొత్తు వలన తమకు జరిగే నష్టం ఏదీ లేదన్నారు. రాష్ట్రంలో జనతాదళ్ ఎస్ పార్టీ బలహీనంగా ఉంది. ఆపార్టీకు అన్నిచోట్ల అభ్యర్థులను నిలబెట్టే పరిస్థితి లేదు. బిఎస్పీ దేశంలో బలీ యంగా లేదు. ఆపార్టీ కర్ణాటకలో ఎలాంటి ప్రభావం చూపబోదని చెప్పారు. జెడిఎస్, బీఎస్పీల మైత్రీ ఉత్తరకర్ణాటకపై ప్రభావం చూపబోదని చెప్పారు. బెంగళూరు శాంతినగర ఎంఎల్‌ఎ తనయుడు నలపద్ మహమ్మద్ హ్యారీస్ ఒక వ్యక్తిపై జరిపిన దాడి గురించి అన్ని వివరాలను సేకరిస్తున్నామని చెప్పారు. శాంతికు భంగం కలిగించే వ్యక్తులు ఎలాం టివారైనా కూడా చర్యలు తప్పవన్నారు. ఈ విషయంలో సామాన్యులకు అసామాన్యులకు చట్టం ఒకేలాగా స్పందించి అరెస్టు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఎంఎల్‌ఏ తనయుడి దౌర్జన్యాన్ని సహించ బోమని చెప్పారు.

దుష్ప్రచారాన్ని వదిలిపెట్టి చర్చలకు రండి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సకలజనుల సంక్షే మం కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలను అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు అనవసరంగా తమపైన ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారానికి దిగారని ఆరోపించారు. ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా ఆరోపణలు చేస్తే ప్రభుత్వం వీటిని సీరియస్సుగా పరిగణిస్తుంది. తాము అధికారానికి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో నూటికి నూరుశాతం హామీలను నెరవేర్చాము. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఐదు సంవత్సరాల కాలంలో ఇలాంటి హామీలను నెరవేర్చలేదు. ఈ కీర్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. మస్కి పట్టణంలో 540కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. మా ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించే మాజీ ముఖ్యమంత్రి గతంలో దేనికోసం జైలు పాలయ్యారో రాష్ట్ర ప్రజలకు వివరిస్తే మంచిదన్నారు. ఆయన అక్రమాలకు పాల్పడి జైలుపాలయ్యారా లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులు మాకు నీతులు చెపితే సరిపోదన్నారు.

దళితులు గిరిజనుల సంక్షే మం కోసం దేశంలోనే కర్ణాటక ప్రభుత్వం 275 00కోట్ల రూపాయలను వ్యయం చేసింది. ప్రధాని మోదీ దేశం మొత్తంలోని దళితులు గిరిజనుల కోసం కేవలం 55వేల కోట్లు వ్యయం చేశారు. ఇది దళితుల పట్ల బిజెపి వారికి ఉన్న ఆసక్తి అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాయచూరు జిల్లా ఇంఛార్జీ మంత్రి హెచ్ఎం. రేవణ్ణ, మస్కి శాసనస భ్యుడు ప్రతాప్‌గౌడ పాటిల్, ఆరోగ్యశాఖ మంత్రి రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గురువారం ఆహార పండుగ ముగింపు కార్యక్రమంలో తెలంగాణా విద్యార్థులకు బహుమతులు అందజేసిన కేంద్ర మంత్రి శ్రీపాద నాయక్,రాష్ట్ర మంత్రి లక్ష్మారెడ్డి

ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించేందుకు కేంద్రం కృషి చేస్తోంది

-కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీపాద నాయక్

హైదరాబాద్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: దేశంలోని జనాభాకు అరోగ్యవంతమైన అహారం అందించేదుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఆయుష్ శాఖా మంత్రి శ్రీపాద నాయక అన్నారు. గత రెండు రోజులుగా హైదరాబాద్‌లోని పీపుల్స్‌ప్లాజాలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సహజ ఆహార పండుగ ముగింపు కార్యక్రమానికి శ్రీపాద నాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజసిద్ధమైన ఆహారపదార్థాలు తినడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. అందుకోసం దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒబిసిటి, క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా ఉండాలంటే సహజ సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈఫెస్టివల్ ద్వారా చాలా విషయాలపై అవగాహన ఏర్పడిందని అన్నారు. ప్రకృతి సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. రసాయన ఫుడ్ తీసుకుని రోగాలపాలు కావొద్దని ప్రజలకు సూచించారు. ఈసందర్భంగా వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన యూనివర్సిటీల విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆయుష్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరిక్రిష్ణ, డా. సత్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాహుబలి స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



బెంగళూరు,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త) శ్రవణబెళగొళ వింధ్యగిరిపైన కొనసాగుతున్న భగవాన్ బాహుబలి స్వామివారి మహామస్తకాభిషేకాల రెండోరోజు ఆదివారం 1008 కలశాలతో అభిషేకం జరిగింది. ఉదయం నుంచి వింధ్యగిరిపైన జరిగే మహాకార్యక్రమంలో పాల్గొని స్వామివారి దివ్యమంగళ రూపాన్ని సందర్శించాలన్న తపనతో లక్షలాది భక్తులు కొండపైకి వెళ్లేందుకు బారులు తీరి నిలబడ్డారు. ఈఉదయం జైనమునులు పూజల్లో పాల్గొన్న కారణంగా మధ్యాహ్నం వరకు భక్తుల సార్వత్రిక దర్శనానికి సమయాన్ని పొడిగించారు. దీంతో భక్తులు తండోప తండాలుగా భగవాన్ బాహుబలిను చూసేందుకు కొండపైకి వెళ్లేందుకు వేచిఉన్నారు. ఉదయం 21రకాల పూజా ద్రవ్యాలతో బాహుబలి మూర్తికు కుంభాభిషేకాలు జలఅభిషేకాలు జైనమునులు నిర్వహించారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని శ్రీ చారుకీర్తి భట్టారక స్వామీజి పర్యవేక్షిస్తున్నారు. జైనకాశికు తరలివచ్చిన భక్తగణం మొత్తం బాహుబలి స్వామి మహామస్తకాభిషేకాలను తిలకించేందుకు వీలుగా వ్యవస్థను కల్పించారు. పెద్దపెద్ద ఎల్‌ఇడి పరదాలను ఊరంతటా ఏర్పాటుచేశారు. తొలిరోజు మహామస్తకాభిషేకాలకు తరలివచ్చిన భక్తులు స్వామిని తనివితీరా చూసి తరించారు. ఉదయం ఆదిమంచనగిరి మఠాధిపతి నిర్మలానంద స్వామి, తదితరులు ... ఈశా ధ్యానేంద్ర ... మతగురువులు వింధ్యగిరికి వచ్చి భగవాన్ మహామస్తకాభిషేకాల్లో పాల్గొన్నారు. కొండపైకి 640 మెట్లు ఎక్కి పైకివస్తున్న భక్తులకు ఎర్రటి ఎండలో కూడా స్కౌట్స్ వలంటీర్లు ఉచితంగా నీరుబాటిళ్లు, బిస్కట్లును పంపిణి చేస్తున్నారు. కొండ పొడవునా స్కౌట్స్ వలంటీర్లు మెట్టుకు ఒక్కరు చొప్పున నిలబడి భక్తులకు మార్గదర్శనం చేస్తున్నారు. నిత్యం ఇందుకోసం 5లక్షల మంచినీటి బాటిళ్ల ను పంపిణి చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి. శ్రవణబెళగొళలో ఇందుకోసం 9 ఉపనగరాలను నిర్మించగా వీటి నుంచి ఉదయం వేలాది మంది జైన గురువులు మాతాజీలు, వివిధ మతాల గురువులు బృందంగా తరలివచ్చి స్వామివారి వేడుకల్లో పాల్గొన్నారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతచర్యలు తీసుకుంటున్నారు. కాగా 19న ఈ ప్రదేశాన్ని భారతప్రధాని నరేంద్ర మోడీ సందర్శించనున్నారు. 19న ఉదయం ఆయన శ్రవణబెళగొళకు మైసూరు నుంచి వస్తారు. ప్రధాని హెలికాప్టర్‌లో శ్రవణబెళగొళకు వస్తారు. వీలుపడితే ప్రధాని హెలికాప్టర్ నుంచి బాహుబలి మహామూర్తికు పుష్పార్చన చేసే వీలు ఉంది. లేదంటే ఆయన కూడా కొండను ఎక్కి మహామస్తకాభిషేకాల్లో స్వామివారికి కుంభాభిషేకం చేయనున్నారు. ప్రధాని రాకను పురస్కరించుకుని శ్రవణబెళగొళలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. జిల్లా యంత్రాంగం ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రధాని బాహుబలిస్వామివారికి కుంభాభిషేకం చేసే సమయంలో పలువురు ప్రముఖులు హాజరయ్యేలా ఏర్పాట్లు జరిగాయి. కాగా మహా వైరాగ్యమూర్తి 21రకాల పూజాద్రవ్యాలతో జరిపిన కుంభాభిషేకాలతో రకరకాల రంగుల్లో భక్తులకు కనువిందు చేశారు. దివ్యమంగళమూర్తి మహామజ్జనం ఈనెల 28వరకు కొనసాగుతుంది. నిత్యం 1008 కలశాలతో కుంభాభిషేకం జరగనుంది. ఆతరువాత నెలరోజుల పాటు ఆదివారాల్లో ప్రత్యేకంగా మస్తకాభిషేకం జరుగుతుంది. లక్షలాదిభక్తుల రాకతో శ్రవణబెళగొళ కిటకిటలాడుతోంది. భక్తులను హాసన్, చెన్నరాయపట్టణ తదితర ప్రాంతాల నుంచి శ్రవణబెళగొళకు తీసుకువెళ్లేందుకు ఆర్టీసి ఉచితంగా 50బస్సులను నడుపుతోంది. పలు స్వయంసేవా సంస్థలు శ్రవణబెళగొళ పట్టణంలో భక్తుల సేవల కోసం తమవంతు సాయం అందిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి బాహుబలి మహామంగళమూర్తిపైన కలశాలతో అభిషేకం చేసేందుకు వేదికపైకి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో 5500మంది కోసం ఏర్పాటైన బృహత్ వేదిక భక్తులతో కిటకిటలాడింది.

మారనున్న హైదరాబాద్ రవాణా వ్యవస్థ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరాన్ని సిగ్నల్ ఫ్రీ రవాణ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం(ఎస్‌ఆర్‌డిపి)లో భాగంగా పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, కారిడార్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. 400 సంవత్సరాల పురాతన నగరమైన హైదరాబాద్ నగరంలో అత్యంత రద్దీగా ఉన్న రహదారులపై ఫ్లైఓవర్లు, కారిడార్లు, అండర్‌పాసుల నిర్మాణం చేపట్టడం అత్యంత కఠినమైనప్పటికీ, వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సవాళ్లను ఎదుర్కొంటూ ఎస్‌ఆర్‌డిపి పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయి. జిహెచ్‌ఎంసి రూ.25వేల కోట్ల అంచనా వ్యయంతో స్కైవేలు, మేజర్ కారిడార్లు, మేజర్ రోడ్ల నిర్మాణం, గ్రేడ్ సపరేటర్లను ఎస్‌ఆర్‌డిపి కింద చేపట్టనున్నారు. వాటి నిర్మాణం ద్వారా 70శాతం ప్రజలకు సులభమయిన, సిగ్నల్ వ్యవసతలేని రవాణ సదుపాయాలను పొందనున్నారు. వచ్చే 10 సంవత్సరాలకు రిలీఫ్ ఏర్పడడంతో పాటు 28-30శాతం రవాణ వ్యయం తగ్గనుందని అంచనాలు వేస్తున్నారు. మొత్తం రూ.23000కోట్ల రూపాయలతో చేపట్టిన్న ఎస్‌ఆర్‌డిపి పనుల్లో రూ.3200కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మొదటి ప్రాజెక్టు అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ పనులను పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ప్రారం భించిన సంగతి తెలిసిందే. కాగా ఈ సంవత్సరం మరో ఆరు నిర్మాణాలు పూర్తవుతున్నాయి.

ఎస్‌ఆర్‌డిపిలో చేపడుతున్న నిర్మాణాలు.

గ్రేడ్ సరపరేటర్లు, జంక్షన్లు 111కిలోమీటర్లు, ఎలివేటర్ కారిడార్లు, స్కైవేలు 166కిలోమీటర్లు, ప్రధాన రహదారుల అభివృద్ధి 348 కిలోమీటర్లు


2018లో పూర్తయ్యే ప్రాజెక్టులు

మైండ్‌స్పేస్ అండర్ పాస్	మార్చి-2018
మైండ్‌స్పేస్ ఫ్లైఓవర్	జూన్ 2018
రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్	డిసెంబర్- 2018
చింతల్‌కుంట అండర్‌పాస్	మార్చి-2018
కామినేని ఎడమవైపు ఫ్లైఓవర్	సెప్టెంబర్-2018
ఎల్‌బినగర్ ఎడమవైపు అండర్‌పాస్	డిసెంబర్ -2018

2019లో పూర్తవ్వనున్న ప్రాజెక్టులు

బయోడైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి -2019
బైరామల్‌గూడ ఎడమవైపు ఫ్లైఓవర్లు	మార్చి 2019
ఎల్‌బినగర్ కుడివైపు ఫ్లైఓవర్	మార్చి 2019
కామినేటి కుడివైపు ఫ్లైఓవర్	మార్చి 2019
రూ..184కోట్లతో చేపట్టిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి	మార్చి 2019
రూ.150 కోట్లతో చేపట్టిన రోడ్‌నెంబర్.45 ఎలివేటెడ్ కారిడార్	మార్చి 2019
రూ.333 కోట్లతో చేపట్టిన కొత్తగూడ గ్రేడ్ సపరేటర్ కారిడార్	జూన్ 2019
రూ.265 కోట్లతో చేపట్టిన కొత్తగూడ గ్రేడ్ సపరేటర్	జూన్-2019
రూ.387కోట్లతో చేపట్టిన బాలనగర్ గ్రేడ్ సపరేటర్	సెప్టెంబర్2019
రూ.132కోట్లతో ఓవైసి ఆసపత్రి-బహుదూర్‌పురా కారిడార్	జూన్ 2019
రూ.426 కోట్లతో ఇందిరాపార్కు-విఎస్‌టి ఎలివేటర్ కారిడార్	సెప్టెంబరు2019
రూ.225కోట్లతో సైబర్‌టవర్ వద్ద ఎలివేటెడ్ రోటరీ	సెప్టెంబర్2019
రూ.175కోట్లతో రేతిబౌలి నుంచి నానల్‌నగర్ ఫైఓలర్	డిసెంబర్ 2019
రూ.330కోట్లతోచేపట్టేశిల్పాలేఅవుట్‌నుంచి గచ్చిబౌలి ఫ్లైఓవర్	డిసెంబర్ 2019
రూ.270కోట్లతో చేపట్టిన చే నెంరబ్ అంబర్‌పేట ఫ్లైఓవర్	సెప్టెంబర్2019
రూ.1500కోట్లతో ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్	డిసెంబర్-2019

జ్ఞాపకశక్తి పెరగడానికి ఎలక్ట్రిక్ స్టిమ్యులేషన్ పద్ధతి!



-చిన్ని ఎలక్ట్రిక్ షాక్‌లతో రక్తనాళాలను చైతన్య పరచవచ్చు
-ఎలక్ట్రిక్ స్టిమ్యులేషన్‌తో 15శాతం జ్ఞాపకశక్తి పెరుగుతుంది
-ఈ పద్ధతి బ్రైన్ వ్యాధులున్న పేషంట్లకే మేలు

వార్త సైన్స్‌డెస్క్ : మెదడును చక్కటి కొత్త కొత్త ఆలోచలనలతో చరుగ్గా ఉంచుకుంటే మంచి ఆరోగ్యం పొందవచ్చు అని సాధారణంగా వైద్యులు చెప్పే మాటే. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మనిషి జీవితం యంత్రాలతోనే ముడిపడింది. ఆఖరికి చిన్న కూడిక చేయాలన్నా మొబైల్‌ఫోన్‌లో క్యాలుక్లేటర్‌ను వాడే పరిస్థితి మనది. ఇలా యంత్రాల మీద ఆధారపడిన మన జీవితాల్లో తెలివితేటలు పెరగాలన్నా.. జ్ఞాపకశక్తి పెరగాలన్నా మళ్లీ యంత్రాలపైనే ఆధారపడే రోజులు వచ్చేసాయి. అమెరికాలోని శాస్త్రవేత్తలు మెదడులోని ఎడమవైపు భాగాన్ని చరుగ్గా తయారు చేసేందుకే మెదడులో ఎలక్ట్రిక్ ఇంప్లాంట్స్‌ను వాడి కాస్త మంచి ఫలితాలనే సాధించారు. 25మంది నాడీ సంబంధ వ్యాధులతో సర్జరీ చేయించుకున్న వారిని ఎంచుకోని.. వారికి గజిబిజిగా ఉండే పదాలను చూపించి చదివి అర్థంచేసుకొని గుర్తుపెట్టుకోమన్నారట. తమ మెదడు చురుకుదనాన్ని మాత్రమే వాడినపుడు వారి జ్ఞాపకశక్తి ఉండాల్సిన దానికన్నా తక్కువగా నమోదైందిట. మెదడులోని ఎలక్ట్రిక్ ఇంప్లాంట్స్‌లోకి కరెంటు చొప్పించి మెదడులోని ఎడమభాగంలో కొన్ని రక్తనాళాలపై ఒత్తిడిని పెంచారట. అప్పుడు రక్త ప్రసరణ బాగా పెరిగి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మునుపటికన్నా చురుగ్గా లక్ష్యాన్ని చేరుకోటంతో పాటు జ్ఞాపకశక్తి 15శాతం పెరిగిందిట. అయితే మెదడు సంబంధిత వ్యాధులతో బాధపడే రోగుల విషయంలోనే ఈ పద్ధతి మేలైనదని.. చిన్ని చిన్ని సమస్యలతో బాధపడే వారిపై ఈ పద్ధతిని ప్రయోగించటం అంత మంచిది కాదని వైద్య శాస్త్రవేత్తలు అంటున్నారు. మెమరీ టెక్నిక్స్‌ను ఉపయోగించటం, కొత్త భాషలు, విషయాలను నిరంతరం నేర్చుకోవటం వంటి సహజ సిద్ధమైన పద్ధతులలోనే మొదడును సాధారణ వ్యక్తులు చురుగ్గా ఉంచుకోవచ్చని తద్వారా మెదడులోని రక్త ప్రసరణ వేగాన్ని పెంచుకొని మంచి ఫలితాలను సాధించవచ్చని శస్త్రవేత్తలు అంటున్నారు.

టిడిపితో బిజెపి అమీతుమీ

రెండు మంత్రి పదవుల రాజీనామాలకు సిద్ధం

బడ్జెట్ సమావేశంలో ప్రతిపక్షంగా వ్యవహరించాలి

టిడిపి వైఫల్యాలను ఎండగట్టాలి

చంద్రబాబుతో బహిరంగ చర్చకు సిద్ధం

పదాధికారుల సమావేశం నిర్ణయం

సమావేశంలో వాగ్యుద్ధం

మోడీ అండతోనే ఎపి అభివృద్ధి: కంభంపాటి హరిబాబు



ఆదివారం విజయవాడలో జరిగిన పదాధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపి బిజెపి చీఫ్ హరిబాబు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: బిజెపి, టిడిపిలమధ్య నడుస్తున్న అంతర యుద్ధం పతాకస్థాయికి చేరింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మిత్రపక్షాలైన ఇరుపార్టీలు అమితుమి తేల్చుకునేందుకు సిద్ధ మవుతున్నట్లు స్పష్టమౌతుంది. ఈ నేపథ్యంలో మిత్రపక్షమైన తెలుగుదేశంపార్టీ ఒకడగు ముందు కేసి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై ఇప్పటికే పోరాటంచేపట్టింది. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్రానికి చేసింది ఏమిలేదంటూ తెలుగు దేశం పార్టీ ప్రత్యక్షంగా పోరాటానికి దిగటంతో బిజెపి కూడా పోరాటానికి సై అంటుంది. ఈ మేరకు టిడిపితో తెగతెంపులు చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర బిజెపి పదాధికారుల, ముఖ్యనేతల సమావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకుంది.

రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు హరిబాబు అధ్యక్షతన జరిగిన కీలకభేటీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం టిడిపి మిత్రధర్మానికి తూట్లు పోడుస్తుందని, బిజెపిని ప్రజా కోర్టులో దోషిగా చేస్తుందని, ఇక టిడిపి వైఫల్యాలను, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిడీలు, కరపత్రాల ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలనినిర్ణయించారు. అదే విధంగా తమకు పదవులు తృణప్రాయమని పేర్కొంటూ రాష్ట్ర క్యాబినెట్‌లో రెండు మంత్రి పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించారు. రాజీనా మాలు నిర్ణయాన్ని బిజెపి అధిష్టానికి తెలిజేయా లని నిర్ణయించారు. రాబోయే ఎపి బడ్జెట్ సమావేశాల్లో మిత్రపక్షాన్ని వీడి ప్రతిపక్షంగా వ్యవహరించాలని, టిడిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలని నిర్ణయించారు. 2014లో టిడిపి ఇచ్చిన ఎన్నికల హామీలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు విష్ణువర్ధన రెడ్డి అధ్యక్షతన అధ్యాయన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ టిడిపి వైఫల్యాలను ఎండ కడుతూ ప్రధాని మోడీరాష్ట్రానికి చేసిన అభి వృద్ధి, నిధులు కేటాయింపు,పథకాలు ప్రాజెక్టులు తదితర అంశాలు లెక్కల రూపంలో సిడిలు చేసి ప్రజాక్షేత్రంలో ప్రచారంచేయాలని, టిడిపి అసత్యాలను తిప్పికొట్టాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి ఎంతోఆర్థిక సహాయం అందిస్తునే ఉన్నప్పటికీ మిత్రపక్షమైన టిడిపితమపై దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ, తమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ తమ నాయకు లపై టిడిపి నాయకులు మిత్ర ధర్మాన్ని వీడి విమర్శ అస్త్రాలు సందిస్తున్నప్పటికీ ఎంతో సహ నంతో మిత్రధర్మాన్ని పాటిస్తున్నామని అయినప్ప టికీ టిడిపి నేతల తీరు ఈ విషయంలో వెన కడుగు వేసేదిలేదని కేంద్ర నాయకత్వం సూచ నల మేరకు ముందుకువెళ్లాలని నిర్ణయించారు. దీంతో ఇప్పటికీవరకు అంతర్లీనంగా ఉన్న యుద్ధం విడకాలువరకు వచ్చే ఛాయిలు కనపడు తున్నాయి. ఇప్పటికే కేంద్రబడ్జెట్‌పైపార్లమెంట్‌లో పోరాటం సాగిస్తున్న టిడిపి మార్చి 5వరకు తుదిగడువు పెట్టింది. అంతేకా కుండా కేంద్ర ప్రభుత్వ రాష్ట్రానికి అందిస్తున్న సాయం లెక్కలపై బహిరంగ చర్చకు సిద్ధ మంటూ సిఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలుకూడా ప్రకంపనలు రేపాయి. దీనిపై పదాధి కారుల సమావేశంలో వాడివేడి చర్చ జరిగింది. కేంద్ర నుంచి ఎంతో సాయంపొందుతూ అభివృద్ధే లక్ష్యంగాపనిచే స్తున్న కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని సమావేశంలో సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ తదితరులు ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు సవాలను స్వీకరిస్తున్నామని, పార్టీ అధ్యక్షుడు హరిబాబును ఆహ్వానిస్తే లెక్కలు తేల్చుకునేందుకు సిద్ధమని చంద్రబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలో టిడిపి అను సరిస్తున్న వైఖరి విధానం బిజెపి పార్టీని పూర్తి అప్రదిష్ట పాలు చేసే విధంగా ఉందని ప్రపంచ దేశాల్లో సహితం ఎంతో ప్రతిష్టను చూరకుం టున్న ప్రధాని మోడీ ప్రతిష్టను కూడా దిగజార్చే విధంగా మిత్రపక్షమైన టిడిపి వ్యవహరిస్తున్నా రని ఇకనైనా ఈ విధానాన్ని ఉపేక్షించేదిలేదని పలువురు నేతలు స్పష్టంచేశారు. ఇందులో భాగంగా ఎపి రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేస్తున్న సహాయం, నిధుల కేటాయింపుపై రాష్ట్ర తెలుగు దేశం పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలని, ఇప్పటివరకు కేంద్రం నుండి రాష్ట్రానికి అందించిన సాయం, ప్రాజెక్టులపై ప్రజల్లోకి అన్ని స్థాయిల్లో తీసుకెళ్లాలని రాష్ట్ర బిజెపి పదాధికారుల సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రానికి కేంద్రం ఎటువంటి సహాయం అందించలేదని దీనిపై చర్చకు సిద్ధమా అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బిజెపి నాయకులు చర్చలకు సిద్దమేనంటూ సవాల్ విసిరారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కంభంపాటి హరిబాబును ఈ చర్చలకు ఆహ్వానిస్తే తాము ఎక్కడైనా చర్చలకు సిద్దమేనంటూ పలువురు నాయకులు ప్రతిసవాల్ విసిరారు.

ప్రధాని మోడీ ఆశీర్వాదంతోనే ఎపి అభివృద్ధి: హరిబాబు

ప్రధాని మోడీ ఆశీర్వాదంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతోందని, నిరంతరం కొనసాగుతుందని హరిబాబు స్పష్టంచేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిపై జరుగుతున్న చర్చ కేంద్రంపై విమర్శలు, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వున్నాయన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటోందని తెలిపారు. ప్రధాని మోడీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో వున్నవాటితో పాటు లేని సంస్థలను కూడా ఏర్పాటు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఎపికి ఎన్నడూ లేనివిధంగా కేంద్రం అన్ని రకాలుగా సాయం చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ బిజెపిపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా రు.7లక్షల కోట్ల విలువైన రహదా రులు నిర్మిస్తుంటే, ఏపిలో రు.1లక్షల కోట్ల విలువైన రహదారులను కేటాయించారన్నారు. రాజధాని నిర్మాణానికి ఎటువంటి డిజైన్లు చూపకపోయినా రు.2,500 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. మౌలిక సదుపాయాలకు మరో వెయ్యి కోట్లు నిధులు ఇచ్చామని తెలిపారు.

దేశంలో 900 విమానాలకు ఆర్డర్లు

ముంబయిలో ప్రధానిమోడీ



ముంబయి,ఫిబ్రవరి 18: దేశంలో పౌరవిమానయాన రంగంలో రెట్టింపు వృద్ధినమోదవుతున్నదని, వివిధ వైమానిక సంస్థలు దేశంలో కార్యకలాపాలకోసం మొత్తం 900 విమానాలకు ఆర్డర్లు ఇచ్చారంటే విమానయానరంగంలో వృద్ధిని సూచిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. ప్రస్తుతం 450 విమానాలుమాత్రమే నడుపుతున్న భారత్‌లో వైమానికరంగం శరవేగంగా వృద్ధినిసాధిస్తోందని అన్నారు. కొత్త విమానాలు వచ్చినవెంటనే పౌరవిమానయానరంగం మూడురెట్లు వృద్ధిని సాధిస్తుందని అన్నారు. నవీముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మోడీ మాట్లాడారు. ప్రపంచ మార్కెట్లతో భారత ఏవియేషన్‌మార్కెట్ పోటీపడుతోందని, 2017లో ట్రాఫిక్ విపరీతంగాపెరిగిందన్నారు. ప్రధానమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏవియేషన్‌రంగం శరవేగంగా వృద్ధిచెందుతోందని, భారత్ వెనుకబడటాన్ని ఉపేక్షించలేమన్నారు. 70 ఏళ్లపాటు భారత్‌లో ఏవియేషన్‌కు ప్రత్యేక విధివిధానాలే లేవని మోడీ పరోక్షంగా కాంగ్రెస్‌ను విమర్శించారు. 16వేల కోట్లతో నవీముంబైలో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయానికి మోడీ శంకుస్థాపనచేసారు. ఏవియేషన్ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. మాజీప్రభుత్వాలు మౌలికవనరులరంగప్రాజెక్టులను స్తంభింపచేసాయని, తమ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులు రూ.10 లక్షలకోట్లతో చేపట్టాయని, పాతప్రభుత్వాల హయాంలో స్తంభించినప్రాజెక్టులన్నింటినీ తమ ప్రభుత్వం పూర్తిచేస్తోందన్నారు. వీటిలో ఒకటిగానే నవీముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం అని మోడీ వెల్లడించారు. అలాగే జవహర్‌లాల్‌నెహ్రూ పోర్టుట్రస్ట్‌లో 4719 కోట్లతో నిర్మించిన కొత్త కంటైనర్ టెర్మినల్‌ను సైతం ప్రారంభించారు. ముంబయిలో నిర్మించతలపెట్టిన ఈ కొత్త విమానాశ్రయం వైమానికరంగానికి హబ్‌గా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండు రన్‌వేలు మాత్రమే పనిచేస్తున్నందున విమానాల రద్దీకి అనుగుణంగా కొత్త విమానాశ్రయం నిర్మించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. తమప్రభుత్వం ఓడరేవుల అనుసంధానిత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. అలాగే జెఎన్‌పిటి రేవులో ప్రారంభించిన నాలుగో కంటైనర్ టెర్మినల్ కారణంగా ఏడాదికికోటి కంటైనర్ల సామర్ధ్యానికి ఓడరేవు పెరుగుతుందని అన్నారు. జెఎన్‌పిటిలో సింగపూర్ పోర్టు 4719 కోట్లు పెట్టుబడులు పెట్టిందని, భారత్‌ముంబై కంటైనర్ టెర్మినల్‌గా సంస్థకు అనుబంధంగా ఉరన్‌వద్ద ఈ టెర్మినల్‌నిర్మాణం అవుతున్నదన్నారు. మొదటిదశలో 24 లక్షల కంటైనర్ల సామర్ధ్యం పెరుగుతుందని, రెండోదశ పూర్తయితే 2022 నాటికి కోటి కంటైనర్ల సామర్థ్యానికి చేరుతుందన్నారు. ప్రస్తుతం సామర్థ్యం కొరత కారణంగా కార్గో రవాణా ఇతరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మోడీ పేర్కొన్నారు. ఈ ఓడరేవును డిజైన్, నిర్మాణం, నిధులు, నిర్వహణ, బదిలీ విధానం అంటే డిబిఎఫ్ఒటి పద్దతిలో 30 ఏళ్లపాటు నిర్వహణకు అనుమతినిచ్చింది. అంచనా వ్యయం 7915 కోట్ల రూపాయలుగా వెల్లడించారు. ఈసందర్భంగా మోడీ పారిశ్రామికరంగంలోని టాప్ సిఇఒలందరితోను సమావేశం అయ్యారు. అలాగేప్రధాని మోడీ ముంబైలో నిర్మించిన వాధ్వాని ఇన్‌స్టిట్యూట్‌ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను కూడా ప్రారంభించారు. ముంబై వర్సిటీఆధ్వర్యంలో ఈసంస్థ ఏర్పాటయింది. రోమేష్, సునీల్ వాద్వాని సోదరులు ఈ సంస్థ వ్యవస్థాపకులుగా నిలిచారు. ఈ సంస్థలో కార్నెగీ మెల్లన్ వర్సిటీతోపాటు ఇతర అంతర్జాతీయ సంస్థలుసైతం వాద్వాని ఎఐ సంస్థలో బోధించేందుకు ముందుకువస్తున్నాయి. తదనంతరం సోమవారంమోడీ మైసూరు రైల్వేస్టేషన్‌లో హంసఫర్ ఎక్స్‌ప్రెస్, విద్యుత్‌రైలు సర్వీసును ప్రారంభిస్తారు. మైసూరునుంచి బెంగళూరుకు ఈరైలు నడుస్తుంది.

భారత్‌ను శక్తివంతమైన ఆర్థికవ్యవస్థగా మార్చుతాం: ప్రధాని మోడీ

ముంబాయి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఇన్వెస్టర్లను ఆకర్షించి మహారాష్ట్రలో విరివిగా పెట్టుబడులు పెట్టేందుకు తగిన అన్ని విషయాలపై కూలంకషంగా చర్చించేందుకే ఉద్దేశించిన మ్యాగ్నెటిక్ మహారాష్ట్ర సదస్సును ఆదివారం సాయంత్రం ప్రధాని మోడీ ముంబాయిలో ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్య కరమైన పోటీ తత్వాన్న పెంచుతాయని అన్నారు. ఇప్పటికే మేకిన్ ఇండియాలో భాగంగా 51శాతం విదేశీ పెట్టుబడులను మహారాష్ట్రే ఆకరి ్షంచిందన్నారు. మహారాష్ట్రలో బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మహారాష్ట్రను మార్చాలని లక్ష ంగా పెట్టుకోవటం అభినందనీయ మాన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రజలకు అన్నింటా ఈజీ పద్ధతులను నేర్పిస్తోందని దీంతో ప్రజల స్థితిగతులు మెరుగవుతున్నాయని అన్నారు. ఇప్పుడు భారత్ ప్రపంచంలోనే అత్యున్నత ఆర్థికవ్యవస్థగా మారేందుకు కృషి చేస్తోందని అన్నారు. ప్రజలు, పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వం, న్యాయవ్యవస్థల మధ్య పూర్తి సహకారంతో కూడిన కమ్యూనికేటివ్ వ్యవస్థను తమ బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నదని.. దీంతో పలు వ్యవస్థల మధ్య అవగాహనారాహిత్యానికి తావుండదని అన్నారు. అప్పుడే విదేశీ పెట్టుబడుల వరద భారత్‌లోకి ప్రవేశిస్తుందన్నారు. బడ్జెట్ అంచనాలను , పాలసీలను ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి మార్చటం ద్వారా ప్రజల ఆర్థికస్థితిని మెరుగుపరచవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడనవిస్, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ పాల్గొన్నారు. మహారాష్ట్రలో 60వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ముఖేష్ అంబానీ ప్రకటించారు. 10లక్షలకోట్లు పెట్టుబడులను ఆకర్షించాలని మేగ్నటిక్ మహారాష్ట్రలో లక్ష్యంగా పెట్టుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడనవిస్ తెలిపారు

కేంద్రంపై అవిశ్వాసానికి సిద్ధం



ఆదివారం కందుకూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్సార్సీ అధినేత జగన్

ఎంపీల రాజీనామాలకు కట్టుబడిఉన్నాం: జగన్

చంద్రబాబును ఒప్పించగలరా?: పవన్‌కు సవాల్

ప్రత్యేకహోదాపై కలిసిరావాలని పిలుపు

కందుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: ప్రత్యేక హోదా విషయంలో ఇప్పటికే ఎంపీల రాజీనామాస్త్రాన్ని ప్రయోగించిన వైఎస్ జగన్, తాజాగా మరో అస్త్రాన్ని ప్రయోగించారు. రాష్ట్రప్రజలను మోసం చేసినందుకు కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడతామని ప్రకటించారు. అందుకు చంద్రబాబును పవన్‌కల్యాణ్ ఒప్పించగలరా అని సవాల్‌విసిరారు. జగన్‌చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 91వరోజు కందుకూరు నియోజక వర్గంలోసాగింది. వలేటివారిపాలెం మండలం పోకూరు నుంచి కందుకూరు పట్టణంవరకు యాత్ర జరిగింది. ఆదివారంసాయంత్రం కందు కూరులో ఏర్పాటుచేసిన బహిరంగసభలో జగన్ మాట్లాడారు. చిత్తశుద్ధిఉంటే కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని పవన్‌కల్యాణ్ పిలుపు నిచ్చారని, అందుకు తాముసిద్ధంగా ఉన్నామని జగన్ స్పష్టంచేశారు. తీర్మానానికి అనుకూలంగా టిడిపిఎంపీలు మద్దతివ్వాలన్నారు. ఒకవేళ టిడిపియే ముందుకొచ్చి అవిశ్వాసంపెడితే, మద్దతివ్వడానికి తాము సిద్ధమని ప్రకటించారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొదటి మూడు బడ్జెట్‌లను మెచ్చుకున్న చంద్రబాబుకి, కేంద్రం చేసిన మోసం ఇప్పుడు గుర్తొచ్చిందాఅని ప్రశ్నించారు. చంద్రబాబుచెవిలో మోడీ క్యాబేజీపెడితే, చంద్రబాబు మనచెవిలో పువ్వులుపెడుతున్నారని ఎద్దేవాచేశారు. చంద్రబాబు తానా అంటే, పవన తందానా అంటూ చంద్రబాబు తప్పులకు వంత పాడుతున్నారని జగన్ విమర్శించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధుల విష యంలో నిజనిర్ధారణ చేస్తానంటూ పవన్ ముందుకొచ్చారని, అది కోడిగుడ్డుమీద ఈకలు పీకడం లాంటిదేతప్ప మరొకటి కాదన్నారు. ముందు చెప్పినట్టుగానే ప్రత్యేకహోదాకోసం మార్చి1 నుంచి 5వతేదీవరకు వివిధరూపాల్లో ఆందోళనలు చేపడతామని, అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే 6వతేదీన తమ ఎంపీలచేత రాజీ నామా చేయిస్తానని జగన్ మరోసారి స్పష్టం చేశారు. తనఅవినీతిని కప్పిపుచ్చుకోవ డానికి చంద్రబాబు రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టుపెట్టారని, రెండుపార్టీలుకలిసి ప్రజల్ని నిలువునా ముంచాయని అన్నారు. ఆరెండుపార్టీలను ప్రజలు ఎప్పటికీ మరిచిపో లేరని, సరైనసమయంలో బుద్ధిచెబుతారని జగన్ అన్నారు. ప్రత్యేకహోదా వస్తే ప్రజలు పన్నులు కట్టాల్సిన అవసరముండదని, వేల కోట్లతో పరిశ్రమలురావడంతోపాటు యువతకు ఉపాధిఅవకాశాలు మెరుగుపడతాయన్నారు. కేంద్రం ఇకనైనా ప్రజలడిమాండ్‌కు తలొగ్గి ప్రత్యేకహోదా ప్రకటించాలని, అప్పటిదాకా తమ పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని జగన్ తెలిపారు.

చంద్రబాబును సాగనంపండి

రాష్ట్రంలోని అన్నివ్యవస్థలను, చివరకు చట్టాలనుకూడా చంద్రబాబు నాశనంచేశాడని, ఆయనతోపాటు ఆయనమంత్రివర్గంకూడా అవినీతిలో మునిగితేలుతున్నారని జగన్ విమర్శించారు. గడిచిన నాలుగేళ్ల చంద్రబాబుపాలనలో ఏ ఒక్కరూ సంతోషంగాలేరన్నారు

23 నుంచి సర్పంచ్‌ల సమ్మేళనాలు

23న మహబూబ్‌నగర్, 27న వరంగల్, మార్చి 5న నిజామాబాద్‌లో సమ్మేళనాలు

జిల్లాకు వంద మంది సర్పంచ్‌లకు ఆహ్వానం, సమ్మేళనాలకు సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాలలో సర్పంచ్‌ల సమ్మేళనాలు నిర్వహించేందుకు తెలంగాణ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ సన్నాహాలు చేస్తుంది. అందులో భాగంగానే ఈనెల 23వ తేదిన జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, మేడ్చేల్-మల్కాజిగిరి, నల్గొండ, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల సర్పంచ్‌ల సమ్మేళనాన్ని మహబూబ్‌నగర్‌లో నిర్వహించను న్నారు. అదేవిధంగా భద్రాద్రి-కొత్తగూడెం, జనగామ, జయశంకర్-భూపాలపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, యాదాద్రి-భువనగిరి జిల్లాల సర్పంచ్‌ల సమ్మేళనం వరంగల్‌లో ఈనెల 27వ తేదిన నిర్వహించను న్నారు. అదేవిధంగా జగిత్యాల, కరీంనగర్, కొమురంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల సర్పంచ్ సమ్మేళనాన్ని మార్చి 5న నిజామాబాద్ జిల్లాలో నిర్వహించ నున్నారు. ప్రతి జిల్లా నుంచి 100 మంది సర్పంచ్‌లను ఈ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్నారు. వీరికి జిల్లాలో ఉత్తమ పంచాయతీలుగా గుర్తింపు పొందిన గ్రామ సర్పంచ్‌లతో తమ అనుభవనాలను పంచుకునే విధంగా సమ్మేళనాలను ఏర్పాటు చేస్తున్నారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం, వందశాతం పన్నుల వసూలు, ఎల్ఈడి లైట్ల వినియోగం, నీటి సంరక్షణ, ఉపాధిహామి లాంటి కార్యక్రమాల్లో తాము ఎలా ముందుకు వెళ్లింది వివరించి, ఇతర సర్పంచ్‌లను ఆ దిశగా సన్నద్ధం చేసేలా టిసిపార్డు సర్పంచ్‌ల సమ్మేళనానికి ఏర్పాటు చేస్తుంది. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యే ఈ సమ్మేళనాల్లో ఆయా జిల్లాల ప్రజాప్రతినిధుల, అధికారులు పాల్గొననున్నారు.

ఈనెల24నటిశాట్‌లో టిసి పార్డు కార్యక్రమాలు ప్రారంభం

ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న టిశాట్ ఛానెల్‌లో తెలంగాణ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యక్రమాల ప్రసారాలను ఈ నెల 24న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ప్రతి వారం ఒక గంట పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న పథకాలు, ప్రయోజనాలపై కార్యక్రమాలు ప్రసారం కానున్నాయి.

విళంబి నామ...అవతార రామ

- 60 ఏళ్ల తర్వాత అరుదైన వైభవం, ఉగాది వేళ ప్రవేశం

- మార్చి 26న శ్రీరామనవమి సీతారాముల కల్యాణం

ప్రభాతవార్త ప్రతినిధి / భద్రాద్రి కొత్తగూడెం

శ్రీరామచంద్రుడు విళంబి నామ సంవత్సరం చైత్రశుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రయుక్త కర్కాటక లగ్నంలో జన్మించాడు. చైత్రశుద్ధ నవమినే శ్రీరామనవమిగా భావిస్తూ స్వామి పుట్టిన రోజునే భద్రాద్రిలో కల్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. యస్సావతార సమయతస్స కల్యాణ మాచరేత్ (ఏ దేవుని అవతార సమయమో ఆ రోజున ఆ దేవుని కల్యాణాన్ని ఆచరించాలి) అన్న పాంచరాత్రాగమ సంప్రదాయం ప్రకారం శ్రీరామ నవమి నాడే శ్రీసీతారాముల కల్యాణం జగత్ కల్యాణం కోసమే జరిగిందని పెద్దలు చెబుతారు. స్వామి వారి కల్యాణం మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత అభిజిత్ లగ్నంలోనే చేయడం ఆనవాయితీ. 'సూర్యాచ్చతుర్ధం యల్లగ్న మభిజిత్సంజ్ఞకంచతమ్ సర్వేదేశిష్వదం ముఖం. సర్వ వర్గేషు చదుర్లభమ్' అంటారు. సూర్యుడు ఉన్న రాశి నుంచి నాల్గవ లగ్నం ఏ లగ్నమవుతుందో ఆ లగ్నాన్ని అభిజిత్ లగ్నమని పిలుస్తారు. ్డసర్వ దేశములు, సర్వవర్గములు, ఎల్లప్పుడూ శుభ కార్యాలను ఈ లగ్నంలోనే ఆచరించవచ్చు. ఇలా శ్రీరాముడికి జరిగే కల్యాణ వైభోగంలో ఆచారాలు, ఆనవాయితీలు ఉన్నాయి. అయితే ఈసారి భద్రా ద్రిలో జరిగే శ్రీరామనవమి సీతారాముల కల్యాణ మహోత్సవం కూడా ఒక సరికొత్త ప్రత్యేకత సంతరించుకోనుంది. పుట్టిన రోజే ఏటా భద్రాచల దివ్యక్షేత్రంలో సీతమ్మను పరిణయమాడే శ్రీరాముడు ఈసారి తాను పుట్టిన ఏడాది కల్యాణ రాముడిగా కనిపించనున్నారు. అరుదుగా వచ్చే ఈ సందర్భంగా 60 ఏళ్ల తర్వాత ఈ ఏడాది శ్రీరామనవమికి ఆవిష్కృతం కానుంది. మార్చి 18 నుంచి భద్రాద్రిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా అదే రోజు ఉగాది నుంచి విళంబిలోకి తెలుగు వారంతా అడుగుపెట్టనున్నారు. శ్రీరామ చంద్రుడు కూడా విళంబి నామ సంవత్సరంలోనే జన్మించడంతో ఈసారి జరిగే కల్యాణానికి ప్రత్యేకత ఉంది. 1958లో ఈ అరుదైన ఘట్టం చోటు చేసుకోగా, తిరిగి 60 ఏళ్లకు భక్తులకు ఈ భాగ్యం దక్కనుందని భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి హరిజగన్నాథాచార్యులు తెలిపారు.

కొలమానం భద్రాచలం: దేశంలో శ్రీరామనవమి తేదీకి కొలమానం భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం వైదిక కమిటీదే. ఈసారి మార్చి 26వ తేదీన శ్రీరామనవమి శ్రీసీతారాముల కల్యాణం నిర్వహించాలని దేవస్థానం వైదిక కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు సీతారామచంద్రస్వామి వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మార్చి 18న ఉగాది వేళ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా మార్చి 22న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 23న ధ్వజపట భద్రక మండల చిత్ర లేఖనం, 24న అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం, 25న ఎదుర్కోలు ఉత్సవం, 26న లోకకల్యాణం శ్రీసీతారాముల కల్యాణం, 27న మహాపట్టాభిషేకం, 28న సదస్యం, 29న చోరోత్సవం(దొంగలదోపు), 30న ఊంజల్‌సేవ, 31న వసంతోత్సవం, ఏప్రిల్ 1న గోదావరిలో చక్రతీర్థంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

మంత్రి కెటిఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

జర్మనీ ఏషియా బిజినెస్ అసోసియేషన్ పిలుపు



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి18: అంతర్జాతీయంగా మంత్రి కల్వకుంట్ల రామారావు (కెటిఆర్) ప్రభ వెలిగిపోతుంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయనకు మరో అంతర్జాతీయ సంస్థ నుంచి ఆహ్వానం అందింది. జర్మన్ ఏషియా పసిఫిక్ బిజినెస్ ఆసోసియేషన్ 98వ సమావేశానికి హాజరు కావాలని ఆ సంస్థ విజ్ఞప్తి చేసింది. జర్మనీలోని హంబర్ ్గలో మార్చ్ 2వ తేదీన ఈ సమావేశం జరగనుంది. తెలంగాణలో ఉన్న ఆపార వ్యాపార,వాణిజ్య అవకాశాలను ఈ సమావేశంలో వివరించాలని జర్మన్ ఏషియా పసిఫిక్ బిజినెస్ అసోసియేషన్ కోరింది. ఆసియా దేశాలతో జర్మనీ నిర్వహించే వ్యాపార వాణిజ్య అవకాశాల గురించి జర్మన్ ఏషియా పసిఫిక్ బిజినెస్ అసోసియేషన్ 98వ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి అంతర్జాతీయంగా పేరున్న 300 మంది వాణిజ్యవేత్తలు, రాజకీయ నాయకులు, దౌత్య వేత్తలు హాజరవుతారని ఆసోసియేషన్ తెలి పింది. తెలంగాణ ప్రభుత్వం మూడేళ్లుగా అమలు చేస్తున్న పలు సంక్షేమ, ఆర్థిక విధానాలపైన జర్మన్ వ్యాపార వర్గాలకు ఆసక్తి ఉందని అందుకే తమ దేశంలోని అగ్రస్థాయి వ్యాపారవేత్తలతో ప్రత్యేకంగా ఒక రౌంట్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. దీనికి ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించాలని మంత్రి కెటిఆర్‌ను కోరింది. ఈ సమావేశంలో తెలంగాణ,జర్మన్ మధ్య వాణిజ్య బంధం మరింత విస్తృతమవుతుందని ఆసోసి యేషన్ ఆశాభావం వ్యక్తం చేసింది. అటు తెలంగాణలోని వ్యాపార అవకాశాలపైన సంస్థ ఆసక్తి వ్యక్తం చేయడం, సమావేశా నికి ప్రత్యేకంగా ఆహ్వానించడంపై మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు.

హోదా కోసం అంతిమ పోరాటం

ఎపిపిసిసి చీఫ్ రఘువీరారెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలు అమలు చేసేందుకు కేంద్రంపై అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీలకు, వరాలకు అతీతంగా అందరంసంఘటితమై ఆంధ్రుల హక్కులను సాధించుకుందామని స్పష్టం చేశారు. ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని ఐవి ప్యాలెస్‌లో ఆదివారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఎపి భవిష్యత్తు కోసం మనమంతా ఏకమై రాయితీలతో కూడిన ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాలు, ఆనాడుఇచ్చిన హామీలఅమలు ఆజెండాగా పోరాటం చేయాలని కోరారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

టీమిండియా అదుర్స్

తొలి టీ20లో సఫారీలపై ఘన విజయం... బ్యాటింగ్‌లో ధావన్, బౌలింగ్‌లో భువీ విజృంభణ.

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా అదరగొట్టింది. తొలుత శిఖర్ ధావన్ బ్యాటుతో తర్వాత భువనేశ్వర్ కుమార్ బంతితో చెలరేగడడంతో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి టీ20లో భారత్28పరుగుల తేడాతో గెలుపొందింది. ఆరంభం నుంచి ఎదురుదాడికి దిగిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. టీమిండియా 'గబ్బర్' శిఖర్ ధావన్ (39బంతుల్లో 10ఫోర్లు, రెండు సిక్సర్లతో 72 పరుగులు)తాండవం ఆడాడు. అద్భుతమైన షాట్లతో ప్రత్యర్థి జట్టుపై విరుచుకుపడ్డాడు. తెరపి లేకుండా వర్షం పడ్డట్టు ఒకటే బౌండరీలు వాన కురిపించాడు. అతడికి కోహ్లీ (20బంతుల్లో 2ఫోర్లు, ఒక సిక్స్‌తో 26 పరుగులు), రోహిత్ శర్మ (9బంతుల్లో 2ఫోర్లు, రెండు సిక్సర్లతో 21 పరుగులు),మనీశ్ (29నాటౌట్) సమయోచితంగా ఆడటంతో భారత్ భారీ స్కోరు చేసింది. సఫారీలకు 204 పరుగుల లక్ష్యం నిర్ధేశించింది. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన సఫారీ బ్యాట్స్‌మెన్‌లు 15ఓవర్ల వరకు పోరాడిన చివరలో భారత పేసర్ భువనేశ్వర్ కుమార్ ఐదు వికెట్లతో చెలరేగడందో దక్షిణాఫ్రికా 175 పరుగులకే ఆలౌటయ్యింది. దీంతో భారత్ 28 పరుగులతో విజయం సాధించింది.




గబ్బర్ దూకుడు....

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్‌ను శిఖర్ ధావన్, రోహిత్ శర్మలు ధాటిగా ఆరంభించారు. ప్రధానంగా రోహిత్ శర్మ తొలి ఓవర్‌లోనే విరుచుకుపడ్డాడు. రోహిత్ శర్మ (9బంతుల్లో 2ఫోర్లు, రెండు సిక్సర్లతో 21 పరుగులు)ఆడింది 9బంతులే అయినా ఎడాపెడా బాదేసి బ్యాటింగ్‌కు ఊపు తెచ్చాడు. దీంతో తొలి ఓవర్‌లోనే భారత్ 18 పరుగుల్ని పిండుకుంది. అదే ఊపును రెండో ఓవర్‌లో కూడా కొనసాగించే క్రమంలో రోహిత్ ఔటయ్యాడు. అతడికి 1.5వ బంతికి జూనియర్ డాలా ఔట్ చేశాడు. కీపర్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ తొలి వికెట్‌గా పెవిలియన్‌కు చేఆరడు. అటుతర్వాత చాన్నాళ్ల తర్వాత జట్టులో చోటు దక్కించుకొని మూడో స్థానంలో వచ్చిన సురేశ్ రైనా (7బంతుల్లో 2ఫోర్లు, ఒక సిక్సర్‌తో 15పరుగులు) ఒక చక్కని సిక్సర్ బాదేశాడు. తన సత్తాచాటుకునే క్రమంలో రెండో వికెట్‌గా జట్టు స్కోరు 49 వద్ద అతడిని డాలానే వెనక్కి పంపించాడు.డాలా బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి బౌలర్‌కే క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. క్రీజులో ఉన్నంత సేపు వీరిద్దరు మెరుపులు మెరిపించారు. దీంతో టీమిండియా 6ఓవర్లకే రెండు వికెట్ల నష్టానికి 78పరుగులు చేసింది. పవర్‌ప్లేలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఈ క్రమంలో సారథి విరాట్ కోహ్లీ (20బంతుల్లో 2ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26పరుగులు) అండతో శిఖర్ ధావన్ (72) చెలరేగి ఆడాడు. వరుస బౌండరీలతో విరుచుకుపడ్డాడు. దీతో రన్‌రేట్ 10కిపైగా కొనసాగింది. ఉన్నంతవరకు ప్రత్యర్థికి బెంబేలెత్తించాడు ధావన్.అయితే షమ్సి బౌలింగ్‌లో ఎల్‌బిగా కోహ్లీ వెనుదిరిగాడు. దాంతో భారత జట్టు 108 పరుగుల వద్ద కోహ్లీ వికెట్‌ను నష్టపోయింది. కాగా ధావన్ మాత్రం నిలకడగా ఆడుతూ 27బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. అతడికి 14.4వ బంతికి 155 పరుగుల వద్ద ఫెలుక్‌వాయో ఔట్ చేశాడు. స్లో బంతిని స్కూప్ చేయబోయి కీపర్ క్లాసెన్ చేతికి చిక్కాడు. వికెట్లు పడుతున్నా టీమిండియా దూకుడుగా ఆడేందుకే ప్రయత్నించింది. మనీశ్ పాండే (27బంతుల్లో ఒక సిక్సర్‌తో 29 నాటౌట్) నిలకడగా ఆడాడు. వికెట్ పడకుండా అడ్డుకున్నాడు. అయితే షాట్లు మాత్రం ఆడలేదు. చివరి ఐదు ఓవర్లలో దక్షిణాఫ్రికా బౌలింగ్ సైతం బాగుండటం గమనార్హం. ధోని (11 బంతుల్లో 2ఫోర్లతో 16పరుగులు)తో కలిసి మనీశ్ ఫరుగులు సాధించాడు. 18.1వ బంతికి జట్టు స్కోరు 183 వద్ద క్రిస్ మోరిస్ ధోనిని బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలోనే హార్థిక్ పాండ్యా (7బంతుల్లో 2ఫోర్లతో 13పరుగులు)తో కలిసి మనీష్ పాండే ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకుపోయాడు. వీరిద్దరూ ధాటిగా ఆడటంతో చివరి నాలుగు ఓవర్లలో 39 పరుగులు వచ్చాయి.దీంతో భారత స్కోరు 203కు చేరుకుంది. సఫారీ బౌలర్లలో డాలా రెండు వికెట్లు సాధింగా మోరిస్, షమ్సీ, ఫెహ్లుకోహియోలకు తలో వికెట్ దక్కింది.


సఫారీలపై విజృంభించిన భువనేశ్వర్ కుమార్....

భారత్ నిర్ధేశించిన 204 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా ఆరంభంలో తడబడింది. ఏడు ఓవర్లలోపే మూడు వికెట్లు కోల్పోయింది.జట్టు స్కోరు 29 వద్ద స్మట్స్ (9బంతుల్లో 3ఫోర్లతో 14 పరుగులు)ను, 38 పరుగుల వద్ద డుమిని(3)ను భువనేశ్వర్ ఔట్ చేశాడు. ఇక వేగంగా ఆడేందుకు ప్రయత్నించిన డేవిడ్ మిల్లర్ (5బంతుల్లో ఒక సిక్సర్‌తో 9పరుగులు)ను హార్థిక్ పాండ్యా 6.2వ బంతికి పెవిలియన్‌కు పంపాడు. దీంతో 48పరుగులకే దక్షిణాఫ్రికా మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఆతర్వాత ఓపెనర్ హెండిక్స్‌తో జతకట్టిన బెహార్టిన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆచితూచి ఆడారు.ఈ జోడీ 81 పుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు14.6వబంతికి బెహార్టిన్ (27బంతుల్లో 3ఫోర్లు, 4సిక్స్‌లతో 39పరుగులు)ఛాహల్ బౌలింగ్‌లో నాలుగో వికెట్‌గా ఔటయ్యాడు. కాగా, హెండిక్స్ మాత్రం కాసేపు భారత బౌలర్లను భయపెట్టే ప్రయత్నం చేశారు. వరుస బౌండరీ లు సాధిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. జట్టు స్కోరు 154 పరుగుల వద్ద 17.1 ఓవర్ వద్ద రీజా హెండ్రిక్స్(50బంతుల్లో 8ఫోర్లు, ఒక సిక్సర్‌తో 70పరుగులు)భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో ధోనికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. హెండ్రిక్స్ నిష్క్రమణతో సఫారీ ఓటమి దిశగా పయనించింది. తర్వాత భువీనే 17.4వ బంతికి క్లాసెన్ (8బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 16పరుగులు), 17.5వ బంతికి క్రిస్ మోరిస్ (0)లను ఔట్ చేశాడు.17.6వబంతికి డేన్ పాటెర్సన్‌ను హార్థిక్ పాండ్యా రనౌట్ చేశాడు. చివర్లో 19.4వ బంతికి పెహ్లుక్వాయో (13) ఔటవ్వడంతో దక్షిణాఫ్రికా 20ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 175 పరుగులకు ఆలౌటయ్యింది. భారత బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 5 వికెట్లు, ఉన్కదత్, హార్థిక్ పాండ్య, యజువేంద్ర చాహల్ తలో వికెట్ పడగొట్టారు. మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యాన్ని సాధించింది.



సౌతాఫ్రికాపై తొలిసారి 200+స్కోరు చేసిన టీమిండియా....

తొలిసారి భారత్ సౌతాఫ్రికా 200+ పరుగులు చేసింది. భారత్ 200కిపైగా పరుగులు చేయడం ఇది 9వసారి. ఈ జాబితాలో టీమిండియా మూడో స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా 11సార్లు, ఆస్ట్రేలియా పదిసార్లు 2వందలకుపైగా పరుగులు సాధించాయి.



బౌండరీ లైన్ వద్ద బుమ్రా అరుదైన ఫీట్..

దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో భారత ఆటగాడు జస్ప్రిత్ బుమ్రా తన ఫీల్డింగ్‌తో మైమరిపించాడు. సఫారీ క్రికెటర్ డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను ఆపే ప్రయత్నంలో బుమ్రా బౌండరీ లైన్‌పై చేసిన ఫీట్ అబ్బుర పరిచింది. దక్షిణాఫ్రికా లక్ష్యఛేదనలో భాగంగా భారత్ బౌలర్ హార్థిక్ పాండ్యా వేసి ఏడో ఓవర్ తొలి బంతిని మిల్లర్ మిడిల్ అండ్ లెగ్ మీదుగా షాట్ కొట్టాడు. అయితే ఆసమయంలో బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న బుమ్రా గాల్లోకి ఎగురుతూ బంతిని పట్టుకున్నాడు. కాగా, బ్యాలెన్స్ చేసుకునే క్రమంలో బంతిని విసిరేసి బౌండరీ లైన్‌పై పడ్డాడు. కానీ అది సిక్సర్‌గా థర్డ్ అంపైర్ ప్రకటించాడు. ఇటీవల క్రికెట్‌లో సరళీకరించిన నిబంధనల ప్రకారం తొలుత ఒకసారి బౌండరీ లైన్ తాకి ఆపై గాల్లో క్యాచ్ పట్టి విసిరేసినా అది సిక్సర్‌గానే పరిగణిస్తారు. దాంతో ఒకింత నిరాశ అనిపించినప్పటికీ , బుమ్రా అసాధారణ రీతిలో బంతిని అందుకోవడం క్రికెట్ అభిమానుల్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

టీ20 సిరీస్ నుంచి డివిలియర్స్ ఔట్

జోహన్స్‌బర్గ్: దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు ఎబి డివిలియర్స్ భారత్‌తో జరుగుతోన్న మూడు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. గాయం కారణంగా తొలి టీ20కి ఎబి దూరమయ్యాడని ముందుగా చెప్పిన దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు సిరీస్ మొత్తానికి డివిలియర్స్ దూరమయ్యాడని చెప్పింది. కుడిచేతి చూపుడు వేలి గాయం కారణంగా డివిలియర్స్ వన్డే సిరీస్‌లో అన్ని మ్యాచుల్లో బరిలోకి దిగలేదు. తాజాగా ఎబికి ఎడమ మోకాలికి గాయమైనట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో డివిలియర్స్‌కు పూర్తి విశ్రాంతి ఇవ్వాలని క్రికెట్ సౌతాఫ్రికా నిర్ణయించింది. ఐదో వన్డేలో బ్యాటింగ్ చేసినప్పుడు ఎబికి గాయమైందని బోర్డు చెప్పింది. శుక్రవారం నిర్వహించి ఫిట్‌నెస్ టెస్టులో పాసైనప్పటికీ....గాయం ప్రభావం పడొద్దనే ఉద్ధేశ్యంతో విశ్రాంతి కల్పించామని జట్టు మేనేజర్ మూసాజీ తెలిపాడు. రెండో టీ20 బుధవారం జరగనుండగా, మూడో మ్యాచ్ శనివారం జరుగుతుంది.





టీమిండియాకు కలిసొచ్చిన కివీస్ ఓటమి

దుబాయి: త్రైపాక్షిక సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడినప్పటికీ...న్యూజిలాండ్ ఫైనల్ చేరింది. ఉత్కంఠ పోరులో ఆఖరి ఓవర్‌లో 11 పరుగులు చేయాల్సిన దశలో ఆ జట్టు 9 పరుగులకే చేసింది. ఈ గెలుపు ఇంగ్లాండ్‌కు ఉపయోగపడలేదు. కానీ భారత్‌కు మాత్రం వరంగా మారనుంది. ప్రస్తుతం ఐసిసి వన్డే టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న టీమిండియా టీ20ల్లో మూడో స్థానంలో కొనసాగుతుంది. టీ20ల్లో 126 పాయింట్లతో పాకిస్తాన్ టాప్ పొజిషన్లో ఉండగా...123 పాయింట్లతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. టీమిండియా (121 పాయింట్లు), న్యూజిలాండ్ (120) తర్వాత స్థానాల్లో ఉన్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగే మూడు టీ20 సిరీస్‌లో 3-0 తేడాతో నెగ్గితే...కోహ్లీ సేన రెండో స్థానానికి చేరుకోనుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో ఫలితంతో సంబంధం లేకుండానే భారత్ తనకు ర్యాంకును మెరుగుపర్చుకుంది.

మహిళల టీ20 మూడో మ్యాచ్‌లో భారత్ జట్టు ఘోర పరాజయం

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పుంజుకున్న ఆతిథ్య దక్షిణాఫ్రికా మహిళల జట్టు ఎట్టకేలకు తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. తొలి రెండు టీ20ల్లో పరాజయం పాలై సిరీస్‌ను కోల్పోయే ప్రమాదంలో పడిన దక్షిణాఫ్రికా మహిళలు సమిష్టిగా విజృంభించారు. దీంతో ఆదివారం భారత అమ్మాయిల జట్టుతో వాండరర్స్ మైదానంలో జరిగిన టీ20 సిరీస్‌లో భాగంగా మూడో టీ20 మ్యాచ్‌లో భారత మహిళా జట్టు ఘోర పరాజయం చవిచూసింది. టీమిండియాపై సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఇందులో గెలిచిన సిరీస్‌ను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించాలనుకున్న టీమిండియా ఆశలు నెరవేరలేదు.ఐతే మరో మ్యాచ్ కోసం భారత్ వేచి చూడాల్సిందే. గత రెండు టీ20ల్లో చేసిన ప్రదర్శనను అమ్మాయిలు ఈ మ్యాచ్‌లో కొనసాగించలేకపోయారు.

ఆతిథ్య దక్షిణాఫ్రికా మహిళా జట్టుతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు గెలిచిన ఉత్సాహంలో ఉన్న భారత మహిళా జట్టు ఆదివారం జరిగిన మ్యాచ్‌లో మాత్రం చిత్తుగా ఓడింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి దక్షిణాఫ్రికా మహిళల జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత జట్టు తొలుత బ్యాటింగ్ దిగింది. భారత్ జట్టు ఖాతా తెరవకముందే తొలి వికెట్ చేజార్చుకుంది. ఓపెనర్ మిథాలీరాజ్ డకౌట్‌గా వెనుదిరిగి నిరాశపరిచింది. ఈ దశలో మరో ఓపెనర్ స్మృతి మంధాన (37), సారథి హర్మన్ ప్రీత్ కౌర్ (48) రాణించడంతో జట్టు గౌరవ ప్రదమైన స్కోరు చేసింది. సఫారీ బౌలర్ షబ్నిం ఇస్మాల్ ఐదు వికెట్లు పడగొట్టి భారత్‌ను కష్టాల్లో పడేసింది. భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌ను వరుసగా పెవిలియన్‌కు పట్టించింది. భారత్ 17.5 ఓవర్లలో 133 పరుగులు చేసి భారత జట్టు ఆలౌట్ అయింది. భారత బ్యాటింగ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన మినహా మిగతా వారందరూ స్వల్ప స్కోర్‌కే పరిమితమయ్యారు. ఆతర్వాత 134 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీ అమ్మాయిలు చెలరేగి ఆడారు. కెప్టెన్ నెక్రిక్ (20బంతుల్లో 5ఫోర్లతో 26 పరుగులు), సెన్ లూస్ (42బంతుల్లో 5ఫోర్లతో 41పరుగులు),వేద కృష్ణమూర్తి (23) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆఖర్లో ట్రైయాన్ (15బంతుల్లో 4ఫోర్లు, రెండు సిక్సర్లతో 34పరుగులు) భారీ షాట్లతో బాది జట్టు విజయాన్ని కట్టబెట్టింది. దక్షిణాఫ్రికా 19 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. చివరల్లో టీమిండియాకు అవకాశాలు వచ్చినా అప్పటికే ఆలస్యమైంది. భారత్ మరో 20 పరుగులు చేసుంటే అవకాశాలు ఉండేవి. భారత బౌలర్లలో పూజా 2 వికెట్లు, గైక్వాడ్, అనుజ పాటిల్, పూనమ్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. నాలుగో టీ20 బుధవారం సెంచూరియన్‌లో జరగనుంది.



సొర్ట్స్‌కాంప్లెక్స్ పునాదికే సరి!

'వార్త' క్రీడాప్రతినిధి-తిరుపతి: నెల్లూరు రూరల్ మండలం మొగళ్లపాలెంలో ఎంతో అట్టహాసంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం పునాది రాయికే పరిమితం చేసింది. గత ఏడాది ఏప్రిల్ ఒకటిన అప్పటి కేంద్రమంత్రి, ప్రస్తు త ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు చొరతో రాష్ట్ర ప్రభుత్వం 150 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పూనుకుంది.అదేరోజు వెంకయ్య చేతుల మీదుగా ఎనిమిది ఎకరాల స్థలంలో ఇండోర్ స్టేడియంకు శంకుస్థాన చేశారు.అరచేతిలో అల్లిబిల్లి చూపిన విధంగా 2019లో జాతీయ క్రీడల నిర్వహిస్తామని ఒలింపిక్ సంఘం సొల్లు కబుర్లు చెప్పింది. ఆగమేఘాలపై స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణం చేపడ తామని, ఇందుకు 150 కోట్లరూపాయలు కేటాయి స్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే జాతీయ క్రీడలు గోవాకు తరలి పోవడతో స్పోర్ట్స్ విలేజ్, అంతర్జాతీయ స్టేడియంల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మరుగున పడిపోయాయి.ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కొంత మంది రైతులు ఆక్రమించి సాగు చేసుకుంటున్న నేపథ్యంలో వారికి కొంత ఆర్థిక సాయం అందజేసి స్థలాన్ని స్వాధీనం చేసుకు న్నారు.ఇక్కడ సైక్లింగ్,ఇండోర్ స్టేడియంతో పాటు అధునాతన సౌకర్యాలతో కూడిన ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఇప్పటి వరకు ఒక అడుగు ముందుకు పడలేదు. దీంతో ప్రభుత్వ ఆశయం ఎప్పటికి నెరవేరుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకుంది.రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ సకాలంలో స్పందించక పోవడంతో 37వ జాతీయ క్రీడలు గోవా తన్నుకు పోయిందనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే జాతీయ క్రీడల నిర్వణకు గోవా సుముఖత చూపడంతో తొలుత నిర్దేసించిన మేరకు కేటాయించినట్టు ఐఒఎ వెల్లడించింది. ఈనేపథ్యంలో 2026 వరకు రాష్ట్రానికి జాతీయ క్రీడల నిర్వహణ దక్కే అవకాశం లేదని అభిప్రాయ పడుతున్నారు.దాంతో స్టేడియంల నిర్మాణం శిలాపలకానికే పరిమిత మవుతోందని క్రీడా సంఘాలు వాపోతున్నాయి. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటైతే అకాడమీని తరలించ వచ్చని 'శాప్' అధికారులు భావించారు. ప్రస్తుతం ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో అకాడమీ ఏర్పాటు చేశారు.వసతుల లేమితో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రీజన్ సెంటర్‌కు 'శాయ్' ఓకే

తిరుపతిలో ఏర్పాటుకు నోచుకోని స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఇండియా (శాయ్) ప్రాంతీయ కేంద్రం నెల్లూరులో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పంచ జెండా ఊపింది.గతంలో తిరుపతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో కలగా నిలిచి పోయిన 'శాయ్' శిక్షణా కేంద్రం మళ్లీ తెరపైకి రావడంతో హర్షాతి రేకాలు వ్యక్తమయ్యాయి.దక్షిణాదిలో బెంగళూరు కేంద్రంగా 'శాయ్' రీజనల్ సెంటర్ కొనసాగుతోంది. నవ్యాంధ్రలో రెండో కేంద్రం రూపుదిద్దుకుంటే ఇక్కడి వారికి అనువుగా వుంటుందని ప్రభుత్వం భావించి ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చక పోవడంతో రీజనల్ సెంటర్ బుట్టదాఖలా అయింది. ముఖ్యమంత్రి చెప్పేదానికి అధికారులు చేస్తున్నదానికి పొంతన లేక పోతోంది.తిరుపతి, విశాఖ, అమరావతిని క్రీడాహబ్‌గా తీర్చదిద్దు తామని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నా ఇంత వరకు పునాది పడలేదు.దీంతో ప్రభుత్వ ప్రకటనలపై క్రీడాకారులు అనుమానం వ్యక్తం చేసే పరిస్థితి నెలకుంది. ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోక పోవడమే ఇందుకు దర్పణం పడుతోంది.అస్తవ్యస్త నిర్ణయాలతో క్రీడాకారులు అయోమయానికి గురవు తున్నారు.శాప్‌ను స్టెప్‌లో విలీనం చేయడంతో కోచ్‌లు దిక్కుతోచక సతమత మవుతున్నారు.

ఓడినా..ఫైనల్‌కు చేరారు

హామిల్టన్: ముక్కోణపు టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పరాజయం పాలైనప్పటికీ మెరుగైన రన్‌రేట్ కారణంగా తుది పోరుగా అర్హత సాధించింది. న్యూజిలాండ్‌తో హోరాహోరీగా జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు రెండు పరుగుల తేడాతో విజయం సాధించింది. 195 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో దిగిన న్యూజిలాండ్ చివరి వరకు విజయం దిశగా సాగింది. ఆఖరి ఓవర్‌లో తడబడి ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 194 పరుగులు చేసింది. డేవిడ్ మాలన్ (53), ఇయాన్ మోర్గాన్ (46బంతుల్లో 4ఫోర్లు, 6సిక్సర్లతో 80 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించడంతో పాటు జాసన్ (13బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్సర్‌తో 21 పరుగులు) ఫర్వాలేదనిపించడంతో భారీ స్కోరును కివీస్ ముందుంచింది. కాగా, లక్ష్య చేధనకు కివీస్ ధాటిగా ఆరంభించింది. మార్టిన్ గప్టిల్ (47బంతుల్లో 3ఫోర్లు, 4 సిక్సర్లతో 62 పరుగులు), కోలిన్ మున్రో (21బంతుల్లో 3ఫోర్లు, ఏడు సిక్సర్లతో 57) చెలరేగి ఆడారు.సిక్సర్లతో చెలరేగిన మున్రో 18బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఏడు సిక్సర్లు బాదిన మున్రోను ఆదిల్ రషీద్ పెవిలియన్‌కు చేర్చాడు. అప్పటికే న్యూజిలాండ్ 6.3 ఓవర్లలో 78 పరుగులు చేసింది. విలియమ్సన్ త్వరగానే అవుటైనప్పటికీ...మరో ఎండ్‌లో గప్టిల్ రాణించడంతో 16.3ఓవర్లలో 164 పరుగులు చేసింది. అయితే, 21 బంతుల్లో 31 పరుగులు చేయాల్సిన దశలో గప్టిల్ అవుటవడం కివీస్‌కు విజయాన్ని దూరం చేసింది. రాస్ టేలర్ కూడా వెంటనే పెవిలియన్‌కు చేరడంతో ఆతిథ్య జట్టులో ఒత్తిడి పెరిగింది. ఈ దశలో ఇంగ్లీష్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. దీంతో కివీస్ విజయానికి చివరి ఓవర్‌లో 12 పరుగులు అవసరమయ్యాయి. ఓ ఎండ్‌లో చాంప్‌మ్యాన్ (30బంతుల్లో 37 నాటౌట్) వేగంగా ఆడినప్పటికీ, గ్రాండ్‌హోమ్ (5బంతుల్లో 7) బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. టామ్ కుర్రాన్ చివరి ఓవర్‌లో 9పరుగులు మాత్రమే ఇవ్వడంతో రెండు పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమిపాలైంది. ఆఖరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజయానికి దగ్గరగా వచ్చి ఓడిపోయింది. దాంతో ఇంగ్లాండ్ రెండు పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని నమోదు చేసింది. అయినప్పటికీ ఫైనల్ పోరుకు మాత్రం అర్హత సాధించలేకపోయింది. ఈ ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లు కేవలం ఒకో మ్యాచ్ మాత్రమే విజయం సాధించాయి. దాతో రన్‌రేట్ ఆధారంగా న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరగా, ఇంగ్లాండ్ భారంగా ఇంటిదారి పట్టింది. ఆసీస్ నాలుగు మ్యాచుల్లో విజయం సాధించి ముందుగా ఫైనల్ బెర్తును ఖాయం చేసుకోగా, తాజాగా న్యూజిలాండ్ తుదిపోరుకు సిద్ధమైంది. బుధవారం ఇరు జట్లు టైటిల్ పోరులో అమితుమీ తేల్చుకునున్నాయి.



సిక్సర్ల వర్షంతో రికార్డులు బ్రేక్ చేసిన మున్రో....

ఈమ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓపెనర్ కాలిన్ మున్రో సత్తా చాటాడు. సిక్సర్లతో హోరెత్తించాడు. 18 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. తద్వారా టీ20ల్లో మూడుసార్లు 18 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో అర్ధసెంచరీ చేసిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా రికార్డు నెలకొల్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో మూడుసార్లు 18 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో అర్ధసెంచరీ చేసిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా రికార్డు నెలకొల్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో మూడు సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా కూడా మున్రోనే కావడం విశేషం. యువీ 20బంతుల్లోనే అంతర్జాతీయ టీ20ల్లో మూడు సార్లు అర్ధ శతకాలు సాధించాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.